# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారము , మార్చి 22, 2003

11వ శా. స. X స. వాల్యూం -- IV నంబరు --6

శక సంవత్సరము - 1925, చైత్రం - 1

**SATURDAY, THE 22nd MARCH, 2003**

**11 L.A. X S. VOL-- IV No. - 6**

1 - Chaitra , 1925 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**

**HYDERABAD**

**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
**శనివారము, మార్చి 22, 2003**
**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము)

5. జీరో అవర్

6. సభా కార్యక్రమము

7. ప్రభుత్వ ప్రతిపాదన

   కొంతమంది సభ్యుల సస్పెన్షన్ గురించి

8. జీరో అవర్

9. సభా కార్యక్రమము

10. 2003 – 2004 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

    గ్రాంట్ల కొరకు అభ్యర్థన

    అభ్యర్థన నెం. XIII (13) – ఉన్నత విద్య

    అభ్యర్థన నెం. XVI (16) – వైద్య, ఆరోగ్యములు

    అభ్యర్థన నెం. XVII (17) – పాఠశాల విద్య

    అభ్యర్థన నెం. XIV (14) – సాంకేతిక విద్య

    అభ్యర్థన నెం. XV (15) – క్రీడలు, యువజన సేవలు

    (ప్రతిపాదించబడినవి)

11. లఘు చర్చ

    '' జల చైతన్యం'' గురించి (ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా)

12. ప్రభుత్వ తీర్మానము

    ప్రజల భాగస్వామ్యంతో జలచైతన్య కార్యక్రమం అమలు గురించి

-----------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌లో అడ్వర్టైజ్‌మెంట్ల కింద కోట్లాది రూపాయల కుంభకోణం జరుగుతున్నది. దీని గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు....

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి (పులివెందుల): మీరు మిత్రపక్షమే కదా మీరు పట్టించుకోండి...

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : దీని గురించి అనేక రకాలుగా గవర్నమెంట్ దృష్టికి తీసుకొని వచ్చాం . ఇక్కడ ప్రశ్నలు కూడ వేశాం, కాబట్టి దాని గురించి చర్చించవలసిన అవసరం ఉంది. అందుకే మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం .

MADAM SPEAKER: Adjournment motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding crores of rupees loss on advertisement hoarding tender in Vijayawada Municipal Corporation, has been disallowed.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ముందే మనం మున్సిపాల్టీల దగ్గర డబ్బులు లేవు అని చెపుతున్నాం, డెవలప్‌మెంట్‌కు డబ్బులు లేవు అంటున్నాం .

MADAM SPEAKER: Please come in another form. I will allow you.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఆల్‌రెడీ మేము ఎస్.ఎన్.క్యూ ఇచ్చాం .

మేడమ్ స్పీకర్ : ఎస్ఎన్‌క్యూ కాకుండా 304 లేదా 74 కింద రండి .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : 304 కాదండీ, ఎస్ఎన్‌క్యూ ఇచ్చాం . మాకు దాని కింద స్కోప్ ఉంది. మా పార్టీ తరఫున మాకు రావలసి ఉంది.

మేడమ్ స్పీకర్ : మీరు అడిగిందే ఇవ్వాలంటే ఇక్కడ నేను ఎందుకండీ? That is the discretion of the Speaker. మీరు ఇచ్చాను అంటున్నారు కాబట్టి let me see. Let me examine it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మీ దృష్టికి తీసుకొని వచ్చాం, సెక్రటరీ దృష్టికి కూడ తీసుకొని వచ్చాం . మా సభ్యుడు కోట శ్రీనివాసరావు గారు )మూడున్నర సంవత్సరాల్లో ఒక్క క్వశ్చన్ వేస్తే, అది కూడ రాలేదు. మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. లేకపోతే దాని గురించి చెప్పమనండి.

MADAM SPEAKER: Minister for Municipal Administration, do you want to say anything in this regard ?

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి : మీరు ఎప్పుడు పోస్ట్‌చేస్తే, అప్పుడు సమాధానం చెప్పడానికి నేను రెడీగా ఉన్నాను.

శ్రీ కోట శ్రీనివాసరావు (విజయవాడ): ప్రభుత్వానికి చెందిన కోట్లాది రూపాయాలను దుర్వినియోగం చేస్తున్నారమ్మా . దానిగురించి కూడ ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోతే ఎట్లా? స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మేడమ్ స్పీకర్ : స్టేట్‌మెంట్ కాదు, ఎప్పుడు పోస్ట్ చేస్తే అప్పుడు సమాధానం ఇస్తానని మంత్రిగారు చెపుతున్నారు. కూర్చోండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారండీ.

మేడమ్ స్పీకర్ : స్టేట్‌మెంట్ అనలేదు, ఎప్పుడు పోస్ట్ చేస్తే అప్పుడు ఆన్సర్ చెపుతాను అని అన్నారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. దానికి ఇబ్బంది ఏమిటి? కోట్లాది రూపాయాల కుంభకోణం జరిగిపోతున్నది. మున్సిపల్ కార్పోరేషన్‌కు నష్టం జరుగుతున్నది. మనం దానిని చూస్తూ కూర్చొంటే ఎట్లా?

శ్రీ కోట శ్రీనివాసరావు : ఇంత పెద్ద ఎత్తున కుంభకోణం జరిగితే, దాని గురించి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? ప్రభుత్వ ఆస్థులను కాపాడవలసిన యంత్రాంగమే ఈ విధంగా ప్రభుత్వానికి నష్టం కలుగు చేస్తుంటే , ప్రభుత్వం ఇట్లా మౌనంగా ఉంటే ఎట్లా?

మేడమ్ స్పీకర్ : వినండి, నన్ను చెప్పనీయండి. మీరు చెప్పిందే చేయాలంటే ఎట్లా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : దీని గురించి మేము అన్ని ఫోరమ్‌ల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చాం . మా సభ్యుడు ఈ మూడున్నర సంవత్సరాల్లో ఒక్క ప్రశ్న వేస్తే, అది కూడ రాకపోతే ఎట్లా మేడము?

మేడమ్ స్పీకర్ : మీ పార్టీలో మీకు ఏ ప్రయార్టీలు ఉన్నాయో దానితో నాకు సంబంధం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఇది మా ప్రయార్టీ అని చెప్పాం . అట్లా మాట్లాడుతారేమిటి మేడమ్? 15 రోజుల నుండి చెపుతూ వస్తున్నాం . మీ ప్రయార్టీలతో నాకు సంబంధం లేదని అట్లా మైక్ ద్వారా చెపితే ఎట్లా మేడమ్?

మేడమ్ స్పీకర్ : మీరు 304 కింద ఇవ్వండి , నెక్స్ట్ దాంట్లో మీదే పోస్ట్ చేస్తాను . కూర్చోండి. నెక్స్ట్ మీ పార్టీకి అవకాశం వస్తుంది అప్పుడు పోస్ట్ చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : 304 కింద కాదు మేడమ్, ఎస్ఎన్‌క్యూ ఇచ్చాం మేము.

మేడమ్ స్పీకర్ : అదే కావాలంటే ఎట్లా ? 304 లేదా 74 కింద పోస్టు చేస్తానంటున్నాను కదా ! You can discuss it thoroughly.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మాకు నెక్స్ట్ ఛాన్స్ లేదు మేడమ్

మేడమ్ స్పీకర్ : మీకు వస్తుందండీ. నేను పోస్ట్ చేస్తాను. ఒకవేళ 304 కింద రాకపోతే ఎస్ఎన్‌క్యూ కింద పోస్ట్ చేస్తాను. కూర్చోండి.

ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పాస్‌పోర్టు అధికారులకు పోలీసులకు మధ్య సమన్వయం

ప్రశ్న నెం. 221(5975)

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)– గౌ.హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరాః

అ) పూర్వాపరాలను ధృవీకరించే విషయంలో రాష్ట్రంలోని పోలీసులకు, పాస్‌పోర్ట్ అధికారులకు మధ్య సమన్వయం కొరవడుతున్న విషయం వాస్తవమేనా?
ఆ)దరఖాస్తులను సరిచూసే పోలీసులు అవినీతికి పాల్పడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఇ)ధృవీకరణ కోసం పాస్‌పోర్టు అధికారులు పోలీసు శాఖకు చెల్లిస్తున్న రుసుం ఎంత?
ఈ)నకిలీ పాస్‌పోర్టును కలిగి ఉన్నందుకు రాష్ట్రంలో ఎంతమందిని నిర్బంధించారు?
ఉ) నకిలీ పాస్‌పోర్టులను అదుపు చేయడానికి తీసుకుంటున్న చర్యలేవి?

**హోంశాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్ గౌడ్ ):**

అ)లేదండీ
ఆ)పోలీసులు దరఖాస్తుల పరిశీలనలో అవకతవకలకు పాల్పడిన కొన్ని సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. వారిపై శాఖీయపరంగా చర్య తీసుకోవడమయింది.
ఇ)పాసుపోర్టు కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 200/-లను చెల్లిస్తున్నది.
ఈ)రాష్ట్రంలో నకిలీ పాసుపోర్టులను కలిగి ఉన్నందుకు 71 మందిని అరెస్టు చేయడం జరిగింది.
ఉ)నకిలీ పాస్టుపోర్టుల సమస్యను అరికట్టడానికి పరిశీలన ప్రక్రియను కట్టు దిట్టం చేయడం, పరికరాలు, మౌలిక సదుపాయాలు సమకూర్చడం, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం వంటి వాటితోపాటు సాధ్యమయ్యే చర్యలన్నింటిని తీసుకోవడమవుతున్నది.

డా.కె. లక్ష్మణ్ : మేడమ్ స్పీకర్, ఇది చాల ఇంపార్టెంట్ ఇష్యూ . ఎందుకంటే ఈ రాష్ట్రం నుండే పెద్ద ఎత్తున దొంగ పాస్‌పోర్టులను తీసుకొని ఇతర దేశాలకు వెళ్లి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో పాకిస్థాన్‌లాంటి దేశాలకు వెళ్లి ఐఎస్ఐ ట్రైనింగ్ పొందిన ఉదంతాలు కూడ మన దృష్టికి వస్తున్నాయి. అంతేకాకుండా మాఫియా డాన్ అబూ సలేం, మోనికా బేడీ, షబానా వంటివారు కర్నూలు చిరునామతో పాస్‌పోర్టులు పొందడం జరిగింది. ఆ విధంగా ఈ రాష్ట్రంలో దొంగ పాస్‌పోర్టులు పొంది విదేశాలకు వెళ్లిన సందర్భాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి . పోలీసుల పరిశీలనను దృష్టిలో పెట్టుకొని పాస్‌పోర్టులు ఇస్తున్నామని పాస్‌పోర్టు అధికారులు తెలియచేస్తున్నారు. పోలీసులు చేసే తప్పిదాల వల్ల లేకపోతే పోలీసులు నేరస్థులతో కుమ్మక్కు కావడం వల్లనే ఇటువంటి అనేక ఉదంతాలు జరుగుతున్నాయి. ఇటువంటివి వెలుగులోకి రావడం జరిగింది. ఈ రోజు హైదరాబాద్ పాస్‌పోర్టు కార్యాలయం వీటికి కేంద్రంగా మారుతున్నది. పెద్ద సంఖ్యలో ఇక్కడ పాస్‌పోర్టులు ఇవ్వడం జరుగుతున్నది. అయితే మంత్రిగారు, పోలీసుల దర్యాప్తులో కొన్ని అవకతవకలు పాల్పడిన విషయం మా దృష్టికి వచ్చిందని చెప్పడం జరిగింది. ఎంతమంది అధికారుల మీద ప్రభుత్వం చర్యలు తీసుకున్నది? ఆ విధంగా కర్నూలులో జరిగిన సంఘటనకు బాధ్యులైన వారి మీద ప్రభుత్వం చర్యలు తీసుకుందా? తీసుకున్నట్లయితే, ఎవరి మీద చర్యలు తీసుకున్నది? అదే విధంగా ఈ రోజున వెరిఫికేషన్ కోసం పెద్ద ఎత్తున నిధులను పోలీసు డిపార్టుమెంట్‌కు కేటాయిస్తున్నట్లుగా చెపుతున్నారు. ఆ నిధులను ఉపయోగించుకొని కేవలం పరికరాలే సమకూర్చుకోవడమే కాకుండా క్రింది స్థాయిలో కొనసాగే అవకతవకలు, అవినీతిని అరికట్టే దానికి పటిష్టమైన చర్యలు తీసుకొనేందుకు కూడ వాటిని ఉపయోగించుకొనే విధంగా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది? పాస్‌పోర్టులు తీసుకొని మన రాష్ట్రం నుండి, మన దేశం నుండి వెళ్లి తిరిగి రాకుండా ఉన్న వారు ఎంత మంది ఉన్నారు? అదే విధంగా వీసా ఎక్స్‌పైర్ అయినప్పటికీ, ఎంత మంది విదేశీయులు మన రాష్ట్రంలో కాని, హైదరాబాద్‌లో కాని ఉండిపోయి, సంఘ వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు? అటువంటి వారి మీద పోలీసు శాఖ ఎటువంటి చర్యలు తీసుకుంటున్నది? ఆ విధంగా వీసా ఎక్స్‌పైర్ అయిపోయినప్పటికీ మన రాష్ట్రంలో ఉన్న వారు ఎంతమంది ఉన్నారు? వారి వివరాలు ఈ సభ ముందు పెట్టవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్‌గారు, డా లక్ష్మణ్‌గారు చెప్పినది చాల ఇంపార్టెంట్ ఇష్యూ . Verification of the persons before issuing passports ను స్ట్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేస్తున్నాం . అధ్యక్షా, ఎంతమంది అధికారుల మీద మీరు చర్య తీసుకున్నారని గౌ.సభ్యులు అడిగారు. గత అయిదు సంవత్సరాల్లో నల్గురు ఎస్.ఐ.ల మీద, ఒక ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ మీద, ఒక క్లర్క్, ఒక డిపిఓ మీద యాక్షన్ తీసుకున్నాం . ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, ఒక క్లర్క్‌ను, ఒక డిపిఓను అరెస్టు కూడ చేశామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇంతవరకు 71 కేసులను రిజిస్టర్ చేయడం కూడ జరిగిందని ఇంతకు ముందే చెప్పాను. ఎంతమంది ఓవర్ స్టే ఉన్నారని అడిగారు. 26 మంది పాకిస్థాన్ జాతీయులు ఓవర్ స్టే ఉన్నట్లుగా తెలిసింది . వాళ్లలో మెజార్టీ మహిళలు, పిల్లలే. అదే విధంగా ఓవర్ స్టేలో ముఖ్యంగా 30 మంది కనపడకుండా పోయారని కూడ మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. వీరిలో కూడ చాల మంది మహిళలు, పిల్లలే అని కూడ మీకు తెలియచేసుకుంటున్నాను.

డా.కె.లక్ష్మణ్ : అధ్యక్షా, గతంలో జరిగిన ఉదంతాల మీద చర్య తీసుకున్నట్లుగా వారు చెప్పడం జరిగింది. కాని భవిష్యత్‌లో ఇటువంటివి పునరావృతం కాకుండా హోమ్‌శాఖ ఎటువంటి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నదో వివరించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నను.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్) : మేడమ్ స్పీకర్, గౌ.మంత్రిగారు సమాధానం ఇస్తూ 71 మందిని అరెస్టు చేసినట్లుగా చెప్పారు. అయితే ఫేక్ పాస్‌పోర్టులను మన దగ్గర నుండే కాకుండా రాజమండ్రి చిరునామాతో కూడ పొందినట్లుగా మనకు గతంలో జరిగిన సంఘటనలును బట్టి తెలుస్తున్నది. ఎందుకంటే, కోయంబత్తూరు పేలుళ్ల సంఘటనకు సంబంధించిన కొంత మంది వ్యక్తులు రాజమండ్రిలో అరెస్టు అయినట్లుగా మన దృష్టికి వచ్చింది. కాబట్టి వెరిఫికేషన్ సిస్టమ్‌ను మనం పటిష్టంగా చేయాలి. పోలీసు అధికారుల మీద చర్య తీసుకున్నట్లుగా మంత్రిగారు సమాధానం చెప్పారు. కాని ఫేక్ పాస్‌పోర్టులు జారీ చేసే దాంట్లో పాస్‌పోర్టు కార్యాలయ సిబ్బంది కూడ చాల మంది ఇన్‌వాల్వ్ అయినట్లుగా తెలుస్తున్నది. దానిని మనం గమనించాలి. ఎందుకంటే పాస్‌పోర్టు అధికారులు, పోలీసులు, ఇద్దరూ కలిస్తేనే ఫేక్ పాస్‌పోర్టులు ఇష్యూ అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి మీరు పాస్‌పోర్టు కార్యాలయ అధికారులను కూడ పిలిపించుకొని, అది కేంద్ర ప్రభుత్వానికి చెందిన సంస్థ అని మీరు చెప్పుకోవచ్చు, కాని రాష్ట్ర సెక్యూరిటీకి సంబంధించిన ఇష్యూ కాబట్టి, you can definitely call the passport authorities and discuss the issue. కాబట్టి ఫ్యూచర్‌లో ఇటువంటివి జరగకుండా చూడాలని కోరుతున్నాను. ఈ మధ్య హజ్ యాత్రికులకు సంబంధించి పాస్‌పోర్టులు ఇష్యూ చేసే విషయంలో ఎక్స్‌ట్రార్డనరీగా మెజర్స్ తీసుకొన్నారు. అయితే 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ ఎవరయితే హజ్‌కు వెళ్లదలచుకొన్నారో వారికి పాస్‌పోర్టులు ఇచ్చే దాంట్లో సిస్టమ్‌ను కొంత లిబరలైజ్ చేస్తే బాగుంటుంది. అంతేకాకుండా, మన రాష్ట్రంలో కేవలం కర్నూలులోనే కాకుండా మన హైదరాబాద్ సిటీలోని టోలిచౌక్ వద్ద కూడ ఐఎస్ఐ ఏజెంట్లు ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఆ విధంగా మన హైదరాబాద్‌లో ఎంతమంది చెలామణి అవుతున్నారు? ఎంతమందిని మీరు అరెస్టు చేశారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ, స్ట్రీమ్ లైన్ చేయడానికి ఏమి స్టెప్స్ తీసుకొంటున్నారు ఫ్యూచర్‌లో అని అడిగారు. నాగేందర్‌గారు చెప్పినట్లుగా ఇంతకుముందే నేను పాస్‌పోర్టు అధికారులను పిలిపించి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి డిస్కస్ చేయడం జరిగింది. పాస్‌పోర్టు కార్యాలయ ఉద్యోగస్తులు చేయవలసిన కార్యక్రమాలేమిటి, పోలీసులు ఏ విధంగా తమ విధులను నిర్వర్తిస్తే బాగుంటుంది, స్టేట్ గవర్నమెంట్ ముఖ్యంగా పోలీసు డిపార్టుమెంట్ ఏ విధంగా ఈ విషయంలో కోఆర్డినేట్ చేయాలి అనే విషయాల మీద చాల డిటేల్డ్‌గా డిస్కస్ చేసి, యాక్షనబుల్ పాయింట్స్‌ను కొన్ని తయారుచేశాం . ఫీల్డ్ వెరిఫికేషన్‌కు సంబంధించి కొత్త ఫార్మేట్ డిజైన్ చేయడం జరిగింది. అదే విధంగా మొత్తం మన రాష్ట్రంలో క్రిమినల్స్‌కు సంబంధించి డేటా బ్యాంక్ ఒకటి క్రియేట్ చేశాం, so that Intelligence Department can immediately verify whether the particular persons are in the data bank or not. అంతేకాకుండా, పాస్‌పోర్ట్ ఆఫీస్, డిస్ట్రిక్ హెడ్

క్వార్టర్స్, ఇంటెలిజెన్స్ ఆఫీసులు వీటన్నింటిని అనుసంధానం చేస్తూ ఆన్‌లైన్ కనెక్టివిటీ ఇవ్వబోతున్నాం. తొందరలోనే అది అయిపోతుంది, దాని వల్ల వెరిఫికేషన్‌కు ఎక్కువ టైమ్ పట్టకుండా పర్‌ఫెక్ట్‌గా వెరిఫికేషన్ జరగడానికి అవకాశం ఉంటుందని కూడ గౌ.సభ్యులకు మీ ద్వారా తెలియచేస్తున్నాను. అంతేకాకుండా, ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించేందుకు కావలసిన సిబ్బంది తక్కువగా ఉన్నారు. కాబట్టి వారి సంఖ్యను పెంచాలనుకొంటున్నాం . అదే విధంగా వారికి కొన్ని ఫెసిలిటీస్ ఇవ్వాలనుకొంటున్నాం . పాస్‌పోర్టు ఆఫీసు కలెక్టు చేస్తున్న 200 రూ.లు మొత్తం ఇవ్వాలని అడుగుతున్నాం . పాస్‌పోర్టు ఇష్యూ చేసే దాంట్లో ముఖ్యమైన పని వెరిఫికేషన్ . దానిని ఎస్.పి.ఇంటెలిజెన్స్ వాళ్లు చేస్తారు. కాబట్టి వారికి కూడ కొన్ని ఫెసిలిటీస్ ఇచ్చి, ఆ వ్యవస్థను కూడ ఇంకా స్ట్రీమ్‌లైన్ చేయించాలి. పాస్‌పోర్టు ఆఫీసు నుండి వచ్చే డబ్బును దానికి కేటాయించాలనుకొంటున్నాం, ఆ విధంగా మొత్తం వ్యవస్థను స్ట్రీమ్‌లైన్ చేస్తే భవిష్యత్‌లో సిస్టమ్యాటిక్‌గా పాస్‌పోర్టులను ఇష్యూ చేయడానికి అవకాశం ఉంటుందని తెలియచేస్తున్నాను. ఎందుకంటే మన పాస్‌పోర్టు కార్యాలయమే అత్యధిక సంఖ్యలో పాస్‌పోర్టులు జారీ చేస్తున్నది........

శ్రీ డి. నాగేందర్ : మేడమ్ స్పీకర్, చిన్న సబ్మిషన్. వెరిఫికేషన్ జరిగేటప్పుడు ప్రమాదం ఎక్కడ జరుగుతున్నది అంటే మన రాష్ట్రంలోనే కర్నూలు లేదా వేరే జిల్లాల్లో ఎక్కడో అప్లికేషన్ సబ్మిట్ చేస్తారు అక్కడ వాళ్లలో ఎవరైనా క్రిమినల్ యాక్టివిటీస్‌లో ఇన్‌వాల్వ్ అయి, ఇక్కడ పాస్‌పోర్టు తీసుకొంటున్నారు. దానిని ఎట్లా అరికడతారు? అదే విధంగా మొన్న హజ్ యాత్రకు వెళ్లాలనుకొన్న 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ పాస్‌పోర్టు పొందే విషయంలో కొన్ని ఇబ్బందులు పడ్డారు. అఫ్‌కోర్స్, మీ పోలీసు అధికారులు వెంబడే కోఆర్డినేట్ చేశారు. అక్కడ ఉన్న ఆఫీసర్స్‌తో నేను కూడ మాట్లాడాను. In spite of that, lot of problems had arisen.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఈ మధ్య కాలంలో పాస్‌పోర్టు ఇష్యూలో కొంత స్ట్రింజెంట్‌గా ఉండటం వల్ల కొంత ఇబ్బంది కల్గిన మాట వాస్తవమే. I do agree with you. కాకపోతే దానిని కూడ స్ట్రీమ్‌లైన్ చేస్తే ఈ సమస్యలు పోతాయని మీకు తెలియచేస్తున్నాను. హౌజ్‌కు సంబంధించి ఎవరయితే వెళ్లాలనుకొంటారో వారి పట్ల మేము ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నామని తెలియచేస్తున్నాను. 24,965,303 పాస్‌పోర్టు వివరాలను మొత్తం కంప్యూటరైజ్ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో 2 లక్షల 13 వేల మందికి ప్రతి సంవత్సరం పాస్‌పోర్టులను ఇష్యూ చేస్తున్నాం . అయిదు వేల మందికి వీసాలు వస్తున్నాయి. కనుక దాని వల్ల చాల హెవీ బర్డన్ అవుతున్నది. దానికి తగినట్లుగా డిపార్టుమెంట్‌ను స్ట్రీమ్‌లైన్ చేయడం జరుగుతున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, గవర్నమెంట్‌కు ఒక చిన్న సజేషన్ ఏమిటంటే, పాస్‌పోర్టులు ఎక్కువుగా తీసుకొని బయటకు వెళ్లేది ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ కోర్సులు చదివిన వారే. కాబట్టి వారికి పాస్‌పోర్టులు ఇష్యూ చేసే విషయంలో ఆ స్టూడెంట్స్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ చదివే టైమ్‌లోనే అప్లికేషన్స్ చేసుకొంటే, ఆ కాలేజీ క్లియరెన్స్ ఇస్తే సరిపోతుంది. మళ్లీ మళ్లీ వెరిఫికేషన్‌కు రాకుండా కాలేజే క్లియరెన్స్ ఇస్తే, ఫిఫ్త్ ఇయర్‌కల్లా వారికి పాస్‌పోర్టు వస్తుంది . ఆ రకంగా చేస్తే తక్కువ సమయంలో ఎక్కువ పాస్‌పోర్టులు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. దీనిని పాస్‌పోర్టు అధికారులు కూడ మంచి సజేషన్ అని ఒప్పుకున్నారు. ఆ విధంగా చేస్తే అప్లికేషన్స్‌ను కూడ జాగ్రత్తగా స్క్రూటినీ చేయడానికి వీలుంటుంది.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(రాపూరు) : మేడమ్ స్పీకర్, పాస్‌పోర్టు ఇష్యూకు సంబంధించి చాల మంది గుజరాత్ నుండి మన రాష్ట్రానికి వచ్చి, ఇక్కడ అప్లై చేసుకొని యు.ఎస్.ఏ .,యు.కె.కు పంపించడం జరుగుతున్నది. మాములుగా గుజరాత్ వాళ్లు అటు ఢిల్లీకి కాని, ముంబాయి నుండి కాని వెళ్లడానికి అవకాశం ఉన్నా , అక్కడ ఇమ్మిగ్రేషన్ విషయంలో చాల టైట్ సెక్యూరిటీ ఉడటం వల్ల గుజరాత్ వాళ్లు హైదరాబాద్‌ను సెంటర్ ప్లేస్‌గా చేసుకొని పాస్‌పోర్టులు పొంది బయటకు వెళ్లుతున్నారు. కొంత మంది మధ్యదళారులు ఇటువంటి వ్యక్తుల నుండి 10 లక్షల రూ.ల వరకు తీసుకొని ఇమ్మిగ్రేషన్ అధికారులతోనూ, ఏయిర్‌పోర్టులని పోలీసు అధికారులతోను, సిబ్బందితోనూ కుమ్మక్కై Pushing Throw Scam అని ఒక నిక్ నేమ్ కింద అక్కడ

ఉన్న అధికారులు పిలుచుకొంటూ గుజరాత్ వాళ్లను ఫారెన్, గల్ఫ్ కంట్రీస్‌కు కాని, యుఎస్ఏకు, యు.కె.కు గాని ఎక్కువగా మహిళలను పంపుతున్నారు.
ఉ. 8.50

వారు అక్కడకు పోయిన తరువాత వారు చేసే ఉద్యోగాలు వేరే విషయం. హైదరాబాదు కేంద్రంగా చేసుకుని బోగస్ పాస్‌పోర్ట్స్‌తో పోతున్నారు. ఇది బయటపడింది చెన్నయ్ ఎయిర్ పోర్ట్‌లో. ఇక్కడ నుంచి పోతున్న ఎయిర్ క్రాఫ్ట్‌కు మెకానికల్ ట్రబుల్ వచ్చి, చెన్నయ్‌లో ల్యాండ్ అయితే, అక్కడి సెక్యూరిటీ వారు ఇమిగ్రేషన్ చెక్ చేస్తే, అక్కడ పోలీసు అధికారులు పట్టుకుని, ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు సమాచారం ఇచ్చారు. అందుకే బయటపడింది కానీ లేకపోతే పడేది కాదు. ఇటువంటి సమాచారం మీకు వచ్చినప్పుడు ఎంత మంది పోలీసు అధికారుల మీద చర్య తీసుకున్నారు? మన రాష్ట్రం నుండి గల్ఫ్, యు.ఎస్.ఎ లకు బోగస్ పాస్‌పోర్ట్‌తో వెళ్లే వారిని ఐడింటిఫై చేసి, వారి పాస్‌పోర్ట్‌లను క్యాన్సిల్ చేశారా, లేదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఇంద్రసేనా రెడ్డిగారు సజెషన్ ఇచ్చారు. మంచి సజెషనే అయినా ఆ మధ్య కాలంలో క్రిమినల్ యాక్టివిటీస్ ఉంటే వెరిఫై చెయ్యక తప్పదు. కాలేజీలో ఉన్నా, క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ వెరిఫై చెయ్యవలసి ఉంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: పాస్‌పోర్ట్ పీరియడ్ 10 సంవత్సరాలుంటే, పాస్‌పోర్ట్ తీసుకున్న తరువాత కూడా క్రిమినల్ యాక్టివిటీస్‌లో ఇన్‌వాల్వ్ కావచ్చు కదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: తప్పకుండా ఒకసారి పరిశీలిస్తాము. రామనారాయణరెడ్డిగారు చెప్పారు. గుజరాత్ గురించి చెప్పారు. వారు చెప్పింది కొంత వరకూ వాస్తవమే. 2001-02లో 8 మందిని అరెస్ట్ చేశాము. 2002-03లో 29 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఈ సంవత్సరం 5 మందిని అరెస్ట్ చేశాము. 8 మందినీ, 14 మందినీ ఎయిర్‌పోర్ట్, ఇమిగ్రేషన్‌కు సంబంధించిన వారికి సంబంధించి చర్య తీసుకోవడం జరిగింది.

## ''గృహిణి''గ్రామీణ గృహ నిర్మాణ పథకం అమలు

ప్రశ్న నెం.222(6905)

Sri Devineni Uma Maheswara Rao(Nandigama) - Will the Minister for Employment Generation and DWCRA be pleased to State :

a) Whether it is a fact that Andhra Pradesh State Co-operative Bank Limited (APCOB) will implement a Rural Housing Scheme "Gruhini" for women of the Self-Help Groups (SHG) in rural areas with a unit cost of Rupeees .Forty thousand only ?
b) Whether it is a fact that APCOB will provide a loan of Rs.30,000/- while the Central and State subsidies will be Rs.7,500/- and Rs.2,500/- respectively ; and
c) If so, when the said scheme will be implemented in the State ?

**MINISTER FOR EMPLOYMENT GENERATION AND DWCRA (SRI B.GOPALA KRISHNA REDDY) :**

a & b) is, All Nationalized Banks, Regional Rural Banks and Co-operative Banks including APCOB will be involved in implementation of "Gruhini Scheme" for providing loan to the extent of Rs.30,000 to SHG beneficiaries. The Centre and State subsidies will be Rs.7,500/- and Rs.2,500/- respectively.
c), It is a new scheme which has been introduced for the first time in the State during the current financial year (2002-03).

శ్రీ డి. ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, చాలా సంతోషం. ఆంధ్ర ప్రదేశ్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు 'గృహిణి' అనే గృహనిర్మాణ పథకంలో లబ్దిదారుల ఎంపికకు ఏ రకమైన గైడ్‌లైన్స్ అవలంభిస్తున్నారు? జిల్లాలలో లబ్దిదారులను ఎవరు సెలెక్ట్ చేస్తున్నారు? సెలెక్ట్ అయిన గ్రూప్స్‌లో లబ్దిదారులను ఏ విధంగా గుర్తిస్తున్నారు? గృహనిర్మాణ బాధ్యతను ఎవరికి అప్పగిస్తున్నారు? ర్రాష్టం మొత్తం మీద ఈ ఆర్థిక సంవత్సరంలో ఎన్ని ఇళ్లు జిల్లాకు, రాష్ట్రానికి మంజూరు చేస్తున్నారు? ఎప్పటి లోగా గృహనిర్మాణం పూర్తి చెయ్యాలని ఆలోచిస్తున్నారు? టైం బౌండ్ యాక్షన్ ప్లాన్ ఆలోచిస్తున్నారా? గృహనిర్మాణం చేపట్టిన తరువాత ఉత్సాహంగా ముందుకు వచ్చిన స్వయం సహాయక మహిళలను ఇబ్బంది పెట్టకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో చెప్పాలి.

డా. జి. ఉమ(తెనాలి)ః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ గృహిణి పథకం మంచి పథకం. ముఖ్యంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌లో పేద మహిళలకు గృహ నిర్మాణానికి ఇది చక్కటి అవకాశం. జిల్లాకు ఎన్ని గృహాలను మంజూరు చేస్తున్నారు? ఏ ప్రాతిపదిక మీద ఈ గృహాలనమ ఎంపిక చెయ్యడం జరుగుతోంది? మహిళలు కమిటీలుగా ఏర్పడి, గృహనిర్మాణాన్ని వారే చేపడతారా? గృహనిర్మాణం కోసం ఎంత సమయాన్ని పెడతారు? టైంబౌండ్ కార్యక్రమం ఏర్పాటు చేస్తారా? కొన్ని జిల్లాలలో ఎక్కువ గ్రూప్స్,కొన్ని జిల్లాలలో తక్కువ గ్రూప్స్ ఉన్నాయి. హౌసెస్ ఎలాట్ చెయ్యడంలో సంఖ్య ఒకే విధంగా ఉందన్నారు. దీనిని పునరాలోచించాలి. ఎక్కువగా గ్రూప్స్ ఉన్న జిల్లాలలోసంఖ్యను పెంచే ఆలోచన చేస్తారా?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి)ః 'గృహిణి' పేరుతో గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమం చేస్తామని అన్నారు. ఆప్కాబ్‌తో సహా అన్ని జాతీయ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు ప్రమేయం ఉందన్నారు. ఆప్కాబ్ రైతులకు రుణాలు ఇవ్వడానికే డబ్బు లేక, నిధుల కోసం ప్రాకులాడుతున్నదని చెబుతుంటే, ఈ గృహ నిర్మాణం ఏ విధంగా చేపడుతుంది? వ్యవసాయదారుల పథకాలకు బ్యాంకు నిధులు ఖర్చు చెయ్యవలసిన అవకాశం ఉందని తెలుసు. రైతులకు సహాయం చెయ్యడానికే చాలినన్ని నిధులు లేకపోతే, మహిళలను మోసం చెయ్యడానికే ఈ పథకం అమలు చేస్తామని చెప్పడం న్యాయమా?

SMT. R. SHOBHA (Madanapalli): Madam Speaker, it is good thing to have self-employed groups in rural areas. First of all, I would like to thank both the Central and State Governments for taking up this programme. I would like to know from the Minister whether one thousand houses are going to be allotted to each district? Madam Speaker, there is a heavy demand for these self-help groups. I want to know from the Government whether the number can be increased basing on the self-help groups in each district ?

శ్రీమతి హైమవతీ దేవి, శోభ (శృంగవరపుకోట)ః అధ్యక్షా, మహిళల కోసం ప్రత్యేకంగా ఈ స్కీము పెట్టినందుకు ధన్యవాదాలు. గ్రామీణ ప్రాంతాలలో లోనింగ్ కోసం అన్ని బ్యాంకులకూ ఇచ్చారు. సెక్యూరిటీ, ష్యూరిటీలు ఉంటాయి. ఈ పథకానికి ఎటువంటి ష్యూరిటీ కావాలి? ఇళ్ల కేటాయింపులో రిజర్వేషన్ విధానాన్ని పాటిస్తారా?

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డిః దాదాపు 20,435 ఇళ్లను 22 జిల్లాలలో ఎలాట్ చెయ్యడం జరిగింది. ప్రతి జిల్లాకు 1000 ఇళ్లు వస్తాయి.ఒక మంచి ఉద్దేశంతో డ్వాక్రా గ్రూపులలో ఎ, బి, సి అని గ్రేడ్స్ పెట్టి, పేరామీటర్స్ పెట్టి, సెలెక్షన్ ఆఫ్ గ్రూప్స్ చెయ్యడం జరిగింది. స్పెషల్ ఇన్సెంటివ్‌గా ఇవ్వడానికి ఉంటుందనే ఉద్దేశంతో దీనిని ఇంట్రడ్యూస్ చేశాము. జి.వొ ఇచ్చాము. జి.వొ నెం 384, పి.ఆర్ అండ్ ఆర్ డి, తేదీ 22 అక్టోబర్, 2002. నాలుగయిదు నెలల క్రితమే ఇచ్చాము. దీని ప్రకారం జిల్లాలలో గ్రూప్స్‌తో హ్యాండిల్ చేసే పి.డి., డి.ఆర్.డి.ఎ సెలెక్షన్ ప్రాసెస్‌లో బెస్ట్ గ్రూప్స్‌ను చూసుకుని, ఇంప్లిమెంట్ చెయ్యాలని చెప్పడం జరిగింది. రెగ్యులర్ సేవింగ్స్, ఇంటర్నల్ లోనింగ్, రెగ్యులర్‌గా మీటింగ్స్ కండక్ట్ చెయ్యడం, రికార్డ్స్ చక్కగా మెయిన్‌టెయిన్ చెయ్యడం, మంచి సోషల్ అవేర్‌నెస్, మంచి గ్రూప్స్, బ్యాంకులలో చక్కటి ట్రాక్ రికార్డ్ ఉండడం – ఈ రకంగా కొన్ని గైడ్‌లైన్స్ పెట్టడం జరిగింది. రాజ్యలక్ష్మి గారు అన్నారు. ఆప్కాబ్ రైతులకు లోన్ ఇవ్వడం లేదు. ఈ పథకానికి ఏం ఇస్తారు అన్నారు. శోభగారు జిల్లాకు 1000 ఇళ్లు కొన్ని చోట్ల చాలవు. పెంచాలన్నారు. హైమవతిగారు రిజర్వేషన్స్ గురించి అడిగారు. 60 శాతం కనీసం ఎస్. సి, ఎస్.టిలకు రిజర్వేషన్ చూడాలని నిర్దేశించాము. అదే విధంగా 10 వేల రూపాయలు సబ్సిడీగాను, 30 వేల రూపాయల వరకూ లోన్ తీసుకోవచ్చు. రు. 32 వేలు సంవత్సర ఆదాయం గలవారికి ఇవ్వడం జరుగుతుంది. పూరెస్ట్ పూర్ కాకుండా, బిలో పావర్టీ లైన్‌లో గల వారికి ప్రిఫరెన్స్ ఇవ్వడం జరుగుతుంది. ఏ బ్యాంకుతో వారు లింకేజ్ పెట్టుకున్నారో వారే ఇస్తారు. లోన్ తీసుకున్న డ్వాక్రా మహిళలు రీపేమెంట్ బాగా చేస్తున్నారు. 90 శాతం నుండీ 100 శాతం వరకూ రీపేమెంట్ ఉంటోంది. మహిళలు అడిగితే లోన్ ఇవ్వాలని బ్యాంకులు కూడా ఉద్దేశపడుతున్నాయి. బ్యాంకర్స్ నుండి సమస్య ఉండదు. సబ్సిడీ రు. 10 వేలు ఉంటుంది. రు. 30 వేల మాగ్జిమం లోన్‌లో ఎంత కావాలంటే అంతే తీసుకోవచ్చు. రు. 32 వేల సంవత్సర ఆదాయం గల వారికి ఇవ్వవచ్చును. ఇల్లు ఉంటుంది కనుక అదే గ్యారంటీ. వేరే గ్యారంటీ అవసరం లేదు. బెనిఫిషరీస్‌ను గుర్తించే విషయంలో కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. పక్కా హౌస్ లేని వారికి, గుడిసె మాత్రమే ఉన్న వారికీ ఇస్తారు. ఫ్యామిలీ ప్లానింగ్ చేయించుకుని ఉండాలి. హౌస్ సైట్ ఉండాలి. గవర్నమెంట్ ఎసైన్ చేసిందయినా, వారి స్వంతానిదయినా కావచ్చు. స్పౌస్ పేరుతో నయినా, వారి పేరుతో నయినా ఉండవచ్చును.
ఉ. 9.00

ఈ విధంగా కండిషన్స్ పెట్టాము. జి.వొ ఉంది. చాలా మంచి స్కీము. ఫస్ట్ ఫేజ్‌లో సక్సెస్ చూసుకున్న తరువాత, ఇంకా ఇంక్రీజ్ చేసే విషయం పరిశీలనలో ఉంది.

## వరంగల్‌లో జన్మభూమి సమావేశంలో మహిళలపై క్రూర చర్యలు

ప్రశ్న నెం.223(6764)

శ్రీమతి కొండా సురేఖ(శ్యాంపేట), సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, పి. కిష్టారెడ్డి(నారాయణఖేడ్), పొన్నాల లక్ష్మయ్య(జనగాం), డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్), బి. సారయ్య (వరంగల్)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారాన్ని తెలియచేస్తారాః

అ) భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి సమక్షంలో వరంగల్‌లో 2003 జనవరి 3వ తేదీన జరిగిన జన్మభూమి సమావేశం నుండి పోలీసులు మహిళలను జుట్టుపట్టుకుని ఈడ్చి, భయాందోళనలను కలుగచేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, మహిళలపై అట్టి క్రూర చర్యకు పాల్పడిన పోలీసు సిబ్బందిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్)**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, మంత్రిగారు చాలా క్లుప్తంగా సమాధానం చెప్పారు. మంత్రిగారంటే మాకు చాలా గౌరవం. ఇటువంటి సమాధానంతో ఆ గౌరవం సన్నగిల్లే పరిస్థితి ఏర్పడింది. ఇది వాస్తవం. సమాధానంలో వారు లేదు అని అన్నారు. సాంకేతికమైన పదజాలంతో సమాధానం చెప్పారో లేక పోలీసు అధికారులు ఇచ్చిన సమాధానం చెప్పే పరిస్థితికి వారు వచ్చారో తెలియదు. ఈ సమాధానం ఖచ్చితంగా తప్పు. వాస్తవం కాదు. జన్మభూమి కార్యక్రమంలో దాదాపు 30, 40 మంది మహిళల సమస్య మీద ఆ ప్రాంతాలలోని శానిటేషన్, మస్కిటో ప్రాబ్లమ్స్ మీద చెప్పాలని వస్తే, వారిని జుట్టుపట్టుకుని ఈడ్చి,బయటకు పంపిన విషయం వాస్తవం. రాజకీయం కోసం చెప్పడం కాదు. వాస్తవంగా మహిళల మీద దాడి జరిగింది. పత్రికలలో వచ్చింది. బాధ్యులయిన పోలీసు అధికారుల మీద యాక్షన్ తీసుకోవాలి. జన్మభూమి కార్యక్రమాలలో చాలా సందర్భాలలో మహిళల మీద చాలా జరిగాయి. చినమడుగు గ్రామం, దేవరపల్లి మండలంలో ఒక మహిళా సర్పంచ్‌ని కొట్టారు. ఎం.పి గారి సమక్షంలోకొట్టారు. కానీ యాక్షన్ తీసుకోలేదు. కేసు పెట్ట లేదు. మహిళల మీద కేసులు పెట్టి అనవసరంగా వేధిస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలు తప్పు. తప్పుడు సమాచారం సరిచేసుకోకుండా, ఇదే సమాధానం మీద నిలబడాలని వారనుకుంటే, విచారణ జరిపిస్తారా? మేము ప్రూవ్ చేస్తాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, వారి ప్రశ్న చూడండి. జుట్టు పట్టుకుని ఈడ్చి, భయాందోళనలను కలుగ చేసిన విషయం వాస్తవమా అన్నారు. ఆ రోజు 3.1.2003. 45వ వార్డ్, కరీమాబాద్‌లో జన్మభూమి కార్యక్రమం నడుస్తోంది. మంత్రిగారు కడియం శ్రీహరిగారి సమక్షంలో నడుస్తోంది. రాజేశ్వర రావు అని బి.జె.పి మేయర్ ఉన్నారు. కమీషనర్ ఉన్నారు. కార్యక్రమం సాగుతోంది. ఆ టైంలో అరికల రాణి నాయకత్వంలో గొడవ చెయ్యడం మొదలు పెట్టారు. పోలీసులు చెప్పారు. రిప్రజంటేషన్ కావలంటే ఇవ్వండి మంత్రిగారికి అన్నారు. అయినా కూడా వినిపించుకోకుండా,గొడవ పెట్టుకుని, ముందుకు వచ్చారు. అక్కడ గల కొంత మంది వారిని ప్రివెంట్ చెయ్యడానికి పోతే, ఇద్దరి మధ్య ఒక సిట్యుయేషన్ వచ్చింది. వారిని పోలీసులు పక్కకు తీసుకుపోయిన సంగతి తెలియచేస్తున్నాను. వారు ప్రెస్‌కు పోతే, ఆ విధంగా తీసుకుపోయారు తప్ప మరొకటి కాదని పోలీసులు కండెమ్ చేస్తూ ప్రకటన ఇచ్చారు. గౌరవ సభ్యులు జన్మభూమి కార్యక్రమాలలో పాలు పంచుకుంటున్నారు. అక్కడ గొడవలు తెస్తే, ఏ విధంగా ఉంటుందో సీన్ మనకు తెలిసిందే. జన్మభూమి కార్యక్రమాన్ని డిస్టబ్ చెయ్యాలనే ఉద్దేశంతో వస్తే, గొడవ చేస్తూనే ఉంటారు. దాని వల్ల పోలీసులు దానిని సబ్‌సైడ్ చెయ్యడానికి, పక్కకు తీసుకుపోవడం చేస్తారు. రిప్రజెంటేషన్స్ ఇవ్వడానికి కోరడం జరుగుతూనే ఉంటుంది. వారు కావాలంటే ఇవ్వవచ్చును. జన్మభూమి వద్దు అనే ధోరణితో ఉండడంతోనే ఇటువంటి సమస్యలు ఏర్పడతాయి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మెంబర్ చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు. అక్కడ పోలీసులు మహిళలను జుట్టు పట్టుకుని ఈడ్చిన విషయం వాస్తవం. కాదంటే ఎంక్వయిరీ చెయ్యమనండి. రుజువు చేస్తామని అంటున్నారు. ఎంక్వయిరీకి సిద్ధమా, కాదా? మగ పోలీసులు ఆడవారిని జుట్టు పట్టుకుని ఈడ్చడం చెయ్యవచ్చని పోలీస్ మాన్యువల్‌లో ఉందా, లేదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఏదయినా గ్యాదరింగ్ ఉంటే, గొడవ జరిగితే పక్కకు తీసుకుపోవడం చేస్తారు. జుట్టు పట్టుకుని ఈడ్చడం కాదు. మహిళా పోలీసులు కూడా ఉన్నారు. వారిని ఉపయోగిస్తారు. లక్ష్మయ్యగారికి తెలుసు. అటువంటి సీన్స్ డిస్క్రైబ్ చెయ్యడం చాలా కష్టం. మాబ్‌తో ఏ విధంగా జరిగిందనేది, ఏ విధంగా పక్కకు పంపారనేది, ఏ విధంగా జరిగిందనేది డిస్క్రైబ్ చెయ్యడం సాధ్యం కాదు. పక్కకు పంపడానికి జరిగింది. డి.ఎస్.పి వెళ్లారు. వారు వచ్చిన తరువాత వెరిఫై చేసి, ప్రెస్‌లో కండెమ్ చెయ్యడం జరిగింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః పోలీసులతో జన్మభూమి నడుపుతున్నారా? ఆడవారు వారి సమస్యల గురించి చెప్పడానికి వచ్చినప్పుడు , ఈ రకంగా చేస్తే, ఇక జన్మభూమి ఎందుకు? ప్రజల సమస్యలు, మహిళల సమస్యలు చెప్పుకునే ప్రయత్నం చేస్తే, జుట్టు పట్టుకుని ఈడ్చడం ఇదెక్కడి న్యాయం? పోలీసులు జుట్టు పట్టుకుని ఈడ్చలేదు అంటే ఎంక్వయిరీ పెట్టండి. సిద్ధంగా ఉన్నామని సభ్యుడు అంటున్నారు. పోలీస్ మాన్యువల్ ప్రకారం ఆడవారిని ఆ రకంగా చెయ్యవచ్చా చెప్పండి. స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు(వర్ధన్నపేట)ః పొన్నాల లక్ష్మయ్యగారు వాస్తవంగా ఆ డివిజన్‌కు సంబంధించిన వారు కాదు. ఎప్పుడూ కూడా జన్మభూమి వద్దని బల్లలు కొట్టడం, జన్మభూమిని బాయ్‌కాట్ చెయ్యడం, అవాయిడ్ చేసి, జన్మభూమి కార్యక్రమాన్ని రద్దు చెయ్యాలనే ప్రయత్నం చెయ్యడం చేస్తుంటే, వారిని అడ్డుకోవడం జరుగుతుంది. లేడీ పోలీసులు కూడా ఉన్నారు. మగ పోలీసులున్నారు. పక్కకు తీసుకుపోయారు. చాలా చోట్ల అదే పని. వారే చేస్తారు. ఏ డివిజన్‌లోనయినా నలుగురయిదుగురు లేడీస్ న్యూసెన్స్ చేస్తారు. లక్ష్మయ్య గారికి తెలిసే అంటున్నారా అనేది అర్థం కావడం లేదు.

ఉ.9.10

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అంటే మీ లెక్క ప్రకారం మహిళలంటే రౌడీలనా? వారికెప్పుడూ ఇదే పని అని అంటే దాని అర్థం ఏమిటి? వాళ్లు మహిళా యాక్టివిస్టులు. న్యూస్ పేపర్లో రిపోర్ట్సు ప్రకారం A group of 30 women activists -- they are women activists. సమాజంలో మహిళలను ఎంకరేజ్ చేయాలి. వాళ్లు తమ ఇబ్బందులను బయటకు చెప్పుకోలేని పరిస్థితి ఉంది. మహిళా యాక్టివిస్టుల గ్రూప్పు ఉన్నారు. మీకింత చిన్నచూపుగా ఉందా? జన్మభూమిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పెద్ద తప్పా? మహిళలు ప్రశ్నిస్తే కూడా తప్పా? ఆ వార్డులో మహిళలైతేనే పోవాలా? పక్క వార్డుల్లోని మహిళలు వస్తే వారిని జుట్టు పట్టుకుని ఛార్జి చేయడం తప్పు కాదంటారా దయాకరరావు గారూ? పైగా వారిని రౌడీలుగా చిత్రీకరిస్తున్నారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, జన్మభూమిలో రిప్రజెంటేషన్సు తీసుకువస్తారు. ఏదైనా ఇబ్బందులుంటే చెబుతూ వుంటారు. అవి జరగలేదని చెబుతారు. వాటిని వెల్‌కం చేస్తాము. చాలా జన్మభూమి కార్యక్రమాలలో ఇది జరుగుతూ వుంటుంది. జన్మభూమి మాకు వద్దని గొడవ పెట్టడం, దానిని డిస్టర్బు చేయాలని చూడటం వల్ల ఈ సంఘటనకు దారి తీసింది. గౌరవ పెద్దలు ఆలోచన చేయాలి. అక్కడ మంత్రి కడియం శ్రీహరి గారు ఆ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. అది ఎక్స్‌ట్రీమిస్టుల ఎఫెక్టెడ్ గ్రామం. చాలా గొడవ పెట్టి, ఎంత చెప్పినా వినకుండా వుంటే, పక్కకు తీసుకుపోయారు. శ్రీ హరి గారికి థ్రెట్ ఉంది. లక్ష్మయ్య గారికి కూడా తెలుసు. అందువల్ల పోలీసులు కొంచెం దూరం పెడతారు. ఎవరు పోయినా థ్రెట్ పర్సన్స్ గురించి ఎక్స్‌ట్రా కేర్ తీసుకుంటారు. ఇంటెన్షనల్‌గా పోలీసులు వాళ్లను ఇబ్బంది పెట్టే క్వశ్చన్ లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :– మేము అడిగినదానికి సమాధానం రాలేదు. హోంమినిస్టర్ గారు చాలా కష్టపడుతున్నారు దీనిని సమర్థించుకోడానికి. నక్సలైట్సు ప్రాబ్లెం ఉంది కాబట్టి, మినిస్టరు గారికి థ్రెట్ ఉంది కాబట్టి మహిళలను జుట్టు పట్టుకుని ఈడ్చేరని అంగీకరిస్తున్నారన్న మాట. మేము అడిగేది, మహిళలను జుట్టు పట్టుకుని ఈడ్చిన మాట వాస్తవమా కాదా అంటే కాదన్నారు. నక్సలైట్స్ అంటున్నారు, థ్రెట్ పర్సన్ ఉన్నారంటున్నారు. ఇది డొంక తిరుగుడు సమాధానం. మేము ఖచ్చితంగా నిరూపిస్తాము మీరు విచారణ చేయిస్తారా?

శ్రీ ఇ. దయాకరరావు :– అధ్యక్షా, వారికి వాస్తవాలు తెలుసో తెలియదో. జన్మభూమి అంటే ఏ డివిజనుకు ఆ డివిజను వారే పాల్గొనేది. వేరే డివిజను వారు జెండాలు పట్టుకుని వచ్చారు. మీరు రౌడీలంటారా, శిగలు పట్టుకున్నారా అంటున్నారు. ఇవన్నీ తప్పుడు ఆరోపణలు. దీనిని బట్టి అర్థం అవుతోంది మీకు మహిళలంటే ఎంత గౌరవమో.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– మహిళా యాక్టివిస్టులు ఎక్కడైనా ఒక గ్రామానికి, పట్టణానికి సంబంధించిన వారు వేరే వార్డుకి పోతే వారిని జుట్టు పట్టుకుని లాగమని మీ పోలీస్ మాన్యుమల్ కేటగారికల్‌గా చెబుతోందా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :– ప్రతిపక్ష నాయకులు మరీ ఇంత అన్యాయంగా మాట్లాడితే ఎట్లా? డిస్టర్బెన్సు అవుతోందని, ఆ సీను చెప్పాను. డిస్టర్బెన్సు కాకుండా పక్కకు తీసుకువెళ్లారని చెబుతున్నాను. అంతే తప్ప వాళ్లను లాక్కువెళ్లమని మాన్యువల్‌లో ఉందా అంటే అది సాధ్యమా? ఎక్కడా ఉండదు. పీస్‌ఫుల్‌గా ఎట్మాస్ఫియర్ క్రియేట్ చేయడానికి పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు.

## వ్యవసాయ కనెక్షన్లకు హైవోల్టేజ్ పంపిణీ వ్యవస్థ

ప్రశ్న నెం. 224(7081)

శ్రీమతి జి. ఉమ – గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో వ్యవసాయ కనెక్షన్ల కొరకు హైవోల్టేజి పంపిణీ వ్యవస్థను ప్రారంభిస్తారనే విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, దీనిని ఎప్పుడు ప్రారంభిస్తారు?

**ఇంధనం, బొగ్గు, బాయిలర్ల శాఖామంత్రి (శ్రీ కె. సుబ్బారాయుడు):–**

అ) అవునండీ. రాష్ట్రంలో వ్యవసాయ కనెక్షన్లకు హైవోల్టేజీ పంపిణీ వ్యవస్థను అమలు పరిచే ప్రతిపాదన ఉన్న విషయం వాస్తవమే.
ఆ) వ్యవసాయ కనెక్షన్లకు హైవోల్టేజీ సరఫరా వ్యవస్థ కార్యక్రమం అమలును 2003–04 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించడం జరుగుతుంది.

డా. (శ్రీమతి) జి. ఉమ :– అధ్యక్షా, లైన్ లాసెస్ తగ్గించి, వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్‌ను ఇవ్వడానికి హైవోల్టేజి డిస్ట్రిబ్యూషన్ సిస్టంను 2003లో ప్రారంభిస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ కొత్త విధానాన్ని అన్ని సబ్ స్టేషన్సులో అమలు చేస్తారా? అన్ని వ్యవసాయ కనెక్షన్సుకు ఒకే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరుగుతుందా? లైన్‌లాసెస్ ఎంతమటుకు ఈ వ్యవస్థ ద్వారా తగ్గించడం జరుగుతుంది? లైన్ లాసెస్ తగ్గినపుడు ఎంత విద్యుత్‌ను ఆదా చేయడం జరుగుతుంది?

శ్రీ కె. సుబ్బారాయుడు :- అధ్యక్షా, 2003-04 సంవత్సరానికి ముందుగా రూ.192 కోట్లతో దీనిని మంజూరు చేయడం జరిగింది. దీనితో 4,260 ట్రాన్స్‌ఫార్మర్లను మార్పు చేయడానికి అవకాశం ఉంది. దీని మూలంగా కొత్తగా పెట్టే విధానంలో 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ల బదులు 15 కెవి, 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తాము. దీని మూలంగా ఒక ట్రాన్స్‌ఫార్మర్ మీద 20 లేక 30 మంది రైతులకు బదులు కేవలం ముగ్గురు లేక నలుగురు రైతులు ఉండే పరిస్థితి ఉంటుంది. అంటే 3 లేక 4 మోటార్సు ఉండటం వల్ల ట్రాన్స్‌ఫార్మర్ లోడు ఉండదు కనుక ఆ ఏరియాలో ఎక్కువ లోడు పడకుండా ఆ రైతులే బాధ్యత తీసుకోడానికి అవకాశం ఉంటుంది. 11 కెవి ఫీడరు మీద సప్లయి జరుగుతుంది కాబట్టి, మంచి వోల్టేజి పవర్ సప్లయి జరుగుతుంది. దీని మూలంగా వోల్టేజెస్ కరెక్టుగా 100 శాతం పవర్ సప్లయి చేయగలుగుతాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని 4 క్లారిఫికేషన్సు అడుగుతున్నాను. ఒకటి, ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి సంబంధించి అన్ని మోటర్సుకూ అవసరం ఉన్నంత మేరకు పూర్తి వోల్టేజితో ఈ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్సు ద్వారా సప్లయి చేయడానికిని ఎంత ఖర్చు అవుతుంది?

రెండవది, ఈ డబ్బు ఎక్కడ నుంచి సమీకరిస్తున్నారు? అది మంజూరు అయిందా? మూడవది, ఈ స్కీము ఎప్పటి లోగా పూర్తి చేస్తారు?

ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి ట్రాన్స్‌ఫార్మర్సు ఇస్తామంటున్నారు. ఈ మధ్యకాలంలో ఇచ్చిన ట్రాన్స్‌ఫార్మర్సు చాలా నాసి రకమైనవి. మీ దృష్టికి గాని అది వచ్చిందా? దానికి కారణాలేమిటి?

అలాగే, మీరు ట్రాన్స్‌ఫార్మర్లు శాంక్షన్ చేస్తున్నారు. కాని ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కి రూ.10 వేలు లంచం ఇవ్వనిదే మీ ఇంజనీర్లు ఛార్జి చేయడం లేదు. ఒకవేళ మీ దృష్టికి వచ్చిందా? అలాగే మెటీరియల్ ఇవ్వడం లేదు. ఛార్జి చేయడం లేదు. అందుకొరకు మీరు తీసుకుంటున్న చర్యలేమిటి? లో వోల్టేజితో దెబ్బ తిన్న మోటర్సు లక్షలాది ఉన్నాయి. వాటికి రైతులకు కాంపెన్సేషన్ ఇస్తారా?
ఉ 9 20

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, మంత్రిగారు 2003-2004 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభిస్తామని అన్నారు . నా నియోజకవర్గంలో ధర్మారం, పేరూరులలో 60 కనెక్షన్లు ఉన్నాయి . ఈ సంవత్సరం , యావరేజ్‌గా రైతుకు 5హెచ్‌పి మోటారు ఉన్నా మొత్తం 300 హెచ్‌పి ఉన్నా ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ పెట్టడం వలన పంట లాస్ అయింది . రైతాంగానికి దిక్కుతోచని పరిస్థితి ఉంది . దీనిని ఎప్పటిలోగా రెక్టిఫై చేస్తారు ? మూడు నాలుగు మోటార్లు కలిపి రైతులకు ఇస్తామని అంటున్నారు . ఎప్పటిలోగా ఇస్తారు ?

శ్రీ కె సుబ్బారాయుడు ః అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్రంలో అగ్రికల్చర్‌కు ప్రత్యేకించి 1 లక్ష ట్రాన్స్‌ఫార్మర్స్ ఉన్నాయి . వీటిని ఈ ఆర్థిక సంవత్సరంలో 15 కెవి లను 20 కెవిగా మార్పుచేసి నాలుగయిదు సంవత్సరాలలో పూర్తిచేయాలని ప్రోగ్రాం చేస్తున్నాము . పూర్తిగా ట్రాన్స్‌ఫార్మర్స్ మార్పు చేయరాలంటే రు 4,500కోట్ల పెట్టుబడి అవసరం ఉంటుంది . మనం ప్రతి సంవత్సరం రు 500 కోట్లు లేకపోతే రు. 1000 కోట్ల ఫైనాన్స్ టై అప్ చేసుకుని ముందుకు తీసుకుని వెళతామని మీ ద్వారా మనవిచేస్తున్నాను . ఈ రోజు మన రాష్ట్రంలో 15 కెవి పెడితే దాదాపు 9 లక్షల ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటుచేయాలి . 20, 15 కెవి మిక్స్ చేసిపెడితే 6, 7 లక్షలు అవసరం ఉంటుంది . ఫేజ్డు మ్యానర్‌లో త్వరగా వీటిని పూరిచేస్తామని తెలియజేస్తున్నాను . ఇప్పుడు ఉన్న ట్రాన్స్‌ఫారమ్స్ నాసిరకం అని చెప్పారు . ఇది వాస్తవం కాదు . అటువంటివి ఉంటే వెరిఫై చేయించి సరైన చర్య

తీసుకుంటామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఇంజనీర్లు లంచాలు తీసుకుంటున్నారు అని చెప్పారు . ఆ రకమైన అవకాశం లేకుండా, అన్నివిధాల ఖచ్చితమైన చర్యలు తీసుకుంటాము . చాలామంది ఇంజనీర్ల మీద యాక్షన్ తీసుకున్న విషయం గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . రాజయ్యగారు వారి కానిస్టిట్యుయెన్సీలో వోల్టేజి బాగాలేదు , ఈ కార్యక్రమం ఎప్పుడు పూర్తి అవుతుంది అన్నారు . రాష్ట్రవ్యాప్తంగా సిస్టం ఇంప్రూవ్ చేయడానికి ఈ సిస్టం పెట్టాము . ఎల్‌టి ఫీడర్స్ మీద వోల్టేజి తగ్గుతుంది . హెచ్‌డి ద్వారా 11 వేలు సప్లయి చేసినా వోల్టేజి బాగుంటుంది . రాష్ట్రవ్యాప్తంగా సరఫరాలో పవర్ క్వాలిటీ పెంచాలని ఈ ఈ స్కీము ఏర్పాటుచేయడం జరిగిందని మీద్వారా తెలియజేస్తున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : మేడమ్, మంత్రిగారి సమాధానం చాలా కాంట్రడిక్టరీగా ఉంది . లో వోల్టేజి సమస్యను అధిగమించడానికి రు 4000 కోట్లు కావాలని మంత్రిగారు అన్నారు . ఈ సంవత్సరం రు 292 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు . 4 సంవత్సరాలలో పూర్తిచేస్తామని అన్నారు . ఎలా సాధ్యం అవుతుంది . మాకు లెక్కలు వచ్చు . ట్రాన్స్‌ఫార్మర్స్ నాసిరకం కాదని అంటున్నారు . మీరు ఫీల్డ్ మీదకు రండి . అసెంబ్లీ అయిన తరువాత నా కానిస్టిట్యుయెన్సీకి వస్తారా ? చెప్పండి . వందలాది ట్రాన్స్‌ఫార్మర్స్ చూపిస్తాను . దయచేసి మీరు వస్తే మేము ప్రూవ్ చేస్తాము . సభాసంఘం వద్దు . మీరు రండి .

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉండడం వలన ధర్మారం, పేరూరు గ్రామాలలో ఎకరం రెండు ఎకరాలకు కూడా డిజిల్ జనరేటర్ పెట్టి వ్యవసాయం చేసుకుని నష్టపోయారు . దానికి నష్టపరిహారం ఇస్తారా ?

శ్రీ కె సుబ్బారాయుడు : మేడమ్ స్పీకర్, మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేయడం జరిగింది . రు 4,500 కోట్లతో పూర్తిస్థాయిలో 11 కెవి డిస్ట్రిబ్యూటరీ సిస్టం హెచ్‌డి ద్వారా సప్లయి చేయాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ స్కీము ఏర్పాటుచేశాము . ప్రతి సంవత్సరం రు 1500 కోట్లు ఈ డిస్ట్రిబ్యూషన్ సిస్టం మీద ఖర్చుచేస్తున్నాము . మొదట ఈ సంవత్సరం రు 192 కోట్లు, అదనంగా ఫైనాన్సియల్ టై అప్ చేసి దీనిని చేయడానికి ప్రభుత్వ, ట్రాన్స్‌కో పరంగా ఏర్పాటుచేస్తున్నాము.. రఘువీరా రెడ్డిగారు, రాజయ్యగారు గానీ వారికి చెప్పేది హైదరాబాదులోనే ఉండడంలేదు, జిల్లాల్లో తిరుగుతున్నాము, కానిస్టిట్యుయెన్సీలలో తిరుగుతున్నాము . వోల్టేజి పరిస్థితి గమనిస్తున్నాము . లో వోల్టేజి వున్నచోట ఈ సంవత్సరం వేలకొలదీ ట్రాన్స్‌ఫారమ్స్ ఇచ్చి ఆదుకున్నాము . అనంతపూర్ జిల్లాలో ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ ఈ ఆర్థిక సంవత్సరంలో ఇస్తున్నామనే విషయం మన డిమాండ్స్‌లో క్లియర్‌గా చెప్పిన విషయం తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## నల్గొండ జిల్లాలోని షాలి గౌరారం – సపుల్ల గూడెం రోడ్డుకు మరమ్మత్తులు

ప్రశ్న నెం . 225(7ఢ180)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్), సున్నం రాజయ్య – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) శాలి గౌరారం మండల ప్రధాన కార్యస్థానం, చిత్తలూరు నుండి నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గంలోని సవులగూడెం వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు స్థితి చాలా అధ్వాన్నంగా వున్న విషయం ప్రభుత్వానికి తెలుసా ? అయితే దానిని మరమ్మతు చేయడానికి అవసరమయ్యే మొత్తం ఎంత ?

ఆ) ఆ రోడ్డును ఎప్పటిలోగా పునరుద్ధరించి, రాకపోకలకు సురక్షితమైనదిగా చేయడం జరుగుతుంది ?

**రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):**

అ మరియు ఆ) అవునండీ . రోడ్డు మొత్తం పొడవు 7 కి . మీ లు . ఈ 7 కి . మీల రోడ్డులో 1 . 6 కి మీలు కంకర రోడ్డు, 5 .4 కి .మీలు కంకర లేని రోడ్డుగా వుంది . ఈ రోడ్డును 1999 మేలో పంచాయతీరాజ్ శాఖ నుండి స్వాధీనం చేసుకోవడమయింది . ప్రస్తుతం ఈ రోడ్‌ను సాధారణ మరమ్మతులతో నిర్వహించడమయింది . దశలవారీగా మెరుగుదల పనులను నాబార్డు నిధులతో చేపట్టడమవుతుంది .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మంత్రిగారు వాస్తవాలు ఒప్పుకున్నందుకు ముందుగా వారికి ధన్యవాదాలు . ఒక విషయం తమరిద్వారా అడిగేది, శాలిగౌరారం మండలంలో 30 శాతం జనాభా దాదాపు 5 గ్రామాలలో కొండారం, మాదారం, వంగమర్తి, ఇటుకలపాడు, వూటుకూరు ల నుండి మండల కేంద్రానికి రాకపోకలు లేక ఇబ్బంది పడుతున్నారు . దీనికి టేకెన్ ఓవర్ రోడ్ ఎప్పటిలోగా పూర్తిచేస్తారు ? మంత్రిగారు దానకర్ణుడు లాంటివారు . మీరు తెచ్చే అప్పులో నాకు హక్కు ఉన్నా కవచకుండలాలు నేను అడగను . ఈ రోడ్ ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారు ? చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః అధ్యక్షా, శాలిగౌరారం– కడపర్తి నుండి ఆర్ అండ్ బి బిటి రోడ్ ఉంది . ఇది టేకెన్ ఓవర్ రోడ్ . 18 వేల కిలోమీటర్లు చేశాము . ఫేజ్డు మ్యానర్‌లో పూర్తిచేస్తాము .

శ్రీ నోముల నర్సింహయ్య ః మంత్రిగారిని కోరేది, మండలానికి 30 శాతం ప్రజలు దూరంగా నివసిస్తున్న పరిస్థితి, రవాణా ఇబ్బంది ఉంది . అంతో ఇంతో బాగా పండే గ్రామాలు కాబట్టి ఎప్పటిలోగా చేస్తారు ? దయచేసి ఒకటే మాట చెప్పండి . ఇందులో పోయేది లేదు . భేషజానికి పోవద్దు . తలచుకుంటే చేయడానికి శక్తి ఉంది . కోట్లు తెస్తున్నారు ఒక కోటి పెడితే సరిపోతుంది . తమరిద్వారా ఈ లాభం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః అధ్యక్షా, గౌరవసభ్యులకు అప్పుచేసిన డబ్బులలో రు 6 కోట్లు ఇచ్చాము . పనులు జరుగుతున్నాయి . వాటిని కూడా తెచ్చి తప్పకుండా పూర్తిచేస్తాము . అప్పులు చేస్తే రుణాంధ్ర అంటారు . రోడ్లు మాత్రం అప్పులు తెచ్చి చేయాలని అంటారు .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మంత్రిగారిని కోరేది చేస్తారా ? చేయరా ? 30 శాతం ప్రజలు దూరంగా ఉన్న పరిస్థితి ఉంది . దానికి సమయం పెట్టండి . ప్రతిసారీ లిస్ట్‌లో వస్తుంది . ఇప్పటికి మూడు సంవత్సరాలు దాటింది . ఈ సంవత్సరం ఐపోతే వచ్చే సంవత్సరం నుండి ఎన్నికల జాతరలో పడతాము . అవుతుందా కాదా స్పష్టంగా చెప్పండి .

శ్రీ సున్నం రాజయ్య : మంత్రిగారు టేకెన్ ఓవర్ రోడ్లు దశలవారీగా చేస్తామని చెప్పారు . గత సంవత్సరం పంచాయతీరాజ్ నుండి ఆర్ అండ్ బి తీసుకున్న రోడ్లు ఇంతవరకు చేయలేదు . ఈ బదలాయించబడి పెండింగ్‌లో వున్న రోడ్లను ఎప్పటిలోగా చేస్తారు ?

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి): అధ్యక్షా, విజయనగరం పాలకొండ రోడ్ వెడల్పు చేసేదానికి ఎస్టిమేట్ తయారుచేసి రు 7 కోట్లతో టెండర్లు కాల్‌ఫర్ చేసి ఆపివేశారు .
ఉ.9.30

ఆ తరువాత నేను కూడా ఒక రిప్రజంటేషన్ ఇచ్చాను. అందులో టెక్నికల్‌గా ఎస్టిమేషన్‌లో తప్పు వుందని ఆపామని అన్నారు. తరువాత ఇంతవరకూ టెండర్లు పిలవలేదు. దయచేసి విజయనగరం, పాలకొండ రోడ్డు హెవీ ట్రాఫిక్ రోడ్ కాబట్టి దానిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. రోడ్డు మొత్తం 18,000 కి.మీ. పొడవు వుంది. దానిని మొత్తం పూర్తి చేయాలంటే రు.5000 కోట్లు కావాలి, ఒకేసారి చేయడం సాధ్యం కాదు. ప్రతి సంవత్సరం వచ్చే డబ్బులతో, ప్రయారిటీనిబట్టి చేస్తున్నాము. ఈ సంవత్సరం కూడా రు.1.75 కోట్లతో వేరే రోడ్‌ను నక్రేకల్లు కాన్స్టిట్యుయెన్సీలో చేయడం జరుగుతోంది. ప్రతి కాన్స్టిట్యుయెన్సీలో ఇంపార్టెన్స్‌ను బట్టి తీసుకోవడం జరుగుతోంది. అట్లాగే దీనిని కూడా తీసుకుంటాము. గద్దె బాబూరావు గారు టెండర్లు గురించి అడుగుతున్నారు, వేరే ఫార్మ్‌లో వస్తే దానికి సమాధానం చెబుతాను.

## నెల్లూరు జిల్లాలో కల్తీ ఎరువులు

ప్రశ్న నెం.226(6283)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి – గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రభుత్వం రైతులకు నష్టాన్ని కలుగజేస్తున్న కల్తీ ఎరువుల తయారీ కేంద్రాలను కనుగొన్న విషయం వాస్తవమేనా ?
ఆ) అయితే నెల్లూరు జిల్లాలో కల్తీ ఎరువులను తయారు చేస్తున్న వారిపై తీసుకున్న చర్య ఏమిటి ?
ఇ) నెల్లూరు జిల్లాలో కల్తీ ఎరువుల వల్ల రైతులకు రు.150 లక్షల నష్టం వాటిల్లిన విషయం వాస్తవమేనా ?

**వ్యవసాయశాఖా మంత్రి ( శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు )**

అ) అవునండీ.

అ)	ఈ క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది.

1. లైసెన్స్ లేని ఒక గొడౌన్ నుండి 473 సంచుల నకిలీ ఎరువులను జప్తు చేయడం జరిగింది.

2. లారీలతోపాటు 91 సంచుల ప్రమాణీకరించని డి.ఎ.పి.ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎఫ్.ఐ.ఆర్.ను దాఖలు చేయడమైంది.

3. నెల్లూరు, డేకురాపల్లిలోని మెసర్స్ శ్రీ వెంకటేశ్వర అండ్ కంపెనీ రిజిస్ట్రేషన్ ధృవపత్రాలను రద్దు చేయడమైంది.

4. కంపెనీ ప్రొప్రైటర్ శ్రీ ఎ.రంగారావును అరెస్ట్ చేయడం జరిగింది. తదనంతరం బెయిలుపై విడుదల చేయడమైంది. పోలీసు అధికారుల దర్యాప్తు పూర్తయిన వెంటనే కోర్టులో ఛార్జ్‌షీటును దాఖలు చేయడమవుతుంది.

ఇ)	ఏ మేర నష్టం వాటిల్లిందో ఆ పరిమాణాన్ని అంచనావేయడం కష్టసాధ్యం.

అధ్యక్షా, రంగారావునే కాకుండా కోళ్ల ఫార్మ్ యజమానులైన కె.సుబ్బరాజు, పోలూరి బాలయ్య, పోలూరి ముత్యాలయ్య లను కూడా అరెస్ట్ చేయడం జరిగింది. అదే విధంగా అతనికి అక్రమ వ్యాపారంలో సహకరిస్తున్న పసల వెంకట సుధాకర్‌ని కూడా అరెస్ట్ చేయడం జరిగింది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, నమస్కారం. మంత్రిగారి సమాధానం చాలా జాగ్రతలు తీసుకుని చెప్పారు. ఊరి పేర్లు, ఎక్కడ గొడౌన్స్ వున్నాయి, ఎక్కడ దొరికింది, ఎవరి దగ్గర దొరికింది అనే వివరాలను కొద్దిగా తప్పించేసి చెప్పారు. అట్లా అయినా పరవాలేదు. దోషులు శిక్షించబడాలి అనేదే మా ఆలోచన. వాస్తవంగా 40 ఏజన్సీస్‌తో సంవత్సరానికి 10000 మెట్రిక్ టన్నుల కల్తీ వ్యాపారం నెల్లూరులో జరుగుతోంది. దీనికి దాదాపు రు.25000 కోట్లు ఖర్చవుతోంది. ఈ వ్యాపారం నెల్లూరు, చిత్తూరు, కడప, ప్రకాశం జిల్లాలకు బాగా వ్యాపించింది.

అయితే కల్తీ ఎరువులను పట్టుకున్న ఇన్‌సిడెంట్ జరిగిన తరువాత దాదాపు 8 లారీల గన్నీ బ్యాగ్స్ మీద కంపెనీ ముద్రలు వున్నాయి, వట్టి గన్నీ బ్యాగ్స్ మాత్రమే కాలువలలో దొరికాయి. అది కూడా ఒక ప్రాంతంలోని కాలువ కాదు, సర్వేపల్లి, జవహర్‌సాబ్ కాలువ, ఉమారెడ్డి గుంట ప్రాంతాలలో వేల సంఖ్యలో గన్నీ బ్యాగ్స్ దొరికాయి. ఈనాడు పత్రికలో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకుని కలెక్టర్‌గారు, అడిషనల్ ఎస్.పి., అగ్రికల్చర్ డైరక్టర్ అక్కడకు వెళ్లి రెయిడ్ చేసారు. ఆ ఎఫ్.ఐ.ఆర్.ను కనుక పరిశీలిస్తే, అందులో ఎక్కడా కూడా లారీని పట్టుకున్నట్లు లేదు. నా దగ్గర ఎఫ్.ఐ.ఆర్. కాపీ వుంది. మంత్రిగారి సమాధానంలో 473 బస్తాల ఎరువుల విషయం కాని, ఖాళీ సంచుల విషయం కాని, ఎక్కడా పొందుపరచలేదు.

అదే విధంగా దొరికిన రసాయిన పదార్థాలు విజయవాడ నుంచి వస్తున్నాయి. నకిలీ ఎరువులను ఏ మేరకు తయారు చేస్తున్నారో కూడా ఎవరికీ అర్థం కాదు. నెల్లూరు జిల్లాలో అమ్ముడు పోయే ఎరువులలో 40 శాతం నకిలీవే. ఈ విషయాలు అందరికీ తెలుసు. పత్రికలలో అన్ని వివరాలూ వచ్చాయి. వీరి లెక్కల ప్రకారం దాదాపు రు.100 కోట్ల మేరకు రైతులు నష్టపోయారు. మంత్రిగారి సమాధానంలో అది అంచనా వేయడానికి వీలు లేదని అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారి లెక్కల ప్రకారం వీటిని అంచనా వేయలేకపోతే వేయలేకపోయారేమో కాని, నకిలీ ఎరువుల వ్యాపారస్తులు కరెక్ట్‌గా లెక్కలు వెసారు. రైతులు రు.100 కోట్ల మేరకు నష్టపోయారు. అందువల్ల గోదావరి ఫెర్టిలైజర్స్, నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీల యొక్క సేల్స్ పూర్తిగా పడిపోయాయి.

మెట్ట ప్రాంతాలలో మినుము పంట వేసిన వారు 90 శాతం నష్టపోయారు. మినుము పంట పీకిన ధర కూడా రాకుండా పోయిన పరిస్థితులు వున్నాయి. వింజమూరులో కొన్ని వేల ఎకరాలలో వేసిన చెరకు పంటకు డి.ఎ.పి. వేసారు. ఆ చెరకు పంట

పోయింది, తమలపాకు పంట 700 ఎకరాలలో వేస్తే, కనీసం నెల రోజులకు కూడా ఈల్డ్ రాలేదు. అటువంటి పరిస్థితులలో బాలాయపల్లి మండలంలో కాని, సైదాపురం మండలంలో కాని, తిల్లపూర్ మండలంలో కాని, డి.ఎ.పి., పొటాషియం, జింక్‌ల పరిస్థితి చాలా దారుణంగా వుంది. వెంకటాచలంలో అయితే ఒక ఎరువుల యజమాని నుంచి పట్టుకున్నారు.

అల్లిపురంలో అయితే, అధ్యక్షా, అల్లిపురం ఊరి పేరును దాచిపెట్టడానికి చాలా ప్రయత్నం చేసారు. రాష్ట్రమంతా తెలుసు. అల్లిపురం ఎరువులకు చాలా ప్రాముఖ్యత చెందింది. అటువంటి ఎరువులను పట్టుకోగానే వెంకటాచలం ఊరికి వాటిని తరలించి, వివిధ గ్రామాలలో వుండే కొంతమంది రైతుల ఇళ్లకు చేరవేసారు. దానిని కూడా పట్టుకున్నారు. దొంగ సర్టిఫికెట్ ఇచ్చారు. దాదాపు అల్లిపురంలో వుండే కోళ్ల ఫార్మ్ అన్నీ కూడా ....

( అంతరాయం )

నేను ఎవరి గురించీ మాట్లాడడం లేదు. నేను దీనిని రాజకీయం చేయదలచుకోలేదు. ఇది రాజకీయమైతే ఈ కేసు పోతుంది. అందుకని నేను దీనిని రాజకీయం చేయదలచుకోలేదు. రాజకీయాలకు అతీతంగా వుండాలి, రైతుల శ్రేయస్సు కోరాలనేదే నా అభిప్రాయం. అల్లిపురం ఊళ్లో వుండే కోళ్ల ఫార్మ్స్ అన్ని కూడా కల్తీ ఎరువుల గొడౌన్స్‌గా మారిపోయాయి. అదే విధంగా ఈ ఇష్యూకి సంబంధించి, ఒక్క అగ్రికల్చర్ ఆఫీసర్‌ని కూడా సస్పెండ్ చేయలేదు, ఇంత ఘోరం జరిగినా కూడా. అగ్రికల్చర్ ఆఫీస్‌లో సలహాలు ఇవ్వడం మానివేసారు. లంచాలు మాత్రమే తీసుకునే పరిస్థితి వుంది.

ఇక మంత్రిగారు కేసుల గురించి చెప్పారు. ఐ.పి.సి. సెక్షన్ 420 క్రింద కేసు నమోదైంది. It is a terrible offence Madam. అసలు ఎడల్టరేషన్‌కు సెక్షన్ 32 (ఎ) క్రింద ఎందుకు కేసు బుక్ చేయలేదని అడుగుతున్నాను. అదే విధంగా వీరి మీద ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ సెక్షన్ 3, ఫెర్టిలైజర్స్ కంట్రోల్ ఆర్డర్ క్రింద ఎటువంటి పరిస్థితులలో కూడా కేసు నమోదు కాలేదు. అక్కడ లోకల్ సి.ఐ., శంకర్ రెడ్డి, కలెక్టర్, ఎస్.పి. వస్తున్నారు, మీ గొడౌన్స్ రెయిడ్ చేస్తున్నారని వారికి ఇన్‌ఫర్మేషన్ ఇచ్చి ఇష్యూనంతా ప్రక్క దారి పట్టించారు.

మేడమ్ స్పీకర్ ః మీరు అడిగిన దాంట్లో ప్రశ్న ఏమైనా వుందా, ప్రశ్న అడగండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అడిగేస్తానమ్మా. ఇప్పుడు ప్రశ్నే వేస్తాను. ఈ అల్లిపురంలో కరెక్ట్‌గా మంత్రిగారి ఇంటి .........
MADAM SPEAKER: I don't allow. You give notice and then speak.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః ఒ.కె. అమ్మా. ఆ పేరే ఎత్తను. అల్లిపురం మంత్రిగారి గ్రామమని అన్నాను. అల్లిపురం నడిబొడ్డున నిలబడి ఎటువైపు చూసినా ఈ గొడౌన్స్ కనబడతాయి.
ఉ.9.40

కొన్ని వందలాది లారీలు దాదాపు మూడు నెలల నుండి అక్కడి నుండి తరలిస్తూ ఉంటే, అది ఎవరికీ తెలియదు అంటేవ ఎలా? మాకు వచ్చిన రిపోర్ట్ ప్రకారంగా, పత్రికల్లో వచ్చిన దాని ప్రకరంగా ఇలా ఉంది.

మేడమ్ స్పీకర్ : పంపించండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : పంపిస్తాను. దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ వారి మీద ఏమి చర్య తీసుకున్నారు? ఎరువులు పట్టుకుంటే దానిని తనిఖీకి పంపించిన తరువాత ల్యాబ్ రిపోర్టు ఏమి వచ్చింది? సిబిసిఐడి ఎంక్వయిరీ వేశామని మంత్రిగారు మా జిల్లాలో డిసెంబరు ఆరవ తేదీన ప్రకటించారు. అయితే దాని ఛార్జ్‌షీట్ ఈనాటి వరకు ఎందుకు ఫైల్ చేయలేదు? నవంబరు 11వ తేదీన జరిగిన ఈ సంఘటనకు ఈనాటి వరకూ ఛార్జ్ షీట్ ఎందుకు ఫైల్ చేయలేదు. సెప్టెంబరు 11వ తేదీన వరల్డ్ ట్రేడ్ సెంటర్ కూలిపోవడం ప్రపంచంలో అందరికీ తెలిసిన విషయమే. అదే విధంగా 17వ తేదీన నెల్లూరు జిల్లాల రైతుల ఆశా సౌధాలు ఓసామాబిన్‌లాడెన్ వల్ల కూలిపోయాయి.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు : తమ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసేదేమంటే ఇందులో ఏ విధమైన రాజకీయ ప్రమేయం లేకుండా దోషుల మీద తగు చర్య తీసుకోవాలని, అలాగే రైతుల ప్రయోజనాలను కాపాడాలని చెప్పిన విషయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అదే దృష్టితో ప్రభుత్వం కూడ కృషి చేస్తుందని తమ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. 17వ తేదీన పత్రికలో ఈ వార్త రాగానే వెంటనే కలెక్టర్, అలాగే వ్యవసాయ శాఖకు సంబంధించిన వారు వెళ్లి ఈ గుడిపల్లిపాగు గ్రామంలో ఒక కోళ్ల ఫారమ్, డీఫంక్ట్ అయిన గోడౌన్‌లో 473 బస్తాలు, 20-20, 16-20 ఎంఓపి ఇవి సుమారుగా రూ. 1,59,000ల విలువైనవి అనాథరైజ్డ్ స్టాక్‌ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. పోలూరు సుబ్బయ్య, పోలూరి ముత్యాలయ్య అనే వారి దగ్గర రంగారావు అనే వ్యాపారి అద్దెకు తీసుకున్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. సెక్షన్ 6 ఏ, సబ్ సెక్షన్ 1 ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద కేసు దాఖలు చేయడం జరిగింది.

దాని ప్రకారంగా ఈ స్టాక్‌ను సీజ్ చేసుకొని సేఫ్ ప్లేస్‌లో పెట్టడం జరిగింది. అలాగే 19న మరొక 72 బస్తాలు రావూరివారి ఖండ్రిక అనే గ్రామంలో ఆగిపోయిన లారీలో టి.పి. గూడూరు మండలం విలేజ్ హ్యామ్లెట్ ఆఫ్ మరికొండలో దొరికితే లారీని, స్టాక్‌ను సీజ్ చేయడం జరిగింది. 19వ తారీఖు లారీలోని కొన్ని బస్తాలను తీసుకెళ్లిన రైతుల నుండి తెప్పించి శ్యాంపుల్స్ పంపించడం జరిగింది. ఈ విధంగా వెంటనే మొత్తం బస్తాలు జె.సి. దగ్గర, ఎం .ఏ.ఓ., టి.పి. గూడూరు మండలం, 6-ఏ 1 సెక్షన్ ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద దాఖలు చేసి 98 బస్తాలు కాన్ఫిసికేట్ చేయడం జరిగింది. అలా చేసిన వాటి విలువ మొత్తం ప్రభుత్వ అకౌంట్‌కు జమ చేయడం జరిగింది. దీనిలో అక్కడ ఎ.డి.ఏ., నెల్లూరు, అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఉదయగిరి ద్వారా వెంటనే రంగారావు, వేంకటేశ్వరరావు అండ్ కంపెనీ, సర్టిఫికేట్ ఆఫ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు అండ్ టేకూరుపల్లిలో హోల్‌సేల్ అండ్ రిటేల్ లైసెన్సుని క్యాన్సిల్ చేయడం జరిగింది.

ఇలా కలిపినతను పసల సుధాకర్‌రావు. ఎవరయితే కోళ్ల ఫారమ్‌లో 16-20, 20-20 రేటు కన్నా డిఏపి వాల్యు సుమారు రూ.100 ఎక్కువ ఉంటుంది. 16-20, 20-20 వీటిని డిఏపి బ్యాగ్‌లో కుట్టడం ద్వారా అక్రమంగా బస్తాకి దాదాపు రు.100, 120 లు అక్రమంగా లాభం ఆర్జించడం కోసం చేసిన పని ఇది. పొటాషియం కూడ ఆ రంగుతో కలిసిపోయే రంగు ఇసుకను ఒక్కొ బస్తాలో 4 చిప్పల ఇసుక కలిపామని అక్కడ పని చేసిన కూలీలు చెప్పడం జరిగింది. ఈ అక్రమ వ్యాపారంలో ఆలపాటి రంగారావుతో ఉన్న పసల సుధాకర్‌రావుని అరెస్టు చేయడం జరిగింది. జె.డి., అగ్రికల్చర్, వెంకటగిరికి తెలియచేయడం, అక్కడున్న జె.డి., నెల్లూరు, ఎ.డి.ఏ.కి కేసు దాఖలు చేయమని చెప్పడం జరిగింది. ఫైలింగ్ ఆఫ్ ఛార్జ్‌షీట్ గురించి తమరికి తెలిసే ఉంటుంది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఒపీనియన్ తీసుకొని ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలి.

ఆ సందర్భంగా ఆయన వ్రాసినప్పుడు అడిషనల్ పి.పి., నెల్లూరు ఆయన దీనిలో 'too early to file charge sheet in the court when investigation by police is under progress and the case is already registered by them and two parallel investigations on the same set of facts by both Agriculture and Police Departments will demolish the basic structure of the prosecution.' అందువల్ల అతను ఏమన్నారంటే, 'wait till the police investigates the case thoroughly and file charge sheet.' అలాగే మా కమీషనర్ అండ్ డైరక్టర్ ఆఫ్

అగ్రికల్చర్ దీని మీద ఎంక్వయిరీ చేయించడం జరిగింది. జెడిఎ, ఫెర్టిలైజర్స్ దీని మీద జనవరి 20 నుండి 22 వరకు ఎంక్వయిరీ చేసి, 31న రిపోర్టు సబ్మిట్ చేశారు. దాని మీద మన ప్రభుత్వం వ్యవసాయ శాఖ వారు 10 మంది అధికారుల మీద ఎడిఏ నుండి దిగువ స్థాయి అధికారుల మీద ఎవరి మీద ల్యాప్సెస్ ఉన్నాయో, 10 మంది డి.వి. శేషగిరిరావు, డి. దశరథరామిరెడ్డి, విద్యాసాగర్, మురళి, సాంబశివరావు, భాస్కరరావు, పిచ్చయ్య, షాజహాన్, కుప్పయ్య వీరందరికీ మెమోలు ఇవ్వడం జరిగింది. వీరందరి మీద డిపార్టుమెంట్ పక్షంగా వారు డెర్లిక్షన్ ఆఫ్ దేర్ డ్యూటీస్‌కు తగిన చర్య తీసుకొంటున్నాం . ఇందులో ఎవరినీ స్పేర్ చేసేది లేదని తమ ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను. ఏ రాజకీయ పక్షానికి చెందిన వారినా స్పేర్ చేసే సమస్య లేదని, ఎవరిని కాపాడే ఉద్దేశ్యం లేదని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : ఆయన న్యూస్‌పేపర్ చదివారు. లారీ విషయం , సంచులు దొరికాయి కలెక్టరుకు అని ఎఫ్ఐఆర్ లో ఉంది. ఎటువంటి సంచులు, కృష్ణా జిల్లాలో సంచి అంటే మాకు తెలియదు, మా దగ్గర సంచి అంటే తిత్తే . రెండు ఎరువులు కలిపారన్నారు. అది తప్పు.

(అంతరాయం )

ఉ.9.50

ఏ గోడౌన్‌లో పట్టుకొన్నారు. ఎఫ్.ఐ.ఆర్.లో ఏమి ఉంది. రెండు ఎరువులు కలిపినట్లు కేసులు బుక్ చేయడమేమిటి ? వంద రూపాయల డిఫరెన్స్ అని చెప్పారు. వంద రూపాయలకు ఇంత ఖర్మ ఏమిటి? పోలీసు వారి కళ్ల ముందే లారీలకు లారీల సరకును వారు దోచుకొని వెళుతుంటే చూసి ఊరుకొని, కేవలం 90 బస్తాలనే పట్టించారు. పోలీసు వారు, అగ్రికల్చర్ శాఖ వారు, సి.బి.సి.ఐ.డి వారు ఏమైనారు. చార్జీషీట్ ఎందుకు పెట్టలేదు. సి.బి.సి.ఐ.డి. రిపోర్టు సభ ముందు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు :- గౌరవ సభ్యులు కోరిన విధంగా, సి.బి.సి.ఐ.డి. యింక్వయిరీ పూర్తైన వెంటనే, తప్పకుండా ఆ నివేదికను సభా సమక్షంలో ఉంచుతామని తెలియజేస్తున్నాను. వారు ఖాళీ సంచూల విషయం చెప్పారు. ఈ ఖాళీ సంచూలను చేసిన వ్యక్తులు గుంటూరు జిల్లాకి సంబంధించిన వారు. వారిని అరెస్ట్ చేయడం జరిగింది. ఇద్దరు అబ్‌స్కాండింగ్‌లో ఉన్నారు. వారిని కూడా అరెస్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇది ఎంతమేరకు విస్తరించిందో తెలుసుకోడానికి సి.బి.సి.ఐ.డి. కి యింక్వయిరీ నిమిత్తం ఇవ్వడం జరిగింది. అది రాగానే ఎవరెవరు ఏ ఏ జిల్లాల్లో అక్రమంగా ఈ కార్యకలాపాలు చేస్తున్నారో, వారిపై నిర్ధాక్షిణ్యంగా తగిన చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధ్యక్షా, ఎస్సెన్షియల్ కమాడిటీస్ యాక్ట్‌లోని సెక్షన్స్ 3 ప్రకారంగా, ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ క్రింద కేసు బుక్ చేసినట్లు చెప్పారు. ఎక్కడ బుక్ చేశారు. సభకి వివరాలు ఇవ్వండి. అక్కడ అడల్ట్రేషన్ జరిగింది. సెక్షన్ 32 (ఎ) క్రింద కేసు బుక్ చేయరా? కేవలం సెక్షన్ 420 క్రింద కేసు బుక్ చేసినందున మూడు రోజులకే వారు బెయిల్ పై బయటకు వచ్చారు. మంత్రి గారు జిల్లాకి రానంత వరకు అరెస్ట్ చేయలేదు. మంత్రి గారు వచ్చిన వెంటనే అరెస్ట్ చేశారు. మంత్రి గారు వెళ్లిపోయిన వెంటనే వారూ వెళ్లిపోయారు. దీనికి ఎవరు కారణం. దీనిపైన సి.బి.సి.ఐ.డి. యింక్వయిరీ వేశారా? లేదా? వేస్తే, నవంబర్ 2002న జరిగిన ఈ కేసుపై ఈ రోజు వరకు ఛార్జీషీట్ ఎందుకు దాఖలు చేయలేదు.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు:- అధ్యక్షా, ఆయన గౌరవ సభ్యులు, సీనియర్ సభ్యులు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- నేను మొదటి పర్యాయం ఎన్నికైనాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు:-వారి సోదరుడు, రామనారాయణరెడ్డి గారు సీనియర్ మెంబర్. పరిపాలనా కుటుంబముతో సంబంధం ఉన్న వ్యక్తులు వారు. అక్కడ, ఛార్జిషీటు ఫైల్ చేసే ముందు, క్షుణ్ణంగా సమాచారం రాబట్టి, లీగల్ ఒపీనియన్ తీసుకొని మనం ధాఖలు చేయాలి. Otherwise there is every possibility for weakening the case. అది వీక్ అయ్యే పరిస్థితి ఉంటుంది. లీగల్ ఒపీనియన్ అవసరం ఉంది. అందుకే అడగడం జరిగింది. ఆయన ఒపీనియన్ చెప్పడం వల్ల, ఆపడం జరిగిందే తప్ప వేరే ఉద్ధేశ్యంతో ఆపలేదు. సి.బి.సి.ఐ.డి. యింక్వయిరీ ప్రాసెస్ జరుగుతోంది. నివేదిక వచ్చిన తరువాత రిపోర్టు రాగానే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా సభలో సబ్మిట్ చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- ప్రొటెస్ట్ చెపుతామండి. మంత్రి గారు చెపుతూ....

శ్రీ పి. అశోకగజపతిరాజు :- పార్టీ తరపున ప్రొటెస్ట్ చెపుతున్నారా, లేక ఇండివిడ్యువల్‌గా ప్రొటెస్ట్ చెపుతున్నారా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :-ఒకవేళ కొత్త వాణ్ణైతే అయి ఉండవచ్చు. మరీ అంత తెలియకుండా లేను. నేను మా లీడర్ దగ్గర పర్మిషన్ తీసుకొనే ప్రొటెస్ట్ గురించి అడిగాను. వారు చెప్పమంటేనే ప్రొటెస్ట్ చెపుతున్నాను. నేను క్రొత్తగా వచ్చానని అన్నాను. నేను సీనియర్ సభ్యుణ్ణని వారంటే, నేను క్రొత్తగా వచ్చానని అన్నాను.

మేడమ్ స్పీకర్ :- రామనారాయణ రెడ్డి గారు సీనియర్ మెంబర్.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- మా లీడర్‌ని అడిగే పర్మిషన్ తీసుకొన్నాను. మంత్రి గారు మాట్లాడుతూ, అధికారంతో సంబంధం ఉన్న కుటుంబం అన్నారు. బ్రతికి పోయాను. వీళ్లతో సంబంధం ఉన్న కుటుంబం అంటే గుండె ఆగిపోయేది.

మేడమ్ స్పీకర్ :- ఆయన అలా ఎందుకంటారు. అనరు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :-నాకు విపరీతమైన భయం వేసింది. ఈ కేసు సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చామని చెప్పారు. దీని రిపోర్టు ఇంకా రాలేదని అన్నారు. అసలు సి.బి.సి.ఐ.డి.కి కేసుని బదలాయించారా? లేదా? అన్నది సభకి తెలియజేయాల్సిన పరిస్థితి ఉంది.

మేడమ్ స్పీకర్ :- ఎంత సేపు మాట్లాడతారు. సభా సమయాన్ని మీరే హరించేస్తే ఎట్లా ?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధ్యక్షా, ఐదు సెకండ్స్‌లో పూర్తి చేస్తాను. నా బాధేమంటే, దాదాపు వంద కోట్ల రూపాయలు నష్టపోయారు. ఆ బాధని మీ దగ్గర చెప్పాలనే అభిప్రాయంతో నేను చెపుతున్నాను. సెక్షన్ 420 ని పెట్టడం వల్ల దోషులు తప్పించుకొన్నారు. సి.బి.సి.ఐ.డి. రిపోర్టు ఈ రోజు వరకు దాఖలు చేయకుండా ఉన్న దానికి, కొంత మంది దోషులను, కొంత మంది రాజకీయనాయకులను తప్పించడానికి చేసే ప్రయత్నానికి నిరసనగా, మేము ప్రొటెస్ట్ తెలియజేస్తూ కూర్చొంటున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. దోషులపై చ ర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

## విజయనగరం జిల్లాలోని గరివిడిలో వెటర్నరి పాలిటెక్నిక్‌ను ప్రారంభించుట

ప్రశ్న నెం.227(7249)

శ్రీ గద్దె బాబూరావు – గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) చీపురుపల్లి నియోజకవర్గం, గరివిడి మండల ప్రధాన కార్యస్థానంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వందలాది ఎకరాల భూమి 1994 నుండి నిరుపయోగంగా వున్న విషయం వాస్తవమేనా?

ఆ) సదరు భూమిని చదునుచేసి, నీటి సౌకర్యాన్ని, రోడ్లను, కార్యాలయ భవనాలను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, సదరు స్థలంలో వెటరినరీ పాలిటెక్నిక్‌ను ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా?

ఈ ) అయితే, దానిని ఎప్పటిలోగా ప్రారంభిస్తారు ?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు ):**

అ) లేదండి.

ఆ) అవునండి.

ఇ) లేదండి.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, చీపురుపల్లి నియోజకవర్గంలో , గరివిడి మండలం, చీపురుపల్లి మండలం అనే రెండు మండల కేంద్రాలు ఉన్నాయి. ఈ రెంటి మధ్యలో 1986వ సంవత్సరంలో సుమారు 260 నుండి 300 ఎకరాల భూమిని ప్రభుత్వం సెక్యూర్ చేసింది. ఆ రోజుల్లో సన్నకారు రైతులు 15,20 సంవత్సరాలు తోటలు వేసుకొన్నారు. 'డి' పట్టలు ఉన్నా వారిని ఒప్పించి వేరే ల్యాండ్ ఇస్తామని, మెయిన్ రోడ్డు ప్రక్కన మూడు వందల ఎకరాల ల్యాండ్ దొరకడం కష్టమని మేము, కలెక్టర్ గారు చర్చించి సెక్యూర్ చేయడం జరిగింది. ఈ భూమిలో వెటరినరీ కాలేజీ పెడతామనే అప్పుడున్న అప్పారావు కమిటి రికమండ్ చేసింది. దాని కోసం ఈ భూమిని సెక్యూర్ చేయడం జరిగింది. ఈ వెటర్నరీ కాలేజీ పెట్టడం పోయింది.

ఉ.10.00

ఈ భూమి మీద ఇప్పటికే ఇంచుమించు కోట్లాది రూపాయలను ఖర్చు పెట్టడం జరిగింది. బుల్డోజర్స్‌తో చదును చేయడం , రోడ్లను వేయడం , నీటి సదుపాయం కల్పించడం, బిల్డింగ్స్ కట్టడం అలాగే కరెంటు ఇవ్వడం, స్ట్రీట్ లైట్స్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మీ ద్వారా మంత్రి గారిని అడిగేది 1987 వ సంవత్సరం నుంచి ఈ భూమి నిరుపయోగంగా ఉంది. గతంలో దీనిలో వెటర్నరీ కాలేజీ కడతామని చెప్పారు. అది కాన్సిల్ అయింది. ఈ మధ్య ఇక్కడ వెటర్నరీ పాలిటెక్నిక్ ఇస్తున్నామని చెప్పారు. విజయనగరం జిల్లా, చీపురుపల్లి నియోజక వర్గంలో పాలిటెక్నిక్ ఇచ్చే ప్రతిపాదన గవర్నమెంటుకు ఏమైనా ఉందా?

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

తర్వాత ఇక్కడ టీ పొడి కల్తీకి, పాల కల్తీకి మీరు 20 , 30 నిమిషాల సమయం ఇస్తారు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :- బాబూరావు గారూ, మీరు ప్రశ్న అడగండి... ....

శ్రీ గద్దె బాబూరావు :- వివేకానంద రెడ్డి గారూ మీరు అడిగిన ప్రశ్నలో వివేకం లేదు. అధ్యక్షా, ఎప్పటిలోగా ఈ భూమిని ఉపయోగిస్తారు? ప్రస్తుతం అసలు ఈ భూమిని ఏమి చేస్తున్నారు? దానిలో ఏమి ఉంది? అన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పేదల వద్ద 300 ఎకరాల భూమిని తీసుకోవడం జరిగింది. మరి దానిని ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. దయచేసి ఎప్పటిలోగా దీనిని ఉపయోగిస్తారో తెలియ జేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు :- మేడమ్ స్పీకర్, దాదాపు 222 ఎకరాల 98 సెంట్ల భూమి లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం కోసం 1995 లో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు తీసుకున్నారు. ఇందులో నెల్లూరు జోడీ గొర్రెలు. అవి ఎక్కువ ఈల్డ్ ఇస్తాయి. ఆ గొర్రెలలో మాంసం బాగా వేగంగా పెరుగుతుంది. కాకపోతే కొండలను ఎక్కడంలో ఆ గొర్రె ఇబ్బందులను ఎదుర్కొంటుంది. గరివిడి ఏరియాలోని లోకల్ షీప్ తేలికగా కొండలు, గుట్టలు ఎక్కగలుగుతుంది. రెండవ విషయం నెల్లూరు జోడీకి ఏదయినా వ్యాధి వచ్చినట్లయితే దానికి ఆ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. లోకలి షీప్‌లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ . కాబట్టి నెల్లూరు, జోడీ షీప్‌ను, లోకల్ షీప్‌తో క్రాస్ చేసి దాని ద్వారా ఇక్కడ లోకల్ షీప్‌ను అప్ గ్రేడ్ చేయాలన్న ఆలోచనతో లైఫ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్‌ను పెట్టడం జరిగింది. దానివల్ల మంచి ఫలితాలు అక్కడ కనిపిస్తున్నాయి. దాని పైన పరిశోధన జరుగుతున్నది. గౌరవ సభ్యులు కోరినటువంటిది సరైన సమయంలో రాబోయే కాలంలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూ రావు :- అధ్యక్షా, మంత్రి గారు లైఫ్ స్టాక్ స్టేషన్ పెట్టామని అన్నారు. అసలు అక్కడ ఎన్ని గొర్రెలు ఉన్నాయి? ఎన్ని గొర్రెలను అక్కడ పెట్టి ఏమి చేస్తున్నారు? దానికి మీరు చేసే లైఫ్ స్టాక్ స్టేషన్‌కు అంతా కలిపి 10 ఎకరాలు చాలు. లేదా 50 ఎకరాలు చాలు. అక్కడ 260 ఎకరాల భూమి ఉందని మీరు కూడా ఒప్పుకున్నారు. మిగిలినది అంతా నిరుపయోగంగా ఉంది. దానితో కూడా ఏదో ఒకటి చేయండి. అప్పుడు పేదల నుంచి భూమిని తీసుకున్నారు.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు :- అధ్యక్షా, ఇప్పుడు అక్కడ ఫారంలో 336 షీప్ ఉంది. గౌరవ సభ్యులు సూచించిన విషయం మేము యూనివర్సిటీ వారిని పంపించి పరిశీలింపజేసి, ఎంత భూమి అవసరమో అంత ఉంచుకుని, లోగడ భూమి ఇచ్చిన వారిలో సాగు చేసుకునే పేదవారుంటే వారికి ఇవ్వవలసి ఉంటే, వారికిస్తాము. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. యూనివర్సిటీ వారితో సంప్రదించి, తగు నిర్ణయం తీసుకుంటాము.

## రామగుండం, సి.డి.ఎస్. మహిళా కమిటీకి ఎన్నికలు

ప్రశ్న నెం. 228(5906-ఎల్)

శ్రీ మాతంగి నరసయ్య (మైదారం)- గౌరవ నీయులైన మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) రామగుండం మునుసిపాలిటీ కింద వున్న సిడిఎస్ మహిళా సంఘానికి ప్రజా స్వామ్య పద్ధతిలో ఎన్నికలను నిర్వహించిన మాట వాస్తవమేనా?

ఆ) అయితే, సదరు మునిసిపాలిటీ ఛైర్మెన్ ఆ సంఘాన్ని రద్దుపరచి, మరో సంఘాన్ని నామినేటు చేసి, ఒక వార్డు సభ్యుని ఛైర్మెన్‌గా నియమించిన మాట కూడా వాస్తవమేనా?

ఇ) మునిసిపలు ఛైర్మన్‌కు ప్రజాస్వామ్యంగా ఎంపిక అయిన సంఘాన్ని రద్దు పరచే అధికారాన్ని సిడిఎస్ చట్టం ఇచ్చిందా?

ఈ ) లేనట్లయితే , ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ బి.వి. మోహన్ రెడ్డి ):**

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మాతంగి నర్సయ్య :- అధ్యక్షా, రామగుండం మునిసిపాలిటీలో 34 వార్డు లున్నాయి. సిడీఎస్ కమిటీని నేబర్‌హుడ్ కమిటీల కన్వీనర్సుతో ఎలెక్టు చేస్తారు. అయితే కమిషనరు గారి ఆధ్వర్యంలో వాళ్ల వాళ్ల కమిటీలో మొట్టమొదట ఎన్నుకోవడం జరుగుతుంది. మొట్టమొదట నేబర్‌హుడ్ కమిటీల కన్వీనర్సుగా ప్రతి వార్డు నుంచి వచ్చిన తర్వాత వాళ్లు ఎన్నుకోబడతారు. ఇది కేవలం మహిళలకు సంబంధించింది. కాబట్టి, ఎన్నుకోబడ్డ కమిటీని వాళ్లు అక్కడున్న వార్డులలో డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌ను చూస్తారు. అయితే రామగుండం మునిసిపాలిటీ ఛైర్‌మన్ గారు వారికి ఏమీ పనులను ఇవ్వకుండా ఆయన అనుకున్న కమిటీ రాలేదన్న ఉద్దేశంతో వారికి పనులను ఇవ్వలేదు. అక్కడ ఒక ఎస్‌సి పాలిటెక్నిక్ చదివిన అమ్మాయి కమిటీ ఛైర్మన్ అయింది. ఆ ఉద్దేశంతో ఆయన అనుకున్న కమిటీ రాలేదన్న ఉద్దేశంతో వారికి వర్క్సు ఇవ్వకుండా వచ్చిన ఫండ్సును ఆయన కమిటీ మునిసిపల్ ఎకౌంటులో వేసుకుని, పనులు ఇవ్వ లేదు. అయితే ఒక రోజు ఈ ఛైర్మన్ గారికి ఒక ఆలోచన వచ్చింది. ఇక్కడున్న ఛైర్మన్ గారికి ఈ కమిటీ నుంచి తొలగించాలన్న ఆలోచన వచ్చింది. దానితో ఆయన 18వ వార్డు సభ్యునితో ఒక కమిటీ వేశారు. వేసి, ఆ కమిటీలో ఒక తీర్మానం చేశారు. రామగుండం పురపాలక సంఘం అధ్యక్షుల వారిచే నియమించబడిన విచారణ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి గెడ్డం పద్మ గారి అధ్యక్షతన కమిటీ వేసి, వారందరినీ కూడ గట్టుకుని కూర్చున్నారు. వారిపై నో కాన్ఫిడెన్సు మోషను మూవ్ చేస్తూ, వారిని తీసివేసినట్లు చేశారు. అయితే నేను కోరేది, మునిసిపల్ కమిషనరు గారికి, ఈ కమిటీకి మాత్రమే దీనిలో సంబంధం ఉంటుంది. మునిసిపల్ ఛైర్మన్‌కు వార్డు సభ్యులకు ఎలాంటి అధికారం లేదు. ఈ కమిటీ వేరే. సిడిఎస్ కమిటీ వేరే. పురపాలక సంఘం కమిటీ వేరే. అయితే పద్మావతి గారి అధ్యక్షతన వారు రిజల్యూషను పాస్ చేశారు. తదుపరి శ్రీమతి పద్మావతి అధ్యక్షతన 24 మంది సభ్యుల సంతకాలతో వినతి పత్రాన్ని సమర్పిస్తూ, ప్రధాన మంత్రిని ఎంపిలు ప్రధానమంత్రి పదవి నుంచి దించివేయగా లేనిది, అలాగే ముఖ్యమంత్రిని గద్దె నుంచి అధికార ఎమ్మెల్యేలు దించడానికి అధికారం ఉన్నపుడు, సిడిఎస్ కార్యవర్గం చేత ఎన్నుకోబడిన కన్వీనర్సుకు ఆ అధికారం లేకపోవడం అవాంఛనీయం, చట్ట విరుద్ధం కాబట్టి 2/3వ వంతు మెజారిటీ గల కన్వీనర్సు సిడిఎస్ కార్యవర్గంపై అవిశ్వాస తీర్మానం చేయడంతో అక్కడ పదవి నుంచి తొలగిస్తూ, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోడానికి బైలాస్‌లో కావలసిన సవరణలు చేయాలని కోరారు. మునిసిపల్ కమిటీ సిడిఎస్ కమిటీ కూడా చట్టాలు చేసుకునే అధికారం వారికి ఉందా? ఇలాంటి తీర్మానం చేసి, వారిని తీసివేసినట్లు డిక్లేర్ చేసి కొత్త కమిటీని వేసుకున్నారు. అయితే కొత్త కమిటీ వారి పై వీరు కోర్టుకు పోయారు. పోతే, కోర్టు వారు కొత్త కమిటీని సస్పెండ్ చేస్తూ ఆర్డర్సు ఇచ్చారు. అలా ఆర్డర్సు ఇచ్చిన తర్వాత కూడా మళ్లీ కోర్టును తప్పు దోవ పట్టిస్తూ, వాళ్లు అధికారంలోకి వచ్చి, ఇంత వరకూ ఛార్జిలో ఉన్నరని చెప్పడం జరిగింది. చెబితే వారిని స్టాటస్‌కో మెయింటైన్ చేయమని ఇచ్చారు. నేను కోరేది, అసలు ఈ కొత్తగా ఎన్నుకోబడిన

కమిటీకి ఎలాంటి అధికారం లేదు. ఒకవేళ నోకాన్ఫిడెన్స్ మోషన్ మూవ్ చేయాలంటే మనం కమిషనరుకు ఒక లేఖ ఇవ్వాల్సివుంటుంది. అలాంటిదేమీ ఇవ్వకుండా ఛైర్‌మన్ గారికిచ్చి, ఛైర్మన్ చేత ఎన్నుకోబడిన కమిటీకి ఈ అధికారం ఉందా? ఇప్పటికే ఎస్‌డి ల చేత ఉండే సిడిఎస్ కమిటీని పూర్తిగా రోడ్డున పడేశారు. ఆయన అనుకున్న కమిటీ ఇప్పుడు పవర్లో ఉంటుంది. అసలు కమిటీ కానిస్టిట్యూట్ కావడం సరిగా కాలేదు. కాబట్టి కొత్త కమిటీ ఎట్లా ఉంటుంది? దానిని తీసివేసేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహనరెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులకు కొన్ని విషయాలు తెలపాలి. తేది.7-9-2000 నాడు మునిసిపల్ డైరెక్టరు గారు రామగుండంలో కన్వీనర్సు కమిటీ ఆర్గనైజేషన్సుకు ఎన్నికలు జరపాలన్న ఉత్తరువు జారీ చేయడం జరిగింది. తేది.19-9-2002 , 20-9-2002 వరకూ నేబర్‌హుడ్ కమిటీ గ్రూప్సు, తేది.21-9-2002 నేబర్ హుడ్ కమిటీలకు, తేది.23-9-2002 కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీలకు ఎన్నికలు జరపాలని నిర్ణయం చేయడం జరిగింది. రామగుండం మునిసిపాలిటీలో పట్టణ పరిధిలో 30 నేబర్‌హుడ్ కమిటీలు, 34 నేబర్‌హుడ్ కమిటీ కన్వీనర్సు ఉన్నారు. ఈ 34 కమిటీ కన్వీనర్సు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ప్రకటించిన ఎన్నికల కార్యక్రమం ప్రకారం ఈ 34 నేబర్‌హుడ్ కమిటీల కన్వీనర్సు తేది.23-9-2000 నాడు జనరల్ బాడీని సమావేశపరచి, 5 గురు సభ్యులు గల ఆఫీసును ఎన్నుకోవడం జరిగింది.

ఉ.10.10

ప్రకటించిన ఎన్నికలు కార్యక్రమం ప్రకారం 34న నైబర్‌హుడ్ కమిటిస్ జనరల్ బాడీ సమావేశపర్చి 5గురు సభ్యులు గల ఎగ్జిక్యూటివ్ బాడిని ఎన్నుకున్నారు. ఈబాడీ ఎన్నికతోనే 12.9.02 పదవిలో వుంటారు. ఈ కార్యవర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని చెప్పారు. ఆ తరువాత 24మంది నైబర్‌హుడ్ కమిటి కన్వీనర్లు 29.1.02 అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఎక్జిక్యూటివ్ కమిటిని రద్దు చేసి వాళ్ల స్థానంలో కొత్తగా ఎగ్జిక్యూటివ్ బాడిని ఎన్నుకున్నారు. పాత కమిటి ప్రెసిడెంటు ఇతర ఆఫీస్ బేరర్సు రాష్ట్ర హైకోర్టులో రిటిపిటీషన్ వేశారు. కొత్త కమిటి చార్జీ తీసుకున్నారు కాబట్టి స్టాటస్‌కో ఆర్డర్ ఇచ్చారు. తుది తీర్పు వచ్చిన తరువాత గౌరవ సభ్యులతో మాట్లాడి ఏమైనా చర్య తీసుకోడానికి అవకాశం వుంది. తుది తీర్పు వచ్చిన తరువాత దాని మీద తగిన చర్య తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## విశాఖపట్టణంలోను దాని చుట్టు ప్రక్కల హరిత ప్రాంతాన్ని అభివృద్ధి చేయుట

ప్రశ్న నెం .229(6830 )

సర్వశ్రీ వాసిరెడ్డి వరద రామారావు(తెర్లాం), కె. హరిబాబు(విశాఖపట్నం), ఎన్.ఇంద్రసేనారెడ్డి - గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ''ప్రకృతి'' పేరుతో విశాఖపట్టణం నగరంలో, దాని చుట్టుప్రక్కల పచ్చదనాన్ని అభివృద్ధి పర్చే ప్రతిపాదన ఏదైనా వుందా?
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?
ఇ) ఈ ప్రాజెక్టుపై ఖర్చు చేయడానికి ప్రతిపాదించిన మొత్తం ఎంత?

**మున్సిపల్, పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ (శ్రీ బి.వి. మోహన్‌రెడ్డి):**

అ) అవునండీ.

ఆ) విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్టణం పట్టణాభివృద్ధి సంస్థ, సింహాచలం దేవస్థానం మద్దతుతో సింహాచలం కొండలపై 2002-2003 సంవత్సరంలో 300 హెక్టార్ల ప్రాంతంలో అధిక సంఖ్యలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టడమయింది. అందులో 200 హెక్టార్లలో అటవీశాఖ, 100 హెక్టార్లలో విశాఖపట్టణం పట్టణాభివృద్ధి సంస్థ చేపట్టింది. సింహాచలం కొండలపై మొక్కలు నాటడానికి, విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్టణం పట్టణాభివృద్ధి సంస్థ ఉమ్మడిగా 5వ నెంబరు జాతీయ రహదారి డివైడరును, మార్జినులను సుందరంగా తీర్చిదిద్దడాన్ని చేపట్టినందుకు విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్ రూ.30 లక్షలు విరాళాన్ని అటవిశాఖకు చెల్లించింది. నగరంలోని స్థానిక నైవాసిక సంక్షేమ సంఘాల ప్రమేయంతో 31 ఖాళీ ప్రదేశాలను పార్కులు, ఆటస్థలాలుగా అభివృద్ధి పర్చడం జరిగింది. అంతేకాకుండా నగరంలో ట్రీ గార్డులతో రోడ్డు ప్రక్కల 4000 చెట్లను నాటడం జరిగింది.

ఇ) మొక్కలు నాటే కార్యక్రమాలకు ''ప్రకృతి'' అనే కార్యక్రమం క్రింద రూ.44.85 లక్షలు లభ్యంగా ఉన్నాయి.

శ్రీ వి. వరద రామారావు: అధ్యక్షా, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు, ఆంధ్రా యూనివర్శిటీ , పబ్లిక్, ప్రయివేటు రంగాల నుంచి విరాళాలు ప్రభుత్వానికి ఇచ్చారా? ఇస్తే ఎంత ఇచ్చారు? నగర శివార్లో ఐటింటిపై చేసిన స్థలాలను అభివృద్ధి పర్చకుండా ఏమైనా ఉన్నాయా? మీ ద్వారా మంత్రిగారిని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహనరెడ్డి: అధ్యక్షా, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు, విశాఖపట్టణం మున్సిపల్ కార్పోరేషన్, ఆంధ్ర యూనవర్శిటి, సింహాచలం దేవస్థానం, విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్, సౌత్ ఈస్టరన్ రైల్వే మున్నగు శాఖలతో విశాఖపట్టణం పరిసరాలు, ప్రకృతి రక్షించే భాగంగా పచ్చదనం పేరుతో చెట్లు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. ఇటీవల కాలంలో ప్రకృతి యాక్టివిటి తగ్గితే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇటీవల విశాఖపట్టణం పర్యటన సందర్భంగా సింహాచలంకొండ మీద పచ్చదనం కార్యక్రమం 300 హెక్టార్ల విస్తీర్ణంలో పెంచాలని చేపట్టడం జరిగింది. సింహాచలందేవస్థానం 30 లక్షల రూపాయలు, విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్ 30 లక్షల రూపాయలు మొత్తం 60 లక్షల రూపాయలు అటవి శాఖకు ఇచ్చి మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టారు.

## బోధన్‌ను బాసర పుణ్యక్షేత్రంతో కలిపే రోడ్డు మంజూరు

ప్రశ్న నెం .230(7150)

కుమారి అరుణతార(జుక్కల్), సర్వశ్రీ జి.బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి), రమేష్ రాథోడ్(ఖాన్‌పూర్) – గౌరవనీయులైన రోడ్లు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అదిలాబాద్ జిల్లాలోని బాసర పుణ్యక్షేత్రాన్ని కలిసే ఫకీరాబాద్‌తో నిజామాబాద్ జిల్లా డివిజనల్ ప్రధాన కార్యస్థానమయిన బోధన్‌ను కలిపే రోడ్డును మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా:
ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా చేపట్టి పూర్తి చేయడం జరుగుతుంది?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:**

అ,ఆ) అవునండీ. ఈ రోడ్డులో 10 కిలోమీటర్ల నిడివి మేరకు డబ్ల్యు. బి.ఎం .ఉపరితలం వుంది. ఈ రోడ్డును నాబార్డు నిధులతో తదుపరి దశలో బి.టి.రోడ్డుగా మెరుగుపర్చేందుకు చేపట్టడమవుతుంది.

కుమారి అరుణతార: అధ్యక్షా, ఈరోడ్డు నిజామాబాద్ జిల్లా ప్రజలకు సంబంధించినది. జుక్కల్, బాన్సవాడ, బోధన్ నుంచి బాసరకు వెళ్లే బస్సులు జానంపేట, మలేపేట మీదగా వెళుతున్నాయి. ఇది దాదాపు 50 కిలోమీటర్లు కవర్ అవుతుంది. అలాకాకుండా బోధన్, పగడపల్లి, నీలా, బర్గావ్, తోడిబిలో నుంచి ఫకీరాబాదుకు కల్పితే ,కేవలం 14 కిలోమీటర్లు ఈరోడ్డు వేసినట్లయితే దాదాపు 30 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది. బోధన్ మండలం, రెంజిల్ మండలం, మలేపేట మండలానికి డైరక్టు కనెక్టివిటీ రోడ్డు అవుతుంది. మంజీరా నదీ ఇక్కడ నుంచి ప్రవహిస్తుంది కాబట్టి ఇండస్ట్రియల్గా, టూరిస్టుగా మంచిగా అభివృద్ధి అయ్యే అవకాశాలు ఉన్నాయి. మొన్న ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఈరోడ్డుని ప్రత్యేక దృష్టితో వెంటనే మంజూరుచేస్తానని హామీ ఇచ్చారు. ఎప్పటిలోగా దీనిని స్టార్టు చేస్తారు? ఎప్పటిలోగా ఇది పూర్తి చేస్తారో అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:అధ్యక్షా, బాసర వెళ్లే దానికి దగ్గర దారి గురించి గౌరవ సభ్యులు చెబుతున్నారు. వయా జానంపేట వెళ్తే ఎక్కువ దూరం వుంటుంది. ఇప్పటికే 7 కిలోమీటర్లు బి.టి. వుంది. పగడపల్లి నుంచి 3 1/2కిలోమీటర్లు బర్గావ్ నుంచి ఫకీరాబాదుకు 6 1/2కిలోమీటర్సు, మొత్తం 10 కిలోమీటర్సు చేయవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం తప్పకుండా టేక్అప్ చేస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

## శ్రీకాకుళం జిల్లాలోని కవిటి మండలంలో కొబ్బరి పరిశోధనా కేంద్రాన్ని స్థాపించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .230-ఎ(7629-హెచ్)

సర్వశ్రీ ఎం .వి.కృష్ణారావు(ఇచ్చాపురం), కె.గణపతిరావు(ఉనుకూరు) – గౌరవనీయులైన చక్కెర, ఉద్యానశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) శ్రీకాకుళం జిల్లాలోని కవిటి మరియు కంచితి మండలాలలోని కొబ్బరి తోటలు ఇరియోఫిడ్ నల్లి తాకిడి వలన నష్టపోవుట యధార్థమా?

ఆ) ఇరియోఫిడ్ నల్లి నివారణకై ఉద్యానశాఖ చేపట్టిన చర్యలు విజయవంతం కాలేదు. నిజమేనా? మరియు

ఇ) 1999వ సంవత్సరంలో గౌ. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చినప్పటికి కవిటి మండలంలో కొబ్బరి పరిశోధన స్థానం ఏర్పాటు చేయబడలేదు కారణములేవి?

**చక్కెర, ఉద్యానశాఖ మంత్రి (శ్రీ పి.నారాయణస్వామి నాయుడు):**

అ) అవును.

ఆ) కొబ్బరిపై ఈ నల్లి నివారణకు పలురకాలైన నివారణ చర్యలు సూచించడమైనది. రైతులు సామూహికంగా ఈచర్యలు చేపట్టుటకై చెట్టు ఒక్కంటికి రూ.2.63 పైసలు వంతున కోటి 70 లక్షల రూపాయలు కొబ్బరి తోటలకు నగదు సహాయం చేయడమైనది. కాని ఈ చర్యల వలన ఆశించిన ఫలితాలు కలగడం లేదు.

ఇ) కవిటి మండలంలో కొబ్బరి పరిశోధన నిమిత్తం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము వారు కొబ్బరి పంటకై స్థానిక పరిశోధన కార్యక్రమాలు 2003-04లలో చేపట్టు చున్నది. దీనికి గాను 2003-04 విశ్వవిద్యాలయ ప్రణాళికలో నిధుల కేటాయింపు జరిగినది. ఈ స్థానిక పరిశోధనలో భాగంగా ఈ క్రింది అంశములను చేపట్టడం జరిగింది.

1) కొబ్బరిలో బోరాన్ లోపాల నివారణ చర్యలు

2)వర్షాధార కొబ్బరి పంటలో మెరుగైన యాజమాన్య పద్దతులు.

3) కవిటి మండలంలో కొబ్బరిపై ఉన్న ప్రత్యేకమైన చీడపీడల నివారణ
4) కవిటి మండలంలోని తేలిక నేలలో సేంద్రీయ వ్యవసాయ పద్దతులు, తూర్పుగోదావరి జిల్లాలో అంబాజీపేట వద్ద కొబ్బరి పరిశోధన కేంద్రం పూర్తి స్థాయిలో ఉన్నటువంటి పరిస్థితి వుంది. కవిటి మండలంలో పరిశోధనా కేంద్రం 2003-04 నుంచి పనిచేస్తుందని ఈ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం .వి. కృష్ణారావు: అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో కవిటి, కంచిలి మండలాలల్లో 6వేల హెక్టార్సు లో కొబ్బరి తోటలు ఉన్నాయి . మూడు సంవత్సరాల క్రిందట ఇదియోఫిడ్‌బైట్ అనే చీడ ప్రవేశించింది. ఈ యొక్క కొబ్బరి చెట్టుకు చీడ శోకకుండా లేదు. ఈచీడవల్ల సుమారు 60 శాతం దిగుబడి తగ్గిపోయింది. కాయ గిటకబారి బాగా చిన్నవిగా పెద్దపెద్ద మచ్చలతో జిగట పదార్ధము బయటకు వదులుకుంటూ వున్నాయి. గతంలో చీడపట్టకముందు కొబ్బరితోట ఎకరం 4,5 లక్షల రూపాయాలు వుంటే ఈ నాడు లక్షా 50 వేల రూపాయలు కూడా ఉండడం లేదు. రైతు పరిస్థతి ఈ విధంగా వుంది.
ఉ.10.20

రైతు పరిస్థితి ఆవిధంగా ఉంది. కంట్రోల్ చేయలేకపోయామని మినిష్టర్‌గారు చెబుతున్నారు. సైన్స్‌లో దీనికి నివారణ లేదా లేక మనవద్ద సంబంధిత పరికరాలు లేవా? ఇతరదేశాలలో కూడా చాలాచోట్ల ఈ కొబ్బరితోటలు ఉన్నాయి. అక్కడ పరిస్థితి ఏమిటి? వీటిగురించి చెప్పాలి. రీసెర్చ్ సెంటర్స్ ఏర్పాటుచేస్తామని ముఖ్యమంత్రిగారు కూడా హామీ ఇచ్చారు. ల్యాండ్ కావాలంటే 35 ఎకరాల ల్యాండ్ చూశాము. హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌వారు వచ్చి ఎగ్జామిన్ చేసి ల్యాండ్ పనికివస్తుందని చెప్పారు. తరువాత వారు ల్యాండ్ ఇప్పుడే అవసరం లేదని, రీసెర్చ్ ఆఫీసర్‌ను పంపిస్తున్నామని ఆరునెలల క్రితం చెప్పారు. ఇప్పటివరకు రీసెర్చ్ ఆఫీసర్‌ను పంపలేదు. ప్రతి నెలా నేను అగ్రికల్చర్ యూనివర్సిటీవారిని అడుగుతున్నాను. ఈనాడో, రేపో రీసెర్చ్ ఆఫీసర్‌ను పంపిస్తామని వారు చెబుతున్నారుగాని పంపించటంలేదు. దీని విషయంలో కూడా మినిష్టర్‌గారు తగిన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు: అధ్యక్షా, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితుల్లో కొబ్బరినల్లి నివారణకు నిర్దిష్టమైన సస్యరక్షణ చర్యలు లేవు. కాని తగు యాజమాన్య పద్ధతులద్వారా నల్లి ఉధృతిని తగ్గించవచ్చు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతి, అనువైన అంతర్‌పంటలు వేయుట, సరైన ఎరువుల యాజమాన్య పద్ధతులు, సిఫారసు చేసిన సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. పైన సూచించినవిధంగా అన్ని చర్యలు సమగ్రంగా చేపడితే ఈ నల్లి ఉధృతిని కొంతవరకు తగ్గించవచ్చు. పైన ఉదహరించిన చర్యలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కొబ్బరి పండించే ముఖ్యమైన జిల్లాల్లో రైతులకు ఈక్రిందివిధంగా ఆర్దికసహాయం చేయుట జరుగుతున్నది.

సేంద్రీయ ఎరువులు ఎక్కువగా వాడటంద్వారా కొబ్బరి చెట్లలో రోగనిరోధకశక్తిని పెంచి నల్లి ఉధృతిని తగ్గించవచ్చు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులు తమంతటతామే వెర్మీ కంపోస్ట్ తయారుచేసుకుని కొబ్బరితోటల్లో ఉపయోగించటానికిగాను ఒక్కొక్క యూనిట్‌కు రూ.15,000 ఆర్దికసహాయం అందించటం జరుగుతోంది. 1,026 యూనిట్లకు ఇప్పటివరకు సహాయం అందించటం జరిగింది. ఇరియోఫిడ్ నల్లి ఉధృతివల్ల కొబ్బరితోటల్లో ఆదాయం తగ్గిపోయింది. కొబ్బరి సేద్యం రైతులకు లాభదాయకంగా ఉండాలంటే అనువైన అంతర్‌పంటలను సాగుచేయటం మంచిది. కొబ్బరిలో కోకో అనువైనది, మంచి ఆదాయాన్ని ఇచ్చే అంతర్‌పంట. కోకో ఎక్కువ ఆకు రాల్చటం ద్వారా సేంద్రీయ ఎరువును కూడా అందిస్తుంది. కనుక ఈ అంతర్‌పంటను ప్రోత్సహించుటకు హైబ్రీడ్ కోకో పంటలో మొక్కకు రూ.2 ఆర్థికసహాయంచేసి ఈ సంవత్సరం సుమారు 9,10,387 హైబ్రీడ్ కోకో మొక్కలను రైతులకు సరఫరాచేయటం జరిగింది.

మన ప్రక్కన ఉన్న కేరళ రాష్ట్రంలో రైతులు ఇరియోఫిడ్ నల్లి సోకిన కొబ్బరికాయలనుండి కురిడీలు తయారుచేసి అమ్మటంవల్ల నష్టాన్ని గణనీయంగా తగ్గించుకున్నారు. మన రాష్ట్రంలో కూడా యంత్రాలద్వారా కురిడీ తయారీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఒక్కొక్క కురిడీ తయారుచేసే యంత్రానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నాము. ఇప్పటివరకు 192 కురిడీ తయారీ యంత్రాలను పంపిణీచేయటం జరిగింది.

పత్రవిశ్లేషణ ప్రక్రియద్వారా ముందుగానే చెట్టులోని పోషక లోపాలను గుర్తించి సరిదిద్దినప్పుడు కొబ్బరిచెట్లలో ఇరియోఫిడ్ నల్లి ఉధృతిని తట్టుకునే శక్తి కలుగుతుంది. ఇందుకుగాను కొబ్బరి రైతులకు ఉచితంగా పత్రవిశ్లేషణ చేయించుకునే సదుపాయం కల్పిం చడమైనది. ఇప్పటివరకు 1,264 నమూనాలను విశ్లేషించడమైనది. సిఫారసు చేసిన సస్యరక్షణ చర్యలు రైతులు సామూహికంగా చేపట్టటానికి వీలుగా తొక్కుడుపంపులకు కూడా రూ.1,500 చొప్పున ఆర్థికసహాయం అందచేయటం జరిగింది. అంతేకాకుండా వివిధ ప్రాంతాల్లో జరిగిన కొబ్బరిసేద్యం, అందులోని మెళకువలు, ఇరియోఫిడ్ నల్లి నివారణ కోసం రైతులు చేపట్టిన చర్యలు అధ్యయనంచేయడానికి వివిధ మండలాలనుండి అభ్యుదయ రైతులను ఆయా ప్రదేశాలకు తీసుకువెళ్లటం జరిగింది. ఇప్పటివరకు 1,600 మంది రైతులను ఈవిధంగా తీసుకెళ్లటం, అక్కడ శాస్త్రజ్ఞులు చెప్పిన విషయాలను అవగాహనచేసుకుని ఇక్కడ ఉన్నటువంటి రైతులకు ఆ విషయాలను చెప్పి ఈ పంటలో అధిక దిగుబడులు సాధించటానికి చర్యలు తీసుకోవటం జరుగుతోందని తెలియచేస్తున్నాను.

## రెవిన్యూ అధికారులచే ఓ.బి.సి. సర్టిఫికేట్ల జారీ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.230-బి (7618-B)

Sri K.Laxman and Sri K.Hari Babu - Will the Minister for Revenue be pleased to state:

a) whether it is a fact that the Revenue Officials are deterrent to issue OBC (Other Backward Classes Certificate) Certificate to the eligible candidates by setting aside the Government guidelines;
b) if so, the reasons therefor; and
c) whether there is any proposal with the Government to issue clear instructions to the officials to issue OBC Certificates.

**MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPATHI RAJU):**

a) The Revenue officials are issuing OBC (Other Backward Classes) Certificates to the eligible candidates by following the Government guidelines.
b) & c) Does not arise.

శ్రీ కె. హరిబాబు: అధ్యక్షా, ఈనాడు రాష్ట్రప్రభుత్వానికి సంబంధించి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాలవారు ఈ కుల ధృవీకరణ పత్రాలవల్ల ఉపయోగం పొందుతున్నారు. కేంద్రప్రభుత్వానికి సంబంధించినవాటిల్లో

షెడ్యూల్డ్‌కులాలు, షెడ్యూల్డ్ తెగలు, అదర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అని సర్టిఫికెట్‌లో ఉంటే తప్ప ప్రయోజనం పొందే అవకాశం లేదు. రెవెన్యూ అధికారులు ఈ సర్టిఫికెట్స్ మంజూరుచేసే విషయంలో అనేక కులాలకు సంబంధించిన, వివిధ ప్రాంతాలకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలను విభిన్నరీతులలో అన్వయించటంవల్ల అనేక ఇబ్బందులు వస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే, స్పష్టమైన మార్గదర్శక సూత్రాలద్వారా అధికారులను ఆదేశించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Clear guidelines have been issued by the Backward Classes Welfare Department dated 5-11-1999. Probably, there might be a case to reiterate it. దాంట్లో ఏదైనా కన్‌ఫ్యూజన్ వచ్చి ఉంటే There may be a case to reiterate it. I will get it looked into and if possible reiterate the earlier orders. Another thing is, total certificates issued to SC, ST and OBC in January and February comes to 17,22,037 out of which 9,95,440 Certificates are issued through computers. The rest are manual. So, the Certificates have been issued. In case, there is any confusion, that is why I thought I should reiterate. We are yet to receive the reports. Once we get the reports, we will definitely act on this.

## ఎ.పి.పి.ఎస్.సి. ర్యాంకింగ్ ప్రకారం అల్లోపతి వైద్యులకు పదోన్నతులు

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.230-సి (7625-క్యు)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, సున్నం రాజయ్య - గౌరవనీయులైన వైద్య, ఆరోగ్యశాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) ఎ.పి.పి.ఎస్.సి. 1976-77 సంవత్సరంలో అల్లోపతి డాక్టర్లను ఎంపికచేసేందుకు రోస్టర్ విధానాన్ని పాటించారా? అందులో ఎంతమంది ఎస్.సి.లు, ఎస్.టి.లు, బి.సి.లు ఎంపికయ్యారు?

ఆ) ఎ.పి.పి.ఎస్.సి. ర్యాంకింగ్ ఆధారరగా సదరు డాక్టర్లకు తదనంతరం ప్రమోషన్లు ఇవ్వడం జరిగిం దా? లేనట్లయితే, అందుకుగల కారణాలేమిటి?

ఇ) పై ఎంపిక సమయంలో ఎక్స్-సర్వీస్‌మెన్‌కు ఏదేని రిజర్వేషన్‌ను అనుమతించడం జరిగిందా? ఎస్.సి., ఎస్.టి., బి.సి. అభ్యర్థుల ప్రయోజనాలను పరిరక్షించే రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి ఎ.పి.పి.ఎస్.సి. ర్యాంకింగ్‌కు విరుద్ధంగా దరిమిలా చేసే ప్రమోషన్లకు రిజర్వేషన్ కొనసాగిస్తున్నారా?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి (డా. కోడెల శివప్రసాదరావు):**

అ) అవునండి. 1976-77 సంవత్సరంలో ఎ.పి.పి.ఎస్.సి. 200 మంది ఎస్.సి. అభ్యర్థులు 23 మంది ఎస్.టి. అభ్యర్థులు, 366 మంది బి.సి. అభ్యర్థులను ఎంపికచేయటం జరిగింది.

ఆ) ఎ.పి.పి.ఎస్.సి. ర్యాంకింగ్ ఆధారంగా 1976-77 సంవత్సరంలో ఎ.పి.పి.ఎస్.సి. ఎంపికచేసిన డాక్టర్ల విషయంలో సీనియారిటీని నిర్ణయించటం జరిగింది. తదనుసారంగా, ఆ తరువాత ప్రమోషన్లను ఇవ్వడమయినది.

ఇ) ఎ.పి.పి.ఎస్.సి. ఎక్స్-సర్వీస్‌మెన్‌లకు ఉద్దేశించిన రిజర్వేషన్ క్వోటా క్రింద 1976-77 సంవత్సరంలో మిలటరీలో సేవ చేసినట్టి 47మంది అభ్యర్థులను ఎంపికచేసింది. వారు మిలిటరీ సర్వీసులో చేరిన తేదీలనుండి వారి సీనియారిటీని నిర్ణయించడమయినది. తదనుసారంగా, ఆ తరువాత ప్రమోషన్లను ఇవ్వడం జరుగుతున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారంటే నాకు గౌరవం. ఈ సమాధానం చూసిన తరువాత అది సన్నగిల్లింది. ప్రత్యేకంగా అధికారులు ఇచ్చిన సమాధానాన్ని తీసుకుని సభను తప్పుదోవ పట్టించారు. తమరిద్వారా మొత్తం వివరాలు ఇస్తాను. "1976-77 సంవత్సరంలో ఎ.పి.పి.ఎస్.సి. 200 మంది ఎస్.సి. అభ్యర్థులు 23 మంది ఎస్.టి. అభ్యర్థులు, 366 మంది బి.సి. అభ్యర్థులను ఎంపికచేయటం జరిగింది" అని సమాధానంలో చెప్పారు. ఇంత పెద్ద చల్లటి మోసం చేస్తే ఎట్లా? ఇది రాజపత్రము (ఒక పుస్తకం చూపిస్తూ). 1978, మే 18కి సంబంధించినది. దీంట్లో కేటగారికల్‌గా ఎవరు, ఎప్పుడు, ఎట్లా ఉన్నారనే రోస్టర్ ఉన్నది. నెంబర్.11 ఒకసారి తమరు కూడా చూడండి. డేటాఫ్ బర్త్ 14-4-1946 ఆయనను కాదని 1949లో పుట్టిన వ్యక్తికి, మూడు సంవత్సరాల చిన్నవాడికి ఎందుకు ఇచ్చారు? మీరు చెప్పిన ఆన్సరే కరెక్ట్ అయితే ఇదైనా తప్పు అయి ఉండాలి. లేకపోతే దీనిని బేస్ చేసుకోకుండా అయినా మీకు ఆన్సర్ ఇచ్చి ఉండాలి. సభను ఇంత తప్పుదోవ పట్టిస్తే ఏమనాలి? ఎస్.సి., ఎస్.టి., బి.సి. డాక్టర్లకు రోస్టర్ నిర్ణయించిన తరువాత దానిని ఫాలో అవ్వకుండా మీరు ఇవ్వటంవల్ల ఈరోజు వందలాదిమంది డాక్టర్లు మనోవేదనకు గురవుతున్నారు. రోస్టర్ డిస్టర్బ్ అవ్వటంవల్ల డెరెక్టర్, జాయింట్ డైరెక్టర్ ప్రమోషన్ వచ్చే పరిస్థితి లేకుండాపోయింది. దయచేసి ఈ విషయం వివరంగా చెప్పాలని కోరుతున్నాను.

ఉ.10.30

అధ్యక్షా, మంత్రి గారంటే వున్న గౌరవం వారిచ్చిన సమాధానంతో సన్నగిల్లింది. ఎందుకంటే వారేదో అధికారులిచ్చిన సమాధానాన్ని వల్లె వేస్తున్నారు తప్పితే వాస్తవాలు చెప్పడం లేదు. ఈ ఎస్సీ, ఎస్టీ బీసీ డాక్టర్లకు సంబంధించిన ప్రమోషన్ల విషయంలో ప్రభుత్వం అన్యాయ చేస్తున్నది. వాళ్ల సీనియారిటీ విషయంలో కూడా తప్పిదాలు చేస్తున్నది. దానివల్ల వాళ్లకు రావలసిన ప్రమోషన్లు రాకుండాపోతున్నాయి. ఈ విషయంలో మంత్రి గారు సరియైన సమాధానమివ్వాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు: అధ్యక్షా, 1976-77లో ఏ.పి.పి.ఎస్.సి డాక్టర్లను సెలెక్ట్ చేయడం జరిగింది. అందులో 1406 మంది డాక్టర్లను రిక్రూట్‌మెంట్ చేశారు. ఆ సందర్భంలో మిలటరీ సర్వీసులో ఉన్నవారు కూడా దరఖాస్తు చేశారు. వారికి ఆరు శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. ఆ మేరకు 86 ఖాళీలు వారికి ఇవ్వడం జరిగింది. వారు దరఖాస్తు చేసుకున్న తరువాత 59 మంది మాత్రమే వచ్చారు. అందులో సెలక్ట్ అయిన వారిలో 47 మంది మాత్రమే రిపోర్ట్ చేశారు. అందులో 9 మంది 1965-69 మధ్య మిలటరీ సర్వీసులో జాయిన్ అయినవారు. 38 మంది 1970-72 మధ్య కాలంలో మిలటరీ సర్వీసులో జాయిన్ అయినవారు. వారు మిలటరీ సర్వీసు నుండి రిటైర్ అయిన తరువాత స్టేట్ సర్వీసుకు రావడానికి అప్లికేషన్ పెట్టుకున్నారు. వారు స్టేట్ సర్వీసులో జాయిన్ అయిన తరువాత ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ లిస్ట్ తయారు చేసినప్పుడు వారు తమ మిలిటరీ సర్వీసును కూడా పరిగణించాలని గవర్నమెంటుకు అప్పీల్ చేసుకున్న విషయాన్ని తెలుపుతూ వారి సీనియారిటీని ఏవిధంగా పరిగణించాలన్న విషయాన్ని తెలుపవలసిందిగా ఏ.పి.పి.యస్.సికి రెఫర్ చేసి 1980లో సలహా అడగడం జరిగింది. ఏ.పి.పి.యస్.సి వారు వారికి సంబంధించిన ఒరిజినల్స్ అన్నీ వెరిఫై చేసి, వారియొక్క ఇంటిగ్రేటెడ్ సీనియారిటీని ఫిక్స్ చేయమని అన్నారు. వారిచ్చిన సలహా మేరకు 1982లో వారి సీనియారిటీని ఫిక్స్ చేయడం జరిగింది. ఆ మేరకు ఇప్పటి వరకు ప్రమోషన్లు

ఇవ్వడం జరుగుతూ వచ్చింది. చివరిలో ఇప్పుడు అడిషనల్ డి.యం .ఇ. పోస్టు ప్రమోషన్ విషయంలో వివాదం చెలరేగి రెగ్యులర్ డాక్టర్లు ఏ.పి.ఏ.టికి ఆర్మీ డాక్టర్లు హైకోర్టుకు వెళ్లారు. ఇప్పుడు వారి సీనియారిటీ విషయం కోర్టులో పెండింగ్‌లో ఉంది. కోర్టు జడ్జిమెంట్ వచ్చిన తరువాత కాని తగిన నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇది ఇంకొక రకమైన తప్పిదం . 1991లో సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌లో చాలా క్లియర్‌గా ఉంది. పంజాబ్ ఎమర్జెన్సీ కమీషనర్‌కు సంబంధించిన కేసులో Director-General, Resettlement, Military Defence, Govt. of India. It is very clear. It has been decided that the service rendered by the ex-service men in the armed forces shall not be counted for promotion eligibility and seniority fixation as demanded by them since this will disturb the seniority of the existing employees. This will result in unavoidable litigation and other related problems like unrest among the unions of the ex-service men in other areas. స్టేట్‌సర్వీస్‌లో జాయిన్ అయిన డాక్టర్లకు వారి మిలిటరీకి సంబంధించిన సర్వీసును పరిగణనలోకి తీసుకోకూడదని చెప్పింది. దానికి సంబంధించిన గైడ్‌లైన్స్ చాలా క్లియర్‌గా ఉన్నాయి. మీరు ఏ.పి.పి.యస్. సి సలహా ఇచ్చిందని, ఏ.పి.పి.యస్.సి అనే పాపాల బైరవుడు ఉన్నాడని దాని మీద నెట్టి వేయడానికిచూస్తున్నారు. ఏ.పి.పి.యస్.సి సలహా సుప్రీం కోర్టు జడ్జిమెంటుకు అతీతమా? మంత్రి గారు-ఈ విధంగా సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. మీకు ఎస్.సి, ఎస్.టి, బీ.సిలంటే కోపం ఉందని చెప్పండి.

డా. కోడెల శివ ప్రసాద రావుః అధ్యక్షా, We do not have any grouse against anybody.ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన రిజర్వేషన్ల విషయంలో ఈ ప్రభుత్వం స్పష్టంగా వ్యవహరిస్తున్నది. వారందరికీ తగిన సీనియారిటీని కేటాయిస్తూ ప్రమోషన్స్ ఇస్తున్నాము. మిలటరీకోటా కింద ఒకేఒకసారి ఆరు శాతం రిజర్వేషన్‌ను 1976-77లో చేయడం జరిగింది. ఆ మేరకున్న రిజర్వేషన్ ప్రకారం రిక్రూట్‌మెంట్ జరిగినప్పుడు 1976-77లో కొంతమంది జాయిన్ అయ్యారు. వారి సీనియారిటీ గురించి జరిగిన విషయాలన్నీ క్రోనలాజికల్‌గా చెప్పాను. సీనియారిటీ ఫిక్సేషన్ జరిగింది. 1982లో. ఈ 20 సంవత్సరాలు ఏమీ మాట్లాడకుండా 20 సంవత్సరాల తరువాత ఇప్పుడు fag end of the career అడిషనల్ డి.ఎమ్.ఇ. పోస్టు ప్రమోషన్ విషయంలో వారు వివాదం లేవనెత్తటం జరిగింది. జరిగింది. ఈ 20 సంవత్సరాలుగా అప్పుడు ఫిక్స్ చేసిన సీనియారిటీ ప్రకారమే ప్రమోషన్స్ ఇస్తున్నాము. ఆ పద్ధతినే ఇప్పటివరకు ఫాలో అవుతున్నాము. ఈ మధ్య కాలంలో ఎవరూ అడగలేదు. ఇప్పుడు ఇరు వర్గాలూ కోర్టుకు వెళ్లాయి కాబట్టి కోర్టు జడ్జ్‌మెంట్ ప్రకారం నిర్ణయం తీసుకుంటామని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను. We are not violating or deviating from the rules. Let the Court pronounce judgement. We will adopt it.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు వాస్తవ విషయాలు మాత్రం చెప్పలేదు. కోర్టు మీద, ఏపీపియస్‌సీ మీద పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీరు 1982లో సీనియారిటీ ఫిక్స్ చేశామంటున్నారు. 1977లోనే ప్రభుత్వ రాజపత్రంలో వున్న వివరాలు ఒకసారి చూడండి. దానిలో క్లియర్‌గా వున్నాయి.It has been decided that the service rendered by the ex-service men in the armed forces shall not be counted for promotion eligibility and seniority fixation as demanded by them since this will disturb the seniority of the existing employees. This will result in unavoidable litigation and other related problems like unrest among the unions of the ex-service men in other areas. The re-employed doctors shall not be entitled to any benefit of their Defence service for the purpose of promotion eligibility and seniority fixation. They shall not be competent to compete with other employees. It is very clear. సీనియారిటీ విషయంలో ఎవరూ అడగలేదని మంత్రి గారంటున్నారు. ఎవరూ అడగనవసరం లేకుండానే గవర్నమెంటు తనంతట తానే నిబంధనల ప్రకారం నడచుకోవాలి కదా! మీరు నిబంధనల ప్రకారం పాటించనందువల్ల విక్టిమ్స్ తమకు అన్యాయం జరిగిందని ఆందోళన పడుతున్నారు. వారికి న్యాయం చేయవలసివుంది. మీరు న్యాయం చేసేలోగా పుణ్యకాలం కాస్తా గడిచిపోతుంది. కాబట్టి ఈ deprived class వారికి జరిగిన అన్యాయాన్ని రెక్టిఫై చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. దాన్నిసరిదిద్దడానికి మీరు సూపర్‌న్యూమరీ పోస్టులను క్రియేట్ చేసైనా ఇవ్వాలి.

డా. కె.శివప్రసాద రావుః అధ్యక్షా, మేము ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్ల విషయంలో ఎక్కడా డీవియేట్ కాలేదు. ఈ ఆర్మీ డాక్టర్లకు, రెగ్యులర్ డాక్టర్లకు సంబంధించి 1982లో ఫిక్స్ చేసిన సీనియారిటీ ప్రకారమే ఫాలో అవుతున్నాము. మాకు ఎవరి పట్ల ఎటువంటి వివక్షత లేదు. ఆ ఇరువర్గాలు కోర్టుకు వెళ్లాయి కాబట్టి కోర్టు పరిధిలో వున్న విషయం గురించి మాట్లాడడం సబ్‌జుడీస్ అవుతుంది కాబట్టి ఆ విషయంలో కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ప్రకారం చర్యలు తీసుకుంటాము. Let the Court pronounce judgement. We will adopt it.

శ్రీ నోముల నర్సింహయ్య:మేము ఎస్.సి, ఎస్.టి లకు బీ.సిలకు ఏదో మేలు చేస్తున్నామని మంత్రి గారుజబ్బలు చరిచి చెప్పడం జరిగింది. కాని, ఈ వర్గాలకు చెందిన ఒక్కరైనా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కాలేదు.

శ్రీ కోడెల శివప్రసాద రావు: అధ్యక్షా, నేను ఇంతకుముందే మనవి చేసినట్లు ప్రభుత్వానికి ఎవరి పట్లా ఎటువంటి వివక్షత లేదు. అన్నీ రిజర్వేషన్ల ప్రకారమే ఫాలో అవుతూ వస్తున్నాము. ఇక గౌ.సభ్యులు మాట్లాడుతూ ఒక్కరు కూడా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటు కాలేదన్నారు.అయితే తిరుపతిలోని ఎస్.వి.మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ అయిన సామ్రాజ్య లక్ష్మి ఎస్.సికి చెందిన వారే. అయినప్పటికీ 20 సంవత్సరాల కాలం తరువాత ఇప్పుడు ఈ వివాదం తలెత్తింది కాబట్టి, ఆ విషయం కోర్టు పరిధిలో వుంది కాబట్టి కోర్టు ఇచ్చిన జడ్జిమెంటు ప్రకారం చర్యలు తీసుకుంటామని గౌ.సభ్యులు నరసింహయ్య గారికి మనవిచేస్తున్నాను. Let the Court pronounce judgement. We will adopt it.
ఉ.10.40

డా. కోడెల శివప్రసాదరావుః- ఈ ఇష్యూ కోర్టులో పెండింగులో వుంది. దాని గురించి ఇప్పుడు హౌస్‌లో డిస్కస్ చేస్తే సబ్‌జుడీస్ అవుతుంది. Let the judgment come from the court. ఎస్.సి., ఎస్.టి. ల కోసం ఎంతో చేస్తున్నామని చెప్పి మేము జబ్బలు చరుచుకుంటున్నామని సభ్యులు అన్నారు. జబ్బలు చరుచుకోవడం కోవడం కాదు, తప్పకుండా మేము ఎస్.సి., ఎస్.టి. ల సంక్షేమ కోసం పాటుపడతామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, అణగారిన వర్గాల గురించి అడిగితే వారు అంత ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అన్యాయం జరిగింది, దాన్ని రెక్టిఫై చేయమన్నాం . ఇప్పుడున్న పరిస్థితుల్లో మీరు ఏదో చేశామంటే సరికాదు. చేసిన తప్పిదాన్ని సరిదిద్దవలసిన బాధ్యత మీమీద వుంది. ఆవిధంగాసరిచేయకపోతే ఎస్సి, ఎస్టి, బిసి, మహిళలకు అన్యాయం జరుగుతుంది. మీరు కావాలని నిర్లక్ష్యం చేస్తున్నారు, వీరి ఎడల మీరు వివక్షత చూపిస్తున్నారు. ఆ వివక్షతను మేము నిరశిస్తూ, ప్రొటెస్ట్ చేస్తున్నాం .

( ప్రొటెస్ట్‌ను రిజిస్టర్ చేసిన అనంతరం శ్రీ నోముల నర్సింహయ్య తమ సీట్లో కూర్చున్నారు. )

Madam Speaker: Question Hour is over. Now Zero Hour.

## జీరో అవర్

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి(రాయదుర్గ్)ః అధ్యక్షా, రాష్ట్రంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన విషయం గురించి మాట్లాడుతున్నాను. ఇది గౌరవ రెవెన్యూ మంత్రిగారికి సంబంధించిన అంశం . ఎంతో ముఖ్యమైన అంశం గురించి మాట్లాడుతున్న సందర్భంలో హౌస్‌లో ముఖ్యమంత్రిగారు గాని, రెవెన్యూ మంత్రిగారు గాని లేకపోవడం శోచనీయం . దేశ

జనాభాలో 70 శాతం మంది ఆధారపడిన వ్యవసాయం గురించి, ఆ వ్యవసాయం చేస్తున్న రైతుల గురించి ఈనాడు మనం ఇక్కడ మాట్లాడుతున్నాం . రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు మన రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈరోజు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేక, వ్యవసాయం ద్వారా సరైన ఆదాయం లేకపోవడం వల్ల, సక్రమంగా పంటలు పండక, అప్పుల బాధలను భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల సంఖ్య రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోతోంది. ఉదాహరణకు చెప్పాలంటే ఒక్క అనంతపురం జిల్లాలోనే గత మూడు మాసాల నుంచి ఈ మార్చి నెల వరకు దాదాపు 35 మంది రైతులు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. ఈ విషయం పేపర్లలో కూడా వచ్చింది. కళ్యాణదుర్గం తాలూకా, మద్దెలపల్లిలో ఇద్దరు చనిపోయారు. రాష్ట్రంలో గత మూడు మాసాల నుంచి జరిగిన రైతుల ఆత్మహత్యలు నిజమేనని అధికార గణాంకాలు పుంఖానుపుంఖలుగా వచ్చాయి. 62 మంది రైతుల ఆత్మహత్యలకు ఆర్థిక ఇబ్బందులే ప్రధాన కారణమని గవర్నమెంటు లెక్కలు, నివేదికలే చెబుతున్నాయి. ఐదు సంవత్సరాల క్రితం ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే కార్యక్రమం మన రాష్ట్రంలో జరిగింది. కాని ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం . ఈ ఐదు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం నాలుగు వందల మందికి తక్కువ గాకుండా జరిగిన రైతుల ఆత్మహత్యల పరంపర విషయం తెలిసిందే. కాని వాళ్లను ఆదుకునే విషయంలో మాత్రం మన ప్రభుత్వం చాలా జాప్యం చేస్తోంది. పోయిన సంవత్సరం యావత్ భారతదేశంలో మొత్తం 495 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, అందులో 385 మంది రైతులు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఆత్మహత్యలు చేసుకున్నారని రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన విషయం మనకందరికీ తెలిసిందే. ఇవన్నీ మేము చెబుతున్న లెక్కలు కాదు, పోయిన సంవత్సరం గవర్నమెంటు ఆఫ్ ఇండియా రాజ్యసభలో ప్రకటించిన గణాంకాలు . ఆత్మహత్యలు చేసుకున్న రైతుల భార్యాబిడ్డలు బజారున పడుతున్నారు. వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. వేలాది కోట్ల రూపాయలు మనం ప్రతి విషయానికి వెచ్చిస్తున్నాం, అటువంటపుడు బజారున పడిన ఆత్మహత్యలు చేసుకున్న రైతుల భార్యాబిడ్డలను ఆదుకోవడానికి ఇబ్బందేమిటి? ఈ హౌస్‌లో ఈ విషయంపై చర్చ వచ్చిన ప్రతిసారీ మన ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ప్రక్కన కర్ణాటకలో అధికారంలో వున్న మీపార్టీ వాళ్లు ఏమి చేశారు? మహారాష్ట్రలో ఏమి చేశారని అడుగుతుంటారు. మహారాష్ట్రలో రైతులకు ఇచ్చిన కరెంటుకు సంబంధించి వున్న రూ. 800 కోట్ల బకాయిలను మాఫీ చేయడం జరిగింది. అదే విధంగా కర్ణాటకలో రైతులు తీసుకున్న రుణాలకు సంబంధించిన రూ. 180 కోట్ల వడ్డీని మాఫీ చేశారు. కర్ణాటకలో నిన్న జరిగిన బడ్జెటు సమావేశాలలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన విషయానికి నెంబర్ వన్ ప్రాధాన్యతను ఇచ్చి ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఒక లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరుగుతుందని ప్రకటించారు. ఎప్పుడైనా మీరు దీన్ని గుర్తించారా? కాబట్టి బజారున పడిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను . ఐదు సంవత్సరాల క్రితం మనమే ఎక్స్‌గ్రేషియా ఇచ్చాం రాష్ట్రంలో . కాని ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎందుకు ఇవ్వడం లేదో అర్థం కావడం లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, పిచ్చిపట్టి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఒక మంత్రిగారు అంటారు. ఎక్స్‌గ్రేషియా ఎక్కువ ఇస్తే రాబోయే రోజుల్లో రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయని స్వయానా ముఖ్యమంత్రిగారే వ్యాఖ్యానించడం జరిగింది. ఇది సరైన పద్ధతి కాదు.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, ఇది జీరో అవర్. ఏదైనా విషయాన్ని స్పెసిఫిక్‌గా మాకు తెలియజేస్తే నోట్ చేసుకుని సంబంధిత శాఖకు దాన్ని తెలియజేసి చర్యలు తీసుకుంటాం . కాని అనవసరంగా రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయవద్దని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమతమ సీట్లలోంచి లేచి '' ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి'', '' రైతుల ఆత్మహత్యలన్నీ సర్కారీ హత్యలే '' అన్న బ్యానర్స్‌ను ప్రదర్శించారు.)

మేడమ్ స్పీకర్‌: దయచేసి అందరూ కూర్చోండి. అగ్రికల్చర్ మినిష్టర్‌గారు మాట్లాడతారు.

(గౌరవ సభాపతి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ సీట్లలో కూర్చున్నారు.)

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, వ్యవసాయ డిమాండ్స్ పైన సుదీర్ఘమైన చర్చ జరుగుతోంది. చర్చను చిన్నారెడ్డిగారు ఇనీషియేట్ చేస్తూ చాలా సేపు మాట్లాడారు. కావాలంటే వాళ్లు ఇంకా సమయం తీసుకుని మాట్లాడవచ్చు. అలా గాకుండా జీరో అవర్‌లో వాళ్లు దాన్ని ప్రస్తావిస్తే మేము ఏమి రిప్లై ఇవ్వగలం? జీరో అవర్‌లో నోట్ చేసుకుని పరిశీలిస్తామని మాత్రమే చెప్పగలం, అంతకంటె డీటెయిల్డ్‌గా సమాధానం ఎలా చెబుతాం . డిమాండ్స్‌పై చర్చ జరిగిన తర్వాత మేము ఇచ్చే రిప్లైలో దాన్ని చెబుతాం .

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి(మెట్‌పల్లి): అధ్యక్షా, ఇది ఎక్సైజ్ శాఖా మంత్రిగార్కి సంబంధించిన అంశం .

శ్రీ పి. వేణు గోపాల్‌రెడ్డి: మేడమ్, నేను ఇంకా పూర్తి చేయలేదు. రైతులకు సంబంధించి చాలా అన్యాయమైన పరిస్థితులున్నాయి, అధ్వాన్నమైన పరిస్థితులున్నాయి.

శ్రీ ఆర్. శ్రీనివాసు(మిర్యాలగుడ): రైతుల గురించి మాట్లాడుతుంటే అనవసరమైన చర్చ అంటున్నారు అధ్యక్షా.

మేడమ్ స్పీకర్: ఇది జీరో అవర్ కదా, జీరో అవర్‌లో ఏవిధంగా రిప్లై ఇస్తారండీ? వెంకటరమణా రెడ్డి గారూ మీరు మాట్లాడండి.

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి: అధ్యక్షా, ఇది ఎక్సైజ్ శాఖా మంత్రిగార్కి సంబంధించిన అంశం .

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ డి. గోపాల్, శ్రీ ఆర్. శ్రీనివాసు తదితరులు వెల్‌లోకి వచ్చి రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన ఎక్స్‌గ్రేషియాను ప్రకటించేలా ప్రభుత్వానికి చెప్పాలని స్పీకర్‌ను కోరారు. )

Madam Speaker: Zero Hour is over. Now, Tea break for ten minutes.
(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు షేమ్, షేమ్ అంటూ నినాదాలు చేస్తూ బయటకు వెళ్లారు.)

**(Then the House is adjourned at 10.49 a.m. for ten minutes for tea break )**

(సభ తిరిగి గం . 11.35 ని.లకు సమావేశమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

## సభా కార్యక్రమము

(సభ ప్రారంభం కాగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యులు రైతులకు లక్ష నష్టపరిహారం చెల్లించాలని, దాని గురించి మంత్రిగారు సమాధానం చెప్పాలంటూ ప్లకార్డ్సను ప్రదర్శించసాగారు.)

డా . వై.యస్. రాజశేఖర రెడ్డి : రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. త్రాగడానికి నీళ్లు కావాలి. వారికి నష్టపరిహారం చెల్లించాలి. వారికి చాలా అన్యాయం జరుగుతుంది. దానికి సంబంధించి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : రైతులకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి.

మేడమ్ స్పీకర్ : జీరో అవర్‌లో you will not get the answer. ప్రతి విషయం మీరు చాలా ముఖ్యమైనది అంటున్నారు. థరోగా డిస్కస్ చేయాలంటే వేరే ఫార్మ్‌లో రండి. మీరు జీరో అవర్‌లో రెయిజ్ చేశారు. చేసినంత వరకు ఓకె. కంప్లీట్ అయిపోయింది. మీరు మాట్లాడవలసింది మాట్లాడేశారు. చెప్పవలసింది చెప్పేశారు. ఈ రోజు మనకు చాలా ముఖ్యమైన

ఇస్యూ వుంది. ఈ రోజు వరల్డ్ వాటర్‌డే. దయచేసి మాతో సహకరించండి. జీరో అవర్‌లో అంతకంటె ఎక్కువ సమాధానం రాదని మంత్రిగారు చెప్పారు. అగ్రికల్చర్ డిమాండ్స్‌పైన మీకు అవకాశం యిస్తాను. వాటిపైన డిస్కస్ చేయండి. వేరే ఫార్మ్‌లో రండి. మీరు ఎంచుకున్న ఫార్మ్ బాగుండలేదు. సమాధానం రాని ఫార్మ్ ఎంచుకుంటే ఉపయోగం ఏమిటి? జీరో అవర్‌లో మీరు చెబుతారు. వాళ్లు నోట్ చేసుకుంటారు.

ఉ. 11.40

(కాంగ్రెస్ సభ్యులు తమ స్థానాలలో లేచి నిల్చున్నారు)

MADAM SPEAKER: This is zero hour, you will not get the opportunity.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: మేడమ్ నిబంధనల కంటే ......

మేడమ్ స్పీకర్: మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి. మీరు ఎంచుకున్న ఫార్మ్ బాగాలేదు. ఆన్సర్ రాని ఫార్మ్ ఎంచుకుంటే ఎట్లా అండి. Come in another form.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు(కొత్తగూడెం): అధ్యక్షా, రైతే ఆధారం అంటారు కదా, మరి వారికి చేసింది మాత్రం ఏమి లేదు.

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో వాళ్లు నోట్ చేసుకుంటారు, మీరు చెప్పారు అంతే.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు: అధ్యక్షా, ఇప్పుడు మనం సభలో నిబంధనను అనుసరించాలి. అదే సమయంలో ...

( కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ప్రజా సమస్య కానివ్వండి, రైతుల సమస్యలు కానివ్వండి తప్పనిసరిగా ఈ హౌజ్‌లో చర్చ జరగాలి, సభ దృష్టికి తేవాలి. ఇప్పుడు ఇంకా చర్చ కొనసాగుతూనే వుంది he got an opportunity to speak. మీరు అందులో సమాచారం చెప్పండి. లోగడ ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు కర్నాటకలో కూడా రైతులు చనిపోయారు, పంజాబ్‌లో కూడా చనిపోయారు, ఇప్పటికి చనిపోతున్నారు. కర్నాటక సీ.యం గారు గతంలో ఒక కమిటీ నియమించారు, అందులో మేము చేయగల్గింది ఏముందని ఆయనే అన్నారు. ఇప్పుడు వారు చెప్పే సమాచారాన్ని let them take an opportunity to speak during the discussion on the agricultural demands and other allied activities చెప్పమనండి, మేము కూడా తెలుసుకుంటాము. మేము కూడా ఆలోచన చేసి చేయగల్గింది చేస్తాము. అంతేకాని what is this? ఈ రకంగా జీరో అవర్‌లో మెన్షన్ చేసి ఇప్పుడు సమాధానం కావాలి అని నియమానికి విరుద్ధంగా ఎట్లా చెప్పగలము?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: అగ్రికల్చర్ డిమాండ్స్ ఉన్నాయి కదా, మీరు అగ్రికల్చర్ డిమాండ్స్ పైన మాట్లాడండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, డిమాండ్స్‌లో మాట్లాడిన దానికి సమాధానం రాలేదు.

మేడమ్ స్పీకర్:   ఐ విల్ నాట్ అలవ్,   ఇవేళ వరల్డ్ వాటర్ డే వుంది కదా, మనం మాట్లాడాలి డిస్కస్ చేయాలని చెప్పాను.

(అంతరాయం)

శ్రీ వనమా వెంకటేశ్వర రావు:   రైతు కాదా మీరు.

MADAM SPEAKER: I will not allow anybody. This is zero hour. ఎవరికైతే అవకాశం వచ్చిందో వాళ్లు మాట్లాడారు. మంత్రి గారు నోట్ చేసుకోవడం జరిగింది. I have already given an opportunity for him to speak and to mention. జీరో అవర్‌లో your will not expect the answer from the Government. జీరో అవర్‌లో మీకు ఆన్సర్ రాదు. కొత్త ప్రిసిడెంట్స్ పెట్టకండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఎవరికి ఇచ్చానండీ అవకాశం? I will not allow anybody. This is zero hour. I have given an opportunity to Venugopal Reddy, he has spoken. Then అగ్రికల్చర్ మినిస్టర్‌కి అవకాశం ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: మీరు చెప్పాల్సింది అంతా చెప్పారు, కంప్లీట్ చేశారు. నేను అలవ్ చేశాను.

SRI N. RAGHUVEERA REDDY: MADAM, Let him complete.

డా. వై . ఎస్. రాజశేఖర రెడ్డి:   అధ్యక్షా, కంప్లీట్ చేయలేదు.

మేడమ్ స్పీకర్:   చేశారు రాజశేఖర రెడ్డి గారు, మీరు కూడా ఆ విధంగా మాట్లాడితే ఎట్లా అండి. కంప్లీట్ చేశారు, చేసిన తరువాత మినిస్టరు గారు రెస్పాండ్ అవడం జరిగింది.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా, చాలా అధ్వాన్నమైనటువంటి పరిస్థితి వుంది. ఈరోజు మనం ఎక్కడికి వెళ్లినా, ఏమి మాట్లాడినా, ఎక్కడ చదివినా రైతులను కాపాడలేకపోతున్నాము. ఈ దేశానికి రైతు రాజు అని చెబుతున్నారు, రైతు వెన్నుముక అంటున్నారు, కాని ఆ వెన్నెముకను ఉండనివ్వడం లేదు. దానిని నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాలి.

అధ్యక్షా, నేను క్లియర్ కట్‌గా చబుతున్నాను ఇంతకు ముందు హౌజ్‌లో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి గారికి చెప్పడం జరిగింది. పక్క రాష్ట్రాలైన కర్నాటకలో కాని మహరాష్ట్రలో కాని రైతుల గురించి మీరు ఏమి చేశారు, మీ పార్టీ అధికారంలో వుంది కదా అనే మాట మాట్లాడారు. కర్నాటక ప్రభుత్వం ప్రతి ఒక ఆత్మహత్య చేసుకున్నటువంటి రైతుకు, భారంతో ఆత్మహత్యకు పాల్పడినటువంటి రైతు కుటుంబాలకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చినటువంటి కార్యక్రమం

మొట్టమొదటి సారిగా మొదలు పెట్టి బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. కాబట్టి మేము ఆ రాష్ట్రం గురించి పదే పదే చెబుతూ, ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కర్నాటకలో ఏ విధంగా ఆ విధంగా ఈ రైతాంగాన్ని ఆదుకునేందుకు, వారిని కాపాడుకొనేందుకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిన అవసరం వుంది. అక్కడ ఇస్తే, ఇక్కడ ఇస్తామని చాలా సార్లు ఈ హౌజ్‌లో ప్రకటించడం జరిగింది. కాబట్టి, ఆ కార్యక్రమాన్ని ఈ రోజు చేపట్టవలసిందిగా మీ ద్వారా ఈ ప్రభుత్వాని కోరుతున్నాను. ఎంత భయంకరమైన పరిస్థితి వుందంటే, రోజుకి ఇద్దరుముగ్గురు రైతులు చనిపోతున్నారు. నిన్న కూడా చనిపోయారు. ఎక్స్‌గ్రేషియా కోసం చనిపోతున్నారని మాట్లాడారు. అది చాలా తప్పు. 5 సంవత్సరాల నుండి ఎక్స్‌గ్రేషియా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు, కాని ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఎట్లా జరుగుతున్నాయి ఈ ఆత్మహత్యలు?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఎంతసేపు మాట్లాడతారండీ. మీరు కూడా అట్లా మాట్లాడితే ఎట్లా అండి రాజశేఖర రెడ్డి గారు. What is this, this is not correct. అర్థం లేదండి. ఒక గంట సేపు మాట్లాడతారా?

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా, డబ్బులు ఇస్తే ఆత్మహత్యలు జరుగవని ఒక అపోహ వుండేది. కాని 5 సంవత్సరాలుగా ఎక్స్‌గ్రేషియా ఇవ్వకపోయినా ఆత్మహత్యలు జరుగుతున్నాయి. పరంపరగగా ఇంకా ఎక్కువ అవుతున్నాయి. కాని, తగ్గినటువంటి పరిస్థితులు లేవు. కాబట్టి లక్ష రూపాయల కోసం కాదు రైతు ఆత్మహత్య చేసుకున్నది. ఇది విధిలేని పరిస్థితి, ఇంటి కుటుంబ సభ్యులను పోషించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అటువంటి రైతులను కాపాడడానికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మిమ్ములను డిమాండ్ చేస్తున్నాను. తప్పకుండా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినటువంటి అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

(అంతరాయం)

శ్రీ వనమా వెంకటేశ్వర రావు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు కర్నాటకలో ఇస్తే, ఇక్కడ కూడా ఇస్తామన్నారు. కర్నాటకలో ఇచ్చారు కదా.

MADAM SPEAKER: You will not get the answer in zero hour, ఈ రోజు వరల్డ్ వాటం డీ వుంది కదా. డిస్కస్ చేయవలసిన అవసరం వుంది. That is very important. Please resume your seats and cooperate with the chair. దయచేసి కో-ఆపరేట్ చేయండి. మీరు జీరో అవర్‌లో మెన్షన్ చేసి, ఆన్సర్ కావాలంటే ఎట్లా అండి? మినిస్టరు గారు నోట్ చేసుకున్నారు కదా.

శ్రీ వనమా వెంకటేశ్వర రావు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పారు కదా ఎక్స్‌గ్రేషియా ఇస్తామని.

మేడమ్ స్పీకర్: అగ్రికల్చర్ డిమాండ్స్ వున్నాయి కదా, మాట్లాడండి, మాట్లాడిన తరువాత వారు రిప్లై ఇస్తారు కదా. జీరో అవర్‌లో రేజ్ చేసి, ఇప్పుడే కావాలంటే ఎట్లా అండి. How is it possible, What is this?

ఉ.11.50

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- డిమాండ్సు ఉన్నాయి . మీకు అవకాశం ఇస్తాను . అప్పుడు చెప్పండి? మీరు ఇట్లా స్టాల్ చేస్తే ఎట్లా?

శ్రీ వనమా వెంకటేశ్వరరావు:- రైతుల కోసం అడుగుతున్నాము . రైతులకు సహాయం చేయాలని కోరుతున్నాము .

శ్రీ పి . వేణుగోపాలరెడ్డి:- ఇలా అయితే మేము హౌసుకు ఎందుకు రావాలి అమ్మా .....వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . లక్ష రూపాయలు ఎక్సుగ్రేషియా ఇవ్వాలి . కర్నాటక ప్రభుత్వం ఇచ్చింది .

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి:- ఇది చాలా ముఖ్యమైంది మేడమ్ ...

## ప్రభుత్వ ప్రతిపాదన

### కొంతమంది గౌరవ సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, they are insisting and persistently disrupting the proceedings of this House. They are not allowing the peoples problems to come here for discussion. Today, it is "World Water Day". There is an important debate on the water problems faced by the people in the State. For the first time, during the zero hour the procedures are violated and the House is taken to ransom. The House cannot be taken to ransom. This is totally incorrect and unwarranted. If they want answer from the Government, they would have come in another form. This issue is brought to the notice of this august House in this session itself in numerous forms. Despite that they are disrupting the proceedings of the House and not allowing this House to discuss peoples problems. I request your permission to move the motion to suspend the members.

(కాంగ్రెస్ సభ్యులు నొ .... నొ ..... అన్నారు . )

MADAM SPEAKER: Please move the motion.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I beg to move:

" That under sub rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P. Legislative Assembly, the following members be suspended from the service of the House for one day:

Sri B. Prasad
Sri R. Chenga Reddy
Sri Md. Fareeduddin
Sri G. Gaddenna
Sri D. Gopal
Sri B. Govardhan
Sri Jana Reddy
Sri J. Krishna Murthy
Dr. (Smt.) G. Kutuhalamma
Sri K. Lakshminarayana
Sri P. Lakshmaiah
Sri M. Mareppa
Dr. M.V. Mysoora Reddy
Sri K. Pedakonda Reddy

Dr. S. Pitchi Reddy
Sri N. Raghuveera Reddy
Sri N. Rajalingam
Smt. N. Rajyalakshmi
Sri A.Ramnarayana Reddy
Dr. P. Shankar Rao
Sri D. Srinivas
Sri R. Srinivasu
Smt. P. Sunitha Lakshma Reddy
Sri K. Venkat Reddy
Sri G. Venkat Reddy
Sri P. Venkateswara Rao
Sri V. Venkateswara Rao
Sri P. Venugopal Reddy
Sri A. Vittal Reddy
Sri A. Vivekananda Reddy
Dr. Y.S.Rajasekhara Reddy "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That under sub rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P. Legislative Assembly, the following members be suspended from the service of the House for one day:

Sri B. Prasad
Sri R. Chenga Reddy
Sri Md. Fareeduddin
Sri G. Gaddenna
Sri D. Gopal
Sri B. Govardhan
Sri Jana Reddy
Sri J. Krishna Murthy
Dr. (Smt.) G. Kutuhalamma
Sri K. Lakshminarayana
Sri P. Lakshmaiah
Sri M. Mareppa
Dr. M.V. Mysoora Reddy
Sri K. Pedakonda Reddy
Dr. S. Pitchi Reddy
Sri N. Raghuveera Reddy
Sri N. Rajalingam
Smt. N. Rajyalakshmi
Sri A.Ramnarayana Reddy
Dr. P. Shankar Rao
Sri D. Srinivas
Sri R. Srinivasu
Smt. P. Sunitha Lakshma Reddy
Sri K. Venkat Reddy
Sri G. Venkat Reddy
Sri P. Venkateswara Rao
Sri V. Venkateswara Rao
Sri P. Venugopal Reddy
Sri A. Vittal Reddy
Sri A. Vivekananda Reddy
Dr. Y.S.Rajasekhara Reddy "

**(PAUSE)**

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

మ.12.00

(''ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్సుగ్రేషియా ఇవ్వాలి'' ''రైతుల ఆత్మహత్యలు సర్కారు హత్యలు'' అని కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు )

I request the suspended members to leave the House.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు :- మేము ఏమి తప్పు చేశాము .

శ్రీ పి .వేణుగోపాలరెడ్డి :- మేము పోడియంలోకి కూడా లేదు . రైతుల గురించి అడిగితే తప్పా ....

(''ప్రభుత్వం దౌర్జన్యం నశించాలి'' అంటూ నినాదాలు )

MADAM SPEAKER: I once again request the suspended members to leave the House.

(మార్షల్స్ వచ్చి సస్పెండు చేయబడిన మొత్తం కాంగ్రెసు పార్టీ సభ్యులందరిని సభ నుండి బయటకు పంపారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :- ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి అమ్మా .

మేడమ్ స్పీకరు :- మీరు లేనప్పుడు అడగడం అయింది . The government is not .....

శ్రీ నోముల నర్సింహయ్య:- నిన్నటిదాకా కర్నాటక గురించి చెప్పారు . అక్కడ ఇస్తే ఇస్తామన్నారు . స్టేటుమెంటు ఇవ్వమనిండి . డిమాండ్సు వుండవచ్చు . ముఖ్యమంత్రిగారిని ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి? ఇది అన్యాయం మేడమ్ ...

మేడమ్ స్పీకరు :- ఆల్‌రెడీ, డిమాండ్సుపై రిప్లయి ఇస్తామని చెప్పడం జరిగింది . మీరు ప్రొటెస్టు చేస్తారా? ....

MADAM SPEAKER: I once again request the suspended members to leave the House.

(మార్షల్స్ వచ్చి సస్పెండు చేయబడిన మొత్తం కాంగ్రెసు పార్టీ సభ్యులందరిని సభ నుండి బయటకు పంపారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :- ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి అమ్మా .

మేడమ్ స్పీకరు :- మీరు లేనప్పుడు అడగడం అయింది . The government is not .....

శ్రీ నోముల నర్సింహయ్య:- నిన్నటిదాకా కర్నాటక గురించి చెప్పారు . అక్కడ ఇస్తే ఇస్తామన్నారు . స్టేటుమెంటు ఇవ్వమనిండి . డిమాండ్సు వుండవచ్చు . ముఖ్యమంత్రిగారిని ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి? ఇది అన్యాయం మేడమ్ ...

మేడమ్ స్పీకరు :- ఆల్‌రెడీ, డిమాండ్సుపై రిప్లయి ఇస్తామని చెప్పడం జరిగింది . మీరు ప్రొటెస్టు చేస్తారా? ....

(మార్షల్స్ వచ్చి సస్పెండు చేయబడిన మొత్తం కాంగ్రెసు పార్టీ సభ్యులందరిని సభ నుండి బయటకు పంపారు.)

శ్రీ నోముల నర్సింహయ్య :- ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి అమ్మా .

మేడమ్ స్పీకరు :– మీరు లేనప్పుడు అడగడం అయింది . The government is not .....

శ్రీ నోముల నర్సింహయ్య:– నిన్నటిదాకా కర్నాటక గురించి చెప్పారు . అక్కడ ఇస్తే ఇస్తామన్నారు . స్టేటుమెంటు ఇవ్వమనిండి . డిమాండ్సు వుండవచ్చు . ముఖ్యమంత్రిగారిని ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి? ఇది అన్యాయం మేడమ్ ...

మేడమ్ స్పికరు :– ఆల్‌రెడి, డిమాండ్సుపై రిప్లయి ఇస్తామని చెప్పడం జరిగింది . మీరు ప్రొటెస్టు చేస్తారా? ....

శ్రీ నోముల నర్సింహయ్య :– ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి అమ్మా .

మేడమ్ స్పీకరు :– మీరు లేనప్పుడు అడగడం అయింది . The government is not .....

శ్రీ నోముల నర్సింహయ్య:– నిన్నటిదాకా కర్నాటక గురించి చెప్పారు . అక్కడ ఇస్తే ఇస్తామన్నారు . స్టేటుమెంటు ఇవ్వమనిండి . డిమాండ్సు వుండవచ్చు . ముఖ్యమంత్రిగారిని ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి? ఇది అన్యాయం మేడమ్ ...

మేడమ్ స్పికరు :– ఆల్‌రెడి, డిమాండ్సుపై రిప్లయి ఇస్తామని చెప్పడం జరిగింది . మీరు ప్రొటెస్టు చేస్తారా? ....

మేడమ్ స్పికరు :– ఆల్‌రెడి, డిమాండ్సుపై రిప్లయి ఇస్తామని చెప్పడం జరిగింది . మీరు ప్రొటెస్టు చేస్తారా? ....

శ్రీ నోముల నర్సింహయ్య:– కర్నాటక సర్కారు ఏమి చేస్తాలేదని చెప్పారు ఇంతకు ముందు . ఇప్పుడు కర్నాటక వారు ఇస్తున్నారు . ..... శ్రీ అశోకగజపతిరాజుగారు నీతులు, రూల్సు మాట్లాడతారు .....

(ఈసందర్భంలో సిపిఐఎం . పార్టీకి చెందిన శ్రీ సున్నం రాజయ్యగారు పోడియంలోకి వెళ్లారు)

శ్రీ సున్నం రాజయ్య :– అధ్యక్షా, మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలి............

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, the members are persistently violating your directions and also violating the norms of this august House. (Addressing Sri S. Rajaiah and Sri N. Narasimhaiah) One member has come to the well of the House and another member is unnecessarily filibustering, shouting and wasting the time of the House.

Madam, with your kind permission, I beg to move:

" That under sub rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P. Legislative Assembly, the following members be suspended from the service of the House for one day:

Sri N. Narasimhaiah and Sri S. Rajaiah. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That under sub rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P. Legislative Assembly, the following members be suspended from the service of the House for one day:

Sri N. Narasimhaiah and Sri S. Rajaiah. "

**(PAUSE)**

The motion was carried and the members were suspended from the service of the House for one day.

I request both the suspended members to leave the House.

ను.12.10

( అంతరాయం )

MADAM SPEAKER: Please leave the House.

శ్రీ నోముల నర్సింహయ్యః రైతులు ఈనాడు ఈ ప్రభుత్వ తప్పిదంవల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కల్తీ ఎరువులు, పురుగుమందులు ఉంటున్నాయి. ఒకవైపు వర్షాలు లేక ఈ తప్పిదాలు జరుగుతూ ఉన్నాయి. ముఖ్యమంత్రిగారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలి. ఆ అవసరం ఉంది. అధ్యక్షా, తమరు మా రెస్క్యూకి రావాలి. ఒక స్టేట్‌మెంట్‌ను ఇవ్వమనండి. వారు స్టేట్‌మెంట్ ఇవ్వడం వల్ల వారికి అన్ని రకాల మంచి పేరు వస్తుంది. కనీసం లక్ష రూపాయలయినా ఇవ్వమనండి. ఈ విషయాలను ఆలోచించమంటున్నాము. మొత్తం రెండు, మూడు కోట్లు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమనండి. ముఖ్యమంత్రిగారు అంతర్జాతీయ ఆటలను ఆడిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆటలు నడుస్తున్నాయి. ఇక్కడేమో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమంటున్నాము. ఇది ముఖ్యమంత్రిగారికి పెద్ద ఇబ్బంది కాదు. పెద్ద పని కాదు. వారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

( గౌరవ సభ్యులు శ్రీ సున్నం రాజయ్యగారు పోడియం వద్ద బైఠాయించారు.)

కనీసం వారికి ఎక్స్‌గ్రేషియా ఇప్పించమనండి. ప్రపంచబ్యాంక్‌కి వెళ్లడం కాదు. ప్రజల వద్దకు వెళ్లాలి. చనిపోయిన రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమనండి. దయచేసి ముఖ్యమంత్రిగారిని స్పందించమనండి. వారిని సకాలంలో స్పందించి వెంటనే రు.2 కోట్లు, రు.3 కోట్లో ఇవ్వమనండి. చనిపోయిన రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించమనండి. చనిపోయినవారి కుటుంబాలకోసం అడుగుతున్నాము. ముఖ్యమంత్రిగారు ఉదారంగా స్పందించవలసిన అవసరం ఉంది. రు. 3 కోట్లు పెద్ద లెక్క కాదు. దయచేసి ఆ పని చేయవలసిన అవసరం ఉంది.

( పోడియం వద్ద బైఠాయించిన శ్రీ సున్నం రాజయ్యగారిని మార్షల్స్ సభ నుండి బయటకు తీసుకువెళ్లారు)

( శ్రీ నోముల నర్సింహయ్యగారు కూడ సభ నుండి బయటకు వెళ్లారు)

శ్రీ ఆర్. పాపారావు(సిరిసిల్ల)ః రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే ఇలా చేయడం అన్యాయం. ఇంతకన్నా అన్యాయం ఏముంది?

جناب ممتاز احمد خاں- اپوزیشن پارٹیاں یہ کہہ رہی ہیں کہ آندھرا پردیش میں کسان خشک سالی کی وجہہ سے خود سوزی کر لے رہے ہیں ان کے افراد خاندان کو ایکس گریشیا دینے کیلئے اصرار کر رہے ہیں حکومت اس تعلق سے کوئی خاطر خواہ جواب نہیں دے رہی ہے اس لئے میں اور ہماری پارٹی احتجاج کرتے ہوئے واک آؤٹ کرتی ہے-

(ایم آئی ایم پارٹی سے تعلق رکھنے والے ممبرس ایوان سے باہر چلے گئے)

( అంతరాయం )

శ్రీ ఆర్. పాపారావుః రైతులు అనేక విధాలుగా ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. ఎక్స్‌గ్రేషియా ఇచ్చే పరిస్థితి లేదు. అందుకు నిరసన తెలుపుతూ నేను వాకౌట్ చేస్తున్నాను.

( సభ్యులు శ్రీ ఆర్. పాపారావు సభ నుండి వాకౌట్ చేశారు )

## జీరో అవర్

శ్రీ యం. ధర్మారావు(హన్మకొండ)ః అధ్యక్షా, ఇది ఎక్సైజ్ శాఖకు సంబంధించింది. కరీంనగర్ జిల్లాలో గోదావరిఖని పట్టణంలో కల్తీ కల్లు త్రాగి ఇద్దరు అమాయకులైన పేద ప్రజలు చనిపోయారు. రాష్ట్రంలోఒక ప్రక్క పేద గీత కార్మికులు చెట్టు ద్వారా కల్లు తీసి నిత్యం కడుపునింపుకోవడానికి గ్రామీణ ప్రాంతాల్లో కల్లు వృత్తి చేస్తున్నారు. కొన్ని సంఘాలు కొన్ని దుకాణాలుగా ఏర్పాటు చేసుకొని నిత్యం దొరికే కల్లును దొరకకుండా చేసి కల్తీ కల్లు ఏర్పాటు చేయడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంధర్భాలలో హామీ ఇచ్చింది. అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పొయారు. శారీరకంగా ఆరోగ్యపరంగా అనేక మంది ఆస్పుత్రులపాలయి సంవత్సరాలకొద్దీ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉన్నారు. కొందరు ప్రాణాలు కోల్పోయారు. ముఖ్యంగా నిన్న కరీంనగర్‌లో, గోదావరి ఖనిలో ఇద్దరు పేద కార్మికులు కల్లు దుకాణానికి వెళ్లి కల్లు త్రాగి ఈ అత్యధిక శాతం కల్తీకల్లు వల్ల ఇద్దరు చనిపోయారు. ముగ్గురు ఆస్పత్రిపాలయ్యారు. దీనికి ముఖ్యంగా ఎక్సైజు అధికారులు భాధ్యత వహించాలి. అనేక సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లాలో ఈ కల్తీకల్లు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా కూడా ఏ చర్యా లేదు. ఆ దుకాణాదారులతో అధికారులు కుమ్మక్కయి డబ్బు సంపాదించడం కోసం లాలూచిపడుతున్నారు. ముఖ్యంగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కి ఇందులో ప్రత్యక్ష ప్రమేయం ఉంది. అనేకసార్లు పత్రికలలో వచ్చినా పట్టించుకోకపోవడంవల్ల అనేకసార్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజానాయకులు అక్కడ సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోని దృష్ట్యా అధికార యంత్రాంగం విఫలమయినట్లుగా భావించవలసి వస్తోంది. కాబట్టి తక్షణమే సంబంధిత ఎక్సైజ్ అధికారులను సస్పెండ్ చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాంః గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. దానికి అన్ని చర్యలు తీసుకుంటాము. సభ్యులు కోరిన విధంగానే తప్పకుండా జరుగుతుంది.

శ్రీ యం. ధర్మారావుః అనేక సంధర్భాల్లో వచ్చింది. ఎక్సైజ్ శాఖకి సంబంధించిన అధికారులు లాలూచి పడడం జరిగింది. అనేకసార్లు పత్రికలలో వచ్చింది. ఇద్దరు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.
మ.12.20

ఎక్సైజ్‌కు సంబంధించి అధికారుల లాలూచీ వల్ల జరుగుతోంది. అనేక సార్లు పత్రికలలో వచ్చింది. సంబంధిత మంత్రి గారికి తెలుసు. ఇద్దరు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మీరు సీరియస్‌గా తీసుకోవడం లేదు.

శ్రీ టి. సీతారామ్:- ప్రభుత్వం కూడా సీరియస్‌గా స్పందిస్తుంది. వారు కోరినట్లుగా దాని పైన తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఏ.వి. సూర్యనారాయణ రాజు(రాజోల్):- మేడమ్ స్పీకర్ - నేను ప్రస్తావించే విషయం గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారికి సంబంధించినది. మా రాజోలు నియోజక వర్గంలో మూడు మండలాలు ఉన్నాయి. అందులో రెండు మండలాలకు మల్లిక్‌పురం, సకినేటి పల్లి లో మండల ప్రాంతీయ కార్యాలయ భవనాలు లేవు. గతంలో ఈ విషయం ముఖ్యమంత్రి గారికి కూడా ----

## సభా కార్యక్రమము

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, we understand that the un-ruly legislators who have been suspended from the service of the House have gone on filibustering and spoiling the property of the Legislature. This is pre-planned. They are breaking the window glasses and attacking the Legislature staff. My appeal through the Chair is to kindly direct that they should be removed from the precincts of the House. Normally once they are suspended, they are supposed to leave the House voluntarily. But this kind of violence by the suspended Members is the first of its kind in the history of Andhra Pradesh, that too under the stewardship of the Leader of the Opposition. This is very unfortunate.

Madam, Zero Hour is treated as a pre-planned effort to stall the important business of the House. Everybody in this world knows that today is the 'World Water Day'. All the legislators were informed in advance for discussion on 'Water Conservation' and 'Jala Chitanyam' today. Now, this type of behaviour deserves to be condemned by all people. On issues everybody can take his own stand, but this type of intolerance is never seen. అసహనం, ఫాసిస్ట్ ధోరణి ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఇలాంటి ధోరణిని ఖండించవలసిన అవసరం ఉంది. మేము దానిని తీవ్రంగా ఖండిస్తున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్‌లో మీరు కనికరించి చాలాసార్లు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినప్పుడు అటు సైడ్ నుంచి సమాధానం కూడా చెప్పిస్తున్నారు. నేనైతే మొదటి నుంచి జీరో అవర్‌లో ఏది చెబుతామో అది మీకు రాసి ఇచ్చి అదే ఇక్కడ చదివేలా చూసినట్లయితే టైమ్ సేవ్ అవుతుందన్న విషయం మా పార్టీ నుంచి అనేక సందర్భాలలో చెప్పడం దరిగింది. అవన్నీ కాకుండా హౌస్‌లో కొత్తగా మరి కొన్ని సంప్రదాయాలను తీసుకు వచ్చి ప్లకార్డ్స్ ప్రదర్శించి హౌస్‌ను స్టాల్ చేయడం, సస్పెండ్ చేసిన తరువాత బయటకు పోయి సి. ఎమ్ గారి ఛాంబర్ దగ్గర ఉండే అద్దాలు పగుల గొట్టడం, అక్కడున్న స్టాఫ్ మీద ఎటాక్ చేయడం మళ్లీ వచ్చి లాబీలలో ఫోటోగ్రాఫర్స్ కొరకు అక్కడ గొడవ చేయడం ఏదైతే ఉన్నదో అది మన సభ హుందాతనానికి సరైనది కాదు. వారు చేసిన చర్యలను అందరూ ఖండించవలసిన అవసరం ఉంది. మా పార్టీ తరఫున ఈరోజు సస్పెండ్ అయిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు చేసిన దానిని మేము ఖండిస్తున్నాము. అదే రకంగా మీరు వెంటనే యాక్షన్ తీసుకుని ఇక పైన ఇలాటివి జరగకుండా చూడవలసిన అవసరం ఉందని నేను కోరుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, గత 20 సంవత్సరాలుగా నేను శాసన సభలో పార్టిసిపేట్ చేస్తున్నాను. మనం అనేక సందర్భాలలో కూడా చూశాము. ప్రతి పక్షం, పాలక పక్షం విభేదించినప్పుడు అనేక విషయాల మీద శాసన సభ్యులు ఏదైనా అంశం ప్రస్తావించాలి అనుకున్నప్పుడు రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. కాబట్టి ఆ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం తమకు నోటీసు ఇవ్వడం, తమరి అనుమతితో చర్చించే సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ ఇవ్వాళ కేవలం శాసన సభ సమావేశాలు జరగకూడదు అనే దుర్బుద్ధితో, రైతులకు మేలు చేయాలనే ఆలోచనతో కాదు - కేవలం సమయం వృధా చేయాలనే ఆలోచనతో ప్రీ ప్లాన్డ్‌గా వచ్చిన విధానం స్పష్టంగా బట్టబయలవుతున్నది. శాసన సభ ప్రారంభం అయినప్పటి నుంచీ శాసన సభ జరగకుండా అడ్డుకున్న సందర్భాలు అనేకం చూశాము. కానీ ఈ సందర్భంగా ఇవ్వాళ కేవలం శాసన సభ జరగకూడదు అని చెప్పి ఈ నాడు మీరు నిర్ణయం తీసుకున్న తరువాత హౌస్‌లో రిజల్యూషన్ చేసి సస్పెండ్ చేసిన తరువాత క్లియర్‌కట్‌గా చట్ట ప్రకారంగా - Once a Member is suspended he is supposed to leave the precincts of the House. He is not supposed to

agitate within the precincts of the House. ఇది ఏమిటి? ఇదే కాకుండా రైతుల ఆత్మహత్యల గురించి ఈ సభలో ఎన్నిసార్లు చర్చించలేదు? ఎన్ని సార్లు అవకాశాలు రాలేదు? గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం జరిగింది. బడ్జెటు మీద డిస్కషన్ జరిగింది. ఇవ్వాళ అగ్రికల్చర్ డిమాండ్స్ జరుగుతున్నాయి. ఈ డిమాండ్స్‌లో మాట్లాడడానికి స్పష్టమైన అవకాశం ఉన్నప్పటికీ ఆ సందర్భంలో చర్చించకుండా కేవలం ఇవ్వాళ ఇలా చేస్తున్నారు. వరల్డ్ వాటర్ డే అని చెప్పి తమకు పాలక పక్షం నోట్ ఇవ్వడం అజెండాలో ఇన్‌క్లూడ్ చేయమని కోరడం జరిగింది. ఇవ్వాళ తమరు చర్చకు అనుమతించారు. దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. ముఖ్యమైన అంశం వాటర్ డే. దాని కోసం రైతుల సంరక్షణ కోసం, రైతుల యొక్క సంక్షేమం కోసం ఈనాడు దీనిని గురించి తీసుకోవలసిన చర్యల గురించి ప్రికాషన్స్ గురించి చర్చించాలి అనుకున్నాము. గ్రౌండ్ వాటర్ అంతా హరించుకు పోయింది. సముద్రంలోకి నీరు వృథాగా పోతున్నది. ప్రతి నీటి బొట్టు విలువ ఈ నాడు జనం గుర్తించాలని ప్రజాస్వామ్యంలోకి మనం దానిని విస్తరింప చేయడానికి దానిని గురించి చర్చించాలి అనుకున్నాము. ఇటువంటి సందర్భంలో ఆ చర్చ జరగకూడదు అని – ఒకసారి చరిత్ర చూడండి. ఎయిడ్స్ గురించి చర్చించాము. ప్రతిపక్ష నాయకులు ఎన్నడూ పాల్గొనలేదు. ఈనాడు Ground-water re-generation గురించి, నీరు–మీరు కార్యక్రమం ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమం ప్రవేశపెట్టినప్పుడు అందులో కూడా పాల్గొన లేదు. ప్రజల సమస్యల మీద ఎన్నడైనా పాల్గొన్నారా? సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కూడా పాల్గొన లేదు. కాంగ్రెస్ పార్టీ యొక్క సిద్ధాంతం ప్రజల సంక్షేమం గురించి కాదు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కాదు. వారి కాలి చెప్పు కింద ప్రజలు నలిగిపోవాలి. ప్రజలకు అభివృద్ధి జరిగితే, వారిలో చైతన్యం వస్తే వారి దుష్ట పరిపాలనకు అవకాశం ఉండదు అనే ఉద్దేశంతో, ఈ రాష్ట్రంలో, దేశంలో ఎలాంటి అభివృద్ధి కొనసాగకూడదు అనే దుర్బుద్ధితో ఈ నాడు అభివృద్ధికి ఏమాత్రం సహకరించకుండా అడ్డుకుంటూ వచ్చారు. ఇవ్వాళ కూడా మీరు చూడండి. వారి యొక్క కార్యక్రమం ఏమిటి? సస్పెండ్ అయ్యాక రౌడీయిజానికి పట్టం కట్టే విధంగా వారు సి.ఎమ్ గారి ఛాంబర్ దగ్గరకు వెళ్లి within the precincts of the House ఈనాడు లెజిస్లేచర్ ప్రాపర్టీని లీడర్ ఆఫ్ ది అపోజిషన్ నాయకత్వంలో వచ్చి అక్కడ మొత్తం తలుపులు పగులగొట్టడం, అద్దాలు పగులగొట్టడం ప్రాపర్టీని ధ్వంసం చేయడం అంతటితో ఆగకుండా పబ్లిసిటీకి కొరత అవుతుందని ఈనాడు స్టాఫ్ మీద తిరగబడడం, తిరిగి దౌర్జన్యంగా హౌస్‌లోకి చొచ్చుకు రావాలని ప్రయత్నం చేస్తే ఆఖరికి సిబ్బంది తలుపులు వేసే పరిస్థితికి వచ్చింది.

ఇది కాకుండా దురదృష్టకరమైన పరిణామం ఇంకొకటి ఉంది. రైతులను ఆకర్షించడానికి మొసలి కన్నీరు కారుస్తున్నారు తప్ప ఏమీ లేదు. నేను ఒక్కటే సూటిగా వారిని ప్రశ్నిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నడైనా రైతులను పట్టించుకున్నారా? ఇవ్వాళ రైతుకు ఏది చేసినా తెలుగు దేశం ప్రభుత్వం చేసింది. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, కీర్తిశేషులు ఎన్.టి. రామారావు గారి నాయకత్వంలో రైతు పక్షాన వ్యవహరించి న్యాయం చేసింది మా ప్రభుత్వమే తప్ప కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ రైతుకు ఏమీ చేయలేదు. ఇవ్వాళ మొసలి కన్నీరు కారిస్తూ శాసన సభ కార్యక్రమాలు జరగకుండా అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రజలకు ఉపయోగపడే దానిని చర్చించకుండా అడ్డుకోవాలని చేస్తున్నారు. సమస్యలు చర్చించడానికి వారి దగ్గర ఏమీ లేవు. నిన్నా, మొన్నా పత్రికలలో వచ్చాయి. చప్ప చప్పగా అసెంబ్లీ జరుగుతున్నది అని. అంతే కాకుండా ప్రతిపక్ష ఉప నాయకులు కూడా అన్నారు – లెటర్ ఇచ్చి ముఖ్యమంత్రి గారికి సరెండర్ అయ్యాడు అని. ఆయన నాయకత్వానికి ఎక్కడ ముప్పు వస్తుందో అనే భయంతో ఈనాడు ఈ కార్యక్రమం తలపెట్టారు. అంతే కాకుండా మీరు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘిస్తూ శాసన సభ ప్రాపర్టీని డ్యామేజ్ చేశారు. ఎథిక్స్ మనం సభలో ప్రవేశ పెట్టాము. ఎథిక్స్ ఫర్ ఆల్ లెజిస్లేటర్స్ ఏ విధంగా ఎథిక్స్ పాటించాలో ఈ సభలో మనం అమలు చేశాము. తీర్మానం చేశాము. ఆ ఎథిక్స్‌కు భిన్నంగా వ్యవహరించారు కాబట్టి తీవ్రంగా ఖండించవలసిన అవసరం ఉంది. వారిని కఠినంగా శిక్షించాలని తమరి ద్వారా కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

మ.12.30

శ్రీ కోళ్ల అప్పల నాయుడు(ఉత్తరాపల్లి): అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరమైన విషయం . నేను 1968 నుండి శాసనసభలో వున్నాను. అనేక సమస్యలు వచ్చాయి. ప్రాంతీయ తత్వాలు వచ్చాయి. తెలంగాణా ఉద్యమం వచ్చింది. ఆంధ్ర ఉద్యమం వచ్చింది. అనేక కరువులు, కాటకాలు వచ్చాయి. ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు కూడా ఈ శాసనసభలో ఎన్నో క్లిష్టమైన సమస్యలను గురించి, పరిస్థితులను గురించి చర్చించడం జరిగింది. కానీ యిటువంటి ఘోరాతిఘోరమైన విషయం నేనెప్పుడూ చూడలేదు. ఈ రాష్ట్రంలోనే కాదు, ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి దౌర్భాగ్యకరమైన విషయం ఎవరూ చూసి వుండరు. ఇటువంటి అవినీతికరమైన పరిణామం, పరిస్థితి ఎక్కడా జరిగి వుండదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఏదయినా కార్యక్రమం కావలసివచ్చినప్పుడు, ఎవరి అవసరాలనైనా తీర్చవలసివచ్చినప్పుడు, ఆపదలో వున్న వారిని ఆదుకోవలసి వచ్చినప్పుడు ప్రతిపక్షం ఎంతో సహృదయంతో, సరియగు విధానంతో కార్యక్రమాలను సాధించవలసింది పోయి , ముఖ్యమంత్రిగారి ఛాంబర్ మీద దాడి చేయడం సరియగు విధానం కాదు. ఇప్పుడు జరిగిన విషయం క్షంతవ్యం కాదని సవినయంగా మనవి చేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి 'షేమ్, షేమ్' )

ఏది ఏమైనప్పటికీ నిజంగా వారికి రైతుల మీద అభిమానం వుంటే , కేవలం ఈ విధానంవల్ల రైతులకు అందవలసిన ఫలితాలు కూడా అందనట్లు చేసినవారవుతారు. ఎవరికైనా ఏదయినా కావాలనప్పుడు అది సాధనతో చేయాలి. బ్రతిమిలాడాలి, ప్రార్థన చేయాలి. ఇది మంచి పద్ధతి కాదు అని చెప్పాలి. దౌర్జన్యకరమైన ఆందోళనకు కాకుండా శాంతియుతంగా చేయాలి. ముఖ్యమంత్రిమీద, అడ్డువచ్చిన మనుషులమీద తలుపులు విరగగొట్టి దాడి చేయడం క్షంతవ్యం కాదు. రైతులకు సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదేనా మీ కార్యక్రమం? ఈ నాయకత్వమా రైతులను ఆదుకునేది? ఇది క్షంతవ్యం కాదు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని సవినయంగా మనవి చేస్తున్నాను. వారికి చేయడానికి చేతకాని పరిస్థితుల్లో , దుర్భర పరిస్థితి సృ ష్టిస్తున్నారు. వారు రైతులకు ఏమి మేలు చేయగలరు? రైతాంగం కూడా యిటువంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకోవాలి. రైతులను సావధానంగా రమ్మనండి. రైతులను కోరమనండి. కాంగ్రెస్ వారి వల్ల రైతాంగానికి అన్యాయం తప్ప న్యాయం జరగదని తమ ద్వారా సవినయంగా మనవిచేస్తున్నాను. ఏదిఏమైనప్పటికీ ఆంధ్ర రాష్ట్రంలో ఇటువంటి దుర్ఘటన, ఘోరాతిఘోరమైన సంఘటన ఎప్పుడూ జరగలేదు. తెలుగుదేశం పార్టీ రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేసింది. అన్న రామారావు కాలంలో కానివ్వండి, ఆ తరువాత కానివ్వండి రైతులను ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ విడిచిపెట్టలేదు. విడిచిపెట్టలేదు కాబట్టే, రైతులను ఎంతగానో ప్రలోభపెట్టిం, అబద్ధాలు చెప్పి, సరియగు విధానాలను ఆచరించకుండా ఈ పార్టీకి రైతులను దూరం చేయడం కోసం వారు ప్రయత్నం చేసినప్పటికి, రైతులు దూరం కారు. తెలుగుదేశం పార్టీని రైతులు విడిచిపెట్టరని సవినయంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, నేను ఈ సభలోకి ఒక శాసనసభ్యుడిగా వచ్చినప్పటినుండి, ఆ రకంగా వచ్చినందుకు చాలా సంతోషపడ్డాను. చాలా సంవత్సరాలు అవతల, ఆ గ్యాలరీలో వుండి జరిగిందంతా చూసే అవకాశం నాకు కలిగింది. అక్కడ వున్నప్పుడు నేల ఒక కల కనేవాడిని. ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమైన సభలో సభ్యునిగా వుంటే ఎంత బాగుంటుందో అనే వూహతో వుండే వాడిని. తరువాత ప్రజల అభిమానంతో, మా పార్టీ అధ్యక్షులైన ముఖ్యమంత్రిగారి ఆశీర్వచనంతో – ఆశీర్వచనం అనే పదం వాడుతున్నాను – శాసనసభకు ఎన్నుకోబడి యిక్కడికి రావడం జరిగింది. స్వతంత్రం వచ్చిన తరువాత , శాసనసభ ద్వారా మన చట్టాలను మనం చేసుకుంటాము. మనకు కావలసిన ప్రజల మనోభావాలకు ప్రతిబింబంగా ఈ సభ వుంటుంది. వారి ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా , వారి యిబ్బందులకు ప్రతిస్పందించే సభ యిది. అటువంటి శాసనసభలో సభ్యుడనవడం నా అదృ ష్టంగా నేను భావిస్తున్నాను. ఎంతో మంది త్యాగం చేసిన ఫలితంగా ఈనాడు మనం ఈ సభలో కూర్చొని మన చట్టాలు మనం చేసుకోగలుగుతున్నాము. మన వ్యవహారాలు మనం చూసుకుంటున్నాము. బయటివారు ఈ సభలోకి దూసుకువచ్చినప్పుడు ఇదే సభలో మనం వారిని శిక్షించి జైలుకు పంపించాము అధ్యక్షా. అది నాకు బాగా గుర్తుంది. సభలో వున్న వారు ప్రొటెస్ట్

చేయవచ్చు. ఏ సమస్య మీద అయినా మాట్లాడవచ్చు. నేను సభలో రోజూ చూస్తున్నాను. ఈ సభ తయారు చేసిన రూల్స్‌ను వ్యతిరేకించడం, స్లోగన్స్ యివ్వడం, అధ్యక్ష స్థానం దగ్గరకు దూసుకురావడం, చాలా ఓపికతో తాము సభను నిర్వహిస్తున్నప్పటికీ ఈ సభను ఆపాలనే వుద్దేశంతో ప్రవర్తించడం చూస్తున్నాము. ఏదయినా ఒక మంచి విషయం ప్రజలకు చెప్పాలనే అభిప్రాయంతో వచ్చినప్పుడు, ఈ రోజు యిది చేయడం దురదృష్టకరం అధ్యక్షా. This is a blot on the democracy. ఈరోజు ప్రపంచ నీటి దినం . నీటిని ఏవిధంగా కాపాడుకోవాలి, ఏ విధంగా మేనేజ్ చేసుకోవాలనేది ప్రపంచమంతటా ఆబ్జర్వ్ చేస్తున్నప్పుడు , దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, కార్యక్రమాలు నీటిని గురించి వివరించవలసి వుంది. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా నీటిని జాగ్రత్తగా వాడుకుంటే తప్ప మన దేశ భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు బాగుండదనే వుద్దేశంతో, దూరదృష్టితో ఎన్నో కార్యక్రమాలను మనం చేపట్టడం జరిగింది. ఈరోజు అన్ని విషయాలు ప్రజలకు చెప్పాలనే వుద్దేశంతో ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చే సమయంలో యిదంతా జరిగింది. వారు తమ ప్రొటెస్ట్ చెప్పవచ్చు. బయటకు పోవచ్చు. ఈరోజు తమరు వారందరిని సస్పెండ్ చేసి బయటకు పంపిన తరువాత అక్కడకు పోయి ప్రతిపక్ష నాయకుడి నాయకత్వంలో ముఖ్యమంత్రిగారి ఛాంబర్స్ అద్దాలు ˘

పగలగొట్టడం , అరవడం , యివన్నీ చేయడం మనం ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేసినట్లవుతుంది. ఇది ప్రజలు క్షమించరు అని తమ ద్వారా తెలియజేస్తున్నాను అధ్యక్షా. ఇది మేము కండెం చేస్తున్నాము. ఇటువంటివి పునరావృతం కాకుండా ఇక్కడున్న సభ్యులందరికీ రక్షణ కల్పించడంకోసం తమ వెనుక మేమందరం వుంటామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب اکبر الدین اویسی - ہم اس ایوان کے رکن ہیں عوام کی نمائندگی کرنے کیلئے جو عوامی مسائل ہوتے ہیں وہ مسائل شدت کے ساتھ اٹھاسکتے ہیں اس پر حکومت کے خلاف شدید احتجاج کرسکتے ہیں یہ ہمارا جمہوری حق ہے - مجلس اتحادالمسلمین پارٹی کی جانب سے میں یہ کہنا چاہتا ہوں اپوزیشن پارٹی نے Zero Hours میں جو issue اٹھائے تھے اس پر ہماری پارٹی بھی walk out کی تھی لیکن اس کے ساتھ ساتھ یہ کہنا چاہتا ہوں کہ اپوزیشن پارٹی نے چیف منسٹر کے چیمبر میں جاکر جو توڑ پھوڑ کی ہے اس پر میں مذمت کرتا ہوں - عوامی مسائل پر احتجاج کرسکتے ہیں اس پر کوئی بھی پارٹی احتجاج کرسکتی ہے لیکن یہ احتجاج تشدد میں تبدیل نہیں ہونا چاہئے اور نہ ہی ایوان کی اہمیت متاثر ہونا چاہئے -اگر ایسا کوئی بھی پارٹی کرتی ہے تو سب ملکر روکنا چاہئے - اترپردیش اسمبلی میں جو واقعات ہوئے تھے اس کے خلاف سارے ہندوستان میں مذمت ہوئی تھی - آندھرا پردیش میں ایسے واقعات کبھی بھی نہیں ہوئے - آج جو واقعہ ہوا اس پر سنجیدگی کے ساتھ مذمت کرنا چاہئے - اس ایوان کی حرمت کو برقرار رکھنا چاہئے - عوام کے مسائل پر شدت کے ساتھ اٹھاسکتے ہیں اس پر احتجاج کرسکتے ہیں لیکن تشدد نہیں کرنا چاہئے - جمہوری انداز میں مسائل کو پیش کرنا اور جمہوری انداز میں احتجاج کرنا چاہئے -

మ.12.40

డా. ఎమ్. పెదరత్తయ్య(ప్రత్తిపాడు):- అధ్యక్షా, మేము ఈ రాజకీయాలలోకి వద్దాము అని ఎప్పుడూ అనుకోలేదు. వైద్యం చేసుకుంటూ ఉండేవారము. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి ఎదురు లేకపోవడం వారు చేసే ధోరణి, ప్రజల పట్ల వారు నడిచే నడత చూసి మేము పేపర్లలో చదువుతూ అనుకునే వారం. ఎప్పుడైనా దీనికి విరుగుడు వస్తుందా, సరైన రాజకీయ పార్టీలు వస్తాయా అనే ఆలోచనలో ఉండేవారం. అలాంటి సందర్భాలలో రామారావు గారు రాజకీయాలలోకి రావడం తెలుగు దేశం పార్టీ స్థాపించడం జరిగింది. ఆశించిన ఫలితాలు ఆయన చూపెడతారు అనే దృక్పథంతో చాలామంది మాలాటి వారు ఈ రాజకీయాలలోకి వచ్చాము. వచ్చినందుకు మేము ఆ విధంగా ఆశించినందుకు ఆ నాయకుడు కాని, ఆ తరువాత చంద్రబాబు నాయుడు గారు కాని ఆ విధంగా అనుసరిస్తూ రావడం ఈ ప్రజాప్రతినిధులు ఏ విధంగా ఉండాలి, ప్రజల పట్ల, సమాజం పట్ల కొత్త ఒరవడి రావడం జరిగింది. రాజకీయాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చారు. ఆ విధంగా ఈనాడు రాష్ట్రాభివృద్ధి చేస్తున్నాము. రాజకీయాలలో నైతికి విలువలు కాని, కొన్ని పద్ధతులు కాని ఉండాలనే దృక్పథంతో వచ్చి వాటిని తు.చ తప్పకుండా

ఆచరిస్తున్నాము. కానీ ఇక్కడకు వచ్చినా వీళ్ల బాధలు తప్పడం లేదు. ఇప్పుడు వీళ్లు వాకౌట్ చేయవచ్చు. సస్పెండ్ అయి వెళ్లారు. వెళ్లిన తరువాత ప్రెమిసెస్ అవతలకు పోవాలి. బయటకు వెళ్లి ముఖ్యమంత్రి గారి కార్యాలయం మీద ఈ విధంగా చేస్తే బజారులో రౌడీలకు వీరికీ తేడా ఏమిటి? ఇలాంటి వారి చేతులలో ఈ రాష్ట్ర భవిష్యత్తు, దేశ భవిష్యత్తు పెడితే ఏమైపోతుందో సమాజం, ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆలోచించవలసిన అవసరం ఉంది. కాబట్టి వారు చేసిన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

డా. జి. ఉమ:- అధ్యక్షా, ఈరోజు ఈ శాసన సభలో జరిగినటువంటి సంఘటన చాలా దురదృష్టకరం. వైద్యవృత్తిని నమ్ముకుని, ప్రజలలో మన్ననలు పొందుతూ శాసన సభ్యురాలిగా ఈనాడు ఇక్కడకు వచ్చాము అంటే ముఖ్యంగా ఈ విధంగా కూడా ప్రజలకు సేవ చేయడానికి ఒక అవకాశం ఉంటుంది, చట్ట ప్రకారంగా మనం తెస్తున్న చట్టాలు ప్రజలకు ఉపయోగించాలనే ఆలోచనా విధానంతో ఇక్కడకు రావడం జరిగింది. ముఖ్యంగా ఈ రోజు జరిగిన సంఘటన చూస్తే చాలా బాధాకరం. ప్రతిపక్షాలు శాసన సభ మొదలైన నాటి నుంచి ఈనాటి జీరో అవర్‌లో తనకు ఎటువంటి సమాధానం ఉండదు అని తెలుసు. రైతుల పట్ల నిజంగా వారికి అంత దయా, ప్రేమాభిమానాలు ఉంటే ఈనాడు జరుగుతున్నది వ్యవసాయం మీద డిమాండ్. దానిలో మాట్లాడవచ్చు. అలాగే కాంగ్రెస్ సభ్యులు కూడా ఆ డిమాండ్‌లో మాట్లాడడం జరిగింది. ఆనాడు ఈ సమస్య గురించి లేవనెత్తకుండా ఈ రోజు వరల్డ్ వాటర్ డే లో చర్చించకుండా చేశారు. రైతుకు కావలసింది నీరు. మనం అందరమూ ఆ నీటి సమస్య మీద చర్చించి రాష్ట్రంలో నెలకొన్న, ఈనాడు ఉన్న విపత్కర పరిస్థితి ఏ విధంగా ఎదుర్కోవాలో చెప్పవలసింది పోయి ఈ విధంగా దౌర్జన్యం చేయడం చాలా దురదృష్టకరం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ నాడు రాజకీయ పార్టీలకే కాదు, రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ కూడా ముఖ్యమంత్రే. అటువంటి ముఖ్యమంత్రి గారు తీసుకున్న చొరవ చేస్తున్న చర్యలను ప్రజానీకానికి తెలియనీయకుండా చేయాలనే ఉద్దేశ్యంతో వారు ఇక్కడకు రావడం ముఖ్యంగా ఈ సమయంలో గౌరవ మంత్రులను బయట నుంచి లోనికి రానివ్వకుండా అడ్డుకునే పరిస్థితులు చూస్తుంటే మహిళా శాసన సభ్యులం ఇక్కడ ఉన్నాము. ఇక్కడ నుంచి బయటకు వెళ్లలేని భయానక పరిస్థితికి వారు తీసుకు వెళ్లారు. ఇది చాలా దురదృష్ట కరం. మనకు ఇక్కడ ఈ సభలో ఈ విధమైన పరిస్థితి ఉంటే రాష్ట్ర ప్రజలకు ప్రతిపక్షాలు వారిచ్చిన హామీలను, ప్రజల అవసరాలను ఏ విధంగా గుర్తిస్తారు? ప్రజలందరూ కూడా తెలుసుకుంటారు అని నేను భావిస్తున్నాను. దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని నేను మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

శ్రీ డి. శివరామ రాజు:- అధ్యక్షా, నేను 1974 లో ఆనాడు అప్పర్ హౌస్‌లో ప్రమాణ స్వీకారం చేశాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో అపోజిషన్ రోల్ ఉంటుంది. అపోజిషన్ వారి ఆ పాత్ర పప్పులో ఉప్పు వేసినట్లుగా ఉండే పరిస్థితి ప్రజాస్వామ్యంలో. అధికార పక్షానికి ఎంత పరిపాలనా వ్యవస్థ మీద హక్కు ఉన్నదో ప్రతిపక్షం వారు ఎక్కడెక్కడ లోపాలు జరుగుతున్నాయో, ఎక్కడెక్కడ తప్పులు చేస్తున్నామో అన్నది వారికి చెప్పడానికి సర్వ హక్కు ఉంది. ఆ సభలో పెద్దలు పుచ్చలపల్లి సుందరయ్య గారు, అలాగే తీవ్రవాది నాగిరెడ్డి గారు, ఇవ్వాళ హాస్పిటల్‌లో ఉన్న వావిలాల గోపాలకృష్ణయ్య గారు, సి.వి. కె. రావు గారు అనేక మంది పెద్దలు, వారి వాగ్ధాటితో ప్రభుత్వాలను హడలగొట్టేవారు. కానీ తొడలు కొట్టే విధానం, వీధి రౌడీల్లా వ్యవహరించే తీరు బాధాకరంగా ఉంది. ఆనాడు అప్పర్ హౌస్‌లో ''పెద్దల గోల '' అని ఒక మీడియా వస్తే దానికి ఈ గౌరవ మంత్రి విజయరామారావు గారి పాత్ర – మేము అందరమూ కూడా ఉన్నాము. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద బాధపడిపోయి ఆయనను సభకు రప్పించాలని సర్వ ప్రయత్నం చేశారు. దాని సంగతి ఎలా ఉన్నా ఈ ప్రజాస్వామ్యం ఇవ్వాళ అక్కడ నుంచి ఇక్కడకు, ఇక్కడ నుంచి అక్కడకు అంతా వేటాడి పులిని మేక ఏదో చేసినట్లు గా బయట గగ్గోలు చూస్తుంటే ఏమి జరుతున్నదో తెలియని స్థితి. చూసే వారు ఎలా అనుకుంటున్నారో కాని ఇది బహుముఖ సామెతగా తయారయింది. ప్రజలు బయట ఏమంటున్నారంటే 'ఒరేయ్ అసెంబ్లీ అనుకున్నావా? ఏంటిరా?' అంటే దానిని ఆ స్థాయికి తీసుకువచ్చారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఒక పెద్ద మచ్చ. వారి ఇష్టం వచ్చినట్లు వాదించవచ్చు. వారి ఇష్టం వచ్చినట్లు సభ దృష్టికి తీసుకు రావచ్చు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను బహిర్గతం చేయవచ్చు. కానీ ఈ పద్ధతి ఉన్నదే ప్రజలకు వీరి పైన నమ్మకం పోయేట్లు ప్రజాస్వామ్య

వ్యవస్థ మీద నమ్మకం పోయేట్లుగా ఈ వ్యవహారాలు గౌరవ సభ్యులు చేస్తుంటే ఇక ఈ హౌస్ మీద ఈ ప్రజాస్వామ్యం మీద ప్రజలకు గౌరవం పోయేట్లుగా ఉంది అని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇది పద్ధతి కాదు. కావలసినంతగా విమర్శించవచ్చు. కాని ఇదేమి పద్ధతి? స్పీకర్ గారి పోడియం దగ్గరకు పోయి బుగ్గలు పొడిచే వ్యవహారం అసలు ఇలాంటివి అప్పర్ హౌస్‌లో ఎప్పుడూ ఎరుగము. ఈ వెల్‌లోకి రావడం ఇది మంచి సంప్రదాయం కాదు. ప్రజాస్వామ్యం మీదే నమ్మకం పోతుంది. ఆ నమ్మకం పోయిన తరువాత ఇక ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండదు. ఇటువంటి పరిస్థితులలో తమరు కలుగజేసుకుని ఇక మీదట ఇలాంటివి జరగకుండా ఆపవలసిన బాధ్యత మీ పైన ఉంది.

శ్రీ పై. నారాయణ స్వామి(తాడేపల్లి గూడెం):- అధ్యక్షా, 1972 నుంచి ఎమ్ఎల్ఏగా, ఎమ్ఎల్సీ గా, పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ ఈనాడు ఇక్కడ ఈ శాసన సభలో సభ్యుడిగా ఉన్నాను. దేశ చరిత్రలో పార్లమెంటరీ వ్యవస్థలో ఎప్పుడూ కూడా ఇవ్వాళ జరిగిన సంఘటన, ప్రతిపక్ష పార్టీ  అయిన కాంగ్రెస్ పార్టీ వారు చేసిన దుశ్చర్య మన దేశంలో, ప్రజాస్వామ్యంలో ఎక్కడా కూడా వినలేదు. కనలేదు. దీనిని సభ్య సమాజం ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని మీ అందరికీ మనవి చేస్తున్నాను. రాజ్యాంగపరంగా ఏర్పడిన, ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన, ప్రజలతో ఎన్నుకోబడిన, ప్రజాప్రతినిధుల సభ. ఈ సభలోనే చర్చించుకోవడానికి అవకాశాలు ఎన్నో మీరు ఇస్తున్నారు. ఇచ్చిన తరువాత నియమావళికి, నిబంధనలకు కట్టుబడి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజున ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ వారు లెజిస్లేచర్ ప్రాంగణంలోని ముఖ్యమంత్రి గారి ఛాంబర్‌లో కాని బయట కాని వారు చేసిన ఆ దుశ్చర్యను అందరమూ కూడా ఖండించవలసిన అవసరం ఉంది.
మ.12.50

దీనిని ఆలోచించి, వారి మీద గట్టి చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట్):- మేడమ్ స్పీకర్, ఏది ఏమయినా, కడప జిల్లా వాసులుగా బయటి ప్రపంచం దృష్టిలో గూండాలు, పాలెగాళ్ల రాజ్యంగా ఉన్న పరిస్థితులలో ఇక్కడ ప్రజాస్వామ్య వ్యవస్థ పైన మావంటి వాళ్లకు ఇక్కడ కూడా ఇంత పవిత్రమైన  సభ వద్ద కూడా గూండాయిజం,అరాచకం, దౌర్జన్యం జరుగుతాయంటే ఆశ్చర్యం, దిగ్భ్రాంతికరంగా ఉంది. అటువంటి  సన్నివేశం ఈనాడు జరిగింది. జిల్లా లెవెల్లో ఉండే రైతులకు వీరి పరిస్థితి తెలుసు. ఈ ప్రస్తావించిన వ్యక్తి పరిస్థితి జిల్లాలోను, ఆంధ్రరాష్ట్రానికి తెలుసు. ఎంతవరకూ వీరు రైతును ఉద్ధరించబోతారో, వాళ్లకు ఎంత ప్రేమ ఉందో అందరికీ తెలుసు. ఈవిషయం శాసనసభలో అనేకసార్లు చర్చకు వచ్చిన విషయం  తెలుసు. ఈరోజు మహానుభావుడు గాంధీ గారి గురించి, గాంధేయ విధానం గురించి చెబుతున్నారు. ఆయన కనిపించకుండా వుంటే, పోనీ  మరిచిపోయి దౌర్జన్యం చేశారంటే అనుకోవచ్చు, కాని సభలోకి రాగానే ఎదురుగా వారి ఫొటోతో బాటు మిమ్మల్ని కూడా చూస్తున్నాము. ఆ మహానుభావుడి పేరు చెప్పి, వారి సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నామని చెబుతూ ఒక పక్క తరాల వారీగా దౌర్జన్యం చేస్తున్నారు. మొన్న వెంకట నర్సయ్య హత్యతో మొదలై ఈ రోజు ఇక్కడ  సృష్టించిన దౌర్జన్యం, ఇష్టం వచ్చినట్లు చేసిన కామెంట్సు, నిజంగా నాకు సిగ్గనిపిస్తోంది. వెనక నించి వీరు చేసే కామెంట్సు, ముఖ్యంగా మీరు మైకు ఇవ్వకపోతే మిమ్మల్ని సంబోధించే పద్ధతి, హుంకారాలు ఏ విధంగా ఉంటున్నాయంటే అవి చాలా నీతి బాహ్యంగా ఉంటున్నాయి.

మీరు వారిని సస్పెండు చేశారు. బయటకు పంపించారు. మరి వారు ముఖ్యమంత్రి గారి ఛాంబరు పైన కూడా ఈ సభ్యులు దౌర్జన్యం చేసి, ఈ విధమైన గూండాయిజం చేస్తే, మా వంటి సామాన్య ఎమ్మెల్యేలు కడప జిల్లాలో ఏ విధంగా ఉంటున్నామో దయచేసి అర్థం చేసుకోవాలి. ఇటువంటి పరిస్థితులలో వారి నిజస్వరూపం తెలుస్తోంది. ఏదో చేయాలి. చివరి రోజున గలాటా చేయాలి. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా గలాటా చేయాలి. మొన్న పబ్లిక్ సర్వీస్ కమిషన్  ఆఫీసు పైన దాడి

చేసినపుడు, అక్కడ అధికారులు ప్రజాస్వామికంగా పని చేస్తున్నపుడు ఆ విధంగా చేసినదానిలో వారి హస్తం ఉన్న విషయం తెలిసిందే.

ఎన్నోసార్లు అసభ్యకరంగా ముఖ్యమంత్రి గారిని సంబోధిస్తున్నారు. వారు ముఖ్యమంత్రిని ఆ విధంగా సంబోధిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యంలో ఒక అవమానకరమైన విషయం. సస్పెండ్ అయిన తర్వాత ముఖ్యమంత్రి గారి ఛాంబరు అద్దాలను పగలగొట్టారు. చట్టాలు తయారయ్యే ఈ సభలో, ఆంధ్రరాష్ట్రానికి మకుటాయమానమైన ఈ శాసనసభలో ఈ విధంగా వ్యవహరించడం, గూండాయిజం చేయడం, పెత్తనం చెలాయించడం అంటే ఇంతకన్న అవమానకరమైన విషయం ఎక్కడా ఉండదు.

మేమిక్కడ కూర్చున్నాము. బయటకు పోతే మాకు ప్రాణాలు ఉంటాయా? ఇక్కడ మహిళలు కూడా ఉన్నారు. రెండు నిమిషాలు నీళ్లు తాగడానికి వెడితే, అక్కడ వీరు మాట్లాడే మాటలు, ప్రవర్తన ఏ మాత్రం బాగుండటం లేదు. ఇప్పుడిలా అద్దాలు పగల గొట్టారంటే, మేము కూడా బయటకు పోలేని విషయం తమ దృష్టికి తెస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఇటువంటి నాయకుల ప్రవర్తన ఎన్ని రోజులు నడుస్తుంది? గ్రామాలలో, జిల్లాలలో పాలెగాళ్ల పెత్తనం జరుగుతోంది. సభలో కూడా మమ్మల్ని ప్రశాంతంగా ఉండనీయకుండా కలవర పడేలా చేస్తున్నారు. అధ్యక్షా, మిమ్మల్ని కూడా చూస్తున్నాం, ఈ రోజు చాలా కలవర పడినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు కూడా శాంతి శాంతి అంటూ వుంటారు. ఆయన కూడా తిట్లు తినడం ఇలా ఎన్ని రోజులు? వాళ్లు కొడితే ఊరుకోవాలా? తిడితే ఊరుకోవాలా? ఈ శాసనసభలో ఇటువంటి అరాచకాలకు పూనుకున్న నాయకులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోట శ్రీనివాసరావు :- అధ్యక్షా, నేను వృత్తి రీత్యా ఎన్నో విలన్ కేరక్టర్లు వేసిన విషయం మీకందరకూ తెలుసు. దుష్ట పాత్రలు చాలా వేశాను గానీ, ఇటువంటి ముదనష్టపు పాత్రలు మాత్రం ఎప్పుడూ చేయలేదు. గాంధీ గాంధీ అని చెప్పుకుంటారు. కాని బ్రాందీ తాగిన వాళ్లు కూడా ఇటువంటి ప్రవర్తన చేయరు.

అధ్యక్షా, నేను కొత్తగా శాసనసభలోకి, ఒక పవిత్రమైన ప్రదేశంలోకి ప్రవేశించాను. చాలామంది ప్రజల హృదయాలలో ఆర్టిస్టుగా ఉన్న నేను ప్రజలకు చేరువై, వారి ఫ్యామిలీ మెంబరుగా ఉండి, వాళ్లతో కలిసిపోయి ఉన్న పరిస్థితులలో కొద్దో గొప్పో సేవ చేద్దామని, ఎంతోమంది సీనియర్లున్నారు, వారినుంచి నేర్చుకోవచ్చుననే ఉద్దేశంతో ఈ పవిత్రమైన స్థలానికి వచ్చి చూస్తే, ఇందాకా పెద్దలు చెప్పారు, మొదటి నుంచీ ఏదో సరదాగా జరుగుతోంది, జోకులుగా అనుకుంటూవుంటే, ఒక పవిత్రమైన స్థలంలో గాంధీ గారి పేరును అపవిత్రం చేస్తూ ఒక రెస్పాన్సిబిలిటీ ఉన్న అపోజిషన్ లీడరుగా ఉన్న ఒక వ్యక్తి, ఆయన లీడర్‌షిప్పులో ఉన్నవారు, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సవ్యంగా నడిపిస్తున్న మచ్చలేని ముఖ్యమంత్రి గారి క్యాబిన్ వద్దకు వెళ్లి, గూండాలు, రౌడీలుగా ప్రవర్తించడం జరిగింది. వేరే ఎవరూ చెప్పనక్కర్లేదు. వారే అద్దం ముందు కూర్చుని చూసుకుని, సిగ్గు పడితే సరిపోతుంది.

అధ్యక్షా, ఇటువంటి గూండాలను, బ్రాందేయవాదుల్ని, సంఘ విద్రోహుల్ని, పవిత్రమైన ప్రదేశంలో ఈ విధంగా ప్రవర్తించిన వారిని హీనాతిహీనంగా, కఠినంగా ఏ విధంగా శిక్షిస్తారో మీకే వదలివేస్తున్నాను. మొత్తం ప్రపంచం సిగ్గుపడాల్సిన సంఘటన ఇది. మన ఆత్మగౌరవాన్ని, శాసనసభ గౌరవాన్ని నిలబెట్టాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు (ఆలేర్):- అధ్యక్షా, చాలా బాధాకరం. గత 20 సంవత్సరాలుగా తమరు, నేను కూడా ఈ సభలో సభ్యులుగా ఉంటున్నాం. చాలా మంది నాయకులను, ముఖ్యమంత్రులను చూశాం. ప్రతిపక్ష నేతలు ఏ విధంగా మాట్లాడి

నిరశనలు తెలియజేస్తారో చూశాం. కాని ఒక రౌడీని స్వయంగా, ప్రత్యక్షంగా చూడగలిగిన దురదృష్టకరమైన పరిస్థితి మనకు దాపురించింది ఈ ప్రజాస్వామ్య విధానంలో. అధ్యక్షా, ఒకటి గమనించాలి.
మ 1 .00

ఈనాడు కాంగ్రెస్‌పార్టీకి సంబంధించి, రాష్ట్రంలో ఎవరయితే మిగిలిపోయి ఉన్నారో ఆయన నాయకత్వంలో ఒక్కరు కూడా ఈ సన్నివేశం చూచిన తరువాత ఒక్క వ్యక్తి కూడా వోటు వేయరు . కొద్దికాలం నేను కూడా కాంగ్రెస్‌పార్టీలో గడిపిన వాడినే . వాస్తవంగా ప్రజలు ఏమనుకుంటారు అంటే, కాంగ్రెస్‌లో వున్న రాజశేఖర రెడ్డిగారు చేసే కార్యక్రమాలను బట్టి మేము సిగ్గుతో తల వంచుకునే సందర్భం ఉందని చెబుతున్నారని మనవిచేస్తున్నాను . రాజశేఖర రెడ్డిగారికి నైతిక విలువలు ఎంత ఉందని చూస్తే ఆయన కట్టు కున్న ఇల్లు ఇన్ని వందల గజాలు కూడా గజానికి రు 30 వేలు ఉంటే మూడు పైసలు కూడా ఇవ్వకుండా కబ్జా పెట్టుకున్న ఘనత వారికే దక్కింది . ప్రభుత్వ ఆస్థిని ఏ విధంగా కొల్లగొట్టి స్వంతానికి వాడుకుని రాజకీయాన్ని కూడా తన స్వంతమయం చేసుకునే పరిస్థితిలో జీవితం తన స్వంతం తప్ప ప్రజల కొరకు కాదని మనవిచేస్తున్నాను . స్వయంగా ఆయన నాయకత్వం క్రింద మొత్తం అక్కడకు వెళ్లి ముఖ్యమంత్రిగారి ఆఫీసుకు వెళ్లి అద్దాలు పగులగొట్టారు అంటే ముఖ్యమంత్రిగారిని కొట్టిన విషయంగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . ఎంతవరకు న్యాయం ? ముఖ్యమంత్రిగారు ప్రజల కొరకు కోట్ల రూపాయలు తెచ్చి ప్రాజెక్టులు, రోడ్లు, స్కూలు బిల్డింగులు, గ్రామాలలో ఖర్చు పెడుతుంటే, ప్రపంచబ్యాంకు తొత్తుగా అనేకసార్లు ప్రస్తావిస్తున్నారు . తన స్వంతానికి రు 70 వేల కోట్లు తెచ్చుకుని ప్రాజెక్టు కట్టుకుని, స్వంతం కోసం బ్రతికేవ్యక్తి, ప్రపంచబ్యాంకు దగ్గరకు వెళతాడు . ప్రజలకోసం సర్వస్వం త్యాగం చేసి మహనీయమైన ఆలోచనతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రిగారి మీద దౌర్జన్యం చేయడం చాలా దురదృష్టకరం . ఒక విషయం గమనించాలి . రాష్ట్రంలో రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో ఆయన ముఖ్యమంత్రి కావాలనే కల కలగానే మిగులుతుందని మరొకసారి మనవిచేస్తున్నాను . ఒక విషయం గమనించాలి . రౌడీయిజం చాలాసార్లు చెప్పారు . నామీద ఏమి చెప్పినా, ఆయన మీద వెయ్యమని ముందుకు వస్తే కడప జిల్లాలో బ్రతికిన దాఖలాలు లేవు . అటువంటి వ్యక్తి ముఖ్యమంత్రిగారితో నా మీద వెయ్యండి అని .........

మేడమ్ స్పీకర్ ః కూర్చో నర్సింహులూ, డెల్లా గాడ్‌ఫ్రే .

Ms.DELLA GODFREY(Nominated member): Madam, the incident which has taken place today is highly objectionable and deplorable. The House is put at stake. We are the elected Members of the House. Our works and actions here are like a reflection in a mirror. This is not the first time that the Congress Party has done such attrocious act. On earlier occasions also, they have thrown flower pots in this House. They have broken the doors and today, it is something which is beyond anyone's expectations. They have attacked the Hon'ble Chief Minister's Office and break the doors there. As a matter of fact, you have given them opportunity and requested the Hon'ble Members that when the demands are taken up for discussion, they can make their demand. But their protest is highly deplorable. This action has to be condemned by everybody. I think that the sanctity of the House is at stake. We have to act with sanity. We have to act with wisdom and sincerity. We the people here are elected by the common people. This is the august House wherein legislations are made. There has to be certain sanctity. There has to be security. Today's action is deplorable. We are very saddened that our Chief Minister's office has been attacked. Right now, they are sitting in the corridor and are raising unnecessary slogans. I think whatever demands are to be taken up, they should have approached in a proper manner. But such an action by the Congress party is highly deplorable. It must be condemned by one and all. We demand that not only the Leader of the Opposition but all the Members who have done such a serious attrocity should seek an unconditional apology. We demand that they should tender unconditional apology to our Hon'ble Chief Minister, to our respected Speaker and to all the Members who are present here.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః  అధ్యక్షా, చాలా బాధాకరం, దురదృష్టకరం .  ప్రజాస్వామ్యంలో అనేక పద్ధతుల ద్వారా నిరసన తెలియజేయవచ్చు గానీ, ఇదే హౌస్‌లో నేను లోపల ఉన్నాను .  వారు వచ్చిన ప్రవర్తన గానీ, అక్కడ వారు తలుపులు, కిటికీలు పగులగొట్టిన తీరు చాలా బాధాకరం, దురదృష్టం .  మనం ఈ హౌస్‌లో హుందాతనం పెంచుకోవడం కోసం – ఆవేశం ఎవరికయినా ఉంటుంది .  నాయకులం మనం ఆవేశం తగ్గించి, కంట్రోల్ చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు తప్ప వ్యక్తిగత విద్వేషాలకు గానీ అవకాశం లేదు .  ఈరోజు మీ పర్మిషన్‌తో చాలామంచి సమస్యను ప్రపంచం మొత్తం వాటర్‌డే జరుపుకునే పరిస్థితిలో మనం ప్రజలలో చైతన్యం తేవాలి . అసెంబ్లీలో వాటర్ డే జరుపుకోవాలని మిమ్ములను పర్మిషన్ అడగడం, మీరు ఫ్లోర్‌లీడర్స్‌కు చెప్పి ఈ కార్యక్రమం చేయడం జరిగింది .  ఈరోజు ఎలాంటి ప్రొవొకేషన్ లేదు . ఈ సబ్జక్టు చాలాసార్లు డిస్కస్ చేశారు .  జీరో అవర్లో మనం కొన్ని రూల్స్ పెట్టుకున్నాము .  జీరో అవర్లో రెయిజ్ చేస్తే నోట్ చేసుకోవడం, ఇంతకుముందు ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పారు . అవసరం అయితే రిటెన్ స్పీచ్ క్రింద జీవో అవర్లో కూడా తీసుకోవాలని అన్నారు .  మీరు కూడా కొంత ఫ్లెక్సిబిలిటీ ఇచ్చి, ఫ్రీడం ఇచ్చి మాట్లాడమంటే వారు కంట్రోల్ చేసుకోకుండా ప్లే కార్డులు పెట్టడం , ఒక పద్ధతి ప్రకారం ఏర్పాటుగా వచ్చారని నాకు అనిపిస్తున్నది .  మంచి సబ్జక్టు చర్చించడం ఇష్టం లేక ఏదో కార్యక్రమం చేయాలని చేశారని భావిస్తున్నాను .  ప్రతిపక్షంతో పాటు ఆల్ ఇండియా పార్టీగా ఉండి, అందులో 14, 15 రాష్ట్రాలలో ప్రభుత్వం పెట్టుకుని, కేంద్రంలో ప్రతిపక్షంగా ఉండి ఈ విధంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ తీరు చూస్తే చాలా బాధ కలుగుతుంది .  చాలా అసెంబ్లీలు చూశాము .  మీ ఆధీనంలో మన అసెంబ్లీలో ప్రొసీడింగ్స్ లైవ్ పెట్టాము .  ఇక్కడ ఏమి చర్చిస్తున్నారు, ఎవరు ఏమి మాట్లాడుతున్నారు ఏ విధంగా ప్రజలకోసం గానీ, వ్యక్తగత దూషణలకు పాల్పడుతున్నారు, ప్రజలు చూస్తే వారే అర్థం చేసుకుంటారని పెట్టుకున్నాము .  ఇదే సమయంలో ఆంధ్రరాష్ట్రంలో ఈ మెసేజ్ వెళింది .  ఈ అసెంబ్లీలో ఏమి జరుగుతుందో రాష్ట్రం మొత్తం లైవ్ చూపించే పరిస్థితి ఉంది .  బాధకూడా కలుగుతుంది .  ఎన్నోసార్లు ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేశాను . ఒకసారి ఎమోషన్లోకి వెళితే ఏమి చేస్తారో ఆయనకు తెలియదు .  నేరుగా నా పేషీ దగ్గరకు రావడం, నేను ఇక్కడకు రావడం, అశోక్‌గారు బయటకు పోతే ఆయన టాయిలెట్‌కు పోతే ఛేజ్ చేసే పరిస్థితికి వచ్చారు అంటే ఎంత బాధాకరమో ఆలోచించాలి . ప్రజాస్వామ్యాన్ని ఈ విధంగా ఖూనీచేస్తారని ఎప్పుడూ అనుకోలేదు .  294 నియోజకవర్గాలలో ప్రజా ప్రతినిధులుగా ఇక్కడకు వచ్చాము .  రాష్ట్రం మొత్తం, రాష్ట్ర ప్రజానీకానికి మన ప్రతినిధులుగా ఉన్నాము .

మ.1.10

ఆ విధంగా ఇక్కడకు వచ్చినపుడు అందరినీ సమానంగా గౌరవించవలసింది పోయి, కొంతమంది వ్యక్తులు దౌర్జన్యం చేసే పరిస్థితికి వస్తే, నాకేమీ అర్థం కావడం లేదు.  ఇప్పుడే విజయరామారావు గారు బయటకు వెళితే, తిరిగి లోపలకు వచ్చే పరిస్థితి వచ్చింది.  ఆయనకే ఆ పరిస్థితి వచ్చింది అంటే, మామూలు వ్యక్తులకు కాని, మహిళలకు కాని ఎటువంటి పరిస్థితి వుంటుందో ఒకసారి మనం ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

ఈవాళ మన ముందు డిమాండ్స్ వున్నాయి, వాటిని మనం చర్చించు కుంటున్నాము, నాకు అభ్యంతరమేమీ లేదు.  ప్రతి ఒక్క పార్టీ కాని, ప్రతి ఒక్క సభ్యుడు కాని, వారి వారి అభిప్రాయాలను నిర్మొహమాటంగా చెప్పవచ్చు.  కాని ఈ విధంగా చేయడం మాత్రం మంచి పద్ధతి కాదు.  మనం ఇదే హౌజ్‌లో చూసాము.  స్పీకర్ పైన కావాలని మాట్లాడడం.  ఇటీవలి కాలంలో కాన్స్టిట్యూషనల్ బాడీ అయిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆఫీస్‌ను అటాక్ చేయడమే కాకుండా, దానిని ఇక్కడ సమర్ధించడం కూడా జరిగింది.  అవన్నీ అయిన తరువాత, ఈ రోజు ఇదే హౌజ్‌లో ఈ రకంగా ప్రవర్తించారంటే చాలా బాధాకరంగా వుంది.

నేను ఒక్కటే అనుకుంటున్నాను,  మిగతా రాజకీయ పార్టీలవారందరూ ఆలోచించుకోవాలి.  అందరూ హుందాగా ప్రవర్తించవలసిన అవసరం వుంది.  కావాలని వారు బలాన్ని చూపిస్తే ప్రజలు మెచ్చుకుంటారని అనుకుంటే, అది మంచి పద్ధతి

కాదని కూడా నేను తెలియజేసుకుంటున్నాను. నేను రాష్ట్ర ప్రజానీకానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. నేను రైతుల విషయాల గురించి చెప్పాలంటే చాలా చెప్పవచ్చు. ఈ రోజు మనం డిస్కస్ చేసుకునే సమస్య కూడా పూర్తిగా రైతులకు సంబంధించిన సమస్య. ఈ రోజు వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఏ విధంగా వాటర్ కన్‌జర్వ్ చేసుకోవాలి, రాబోయే రోజులలో ఎటువంటి పరిణామాలు వస్తాయి అనే విషయాలను చర్చించుకునే సందర్భంలో ఇటువంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని నేను భావిస్తున్నాను. ఈ రోజు ప్రజలకు 'బ్లాక్ డే'గా నేను తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే ఈ హౌజ్‌లో చూసాము. నిర్మొహమాటంగా ఎవరికి తోచిన అభిప్రాయాలను వారు చెప్పుకునే స్వేచ్ఛ వుంది. ఆ విధంగా చెప్పుకుంటే, న్యాయాన్యాయాలను ప్రజలే నిర్ణయించుకుంటారు కాని, ఈ విధంగా దాడికి దిగడం మంచిది కాదని కూడా నేను తెలియజేసుకుంటున్నాను. జరిగిన సంఘటనను నేను ఖండిస్తూ, ఇటువంటి సంఘటనలకు పాల్పడడం కరెక్ట్ కాదని కూడా తెలియజేసుకుంటున్నాను.

నిన్న కాక మొన్న రోజున నా ఛేంబర్‌కి వచ్చారు. నేను ఇంతకు ముందు 2, 3 సార్లు హౌజ్‌లో కూడా చెప్పాను. రాజశేఖర రెడ్డి గారిని చూస్తే, ఎప్పుడు ఏ విధంగా ప్రవర్తిస్తారో తెలియదు. ఎందుకంటే, పాత చరిత్ర చూస్తే అటువంటివి అన్నీ గుర్తుకు వస్తూ వుంటాయి. మొన్న ఆల్ ఆఫ్ ఎ సడెన్ నన్ను చూడాలనుకున్నారట. ఎందుకు చూడాలనుకుంటున్నారని చీఫ్ విప్ గారు అడిగితే నేను ఎప్పుడు ఫ్రీగా వుంటానని అంటే, నేను ఎప్పుడూ ఫ్రీగా వుంటాను, ఎవరైనా రావచ్చు, రమ్మని చెప్పాను. నేను అక్కడ వున్న అందరినీ పంపించేసాను.

వారి పార్టీకి సంబంధించిన 20 మంది ఎం.ఎల్.ఎ.లను తీసుకొచ్చారు. ఎందుకు తీసుకొచ్చారో తెలియదు కాని వారితోపాటుగా ఫొటోగ్రాఫర్లను కూడా తీసుకొచ్చారు. ఎందుకు వచ్చారని అడిగితే, నాకు ఒక లెటర్ ఇచ్చారు. ఇదే హౌజ్‌లో చర్చించిన అనేక విషయాలను ఆ లెటర్‌లో మెన్షన్ చేస్తూ, నా మీద ఎంక్వైరీ వేయండి, హౌజ్‌లో నా గురించి చర్చించడం కరెక్ట్ కాదని వారు చెప్పడం జరిగింది. నేను అప్పుడు కూడా చెప్పాను, వారు లెటర్‌లో వ్రాసిన విషయాలను అన్నిటినీ కూడా ఇదే హౌజ్‌లో చర్చించామని. ప్రజాస్వామ్యంలో అందిరికీ అధికారం వుంది.

ఈ రోజు ప్రతిపక్షాలు చెబుతున్నాయి, అధికార పార్టీ చెబుతోంది, మన సిద్ధాంతాలను చెబుతున్నాము, మనం చేసే వాటిని చెబుతున్నాము. మన ప్రవర్తన కూడా ప్రజలు ప్రతిరోజూ చూస్తున్నారు కాబట్టి ఎవరు ఏమిటి అనేది వారే నిర్ణయించుకుకుంటారనే ఉద్దేశ్యంతో నేను గమ్మున వున్నాను. కాని రెండు రోజులు గడచిన తరువాత, ఈరోజు జరిగిన సంఘటన చూస్తే ఏ ఎంక్వైరీ వేయాలో, ఏ చర్య తీసుకోవాలో నాకే అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రజానీకం పూర్తిగా చూస్తున్న పరిస్థితులలో, ఒక ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకున్న తరువాత, నేను నా ఛాంబర్‌లో కూర్చుని వుంటే అక్కడకు వచ్చి, ఛాంబర్ బయట దౌర్జన్యం చేసారంటే ఏమి చెప్పాలో నాకు అర్థం కావడం లేదు.

అది కూడా ఎం.ఎల్.ఎ.లు చేసారంటే వారికి తెలియక చేసారని అనుకోవచ్చు కాని, ఒక ప్రతిపక్ష నాయకుడు ఈవిధంగా ప్రవర్తించినపుడు ఎవరికి ఏ విధంగా చేయాలో అర్థం కావడంలేదు. అంటే, వారి నాయకత్వంలో అందరినీ ఆ విధంగా ప్రోత్సహిస్తున్నారో, లేకపోతే ఈ విధంగా చేస్తే తప్ప వారికి మంచి పేరు రాదని అనుకుంటున్నారేమో కాని, ప్రజాస్వామ్య వాదులు అందరూ, రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తం మీద ప్రతి ఒకరూ దీనిని ఖండించవలసిన అవసరం వుంది. ఈ రోజు హింసకు తావు లేదు. ప్రజాస్వామ్యంలో మనం మాట్లాడవచ్చు, ప్రజలను కన్‌విన్స్ చేయవచ్చు, ప్రజలను చైతన్యవంతం చేయవచ్చు, తద్వారా రాజకీయ చైతన్యం తీసుకురావాలి తప్ప, వ్యక్తిగత దూషణల ద్వారా, వ్యక్తిగత కక్షల ద్వారా కాదని కూడా నేను తెలియజేసుకుంటున్నాను.

వారు ఎంత ప్రవోక్ చేసినా నేను ప్రవోక్ అయ్యే పరిస్థితి లేదు. జరిగిన దానికి నేను ఎంతో బాధ పడుతూ, ఈ రోజు జరిగింది మంచి పద్ధతి కాదు, ఈ విధంగా భయభ్రాంతులను చేయడం కరెక్ట్ కాదని నేను తెలియజేసుకుంటున్నాను. ఈ హౌజ్‌లో వుండే మీరందరూ ఆలోచించుకోవాలి, రాష్ట్ర ప్రజానీకం కూడా ఆలోచించుకోవాలి. ఒక ముఖ్యమంత్రిగా రాగద్వేషాలకు అతీతంగా, ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయవలిన బాధ్యత నాపైన వుంది. అటువంటి నా ఛాంబర్‌కు వచ్చి దౌర్జన్యం చేసే పరిస్థితికి ఒక ప్రతిపక్షనాయకుడు వస్తే, ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి వుంది.

నేను చూస్తున్నాను. సెక్యూరిటీ వారు పడరాని పాట్లు పడుతున్నారు. వారు లేకపోతే రూమ్‌లోకి రావాలని ప్రయత్నించారు. రూమ్‌లోకి వచ్చి ఏమి చేయాలనుకున్నారో నాకు తెలియదు కాని, కనీసం హుందాగా వుండవలసిన అవసరం వుంది. ఏది ఏమైనా ఇది మంచి పద్ధతి కాదు, దీనిని తీవ్రంగా అందరూ ఖండించవలసిన అవసరం వుంది. చాలాసార్లు వారు చెబుతున్నారు. ఈ అసెంబ్లీలో వారు చెబుతున్నారు, నా మీద కక్ష సాధిస్తున్నారని. దీనినిబట్టి అర్థం చేసుకోవాలి ఎవరి మీద ఎవరు కక్ష సాధిస్తున్నారో, వ్యక్తిగత కక్షలకు ఎవరు పోతున్నారో వారే ఆలోచించవలసిన అవసరం వుంది. వారి పార్టీ, వారి నాయకులూ ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

ప్రజాస్వామ్యాన్ని కాపాడతారా లేకపోతే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా అనేది వారే ఆలోచించుకోవాలని కోరుకుంటూ, మా సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కావాలని రెచ్చగొట్టాలనే ప్రయత్నం వారు చేస్తే, మీరు రెచ్చిపోవలసిన అవసరం లేదు. మీరూ మనుషులే కాబట్టి బాధ కలుగుతుంది కాని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం, రాగద్వేషాలకు అతీతంగా ఎవరైనా రెచ్చగొట్టినా, మనం ఓపికతో, ఓర్పుతో వుండాలే తప్ప, ఎక్కడా కూడా ఈ విధంగా చేయకూడదని తెలియజేసుకుంటూ, బయట వారు చేసే వాటికి కూడా జాగ్రత్తగా వుండాలని కోరుకుంటూ, మీరు ఏది చేసిన దానికి మేము కట్టుబడి వుంటామని తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

## 2003 – 2004 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

**గ్రాంట్ల కొరకు అభ్యర్థన**

**అభ్యర్థన నెం. XIII (13) – ఉన్నత విద్య**
**అభ్యర్థన నెం. XVI (16) – వైద్య, ఆరోగ్యములు**
**అభ్యర్థన నెం. XVII (17) – పాఠశాల విద్య**
**అభ్యర్థన నెం. XIV (14) – సాంకేతిక విద్య**
**అభ్యర్థన నెం. XV (15) – క్రీడలు, యువజన సేవలు**

SRI N.Md. FAROOK: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.914,97,12,000/- under Demand No. XIII (13) - Higher Education."

SRI N. JANARDHAN REDDY: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1688,62,56,000/- under Demand No. XVI (16) - Medical and Health."

SRI M. VENKATESW ARA RAO: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3991,30,90,000/- under Demand No. XII (12) - School Education."

SRI N. ANJANEYULU: Madam, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs.93,98,47,000/- under Demand No. XIV (14) - Technical Education."

SRI P. RAMULU: Madam, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs.151,49,07,000/- under Demand No. XV (15) - Sports and Youth Services."

MADAM SPEAKER: Demands moved. Cut-Motions from Sl. No.668 to 814 are deemed to have been moved.

Today is World Water Day and the Hon'ble Chief Minister wants to speak?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అందరూ మాట్లాడిన తరువాత నేను మాట్లాడతాను.

మేడమ్ స్పీకర్ ః వరల్డ్ వాటర్ డే సందర్భంగా do you want to speak?

## లఘు చర్చ
## జలచైతన్యం గురించి (ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా)

శ్రీ ఎం.ధర్మారావు : అధ్యక్షా, ఈ రోజు ప్రపంచ జలదినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా అన్ని అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలలో ఒక ప్రధానమైన రోజుగా జరుపుకుంటున్నారు. ఈ రోజు అన్ని ప్రభుత్వాలూ, స్వచ్ఛంద సేవా సంస్థలు, సాగునీరు, త్రాగునీరు, కాలుష్యం, అటవీ సంపద అనే విషయాలను చర్చనీయాంశాలుగా చేసుకుని అనేక ప్రాంతాలలో మేధావులు, ప్రజానీకం సెమినార్లలో పాల్గొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున గత కొంతకాలంగా రాష్ట్రంలోని సాగునీటిని, మంచినీటిని 'నీరు–మీరు' కార్యక్రమం పేరుతో అనేకమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

మ. 1.20

ఈ నాడు ముఖ్యమంత్రిగారే స్వయంగా రాష్ట్ర శాసన సభలో జల చైతన్యం పేరుతో, చర్చకు వారే తేవడం మంచి సాంప్రదాయం. దురదృష్టం రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షమయిన కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకుడు, కొద్ది క్షణాల క్రితం వారు సాగించిన నిర్వాకం, దీనిలో పాలుపంచుకోకపోవడం, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఏ విధంగా మార్గాలు అ న్వేషించాలో, వాటిని అన్వేషించడంలో విజయం సాధించినట్లు అనుకోవడం లేదనే దానిలో రెండవ ఆలోచన లేదు. ముఖ్యంగా నీరున్న చోట నాగరికత ఉంటుంది. ప్రపంచంలో ఏ దేశంలో చూసినా, ఏ గ్రామంలో చూసినా, ఎక్కడ నీరు ఉంటుందో, అక్కడ నాగరికత విప్లవం, నాగరికత పట్టుకొమ్మగా కనిపిస్తాయి. వేలాది సంవత్సరాలుగా జనాభా పెరిగినప్పటికీ, అటవీ సంపద అనేక ప్రాంతాలలో పెద్దయెత్తున వచ్చినప్పుడు, ఆ నాటి పరిస్థితులు మన కళ్ల ముందు కనిపించకపోయినా, వందల, వేల సంవత్సరాల నుంచీ, 21వ శతాబ్దంలో ప్రవేశించిన మొదటి దశలో మనం ఉన్నాము.ఈ 21వ శతాబ్దంలో ముఖ్యంగా మన ముందున్న ప్రధాన సమస్య జనాభా పెరుగుదల. ఈ పెరుగుదలను దృష్టిలో పెట్టుకుంటే, జల సంపదను ప్రధానంగా మనం కలుషితం చేస్తున్నాము. జనాభా పెరుగుదల వల్ల వంట చెరకు కోసం కానీ మరొక దానికి కానీ చెట్టు లేకుండా, వన్య ప్రాణులుండే అడవులు కూడా క్రమంగా తగ్గిపోవడం చూస్తున్నాము. వరదలు ఒక వైపు, కరవు మరొక వైపు వచ్చి, నిత్యం ఇబ్బంది పడవలసిన రోజులు ఈ 21వ శతాబ్దంలో మన కళ్ల ముందు కనిపిస్తున్నవి. సగటున దేశంలో కానీ, ప్రపంచంలో కానీ ప్రతి అయిదవ మనిషికి మంచినీరు దొరకని పరిస్థితి కనిపిస్తోంది. సగటున భూగర్భ జలాలను విపరీతంగా వాడుకుంటున్నాము. భూగర్భ జలాలకు ఎక్కువగా అన్వేషిస్తున్నాము. మన దేశంలో అనాదిగా గంగా ప్రవాహం కానీ బ్రహ్మపుత్ర కానీ చాలా నదులు నిత్యం ప్రవహిస్తున్నాయి. ఈ నదుల ద్వారా లభించే నీరుని అనేక అవసరాల కోసం వాడుకుంటున్నప్పటికీ, ఎక్కువ భాగం ఈ నీరు మొత్తం కూడా గత 50, 60 సంవత్సరాల నుంచీ విపరీతమైన కాలుష్యానికి గురి కావడం, తద్వారా అనేక వ్యాధులకు, అనేక ఇతర ఇబ్బందులకు ప్రజలు గురి కావడం జరుగుతోంది. దాని వల్ల ప్రభుత్వం మీద అనేక ఇబ్బందులు పడి, ప్రభుత్వ వ్యయం పెరగడం జరుగుతోంది. ప్రత్యేకంగా సమాజాన్ని నిర్మించుకోడానికి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోడానికి ప్రభుత్వం పెద్ద యెత్తున తన యొక్క ఖజానాను కోల్పోతున్నది. మన వంటి పేద దేశానికి ఇదొక శాపంగా ఉంది. పర్యావరణ పరిరక్షణ గురించి పార్టీ అంశాలలో ఆలస్యంగా పెట్టాము. సారించాము. పార్టీ అంశాలలో ఈ సబ్జెక్టును జోడించక పోవడం, చెట్ల పెంపకం ఎక్కువ కాలం నిర్లక్ష్యం చేయడం జరిగింది. దాని దుష్పరిణామమే మన కళ్ల ముందు కనిపిస్తున్నది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో మేము విదేశాలకు వెళ్లినప్పుడు అనేక దేశాలలో ముఖ్యంగా మన దేశం వంటి చైనాలో కూడా పెద్ద యెత్తున చెట్ల పెంపకాన్ని, చెట్లను సంరక్షించుకోడానికి కార్యక్రమాన్ని తీసుకుని, ప్రతి చెట్టును కాపాడుకోడానికి కార్యక్రమం తీసుకుని చేస్తున్నారు. మన దేశం వంటి దానిలో పూర్తిగా మనం నిర్లక్ష్యం చేస్తున్నాము. చెట్లు నరికే సంస్కృతి, కలపను మొత్తం హరించే సంస్కృతి రాను రాను పెరుగుతోంది. ఒకరు కడుపు కూటికోసమయితే, మరొకరు అనేక సంపదలను ఆశించి, కలపను దొంగ రవాణా చేస్తున్న విషయం చూస్తున్నాము. కోట్లాది రూపాయలు దాని వల్ల గడిస్తున్న విషయం చూస్తున్నాము. పర్యావరణ సమతూకం లేని పరిస్థితి కనిపిస్తోంది. దాని ద్వారా పెద్ద యెత్తున ప్రమాదం వస్తోంది. ఈ అంశాన్ని దృ

ష్టిలోపెట్టుకుని, ప్రత్యేకంగా మన దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ సగటున మనిషికి మంచినీరు కూడా దొరకని పరిస్థితి ఉందని గ్రహించాలి. ఈ రోజున మంచి నీరు బాటిల్‌లో లీటర్‌కు రు. 12 నుంచి రు. 15 వరకూ వివిధ కంపెనీలు అమ్ముతున్నాయి. మరొక వైపు పౌష్టికాహారం ద్వారా పిల్లలకు పాలు ఇచ్చే వ్యవస్థ చూస్తే, ఆ పాల ధర లీటరుకు రు. 10 నుండి రు. 15 వరకూ ఉంది. పాలు, నీళ్లు కూడా పెద్ద తేడా లేకుండా పోయింది. పార్లమెంటులోకూడా ఈ విషయం ఈ మధ్యనే ప్రస్తావించడం జరిగింది. అప్పుడు ప్రభుత్వం ప్రకటన చేసింది. అనేక లేబుల్స్‌తో మంచినీరు మార్కెట్‌లోకి వస్తోంది. అనారోగ్యమయిన నీరు తాగితే, కొందరు అనారోగ్యానికి గురయిన విషయం మనం చూస్తున్నాము. మంచి నీటి పరిస్థితి రాను రాను చాలా దాయణంగా తలెత్తింది. ముఖ్యంగా నీటి ద్వారా వ్యవసాయం, వ్యవసాయం ద్వారా పేదరిక నిర్మూలన జరుగుతాయి. ఈ మూడు అంశాలు ముడిపడి ఉన్నాయి. మంచి నీరు, సాగు నీరుతో పేదరికాన్ని నిర్మూలించవచ్చు అనేది నిజం. కాటన్ మహాశయుడు 80,90 సంవత్సరాల క్రితం డ్యామ్స్ నిర్మించాడు. అయితే ఈ నాడు రైతులు  నిత్యం కరవు కాటకాలతో నీరు లేక, వ్యవసాయం లేక, ఊర్లు వదిలి పోయే పరిస్థితి చూస్తున్నాము. దీనికి కారణం ఈ కరవు పరిస్థితి. 40 సంవత్సరాల తరువాత, పేదరికంతో, కరవు పరిస్థితితో, గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. కనీసం మంచినీరు కూడా దొరకని పరిస్థితి ఉంది. నీటి అవసరాన్ని, వినియోగాన్ని పెడమార్గంలో పెట్టాం కనుకనే ప్రభుత్వంలో ప్రయారిటీస్‌ను పక్కకు పెట్టి, పెద్ద యెత్తున ప్రభుత్వాలు, ముఖ్యంగా మన రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయం కోసం కానీ మంచి నీటి కోసం కానీ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం ద్వారా కేంద్రంలో బి.జె..పి ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ గారు సేద్యం, డ్రిప్ ఇరిగేషన్ విషయంలో, జల వనరుల సంఘం, టాస్క్‌ఫోర్స్‌కు ముఖ్యమంత్రిగారిని ఛైర్మన్‌గా చెయ్యడం అభినందించవలసిన విషయం. గత కొన్ని సంవత్సరాలుగా మంచి నీరు వినియోగించుకోవడంలో, వ్యవసాయానికి నీటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న శ్ర ద్ధ దీనికి ఒక తార్కాణంగా చెబుతున్నాను.

మ. 1.30

రాష్ట్రంలోని రాయలసీమ, కోస్తా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో  నీటిలో సెలినిటీ శాతం పెరుగుతోంది.  భూగర్భ జలాలు పడిపోతున్నాయి.  ఫ్లోరైడ్ సంబంధిత వ్యాధులు విస్తరిస్తున్నాయి.  ఎకోలాజికల్ బ్యాలెన్స్ వుండడం లేదు.  గోదావరిలో నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది.  గోదావరి జలాలను వినియోగించి, పట్టణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి నీటిని అందిస్తే బాగుంటుంది. గోదావరి నదిలోని ప్రతి నీటి బొట్టు వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.   గత 50 సంవత్సరాలుగా వేరే ఆలోచనలు చేస్తూ,  వేరే కార్యక్రమాలకు వెళుతున్నారు.  రాష్ట్రంలో, దేశంలో 70శాతం మంది ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. రైతులకు నీరు అత్యంత ప్రాధానమైనది.  వ్యవసాయానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడానికి ఆలోచిస్తున్నాము.  అయినప్పటికి ప్రైయారిటీ సెక్టర్‌లో ఈ వ్యవసాయాన్ని జోడించినప్పుడు, ఈ కార్యక్రమాలు చేసినప్పుడు పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టలేకపోయినప్పటకి,  చిన్న చిన్న డ్యామ్‌లు , చెరువులు, కుంటలు, ఫీడర్ ఛానల్స్‌కి మరమ్మత్తులు తప్పక చేయాల్సిన అవసరం ఉంది.  కాకతీయ రాజులు కట్టిన కట్టడాలకు కూడా రీపేర్స్ చేయడం లేదు. అందువల్ల అక్కడున్న జలాలు సముద్రంలో కలిసి వృధా అవుతున్నాయి.   కృష్ణా డెల్టా, గోదావరి డెల్టా ఎక్కడ చూసిన జలాలు సముద్రంలోకి వెళ్లిపోతున్నాయి.  వరదలు సంభవిస్తున్నాయి.  వరుసగా కరువు వస్తోంది.  గత 16 సంవత్సరాలలో ఆరు సంతవ్సరాలు వరదలు వస్తే, 7 సంవత్సరాలు కరువు పరిస్థితులు ఉన్నాయి.  రాష్ట్ర  ప్రభుత్వం ముందుకు వచ్చి నీటి వాడకం విషయంలో ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకురావాల్సి ఉంది.   పట్టణాల్లో,  ఒక కోటికిపైగా జనాభా నివసిస్తున్నారు.  సిటిలోని అన్ని ప్రాంతాలు కాంక్రీట్ జంగల్స్‌గా మారిపోతున్నాయి.  నీటి బొట్టు కూడా  భూమిలో ఇంకే పరిస్థితి లేదు.  హైదరాబాద్ మొత్తంలో,

అసెంబ్లీ ఆవరణలో కూడా ఇదే పరిస్థితి ఉంది. దీని విషయమై తప్పక ఆలోచించాల్సిన అవసరం ఉంది. పట్టణాల్లో ఎవరైనా ఇల్లు కట్టుకోడానికి పర్మిషన్ ఇవ్వాలంటే తప్పని సరిగా హార్వెస్టింగ్ పిట్స్‌ని నిర్మాణం చేసిన తరువాతే ఆ ఇంటికి పర్మిషన్ ఇవ్వాలి. ఆ విధంగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పటికే ఆలస్యం జరిగింది. ఒక్క చెట్టుని కూడా పెంచే పరిస్థితి లేదు. చెట్లను పెట్టకుండా మొత్తం కాంక్రీట్ చేస్తున్నాము. స్ట్రక్చర్లను కాగితాలపై ఒకమాదిరిగా చూపి, గ్రౌండ్ పై వేరే విధంగా నిర్మాణాలు చేస్తున్నారు. రాష్ట్రంలో భవిష్యత్తులో నిర్మాణం చేపట్టబోయే ప్రతి ఇంటిలో, 'హార్వెస్టింగ్ పిట్స్' నిర్మాణం చేసినప్పుడు మాత్రమే ఆ ఇంటికి పర్మిషన్ ఇవ్వాలని తెలియజేస్తున్నాను. రాబోయే తరాల వారు ఇబ్బంది పడకుండా నేటి నుండే మనం సక్రమమైన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు ఒకటవ తరగతి నుండి పదవతరగతి వరకు ఈ నీటి వినియోగం గురించి, పర్యావరణం గురించి పాఠ్యాంశాలను పెట్టాలి. అప్పుడే సమర్థవంతమైన సమాజం ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రతి పౌరుడూ మంచి నీటిని, సాగునీటిని ఏ విధంగా వినియోగించుకోవాలో తెలుసుకొనే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. గత 30 సంవత్సరాల నాడు, 8లక్షల బావులు, బోరు బావు ఉన్నాయని లెఖ్ఖ చెపుతున్నారు. నేడు 22లక్షల బోర్స్ గానీ, బావు గానీ ఉన్నట్లు ప్రభుత్వం లెఖ్ఖలు చెపుతోంది. దాదాపుగా వినియాగంలో మూడవ వంతు పెరిగింది. కానీ, భూ భాగం మాత్రం పెరగలేదు. ఉన్న నీటిని తోడేస్తుంటే ఫ్లోరైడ్ కంటెంట్ పెరుగుతోంది. అనేక రకాలైన రుగ్మతలకు గురి కావడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. గ్రౌండ్ వాటర్ 30 సంవత్సరాల క్రితం పది లక్షల ఎకరాలకు వస్తే, ఈనాడు 26 లక్షల హెక్టార్లకు అంటే మూడు వంతులు పెరిగింది. హైదరాబాద్‌లో చూస్తే, ఆవరేజీగా 800 నుండి 1100 ఫీట్ వరకు మంచినీరు లభించని పరిస్థితి ఉంది. దీని గురించి కఠినమైన చర్యలు తీసుకోవాలి. బోరు బావుల త్రవ్వకాన్ని నియంత్రించడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. గతంలో మనం చట్టాన్ని చేశాము. సామూహిక మంచినీటి వనరులు ఉన్న చోట దానికి రెండు వందల మీటర్ల లోపు బావులు, బోర్లు త్రవ్వడానికి వీలు లేదని పర్మిషన్ ఇవ్వరాదని చెప్పాము. నేటికి విచక్షణారహితంగా ఈ ఎండా కాలంలో విపరీతంగా బోరు బావులు త్రవ్వుతున్నారు. ఈ విధంగా చేయకుండా ఉండడానికి గాను కఠినమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

గౌరవనీయులైన కె.ఎల్.రావు గారు ప్రవేశపెట్టిన జాతీయ జల విధానం ద్వారా నదుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. కరువు కాటకాలతో భారతదేశంలో పేదరికం అనుభవిస్తున్న కోట్లాది ప్రజల అవసరాలను తీర్చాల్సిన అవసరాన్ని గుర్తించి కేంద్రంలో ఉన్న వాజ్‌పేయి గారి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని జాతీయ స్థాయిలో ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. బ్రహ్మపుత్ర, గంగానది నీటిని మళ్లించి దేశం మొత్తం సస్యశ్యామలం చేసి, జాతీయ నదుల అనుసంధానం చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి పెద్దఎత్తున ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇది హర్షించాల్సిన విషయం. ఈ కార్యక్రమాన్ని జాతీయ నదుల అనుసంధాన కార్యక్రమాన్ని నిర్దిష్టమైన సమయంలో నిర్థిష్టమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అతి త్వరలో పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు శ్రద్ధ తీసుకొని ముందుకు రావాలి. మొన్న సభలో ఈ విషయమై చర్చ జరిపినప్పుడు, కాంగ్రెస్ పార్టీ ఒక దురభిప్రాయంతో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, చర్చని పక్కదారి పట్టించింది. గోదావరిలో నీరు వృథాగా పోతోంది. 765 టిఎంసి నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. జాతీయ స్థాయిలో సమీక్షచేసి ఏఏ రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందో చూసి అన్ని ప్రాంతాలకు సమాన రీతిలో జాతీయ స్థాయిలో నిష్పక్షపాతంగా ఆలోచన చేస్తుంటే, దానిని కూడా రాజకీయం చేయడానికి కొంత మంది ముందుకు వచ్చారు. దానిని కూడా రాజకీయం చేయడం కోసం కొంతమంది ముందుకు రావడం దురదృష్టకరం. కాబట్టి మన అవసరాలు, మన వినియోగం మనకు భించే నికర జలాలను గురించి మనం ఒకసారి సమీక్షించాలి. 50 స ంవత్సరాల తర్వాత కృష్ణానది, గోదావరీ నదీ జలాల గురించి, వాటి నికర జలాల గురించి పునః సమీక్ష చేయవలసిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అవకాశం ఇచ్చినందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ.1.40

جناب اکبر الدین اویسی - آج World water day ہے - آج ہم جلا چیتنیا پر بحث کر رہے ہیں ہم سب جانتے ہیں کہ سائنس کہتی ہے کہ انسان کے جسم میں پانی کی مقدار زیادہ ہوتی ہے انسان کو بھی پانی سے بنایا گیا ہے - پانی کی ضرورت ہر شیئے کیلئے ضروری ہے - پانی کی حفاظت کرنا اس کو بچانا اور ضرورت کے حساب سے اس کا استعمال کرنا ہر انسان کا فرض ہے - لیکن آج ہندوستان کے بیشتر ریاستوں میں بشمول ریاست آندھرا پردیش میں خشک سالی چل رہی ہے - اس کی دو وجوہات ہے ایک تو climate reason اور دوسر انسانی وجوہات ہیں (man made reason) بڑے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ سعودی عربیہ اور دوسرے خلیج ممالک میں بارش بہت ہی کم ہوتی ہے سال میں ایک مرتبہ یا دو مرتبہ بارش ہوتی ہے وہاں کے لوگ بارش کے دن خوشی سے جھوم اٹھتے ہیں اور ناچتے ہیں اس کے باوجود بھی ریگستان میں ہریالی اگائی جارہی ہے وہاں پر پانی کو preserve کرنے کے نئے نئے طریقہ اپنائے جارہے ہیں جس کی وجہہ سے ریگستان میں ہریالی اگائی جارہی ہے - ہندوستان میں پانی کی کمی نہیں ہے یہاں پر پانی کا استعمال صرف 40 فیصد ہی ہوتا ہے اور 60 فیصد پانی بغیر استعمال ہوئے سمندر میں چلا جاتا ہے - آندھرا پردیش کے چیف منسٹر صاحب نے مرکزی حکومت کو کئی تجاویز پیش کی تھی اس وقت ہماری پارٹی بھی ان تجاویز کی تائید کی تھی - بارش کا بہت سارا پانی بغیر استعمال ہوئے سمندر میں چلا جاتا ہے - اس پانی کو استعمال میں لایا جاسکتا ہے ہم سب عوامی نمائندوں کو.......

We all have to rise above the political differences. It is more than fifty years since we have achieved independence for this country and there are still many villages where we are not able to provide pure drinking water to the residents. So, it is high time to unite together in this matter. I am not criticizing any political party by standing here. I am just trying to say one thing that we all have to work together rising above political differences. It is really a pathetic situation now to hear about the scarcity of drinking water. In this note that has been given to us it has been mentioned that more than 50% villages in the districts of Nalgonda, Chitoor, Guntur, Anantapur, Kurnool, Prakasam, Mahaboobnagar, Ranga Reddy, Medak, Warangal, Karimnagar and Nizamabad are affected with fluoride water. So, now it is high time that we all sit together and see that something is done. Since fluoride water is causing deformity in the human beings of these districts, it has to be taken seriously and some concrete action has to be taken.

میں اسکے ساتھ ساتھ یہ بھی کہونگا کہ اردو میں ایک مثال مشہور ہے قطرہ قطرہ سے سمندر بنتا ہے - پانی انسان کیلئے ضروری ہے وہ اس سے اپنی پیاس بجھاتا ہے پانی زراعت کیلئے ضروری ہے اور انسان کی دوسری ضروریات کیلئے بھی ضروری ہے - پانی برساتی بادل سے برستے ہیں climate کو بدلنا ہوگا - زیادہ سے زیادہ ہم کو climate کو بدلنے کے تعلق سے غور کرنا ہوگا - Climate exports کے ساتھ ایک میٹنگ بلانے کی ضرورت ہے اور ہمیں کونسے کونسے درخت اور پیڑ لگانے کی ضرورت ہے جس سے بارش ہوسکے - اس سال ریاست آندھرا پردیش میں بہت خشک سالی ہے معلوم نہیں آئندہ سال اور کتنی خطرناک ہوگی - دو دن پہلے ہی خلیج میں جنگ چھڑ گئی ہے آج اخبارات میں آیا کہ جنگ کی وجہہ سے ہندوستان، پاکستان اور دوسرے ممالک میں science prediction ہے کہ تیزاب کی بارش ہوگی اور Acid کی بارش ہوگی یہ بات سائنس اور Scientests کہہ رہے ہیں اس طرف توجہہ دینے کی ضرورت ہے - میں یہ بات ضرور کہونگا کہ شہر حیدرآباد میں کرشنا سے پانی لانے کیلئے ہم سب سیاسی جماعتوں کا متفقہ فیصلہ تھا - دیر سے صحیح درست ہوا یہ کام بہت پہلے ہی ہونا چاہیے تھا خیر حکومت نے شہر حیدرآباد کو کرشنا سے پانی لانے کے اقدامات کر رہی ہے یہ کام شہر حیدرآباد کی عوام کو سہولت بخش ہوگا - میں یہ بھی کہونگا کہ ایک سو سال پہلے شہر حیدرآباد کی آبادی صرف تین لاکھ پچاس ہزار تھی اس وقت کی آبادی کو ملحوظ رکھتے ہوئے نظام صاحب نے دو تالاب جیسے عثمان ساگر اور حمایت ساگر تعمیر کئے تھے لیکن آج شہر کی آبادی 50 لاکھ ہوگئی ہے آبادی میں اضافہ ہوتا ہی جارہا ہے اس کیلئے ہم کو پلاننگ کرنے کی ضرورت ہے -

. This is the demand of the situation as of now. When the population is increasing we have to think of a plan as to how to tackle the problem of drinking water.

جتنے بھی پرانے تالاب اور کنٹے تھے وہ سب سوکھ گئے ہیں اور وہاں پر نئے بستیاں بس گئے ہیں- پانی کی سطح زمین میں نیچے چلی گئی ہے- بورول کی کھدائی 1000 فٹ اندر جانے کے باوجود بھی پانی نہیں مل رہا ہے -پانی کی قلت کی وجہہ سے لوگ پریشان ہیں- 100 سال پہلے کے ریکارڈ و نقشہ کو دیکھنا ہوگا کہ کونسے کونسے تالاب تھے جس کا پانی استعمال میں لایا جاتا تھا-اب وہ سوکھ گئے ہیں - چیف منسٹر صاحب اپنے پروگرام میں کئی اچھی اچھی چیزیں رکھیں ہیں- میں چیف منسٹر صاحب سے یہ درخواست کرتا ہوں کہ انمیں یہ چیزیں بھی شامل کرلیں تو مناسب ہوگا جیسے جتنے بھی پرانے چھوٹے چھوٹے تالاب اور کنٹے تھے ان کی نشاندہی کرتے ہوئے ان کی صفائی کی جائے اور اس کی دیکھ بھال کی جائے اور وہاں پر جتنے بھی ناجائیز قبضے ہوچکے ہیں انھیں وہاں سے فوری خالی کرلیا جائے- اسی طریقہ سے حمایت ساگر اور عثمان ساگر بارش نہ پڑھنے کی وجہہ سے وہ سوکھ گئے ہیں ان تالابوں میں پانی کی capacity میں اضافہ کرنے کیلئے اس کی صفائی کی جائے - ان تالابوں کے اطراف واکناف میں غیر مجاز طور پر قبضے ہوگئے ہیں ان قبضوں کو برخواست کرنے کی ضرورت ہے اور ان تالابوں کے اندر ریت اور مٹی کے تودے آگئے ہیں ان کو صاف کیا جائے تاکہ ان تالابوں میں پانی کی capacity میں اضافہ ہوسکے - یہ سب چیزیں چیف منسٹر صاحب اپنے پروگرام میں شامل کیا جائے تاکہ آئندہ پانی کا مسئلہ پیدا نہ ہوسکے - شہر حیدرآباد کے عوام پانی کے ایک ایک قطرہ کیلئے ترس رہے ہیں پانی کی قلتکی وجہہ سے آج ہم سب کو عوام کے درمیان سے بھاگنا نہیں ہے بلکہ ہم سب ملکر بیٹھیں اور اس مسئلہ کو حل کریں- ہم کو عوام کے سامنے جانا ہے اور ان کی تکلیف کو دور کرنے کی کوشش کرنا چاہئے-

We should not try to escape the people. But we all should go to the people and explain to them the reasons as to why we have the scarcity of water. We should not try to escape the people. But we all should go to the people and explain to them the reasons as to why we have the scarcity of water. We should not try to escape the people. But we all should go to the people and explain to them the reasons as to why we have the scarcity of water.

آج پانی کی قلت ہے اس کی ایک وجہہ climate بھی ہے ان سب چیزوں پر غور و فکر کرتے ہوئے پینے کے پانی کے مسئلہ کو حل کریں- اسپیکر صاحب آج آپ نے مجھے بات کرنے کا موقع دیا ہے میں آپ کا شکریہ ادا کرتا ہوں اور چیف منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ شہر حیدرآباد کی آبادی میں اضافہ ہوا ہے اس کے ساتھ ساتھ pollution میں بھی اضافہ ہوا ہے -شہر کے چھوٹے چھوٹے جھاڑ اور جو درخت تھے انھیں کاٹ دیا گیا ہے اور یہاں پر نئے نئے بلڈنگس تعمیر کردیئے گئے ہیں- شہر میں چھوٹے چھوٹے تالاب اور کنٹے تھے ان کو ختم کرتے ہوئے وہاں پر بلڈنگ تعمیر کردیئے گئے- میں حکومت سے درخواست کرتا ہوں کہ حمایت ساگر اور عثمان ساگر کی پانی کی جو گنجائش ہے انمیں اضافہ کیا جائے- شہر حیدرآباد کے ایم ایل ایز کی ایک میٹنگ بلائی جائے تاکہ انمیں پانی کے مسئلہ کے حل کے تعلق سے بات ہوسکے- شہر حیدرآباد میں پانی کا مسئلہ بنا ہوا ہے عوام پانی کے ایک ایک قطرہ کیلئے ترس رہی ہے- حکومت نے پانی کے مسئلہ کے حل کیلئے 51 کروڑ روپیے کا بجٹ محکمہ واٹر ورکس میں رکھی ہے انمیں سے صرف 5 کروڑ روپیے شہر حیدرآباد کے پانی کیلئے بجٹ مختص کی ہے اور انمیں سے صرف تین کروڑ روپے جاری کی ہے اور دو کروڑ روپیے جاری کرنا باقی ہے-

We should not try to escape the people. But we all should go to the people and explain to them the reasons as to why we have the scarcity of water.

5 کروڑ روپیے سے شہر حیدرآباد کے پینے کے پانی کا سنگین مسئلہ حل نہیں ہوگا-بورویل میں اضافہ کیا جائے آنے والے دنوں میں پانی کا بہت بڑا مسئلہ پیدا ہوگا- چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں آپ کی صدارت میں واٹر ورکس کے آفیسرس کے ساتھ شہر حیدرآباد کے اراکین اسمبلی کی ایک میٹنگ طلب کی جائے تاکہ پانی کے مسئلہ کا حل ہوسکے اور شہر حیدرآباد کے پینے کے پانی کے مسئلہ کیلئے آپ 50 کروڑ روپیے جاری کریں جس سے شہر حیدرآباد کے عوام کو فائدہ ہوگا-

మ.1.50

శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి:అధ్యక్షా, అతి ప్రాముఖ్యతగల అంశాన్ని మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ రోజు ప్రపంచ జల దినోత్సవం . ఈ సందర్భంలో రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు, ప్రపంచంలో ఉన్న

ప్రతిప్రాణికి నీటియొక్క విలువను తెలియచెప్పాల్సిన అవసరం ఎంతైనా వుంది. అందుకే జలచైతన్యం, జల జాగృతి అనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నీటి విలువను, నీటియొక్క ప్రాముఖ్యతను తెలియపర్చడానికి చేపట్టిన చర్యలను నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ప్రజలలో చైతన్యం కల్గించేంతవరకు ప్రజలలో జాగృతి కల్గించేంతవరకు దీని యొక్క ప్రాముఖ్యత వారికి తెలియ చెప్పేంతవరకు వారిని భాగస్వామ్యం చేసేంతవరకు ఈ కార్యక్రమాలు అన్నీ విజయవంతం కాలేవు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఏప్రియల్ 5వ తేదీ నుంచి14వ తేదీ వరకు జల జాగృతి పేరుతో ప్రతి గ్రామగ్రామాన జన్మభూమి తరహాలోనే ప్రతిఒక్కరు పాల్గొని జలచైతన్యం విజయవంతం చేయాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటుంది. ఈ సృష్టిలో జీవించేందుకు ప్రతి ప్రాణికి గాలి ఎంత ముఖ్యమో అంతే నీరు ముఖ్యం . వారం రోజులు తిండిలేకపోయినా జీవించగల్గుతారు కాని రెండు నిముషాలు గాలి లేకపోతే జీవించలేము, రెండు గంటలు మంచినీరు అవసరాన్ని బట్టి లేకపోతే జీవించలేము. మనిషికే కాదు ప్రతి ప్రాణికి నీరు చాలా అవసరం . ప్రాముఖ్యతగల నీటిని వాడుకోవాలి, సంరక్షించుకోవాలి, కాపాడాలని ఆలోచన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం ఎంతో అభినందనీయం . ఈ రోజు హిందూ పేపర్లో వచ్చింది, ఒక ఆర్టికల్ వుంది. ఒకవేళ ప్రజలను చైతన్యపర్చక, నీటి సంరక్షణ విషయాన్ని, నీటి వాడకాన్ని, మనం ప్రజలలోకి తీసుకొని వెళ్లలేకపోతే రాబోయే రోజుల్లో ....." the UN Population Fund predicts that the world will begin run out of drinking water in 2050" So, ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరం వుంది. తెలిసో తెలియకో నీటిని విచ్చలవిడిగా వాడుకుంటున్నాము, వృధా చేస్తున్నాము. ఈ భూమిలో ఉన్న నీరు 1.4 బిల్లయన్ క్యూబిక్ కిలోమీటర్సు ఇందులో 97 శాతం ఉప్పునీరు. అంటే 1.4 బిలియన్ క్యూబిక్ కిలోమీటర్సు నుంచి కేవలం 36 మిలియన్ల క్యూబిక్ కిలోమీటర్సు మాత్రమే ఫ్రెష్ వాటర్ వుంది. ఇందులో నుంచి ప్రాణికి వాడుకోడానికి అవకాశాం వున్నది మాత్రం .5 శాతం మాత్రమే. మిగతాది మంచు, భూగర్భజలాలు ఇతరత్రా ఇమిడిపోయింది . 1.4 బిలియన్సు క్యూబిక్ కిలోమీటర్సు నీటిని లీటరు నీటితో పోలిస్తే మనిషి వాడుకోడానికి టీ స్పూన్ వాటర్ మాత్రమే వుంది, మిగతా అంతా వృధా వాటర్. ప్రజలో చైతన్యం కల్గించేందుకు జల చైతన్యం, జల జాగృతి అంత అవసరం . ఒక్కొక అపార్టుమెంటు నుంచి ఒక్కక ఇంటి నుంచి వంట శాలలో, బాత్‌రూమ్‌లో, ఇతర అవసరాలకు వాడుకొనే దాని కంటే ఎక్కువ వాటర్ వృధా అయిపోతావుంది. ప్రజలను చైతన్య పర్చినట్లయితే రాబోయే ప్రమాదాన్ని నివారించే అవకాశం కల్గుతుంది. ఒక సెంకండుకు డ్రాప్ వాటర్ వేస్టు చేస్తే రోజుకు 1.5 లీటరు వాటర్ వేస్టుఅవుతుంది. కొంతమంది నోటిలో బ్రష్‌పెట్టుకొని ట్యాప్ వదిలిపెడతారు. వారు పళ్లు తోముకొనే సమయంలో వాటర్ వృధా అయిపోతుంది. రోజురోజుకు షోకులు పెరుగుతున్నాయి, ఒక బకిట్‌తో స్నానం చేయాలసింది పోయి షవర్లో స్నానం చేస్తున్నాము, అంటే 4,5 బకెట్సు కంటే మించిన వాటర్ వృధా చేస్తున్నాము. పెద్ద పెద్ద ఇళ్లలో వాహనాలు కల్గిన వ్యక్తులు బకెటు తీసుకొనిపోయి కారును శుభ్రపర్చవలసిన అవసరం వుంటే పైపులుపెట్టి వందలాది లీటర్సుతో వాహనం కడుగుతున్నారు. ఆ వాటర్ అంతా వేస్టు అయిపోతావుంది. భూగర్భజలాలను అతిగా వాడుకొని మనం కూర్చొన్నటువంటి చెట్టుకొమ్మను మనమే నరుకుంటున్నాము. కాబట్టి ఇలాంటి పరిస్థితులలోప్రజలకు చైతన్యం పర్చాల్సిన అవసరం ఎంతైనా వుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇతర రాష్ట్రాలకంటే ముందుగా రాబోయే ప్రమాదాన్ని గుర్తించి దానిని నివారించడానికి ప్రజలయొక్క ప్రమాద పరిస్థితి నుంచి కాపాడుకోడానికి నీరు మీరు కార్యక్రమాన్ని ప్రారంబించారు. నీరు, మీరు కార్యక్రమాన్ని కొంతమంది ఎగతాళి చేస్తారు. మే, 2000లో ప్రారంబించి 1600,1700 కోట్ల రూపాయులు ఖర్చుతో గ్రామ గ్రామానికి కార్య క్రమం చేశాము. వర్షపు నీటని భూగర్బ జలాలుగా మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో చాలా ప్రమాదాలు వస్తాయి.

మ.2.00

మన రాష్ట్రంలో 2 కోట్ల 75 లక్షల భూమి ఉన్నది. సగటు వర్షపాతం 896 మిల్లీమీటర్స్‌గా మనం భావిస్తే అందులోనుండి మనం భూగర్భజలాలుగా వాడుతున్న శాతం కేవలం 9% మాత్రమే. 2 కోట్ల 75 లక్షల విస్తీర్ణంలో 896 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం పడితే 8,630 టి.ఎం.సి.ల నీరు మనకు వస్తుంది. అందులో 9% అంటే 777 టి.ఎం.సి.లు మాత్రమే మనం

భూగర్భజలాలుగా వాడుకుంటున్నాము. మిగిలిన 41% అంటే 3,538 టి.ఎం.సి.ల నీరు ఆవిరైపోతోంది. 40%, అంటే 3,452 టి.ఎం.సి.లు సముద్రంలోకి పోతోంది. భూమిని సాయిల్‌గా మారుస్తుంది కేవలం 10%, అంటే 863 టి.ఎం.సి.లు మాత్రమే. వర్షపాతంద్వారా వచ్చిన 8630 టి.ఎం.సి.లలో కేవలం 777 టి.ఎం.సి.లు, అంటే 9% మాత్రమే మనం భూగర్భజలాలుగా మార్చుకోగలుగుతున్నాము. వాడుకోవటం తగ్గిందా అంటే తగ్గలేదు. భూగర్భజలాలను వాడుకోవటం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఇది ఇటు పోతుంటే అది రివర్స్ దశలో పోతోంది. ఒకప్పుడు 8 లక్షల పంపుసెట్లు ఉన్న రాష్ట్రంలో ఈనాడు 22 లక్షల పంపుసెట్లు ఉన్నాయి. త్రాగునీటి బోర్‌వెల్స్ 2.70 లక్షలు ఉన్నాయి. అదికాకుండా సుమారు 30,000 స్కీమ్స్ ఉన్నాయి. ఇదికాకుండా పట్టణప్రాంతాల్లో అనేక లక్షల బోర్‌వెల్స్ అవసరాల నిమిత్తం వేస్తున్నాము. నీటిని పొదుపుగా వాడుకోవటంలో ప్రజలను మనం జాగృతపరచవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు భూగర్భజలాలను అతిగా వాడుకుంటున్న ఈ రాష్ట్రంలో ప్రజలను జాగృతిపరిచే కార్యక్రమం ప్రారంభించారు. మేజర్, మీడియం, మైనర్, లిఫ్ట్ ఇరిగేషన్‌ల క్రింద ఈనాడు ఒక కోటి పదిహేను లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా బోర్లక్రింద సుమారు మరో కోటి ఎకరాల ఆయకట్టు ఉన్నది. కోటి ఎకరాల్లో భూగర్భజలాల్లో ఆధారపడిన ఈ ప్రాంతాలలో భూగర్భజలాలను పెంచుకునే పరిస్థితి మనం తీసుకురాకపోతే రాబోయే కొద్ది సంవత్సరాల్లో కరెంట్ 9 గంటలపాటు ఇచ్చినప్పటికీ భూమిలో నీరు లేకపోవటంవల్ల మోటార్స్ అన్నీ పీక్కొచ్చుకుని ఇంట్లో పెట్టుకుని పరిస్థితి ఉంది. ఈ కోటి ఎకరాలను బీడు భూములుగా మార్చుకోవలసిన పరిస్థితి దాపురిస్తుంది. ఈ పరిస్థితిని సరిదిద్దటానికి గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన "నీరు-మీరు" కార్యక్రమం ఒక ఉద్యమం వంటిది. దీనిని గత 3 సంవత్సరాలుగా, అనగా 2000 సంవత్సరం మే మాసంనుండి మనం ప్రారంభించుకున్నాము. ఇది చాలా విశేషమైనది. ఈమధ్యకాలంలో కొంతమంది "నీరు-మీరు"వల్ల ఏమైనదని అన్నారు. "మంత్రాలకు చింతకాయలు రాలవు." వర్షాలు లేవు. వివిధ డిపార్ట్‌మెంట్స్‌ద్వారా ఫీడర్ ఛానల్స్, చెక్‌డ్యామ్స్, పెర్క్యులేషన్ ట్యాంక్స్, బ్రీచ్ ఫిల్లింగ్స్, కాంటూర్ ట్రెంచస్ తీసుకున్నాము. ఈ సంవత్సరం జూన్ మాసంలో నైరుతీ ఋతుపవనాలవల్లగాని, ఈశాన్య ఋతుపవనాలవల్లగాని వర్షాలుపడి ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో నూటికి నూరుశాతం మంచినీటి సమస్యగాని, సాగునీటి సమస్యగాని లేకుండా తప్పనిసరిగా ఈ "నీరు-మీరు" కార్యక్రమం విజయవంతం అయి ఉండేది. కాని వర్షం లేనం దువల్ల ఆ కట్టిన స్ట్రక్చర్స్ పూర్తిస్థాయిలో నిండలేదు, కొన్ని అసలే నిండలేదు. ఈ "నీరు-మీరు" కార్యక్రమం దూరదృష్టితో రాబోయే ప్రమాదాలను నివారించటానికి చేపట్టిన కార్యక్రమమని తెలియపరుస్తున్నాను.

ఇందులో భాగంగా దీనితోపాటు వాటర్ కన్జర్వేషన్ ఎంత ముఖ్యమో ఆలోచించాలి. భారతదేశంలో ఏ రాష్ట్రప్రభుత్వం చేయనటువంటి చట్టాన్ని, కాంప్రెహెన్సివ్ యాక్ట్‌ను, సమగ్ర చట్టాన్ని గత శాసనసభలో చేసుకున్న ఏకైక ప్రభుత్వం మన మన రాష్ట్రప్రభుత్వంమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. వాటర్ కన్జర్వేషన్‌కు ఎంత ప్రాముఖ్యత ఉందో వాటర్ రెగ్యులేషన్‌కు కూడా అంతే ప్రాముఖ్యత ఉన్నది. విచ్చలవిడిగా బోర్లు వేయటం నివారించటంగాని, ఏవిధంగా బోర్లువేయాలి, ఏవిధంగా వేయకూడదు, వేసినదానివల్ల జరిగే ప్రమాదం ఏమిటి, జరిమానా ఏమిటి అనేవన్నీ యాక్ట్‌లో పొందుపరచటం జరిగింది.

ఈనాడు చెట్లు నాటుకున్నాము. ఆదిలాబాద్ మా ప్రక్క జిల్లా. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలకంటే ఎక్కువగా వర్షంపడే జిల్లా ఆదిలాబాద్ జిల్లా. కారణం ఒక్కటే. ఇతర జిల్లాలకంటే ఆదిలాబాద్ జిల్లాలో చెట్లు ఎక్కువ ఉన్నాయి. అన్నింటికంటే తక్కువ వర్షపాతంపడే జిల్లా అనంతపురం జిల్లా. కారణం అక్కడ చెట్లు లేవు. ఈనాడు వాతావరణ సమతౌల్యం కోసం భూమిలో మినిమమ్ 33% వైశాల్యంలో చెట్లు ఉండాలి. అనంతపురంలో కేవలం 9% వైశాల్యంలో మాత్రమే చెట్లు ఉన్నాయి. అక్కడ వర్షాలు తక్కువగా పడటానికి కారణం చెట్లులేకపోవటమే. కాంప్రహెన్సివ్ యాక్ట్‌లో చెట్లు పెంచే కార్యక్రమం తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. వాటర్ కన్జర్వేషన్ ఏవిధంగా పకడ్బందీగా చేస్తున్నామో గమనించి ఈనాడు వాటర్ రెగ్యులేషన్ కూడా అంతే ముఖ్యమని శాసనసభ్యులందరూ ప్రజలలో చైతన్యం కలిగించవలసిన అవసరం ఉన్నది. విచ్చలవిడిగా బోర్లు వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీరుకంటే త్రాగునీరు ముఖ్యమని ఆలోచించి ఒకవేళ త్రాగునీటి బోర్లు ఏ ప్రాంతంలోనైనా ఎండిపోతే ప్రక్కన

రైతుల భూములలో ఉండే సాగునీటి బోర్లనుండి కొంచెం డబ్బు అయినా ఇచ్చి అయినా సరే త్రాగునీటి సమస్య తీర్చాలని చెబుతున్నది. ఇటీవల మా జిల్లాలోని కొన్ని గ్రామాలకు వెళ్లినప్పుడు, అక్కడి రైతులకు ఈ ప్రాముఖ్యత తెలియక, త్రాగునీటి సమస్యగురించి అవగాహనలేక, మనం సోర్స్ కోసం వేసిన బోర్‌వద్ద మోటార్ పెట్టి అక్కడినుండి పంట పొలాలకు నీరు తీసుకుంటున్న సందర్భాలు కొన్ని గమనించాము. కనుక చైతన్యం కలిగించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈనాడు రాష్ట్రంలో ''నీరు-మీరు''తోపాటు వాటర్, ట్రీ, ల్యాండ్ యాక్ట్ పూర్తిగా, సంపూర్తిగా అమలుచేయటానికి కూడా గౌరవసభ్యులందరూ కూడా ప్రజలను చైతన్యపరచి దీనిని విజయవంతంగా అమలుచేయాలని మరొక్కసారి విజ్ఞప్తిచేస్తున్నాను. ఈరోజు ఉదయం పేపర్లో చూశాను. "U.N. Population Fund predicts that world will begin to run out of fresh water in 2050. If we do not conserve these precious resources, we might find ourselves in a situation like a sailor in the poem who mourned for water, water everywhere and unable to get a drop anywhere." ఈ పరిస్థితి రాబోతోంది. కాబట్టి మనం ప్రజలను చైతన్యపరచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేవిధంగా ప్రతిఒక్కరూ ప్రయత్నించాలని తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి: అధ్యక్షా, వరల్డ్ వాటర్ డే సందర్భంగా మన ప్రభుత్వం చేపట్టిన జలచైతన్యంపై మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. జలచైతన్యం రావాలంటే జనచైతన్యం కావాలి. కనుక ఈ దిశగా మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తున్నాను. ఒకప్పుడు మనకు ఒక సామెత ఉండేది. ''డబ్బును నీళ్లలాగా ఖర్చుపెట్టవద్దు'' అని మన పెద్దలు చెప్పేవారు. ఈనాడు మారిన పరిస్థితులను చూస్తే ''నీళ్లను డబ్బులాగా ఖర్చుపెట్టవద్దు'' అని చెప్పాల్సి వస్తోంది. ఐక్యరాజ్యసమితి ప్రమాణాలనుబట్టి చూస్తే నీటిలభ్యంలో 40% వాడే ప్రాంతాలలో నీటికొరత తీవ్రంగా ఉంటుందని చెప్పటం జరిగింది. మన ఆంధ్రరాష్ట్రంలో మన ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలవల్ల మన నీటిలభ్యం 62.29% ఉండటంవల్ల కొంత ఉపయోగం జరుగుతుందని నేను అనుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ వర్షపాతం 940 మీటర్స్ ఉంటే ఈ ప్రతికూల పరిస్థితులవల్ల భూగర్భజలాల నీటిమట్టం రాష్ట్రవ్యాప్తంగా 2002 జనవరినుండి 2003 జనవరి వరకు 3.27 మిల్లీమీటర్స్‌మేరకు తగ్గటం జరిగింది.

మ. 2.10

దీనివల్ల పోయిన సంవత్సరం దాదాపు 448 బోర్స్ డ్రై అయితే ఈ సంవత్సరం 10,749 డ్రై అయ్యాయి. ఆవిధంగానే వాటర్ ట్రాన్స్‌పోర్ట్ చేయించిన విలేజెస్ చూస్తే పోయిన సంవత్సరం కేవలం 16 వుంటే ఈ సంవత్సరం 364కు ఆ సంఖ్య పెరిగింది. అంటే దీనికి కారణం సకాలంలో వర్షాలు రాకపోవటమేనని మనం గమనించవచ్చు. అదేవిధంగా ఐక్యరాజ్య సమితి, యునిసెఫ్ మరియు WWF సంస్థలు రూపొందించిన నివేదికల మేరకు మన దేశం 2015 నాటికి మంచినీటి కొరత ఉన్న దేశంగా మారబోయే ప్రమాదం ఉందన్న సంగతి మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. దీనికి కారణం జనాభా పెరుగుదల మరియు పర్యావరణంలో సమతుల్యత లోపించడం, భూగర్భజలాలు కలుషితం కావడం . ముఖ్యంగా ఈరోజు మనం భూమి పొరలలోకి పంపించవలసిననీటి శాతం 13.5 కు గానుకేవలం 9 శాతం మాత్రమే మనం పంపిస్తున్న విషయాన్ని గమనించాలి. 2025 నాటికి నీటి వనరులకు సంబంధించినవినియోగం కనీసం 85 నుండి 90 శాతం దాటితే అనేక ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తాయి. అందువల్లభవిష్యత్తులో తలెత్తబోయే నీటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని మనం నీటిని భూమిలో ఎక్కువగా ఇంకింపచేయవలసిన అవసరం ఉంది. మన సాగునీటి, తాగునీటి అవసరాలను తీర్చడానికి నీటి యొక్క వినియోగాన్ని అంచనా వేసి తగిన పరిష్కార మార్గాలు అన్వేషించవలసిన అవసరం ఉంది. ఈ రోజు మన ప్రభుత్వం ఏ రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టని విధంగా వాటర్ మేనేజ్‌మెంట్ విషయంలో గాని వాటర్ కన్జర్‌వేషన్ విషయంలో గాని అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే ఎక్కువ సంఖ్యలో చెక్‌డ్యామ్స్ నిర్మాణం చేయడంతో పాటు వాటర్ షెడ్స్ ఏర్పాటు మొదలైన వాటిని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం

జరిగింది. ఈరోజు రాష్ట్రంలో 8,574 వాటర్ షెడ్స్ ఏర్పాటు చేసి దాదాపు 32 లక్షల ఎకరాలలో బీడు భూములను సాగులోకి తీసుకొచ్చిన ఘనత మన ప్రభుత్వానికి దక్కింది. అదే విధంగా పూర్వం ఎప్పుడో రాజుల కాలంలో ఏర్పాటు చేసిన చెరువులు, కుంటలు, సరస్సులు మొదలైన వాటికి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేసి, వాటికి కొత్త రూపాన్ని సంతరింప చేసి చాలా గ్రామాలలో నీటి కొరత లేకుండా చేయడం వల్ల గ్రామాలలో ప్రజల వలసలను చాలా వరకు ఆపగలిగాము. ఈ చెరువుల్లో నీరు ఉండడం వల్ల ఈరోజు మనము నీటి కొరతను తగ్గించగలిగాము. చాలా గ్రామాలలో ఈ చెరువులు, కుంటలకు పూడికలు తీయడం వల్ల వాటిలో నీరు సమృద్ధిగా ఉంది. ఈ పూడికతీయడానికి సంబంధించిన పనుల విషయంలో నా నియోజక వర్గంలో ఆ కార్యక్రమాన్ని మాగ్జిమమ్ ఉపయోగించుకొని ఆ పనులను ఎక్కువ సంఖ్యలో చేపట్టడం వల్ల ప్రతి గ్రామంలోనూనీటి లభ్యత పెరిగి ప్రతి గ్రామంలోనూ ఆ గ్రామ పంచాయతీకి రెండు, మూడు లక్షల వరకు ఆదాయం పెరిగి, పశువులకు, మనుషులకు నీటి కొరత లేకుండా పోయింది. ఈ చెరువుల పూడిక తీయడం వల్ల మరియు వాటర్ షెడ్స్ ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రతి గ్రామంలోనూ అక్కడ ఉన్నటువంటి నీటి వనరులను గుర్తించి ఆ ప్రాంత నీటి అవసరాలను అధ్యయనం చేసి సాగునీటికి, త్రాగునీటికి సంబంధించిన అంచనాల విషయంలో సరైన లెక్కలు తయారుచేసుకొని గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని దానికనుగుణంగా ఎలాంటి పంటలు వేస్తే ఆ ప్రాంత నీటి అవసరాలకు సరిపోతుంది అనే విషయాలను సమిష్టిగా నిర్ణయం తేసుకునే పద్ధతులలో ఆ ప్రజలను చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నది.

అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం పెద్దఎత్తున తీసుకొస్తున్న డ్రిప్ ఇరిగేషన్ మీద ప్రజలలో పెద్దఎత్తున అవగాహన పెంచి తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు వచ్చే పంటలను ఈ హార్టికల్చర్‌లో ఏ విధంగా తీసుకు రావచ్చో ప్రజలలో చైతన్యం తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. అదే విధంగా జల వనరులు అపరిమితంగా ఉన్నాయని ప్రజలకున్న అపోహలను,అభిప్రాయాలను తొలగించి అవి పరిమితంగా ఉన్నాయని ప్రస్తుత పరిస్థితులలో ప్రతి నీటి బొట్టు కూడా అత్యంత విలువైనదని ప్రజలు గుర్తించేలాగా ప్రజలలో చైతన్యం తీసుకురావలసిన బాధ్యత ప్రజాప్రతినిధులందరి మీద ఉంది. ఈరోజు డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేనందు వల్ల పారిశుధ్యం లోపించి త్రాగునీరు కలుషితమైపోయి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు కాబట్టి ప్రభుత్వం ఈ డ్రైనేజీ వ్యవస్థను సరిదిద్దవలసిన అవసరం ఉంది. ఈ కలుషిత నీటి సమస్యను నివారించడానికి, వ్యవసాయ రంగాన్ని పరిరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలుగా, ఈరోజు నీరు, భూమి, చెట్ల చట్టం తీసుకురావడం జరిగింది. దానిని సక్రమంగా అమలు చేసి నీటిని తక్కువగా ఉపయోగించి ఎక్కువ లబ్ధి పొందడానికి వీలుగా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి మన వంతు కృషి చేసి ఆ చట్టాన్ని సక్రమంగా అమలు చేసే విధంగా కృషి చేయవలసిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

డా. యం . పెదరత్తయ్య: అధ్యక్షా, ఈరోజు ప్రపంచ జల దినోత్సవం సంధర్భంగా జల సంరక్షణ గురించి మనం మాట్లాడుకుంటున్నాము. రానురాను ఏ విధంగా నీటి కొరత ఏర్పడుతున్నది, దానికి తీసుకోవలసిన చర్యలేమిటి అన్న విషయాలను గురించి మనందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. భౌగోళికంగా చూసుకుంటే అసలు నీరు ఏ విధంగా ఆవిర్భవించింది, పంచ భూతలలో ఒకటైన భూగోళం కూడా ఏ విధంగా ఆవిర్భవించింది అనే విషయాలను మనం ఒకసారి మననం చేసుకుంటే ఈ సృష్టి అనేది మొదట్లో ఒక మాస్‌గా ఉండడం, తరువాత దానిలో ఆటమిక్ రియాక్షన్ వచ్చి బింగ్‌బ్యాంగ్ అనే పేలుడు రావడం, దాని మూలంగా భూమి ఏర్పడడం జరిగింది. ఈ భూమి వయస్సు నాలుగు వందల కోట్ల సంవత్సరాలు. అయితే మొదట్లో ఇది ఒక నిప్పు ముద్ద లాగా లైఫ్ అనేది లేకుండా కొన్ని వందల సంవత్సరాల పాటు ఆ విధంగా ఉండడం, దానికి కొన్ని కోట్ల డిగ్రీల సెంటీగ్రేడ్ హీట్ ఉండడం, తరువాత గ్రాడ్యువల్‌గా గ్యాసెస్ ఏర్పడడం ఆ తరువాత అట్‌మాస్పియర్ ఏర్పడడం జరిగింది. ఆ విధంగా దాదాపు 150 కోట్ల సంవత్సరాలు ఈ భూమి ఏర్పడిన తరువాత కూడా లైఫ్ లేకుండా ఉండడం, ఆ తరువాత ఆట్‌మాస్పియర్ వల్ల గ్రాడ్యువల్‌గా మేఘాలు ఏర్పడి వాతావరణం చల్లబడడం, దాని మూలంగా రెయిన్స్ రావడం, ఆ రెయిన్స్ సంవత్సరాల తరబడి కంటిన్యుయస్‌గా కురవడం వల్ల సముద్రాలు ఏర్పడడం, ఆ తరువాత కొన్ని కోట్ల సంవత్సరాలకు

సముద్రం ఒడ్డున ఆక్సీజన్ హైడ్రోజన్, మిథైన్, అమ్మోనియా వంటి గ్యాసెస్ కలయిక వల్ల మాయిశ్చర్ తోటి అల్ట్రా వైలెట్ రేడియేషన్స్ వచ్చి లైఫ్ మాలిక్యూల్ వల్ల రెగ్యులర్‌గా డి.ఎన్.ఎ, ఆర్.ఎన్.ఎ వంటి చర్యల వల్ల లైఫ్ స్టార్ట్ కావడం జరిగింది. ఈ భూగోళంలో కేవలం 2.5 శాతం మాత్రమే భూమి ఉండడం మిగతా 97.5 శాతం వాటర్ రూపంలో సముద్రంలో ఉండడం ఆ సముద్రంలోని నీరంతాకూడా ఉప్పునీరుగా ఉండి మానవునికి ఏవిధంగానూ పనికి రాకుండా ఉండడం, ఈ 2.5 శాతం భూమి కూడా మానవునికి ఉపయోగం లేని విధంగా సౌత్‌పోల్, నార్త్‌పోల్ వంటి ఆర్కిటిక్,

అంటార్కిటిక్ ప్రాంతాలలో ఐస్ క్యాంపులుగా కొన్ని వందల కి.మి. ల డెప్త్‌తో హిమాలయాల వంటి ప్రాంతాలలో ఐస్ రూపంలో ఉండడం, అందులో కేవలం 0.5 శాతం సర్ఫేస్ వాటర్‌గా మానవునికి ఉపయోగకరంగా ఉండడం, దానిలో కూడా 90 శాతం వేస్టేజ్ వాటర్‌గా సముద్రంలో ఉండడం ఫైనల్‌గా 0.01 శాతం మాత్రమే మానవునికి అందుబాటులో ఉండడం మనం చూస్తున్నాము.

మ.2.20

ఈరోజు ఎకలాజికల్ బ్యాలెన్స్ పోవడం, భూగోళం మీద వుండవలసిన వాతావరణ సమతుల్యం లేకుండా పోవడం, 33 శాతం వుండవలసిన అటవీ ప్రాంతం ఈరోజు కేవలం 19,20,21 శాతానికి రావడం జరిగింది. వాతావరణ కాలుష్యం, ఇండస్ట్రియల్ పొల్యూషన్, మోటార్ వెహికిల్స్ పొల్యూషన్ వల్ల కార్బన్‌డైయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ రిలీజై హీట్ పెరగడం, దాని మూలంగా పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో ఎఫెక్ట్స్ రావడం, దాని మూలంగా రుతువులు తారుమారు అయ్యే పరిస్థితి ఏర్పడి, అనావృష్టి, అతివృష్టి , వరదలు రావడం మనం చూస్తున్నాము. ఎప్పటికపుడు ఒక కాంప్రహెన్సివ్ ప్లాను లేకుండా ఈవిధంగా నేచర్‌ను డిస్టర్బ్ చేస్తూ పోవడం జరుగుతోంది. దీని గురించి ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లు జరుగుతున్నాయి కాని ప్రాక్టికల్‌గా చూస్తే వాళ్ల సజెషన్స్‌ను ఎంత వరకు ఇంప్లిమెంటు చేస్తున్నామనే విషయాన్ని ఒకసారి పరిశీలిస్తే చాలా బాధాకరంగా వుంది.

అధ్యక్షా, ఈరోజు గ్రౌండు వాటర్ ఏవిధంగా నానాటికి దిగజారి పోతోందో చూస్తున్నాం . డార్క్ ఏరియాస్ మన రాష్ట్రంలో చాలా మండలాలలో ఏర్పడం జరిగింది. సర్ఫేస్ వాటర్ కూడా ఇండస్ట్రియల్ పొల్యూషన్ వల్ల ఉపయోగంలోకి రాకుండా పోతోంది. నదుల ఏరియా కూడా ఇంతకు ముందులా కాకుండా తగ్గిపోతోంది. చివరివరకు ఫ్లో లేకుండా పోవడం, దాని వల్ల అట్మాస్ఫియర్ డిస్టర్బెన్సెస్ రావడం మనం చూస్తున్నాము. అనేక స్టాటిస్టిక్స్ ఇక్కడ బుక్స్‌లో ఇచ్చారు. వాటిని చూస్తూ ఈరోజు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? ఏవిధంగా వాటర్ కన్జర్వేషన్‌ను ఇంప్లిమెంటు చేయాలన్నది దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు ఒక వాటర్ కన్జర్వేషన్ మిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. నీరు–మీరు కార్యక్రమానికి సంబంధించి అనేక ప్రొసీజర్స్ పెట్టి ఎక్కడ సూటబుల్ అయితే అక్కడ చేయడం జరిగింది . నీరు–మీరు కార్యక్రమానికి రూ. 1600 కోట్లు ఖర్చు పెట్టారు. ఇంత ఖర్చు చేసినా ఉపయోగం లేదని కొంతమంది సభ్యులు అంటున్నారు, ఎంత గ్రౌండు వాటర్ లెవెల్ పెరిగిందో చెప్పండని అడుగుతున్నారు. వర్షాలు లేనపుడు ఈ ప్రొసీజర్స్ అన్నీ ఉపయోగపడవు, వర్షాలు పడి వాటర్ వున్న సందర్భంలో మనం తీసుకున్న స్టెప్స్ వల్ల వాటర్ లెవెల్స్ రెయిజ్ అవుతాయి. అంతే గాని వర్షాలు లేనపుడు నీటి లెవెల్స్‌ను పెంచే పద్ధతుల ఇవి కావని మనవి చేస్తున్నాను.

ఈరోజు నీరు ఏవిధంగా వృథా అవుతోందో మనం చూస్తున్నాం . ఈ కరువు పరిస్థితుల వల్ల ఎక్కువ నీరు లేకపోవడం వల్ల వ్యవసాయానికి చాలా పొదుపుగా, రీస్ట్రిక్టెడ్‌గా నీరు వాడుకోవడం, ప్యాడీ గాని మిగతా ఇతర పంటలకు గాని వాటర్ సప్లై చేయడం దాని వల్ల మనం అనుకున్న దానికంటె భిన్నంగా ఈల్డింగ్ ఎక్కువగా వచ్చింది. దీన్ని బట్టి మనం ఎంత వాటర్ వేస్తున్నామో స్టడీ చేసి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అదే విధంగా ఆయకట్టును పెంచవలసిన అవసరం కూడా వుంది. ఇవన్నీ టెంపరరీ మెజర్స్. మరి ఫైనల్‌గా, పర్మనెంట్‌గా తీసుకోవలసిన చర్యలేమిటో ఆలోచించవలసిన

అవసరం వుంది. వీటిలో ముఖ్యంగా conversion of sea water. ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ భూగోళం మీద వున్న వాటర్‌లో దాదాపు 97.5 శాతం వాటర్ సముద్రంలోకి పోతోంది. ఆ వాటర్‌ను ఏవిధంగా ఉపయోగించుకోవాలన్నది దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలి. conversion of sea water అన్నది చాలా ఖర్చుతో కూడుకున్న పని. దీన్ని ఏదో ఒక విధంగా చీపర్ రేట్లలో అయ్యేలా, కన్‌వర్షన్ చేసే చర్యలను చేపట్టాలి. అదే విధంగా ఆర్టిఫిషియల్ రెయిన్స్ ను ఎక్కడ సూటబుల్ అయితే అక్కడ కురిపించాలి. ఇది కూడా చాలా expensive process. ఎలాగూ ప్రభుత్వం కరువుకు సంబంధించి కొన్ని వందల కోట్లు ఖర్చు పెడుతోంది కాబట్టి ఆర్టిఫిషియల్ రెయిన్స్ పై రీసెర్చ్‌కు కొన్ని కోట్ల రూపాయలు కేటాయించి ఇంటెన్సిఫై చేసి కావలసిన చోట్ల ఆర్టిఫిషియల్ రెయిన్స్ వచ్చే కార్యక్రమాలను టేకప్ చేయాలి. పెద్దలు శ్రీనివాస్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఏవిధంగా గ్రామీణ ప్రాంతాలలో, టౌన్లలో వాటర్ వేస్టేజీ జరుగుతోందో చెప్పారు. గ్రామ పంచాయితీల్లో వుండే ట్యాప్‌లను వదలేసి వెళుతుంటారు. ఎంతో వాటర్ వేస్ట్ అవుతోంది . ఈవిధంగా ట్యాప్‌ల దగ్గర నీరు
వృధాజరగకుండా ప్రభుత్వం ఒక ప్రొసీజర్‌ను ఎవాల్వ్ చేస్తే బాగుంటుందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు (గూడురు) : అధ్యక్షా, ప్రపంచవ్యాప్తంగా ఈరోజు జల దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మిత్రులు రత్తయ్యగారు చాలా విషయాలు చెప్పారు. ఆర్థిక పరిపుష్టి వుంటే ఆర్టిఫిషియల్ రెయిన్స్‌ను కురిపించవచ్చు. క్లౌడ్ సీడింగ్‌కు సంబంధించిన ప్రయోగాలు చేయవచ్చు. కొన్ని దేశాలు చేసినప్పటికీ అది నిరుపయోగమైందని , తాత్కాలికంగా మాత్రమే గాని పర్మనెంట్ సొల్యూషన్ కాదనే విషయం ప్రొఫెసర్ విజయ్‌సింగ్ చెప్పారు. ఎందుకంటే తాత్కాలికంగా వర్షాలు కురిపించడమన్నది వ్యయప్రయాసలతో కూడుకున్న విషయం . దాన్ని వదలేసి రీసైక్లింగ్ పద్ధతిలో వున్నటువంటి నీటిని నిలువ చేసుకుని నీటి మట్టాన్ని పెంచడమొక్కటే మార్గమని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. మహారాష్ట్రకు చెందిన అన్నాహజారే, అదే విధంగా కరువు పరిస్థితులుండే రాజస్థాన్‌కు చెందిన మెగసెస్సే అవార్డు గ్రహీత రాజేందర్‌సింగ్‌లు నీటి సంరక్షణకు చాలా ప్రయత్నాలు చేసి సఫలమయ్యారు. రాజేందర్ సింగ్ మీద ఆ రాష్ట్ర ప్రభుత్వం 377 కేసులను పెట్టిన విషయం మనకందరికీ తెలిసిందే. అయినా కూడా పట్టుదల విడవకుండా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి ఏ విధంగా నీటిని వాడుకోవాలి, ఏవిధంగా నీటిని పరిరక్షించుకోవాలి, ఏ విధంగా జలవనరులను కాపాడుకోవాలో తెలియజేశారు. ఆయన పడినన్ని ఇబ్బందులు బహుశా ఎవ్వరూ కూడా పడి వుండరని చరిత్ర చెబుతోంది.

మన ముఖ్యమంత్రిగారు ఇటీవల డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి ఒక ప్రణాళిత తయారుచేయడం జరిగింది. డ్రిప్ ఇరిగేషన్‌కు వెళ్లామంటే మనం ఎంత కరువులో వున్నామో అర్థం అవుతుంది. మండలానికి రెండు వేల ఎకరాల చొప్పున డ్రిప్ క్రింద కవర్ చేయడానికి ప్రాధాన్యం ఇస్తూ తీసుకున్న నిర్ణయం హర్షనీయం . పట్టణ చెరువుల్లో కలుషితమైన నీరు చేరుతోంది. ఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు ఏమి నియంత్రణ చేస్తున్నారో, అసలు వారి బాధ్యత ఏమిటో అర్థం కావడం లేదు. ఫ్యాక్టరీల నుంచి వచ్చే కలుషితమైన నీటిని అక్కడే ట్యాంక్స్ నిర్మించుకుని ప్రిజర్వ్ చేసుకోవాలే గాని ఆవిధంగా గాకుండా జనవాసాలకు అందుబాటులో వుండే మంచినీటి చెరువుల్లోకి వదలడం వల్ల చర్మ వ్యాధులు రావడం, రకరకాల వ్యాధులు ప్రబలి ప్రజానీకం ఈరోజు ఇబ్బందులు పడుతున్న విషయం మనకందరికీ తెలుసు . వర్షపు నీరు వృధా పోకుండా వాటిని ఎక్కడికక్కడే నియంత్రించడానికి చెక్‌డ్యాముల నిర్మాణం చేపట్టారు. నీరు-మీరు కార్యక్రమానికి చాలా ప్రాధాన్యతను ఇచ్చారు ముఖ్యమంత్రిగారు. మొట్టమొదట ఈ నీరు-మీరు కార్యక్రమం గురించి చెప్పినపుడు, చాలా మంది మిత్రులు దాన్ని విని భరించలేక నానా బాధలు పడి దాన్ని అపహాస్యం చేశారు. తర్వాత వాళ్లే ముందుకు వచ్చి మాకు ఈ కార్యక్రమం క్రింద ఎక్కువ పనులు కావాలి, చెరువులు త్రవ్వుకుంటాం, డీసిల్టింగ్ ఆఫ్ ట్యాంక్స్ ను టేకప్ చేస్తాం, మేము కూడా ప్రోగ్రామ్స్ తీసుకుంటాం, మాకు కూడా నిధులు మంజూరు చేయండని విజ్ఞప్తి చేసిన విషయం మనకందరికీ తెలుసు . కొండ ప్రాంతాలలోనే చెక్‌డ్యాములను కట్టకుండా వర్షపు నీరు ఉప్పునీటిలోకి చేరకుండా చెక్‌డ్యాములను కోస్టల్ ప్రాంతంలో కూడా కడితే తద్వారా

దాన్ని ఇంప్రూవ్ చేయడానికి వీలవుతుంది. నీటిని సక్రమంగా వినియోగించుకోవడానికి వీలవుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.
మ. 2.30

ముఖ్యంగా ఈ రోజు కొన్ని ప్రాంతాలలో స్ప్రింగ్ ఛానల్స్ వున్నవి. తీర ప్రాంతాలలో వున్న స్ప్రింగ్ ఛానల్స్‌లో డిసిల్టింగ్ తీసినట్లయితే, నాచురల్‌గా, ప్రకృతి యిచ్చిన వరంగా అక్కడ ఎలాంటి చలములు లేకపోయినా అక్కడున్న స్ప్రింగ్ ఛానల్స్ గుండా వందల, వేల ఎకరాలు కూడా పారే పరిస్థితి వుంది. వాటిని చాలా రోజులనుండి మనం నిర్లక్ష్యం చేశాము. మనం డిసిల్టింగ్ ఆఫ్ స్ప్రింగ్ ఛానల్స్ విషయంలో ఈ కోస్టల్ ఏరియాలకు, సాండ్ ఏరియాలకు కూడా ప్రయారిటీ యివ్వవలసినటువంటి పరిస్థితి వుందనే విషయం మీకు తెలియజేస్తున్నాను. ఈ రోజు ముఖ్యమంత్రిగారిని నేషనల్ టాస్క్ ఫైర్మన్‌గా ప్రధానమంత్రిగారు నియమించారు. వారికి వున్న చిత్తశుద్ధి, ప్రత్యేకంగా వారు అమలుచేస్తున్న కార్యక్రమాల అమలుతీరు, వారికి ఆ స్థానాన్ని కలుగజేయడం ఎంతైనా హర్షణీయం . చెరువుల విషయానికి సంబంధించి, చాలా ప్రాంతాలలో ఇవి క్రమక్రమంగా కుదించుకొని పోయి వాటి చుట్టూ ఫెన్సింగ్ వస్తుంది. ఈ ఎన్‌క్రోచ్‌మెంట్‌ల ద్వారా వున్నటువంటి చెరువులన్నీ చిన్నవైపోయి మనం నిల్వ వుంచవలసిన నీటిని నిల్వ వుంచే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రాంతాలకు మనం వెళ్లి చూసినట్లయితే అక్కడ ఒక రచ్చ బండ దాని ప్రక్కన ఒక కోనేరు. కొన్ని దేవస్థానాలు వున్నాయి. వాటి ప్రక్కన కూడా కోనేర్లు వున్నాయి. ఇవి పంచాయితీ రాజ్ డిపార్టుమెంటుకి, ఇర్రిగేషన్‌కి సంబంధించి లేవు. ఎండోమెంట్స్‌కి సంబంధించినవి. దీనికి కూడా ప్రత్యేకించి అనాదిగా పూడిపోయినటువంటి వాటిని డీసిల్టింగ్ చేసినట్లయితే, వాటిలో పరిసర ప్రాంతాలలో వున్నటువంటి వాటర్ నిల్వవున్నట్లయితే, బావులలోగాని, బోర్లలోగాని మంచి నీటిని నిల్వ చేసుకునే పరిస్థితి వుందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈనాడు నీటిని ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఈరోజున నీటిని మనం ఏవిధంగా చూసుకోవాలి అనేది ఒకసారి పరిశీలించితే ప్రజలను, ఊరిని కూడా జల చైతన్యచేయవలసిన అవసరం వుంది. ప్రజలను జాగృతం చేయవలసినటువంటి కార్యక్రమం వుంది. ఈనాడు భూమి పైన, లోపల నీటి కరువు వుంది. ఈ ప్రాంతాలలో నీటిని ఏ విధంగా పొదుపు చేసి, ఆదా చేసుకుంటే మనకు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది అనే విషయం ప్రధానంగా ఆలోచించాలి. పుష్కరకాలంలో ఎప్పుడూ కూడా మనం వర్షాలు లేక ఇబ్బంది పడలేదు. గత 3,4 సంవత్సరాలుగా వర్షాభావం వుండడం వల్ల, నీటి ఎద్దడిలో మనం వున్నామంటే, దీనిని యింకా భవిష్యత్తులో పరిరక్షించుకోకపోతే రాబోయే కాలంలో ఎటువంటి పరిస్థితి ఏర్పడుతుందో ఈ సందర్భంగా ఆలోచించాలి. ఈ ఏప్రిల్ 5వ తారీఖున ఒక ప్రాధాన్యత వుంది. బాబు జగజ్జీవన్‌రాం జన్మించిన జన్మదినం ఈ రోజు. అట్లాంటి మహానుభావుడు జన్మించిన ఆ రోజు నుండి నవభారత నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజైన 14వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని పెట్టారు. ఇటువంటి పుణ్యమూర్తుల పుట్టినరోజులను అనుసంధానం చేస్తూ, 10 రోజుల ఈ కార్యక్రమాన్ని జల జాగృతం చేయడానికి, తాడిత, పీడిత, బడుగు, బలహీన వర్గాలు,సన్న, చిన్నకారు రైతాంగం, యావత్ ప్రజానీకం అందరిలో నిజమైన చైతన్యం తీసుకొని వచ్చి ఈ యజ్ఞానికి జల చైతన్యంగా వున్నటువంటి ప్రాధాన్యతను చెప్పడానికి ఈ విధంగా ముఖ్యమంత్రిగారు ఈ తారీఖులను నిర్ణయించారు. ఈ 10 రోజులు ప్రత్యేకంగా ఈకార్యక్రమాలను ఏర్పాటు చేసుకునేందుకు, అందరూ కూడా ఒక మెస్సేజ్ యిచ్చి, మీరందరూ ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు గాని, ప్రజా సంఘాలు గాని, అన్ని సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు దీనిలో పాలుపంచుకొని జయప్రదం చేయమని వాళ్లకు చెప్పడం చాలా స్ఫూర్తిదాయకం . ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా చాలాచోట్ల జిల్లాకు సంబంధించి సమగ్ర సోమశిల, తెలుగు గంగ బ్రాంచ్ కెనాల్స్ ఆవశ్యకత ఎంతైనా వుంది. మా ప్రక్కన వున్నటువంటి కడప సోదరులు ఏం చేస్తున్నారంటే మా లాండ్ ఎక్విజిషన్ క్లియర్ అయితే సంపూర్ణంగా కండలేరులో నీరు నిల్వ వుండే పరిస్థితి వుంది కాబట్టి దానిపైన కూడా ప్రత్యేకించి దృష్టి పెట్టి అవికూడా త్వరగా పూర్తి చేయాలని, బ్రాంచ్ కెనాల్స్‌కు తొందరలో స్వరకల్పన కల్పించి తద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని తెలియజేస్తున్నాను. ఈ రోజు తిరుపతిలో నీటిఎద్దడి వుంటే సాయిగంగా కెనాల్ ద్వారా నీళ్లు యిస్తున్నాం . 20, 30 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి టెక్నాలజీ స్కీం క్రింద, సెక్టార్ రిఫార్మ్స్

క్రింద స్వర్ణముఖి నదిని అనుసంధానం చేస్తున్నాం . ఇన్ఫిల్ట్రేటెడ్ వెల్స్ వున్నాయి. అవి పూడిపోయి దాదాపు 3 సంవత్సరములు అయింది. వాటిలో సరైనటువంటి నీరు స్వర్ణముఖిలో ప్రవహించలేదు. అక్కడక్కడా సాయిగంగా కెనాల్ ద్వారా నీటిని వదలి, ఆ ఇన్ఫిల్ట్రేటెడ్ వెల్స్‌కి కూడా ఒక చైతన్యం కలిగించి తద్వారా ప్రజలకు మంచినీటిని త్రాగు సదుపాయాన్ని ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఈ విధంగా ప్రత్యేకమైనటువంటి పరిస్థితులలో కేవలం ప్రజలకే కాకుండా, మెట్ట ప్రాంతాలలో చిన్న, చిన్న ప్రాంతాలకు గాని, చెక్ డ్యాంలకు గాని ప్రాధాన్యత యిచ్చినట్లయితే తద్వారా ప్రజలకు అందవలసినటువంటి త్రాగునీరు, సేద్యపు నీరు సకాలంలో అంది, దానిని ఉపయోగించుకోడానికి వీలవుతుందని తెలియజేస్తూ, ఆ దిశలో కూడా మీరు ఆలోచించి ప్రభుత్వానికి తెలియజేయవలసిన పరిస్థితి వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మనం ఈ చట్టం చేయకుండా, ఎక్కడైతే ఎన్‌క్రోచ్‌మెంట్స్ వున్నాయో వాటిపైన, చెరువుల ఆక్రమణదారులు, నదీపరివాహక ప్రాంతాలలో ఆక్రమణదారులు ఎవరైతే వున్నారో వారందరిని కట్టడి చేసి, నియంత్రించి, రెస్ట్రిక్ట్ చేయవలసిన పరిస్థితి ఈ రోజు మన రాష్ట్ర ప్రభుత్వం మీద వుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఆ దిశలో కూడా ఆదేశాలు యివ్వాలని కోరుకుంటూ, మీరు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్): అధ్యక్షా, ఈరోజు ప్రపంచ జల చైతన్య దినోత్సవాన్ని యావత్ ప్రపంచములో వున్నటువంటి ప్రజానీకం అంతా కూడా జరుపుకుంటుంది. 2003 సంవత్సరాన్ని Year of International Fresh Water అని నీటికి వున్నటువంటి ప్రాధాన్యత, నీటికి, జీవకోటికి వున్నటువంటి సంబంధం, ఈ అంశాన్ని గురించి ప్రజలలో ఒక అవేర్‌నెస్‌ను తీసుకురావడం కొరకు ఒక చైతన్యం రూపొందించడం కొరకు ఈరోజున ఈ దినంను మనం జల చైతన్య దినంగా పాటించుకుంటున్నాము. ఈ రోజున శాసనసభలో వున్నటువంటి ప్రతి జీవకోటికి ముఖ్య ఆధారమైనటువంటి నీరు, నీటి వనరుల గురించి చర్చించుకొని, ఈ సభ ద్వారా యావత్ రాష్ట్ర ప్రజానీకానికి ఒక చక్కటి సంకేతాలను అందించి పొదుపుగా నీరు ఏ విధంగా వాడుకోవాలి, కలుషిత నీటి నుండి మనం ఏ విధంగా రక్షించబడాలి అనేకమైనటువంటి అంశాలను చర్చించుకోవలసినటువంటి, ఉద్దేశించినటువంటి ఈ సభలో వుంది. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ అంశం చక్కగా చర్చించబడవలసిన అవసరం వున్నప్పటికీ ప్రతిపక్ష నాయకులు కొంత సమయాన్ని వృధా చేయడం, దీనిని కూడా రాద్ధాంతం చేయడం , దీనికి వున్నటువంటి ప్రాముఖ్యతను గ్రహించకపోవడం దురదృష్టంగా నేను భావిస్తున్నానని చెప్పి తెలియజేస్తున్నాను. స్వయంగా వై.యస్. రాజశేఖర రెడ్డి గారు డాక్టర్. వారు కూడా రైతుల ఆత్మహత్యలు అనే అంశం లేవనెత్తారు. ప్రపంచవ్యాప్తంగా కలుషితమైనటువంటి నీటి వల్ల సంవత్సరానికి 5 కోట్ల మంది ఈ రోజు అనారోగ్యానికి గురి అవుతున్నారు. ఆ విధంగా వేల మంది, లక్షలమంది చనిపోతున్న విషయం కూడా మనం యిక్కడ గమనించవలసిన అవసరం వుంది. అంత ప్రాముఖ్యత కలిగినటువంటి అనారోగ్యాలకు, అనర్థాలకు, చావులకు అన్నిటికీ కూడా అతి ముఖ్యమైనది, 70 శాతం మనిషి వ్యాధిగ్రస్తుడు అవడానికి,చావడానికి ముఖ్య కారణమైనటువంటి నీటి అంశాన్ని మనం యిక్కడ చక్కగా చర్చించుకోవలసిన సందర్భంలో ఈ దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి రావడం దురదృష్టకరమని నేను భావిస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ, కొందరికి ప్రజా సంక్షేమం పట్ల శ్రద్ధ వుంటుంది. ప్రజలలో చైతన్యం తీసుకురావాలనే ఆలోచన వుంటుంది. వారికి మంచి చేయాలనే తపన వుంటుంది. మరికొందరికి ఏదేమైనప్పటికి ప్రజల అవసరం లేదు. వారి సంక్షేమం అవసరం లేదు. తమకు కావలసింది రాజకీయం . రాజకీయం కొరకే వచ్చాము. దాని కొరకే వున్నాము. దాని కోసమే బతుకుతున్నాం . రాజకీయం లేకపోతే బతకలేమనేటటువంటి సంప్రదాయంలో కొందరు ప్రాముఖ్యత యిచ్చే రోజులు ఈరోజున వున్నాయి. అటువంటి సాంప్రదాయాల వల్ల ప్రజలు మనలను ఎంతవరకు గౌరవిస్తారు అన్నది కూడా మనం ఆలోచించుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. 14 వందల ఘనపు కిలోమీటర్ల నీటి పరిమాణం ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా వున్నది. 21వ శతాబ్దంలో చాలా యుద్ధాలు జరిగే అవకాశాలు వున్నాయని మేధావులు, శాస్త్రజ్ఞులు హెచ్చరికలు చేస్తున్న విషయాన్ని కూడా మనం గమనించవలసియున్నది. ఇంత పెద్ద మొత్తంలో వున్నటువంటి జలవనరుల పరిమాణంలో 2.5 శాతం మాత్రమే స్వచ్ఛమైన వాటర్ ఈ రోజున మనకు ఎవైలబిలిటీ వున్నది. 35 మిలియన్ల ఘనపు ఫ్రెష్ వాటర్ మాత్రమే ఈ రోజున మనకు అందుబాటులో వుందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తున్నాను.

ప్రపంచవ్యాప్తంగా ఈ రోజున మూడింట ఒక వంతు నీటిఎద్దడికి గురి అవుతున్నారు. 2025 సంవత్సరము వచ్చేసరికి మూడింట రెండువంతులు నీటి కొరతకు గురి అయ్యే అవకాశం ప్రపంచవ్యాప్తంగా వున్న విషయాన్ని కూడా మనం ఇక్కడ గమనంలోనికి తీసుకోవలసిన అవసరం వుంది.

మ. 2.40

అధ్యక్షా, నదులలో, సముద్రాలలో మురుగునీరు చేరుతుంది. ఉన్న నీరంతా కలుషితమైపోతుంది. ఆ విధంగా ఉపరితలంలో ఉన్నటువంటి జలాశయాలలో వున్న నీరంతా కలుషితమై మనుషులకు ఉపయోగపడని రీతిలో వున్న విషయం మనం ఇక్కడ చర్చించుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మన భూగర్భ పరిస్థితులను ఆలోచించుకునప్పుడు ప్రపంచంలో సుమారు రెండు వందల కోట్ల మంది ప్రజానికం ఈ భూగర్భజలాల పెద ఆధారపడి బ్రతుకుతున్నారు. అదే విధంగా 600-700 ఘనపు పరిమాణం గల భూగర్భజలాలను ఈ రెండు వందల కోట్ల మంది ప్రజానీకం వాడుకుంటుందన్న విషయం మనము గమనించాలి. అంటే అవైలబుల్ వాటర్‌లో ఇరవై కేవలం శాతం మాత్రమే భూగర్భజలాల నుండి వాడుకుంటున్నాము. ప్రపంచంలో ఇవాళ జల సంక్షేమం ఏ విధంగా రూపుదిద్దుకుంటుంది, ఎలాంటి పరిమాణాలు రాబోతున్నాయని మనము చూసుకున్నట్లయితే 2050 సంవత్సరం నాటికి ప్రపంచ జనాభా 800 కోట్లకు పెరిగే అవకాశం వుంది. ఆ విధంగా పెరిగినట్లయితే నీటి ఎద్దడి ఏ రూపంలో ఉంటుంది, ఏ విధమైన సమస్యలు ఎదురవుతాయని ఆలోచించుకోవలసిన అవసరం ఈనాడు వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇవాళ 600 కోట్ల జనాభా వున్నటువంటి ఈ ప్రపంచంలో 54 శాతానికి ఈరోజు మనము భూగర్భజలాల నుండి వాడుకుంటున్నాము. అది 2020 సంవత్సరం నాటికి 70 శాతం వరకు చేరే అవకాశం వుందని గుర్తు చేస్తున్నాను. జనాభా ఈ విధంగా వున్నట్లయితే రానున్న 25 సంవత్సరాలలో 90 శాతం అవైలబుల్ వాటర్ మనకు అందుబాటులో ఉంటుందో అందులో 90 శాతం మనుషులు ఉపయోగించుకోవడం కొరకు, మనుషుల యొక్క దినచర్యలకు, మనుషులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగించుకొనేటువంటి వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలకు సంబంధించినటువంటి దానికి 90 శాతం ఉపయోగించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. కేవలం జీవరాసులకు పది శాతం మిగిలిపోయే ప్రమాదం వుంది. ఆ విధంగా ఇందులో 69 శాతం వ్యవసాయానికి, 23 శాతం పరిశ్రమలకు, 8 శాతం కుటుంబ అవసరాలకు, త్రాగునీటి కొరకు ఈనాడు వున్న అవైలబుల్ వాటర్‌రో ఉపయోగించుకుంటున్నామని గుర్తు చేస్తున్నాను. 70 శాతం వ్యవసాయానికి గ్రౌండ్ వాటర్‌ను వెలికి తీస్తున్నాము. ఒక కి.గ్రా ధాన్యాన్ని మనం సేద్యం చేయాలనుకుంటే 3 క్యూ.మి. నీటిని వినియోగిస్తున్నాము. ఒక మెట్రిక్ టన్ను మనము ఉత్పత్తి చేయాలనుకున్నప్పుడు 1000 క్యూ.మిల నీటిని మనము గ్రౌండ్ నుండి ట్యాబ్ చేస్తున్నాము. ఆ విధంగా వ్యవసాయానికి ఉపయోగించుకుంటున్నాము.

అధ్యక్షా, 1960 నుండి ఈరోజు వరకు చూసినట్లయితే 12 శాతం ఉత్పత్తి పెరుగుతూ, 150 హెక్టార్లలో ఈ సేద్యాన్ని చేసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఈ నీటిని వినియోగించుకుంటున్నాము. ఏదైతే గ్రౌండ్‌వాటర్ ట్యాబ్ చేస్తున్నామో, అదే తిరిగి మళ్లీ రీఛార్జ్ అనేది జరగడం లేదు. అందులో సమతుల్య లోపం జరుగుతుంది. దీనివల్ల ఎకలాజికల్ బ్యాలెన్స్ భవిష్యత్తులో తప్పే ప్రమాదం వుంది. పరిశ్రమలకు కూడా 20 శాతం నీటికి మనము ఉపయోగించుకుంటున్నాము. ఈ పరిశ్రమల ద్వారా విడుదల అయ్యేటువంటి వ్యర్థపదార్థాలు 300 నుండి 500 మిలియను టన్నులు ఈరోజు సంవత్సరానికి ఉత్పత్తి అవుతున్నాయి. ఇవన్నీ కూడా నదులలో, సముద్రాలలో, భూగర్భజలాలలో కలుషితం అవడానికి ఉపయోగపడుతున్నాయి. ఈ విధంగా పరిశ్రమల ద్వారా కూడా నీటి కాలుష్యం పెరుగుతుంది. నీటి వినియోగం అనేది మనుషుల అవసరానికి సరిపడే నీటిని భవిష్యత్తులో ఏ విధంగా పొందలేకపోయే ప్రమాదం వుందని ఈ సంధర్భంగా మనం ఆలోచించుకోవాలి. ఇంధనానికి ఈరోజు జల విద్యుత్ పైన ఆధారపడుతున్నాము. 19 శాతం ప్రపంచంలో ఉన్నటువంటి జలవిద్యుత్ ఈ నీటి ద్వారా, నీటి ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి

చేసుకుంటున్నాము. 45 వేల భారీ ఆనకట్టలను ప్రపంచ వ్యాప్తంగా నిర్మాణం చేసుకొని తద్వారా వ్యవసాయ రంగానికి , జలవిద్యుత్‌కు ఉపయోగించుకుంటున్నాము. ఈ విధంగా పర్యావరణం అసమతుల్య పరిస్థితులకు దారితీస్తున్నాయని గుర్తు చేస్తున్నాను. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలాంటి సమస్యలు ఎప్పటికప్పుడు ఎదురవుతున్నాయి. వీటన్నింటి పర్యవసానంగా 50 లక్షల మంది ప్రపంచ వ్యాప్తంగా కలరా, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు గురవుతున్నారు. నీటి ద్వారా వ్యాప్తి చెందేటువంటి రోగాల వల్ల సుమారు 50 లక్షల మంది చనిపోతున్నారు. ఇది ఎంత భయంకరమైన అంశమో మనం ఆలోచించుకునే పరిస్థితి వుంది. ఇందులో రైతులు, పేదవారు, రైతుకూలీలు, పారిశ్రామిక వేత్తలు, మేధావులు అందరూ ఉన్నారు. ఒక వ్యక్తి చనిపోవడానికి అనేక కారణాలు ఉంటాయి. అన్నింటి కంటే ప్రధానమైన కారణం కలుషితమైన నీరు. కలుషితమైన నీటి వల్ల వచ్చే రోగాల వల్ల, జబ్బుల వల్ల అనేక మంది చనిపోతున్నారు. అందుకని పరిశుభ్రమైన నీరు సమృద్ధిగా సముపార్జించుకొని ఆరోగ్య వంతమైన జీవనాన్ని కల్పించుకోవడానికి వీలైనటువంటి చర్యలు తీసుకొనేందుకు అనేక సూచనలు తీసుకునే సభ ఇదే అని ఈ సంధర్భంగా గుర్తు చేస్తున్నాను. అలాంటి మంచి సాంప్రదాయాన్ని మంచి సలహాలను ఇచ్చేటువంటి అవకాశం వున్న అంశానికి ప్రాముఖ్యత ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరం . అదే విధంగా మన భారత దేశంలో పుష్కలంగా వనరులు ఉన్నాయి, ఆటవిక సంపద వుంది. పరిసరాల యొక్క ప్రాముఖ్యత మనకు వుంది, వర్షపాతం వుంది. అప్పుడప్పుడు డ్రౌట్ సిట్యుయేషన్ వచ్చినప్పుడు కూడా సుమారు 900-950 మి.మిల వర్షపాతం యావరేజ్‌గా కురుస్తుంది. మనకు వర్షపాతం వుంది, నీటివనరులు వున్నాయి. వాటిని పొదుపుగా సద్వినియోగపరచుకునేటువంటి అంశం పైన శ్రద్ధ లేదు. దానిపైన శ్రద్ధ వహించే రోజులు మన ముందు ఇప్పుడు ఉన్నాయని గుర్తుచేస్తున్నాను. సింగపూర్‌లో వాళ్లకి గ్రౌండ్‌వాటర్ లేదు, స్టోర్ చేసుకునే అవకాశం లేదు. అక్కడ మలేసియా నుండి నీరు దిగుమతి చేసుకొని పారిశ్రామికంగా అభివృద్ధి ఆరోగ్యవంతమైన జీవితాలు గడుపుతున్నారు. అక్కడ నీరు లేదు. వారు నీటికున్న ప్రాముఖ్యతను గమనించి పొదుపుగా నీటిని గమనించి రీసైకిల్ చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఆ దేశంలో గడుపుతున్నారు. ఇది ఉదాహరణగా మనం చర్చించుకోవలసిన అవసరం వుంది. మన దేశంలో సమృద్ధిగా వున్నటువంటి నీటిని మనము వృధా చేసుకుంటున్నాము. రీఛార్జ్ చేసుకోలేక పోతున్నాము. ఎక్కడైతే స్టోర్ చేసుకుంటున్నామో, ఎక్కడైతే నిలువ చేసుకుంటున్నామో, ఏ ప్రాజెక్టులలో నీటిని నిలుపుకుంటున్నామో, వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకునే పరిస్థితులు లేవు. నదులన్నీ కలుషితమైపోతున్నాయి. వ్యర్థపదార్థాలు నదులలోకి వెళ్లిపోతున్న మన సాంప్రాదాయానికి అడ్డుకట్ట వేసుకోవాలి. ఆ విధంగా నీటిని పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, పటినటువంటి వర్షాల ద్వారా నీటని ఆనకట్టలలో నిలువ చేసుకునే నీరే కాకుండా భూగర్భజలాల క్రింద ఆ నీటిని కన్‌వర్ట్ చేసుకోవలసిన అవసరం వుంది. ఆ విధంగా నీటిని పొదుపుగా ఉపయోగించుకోవడానికి దీనిని జాగ్రత్తగా అమలుచేయకపోయినట్లయితే భవిష్యత్తులో చాలా ప్రమాదాలు వుంటాయని ఈ సంధర్బంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విషయానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు మొదటి నుండి కూడా పరిమితంగా వున్న జనాభాకు చక్కటి ఆరోగ్యా అందిస్తున్నారు. అందరూ సుఖమయ జీవితాలు గడపాలంటే వారికి కావలసినటువంటి అతి ముఖ్యమైన నీరును పుష్కలంగా , సమృద్ధిగా వారికి అందించాలనే ఆలోచనతో అనేక వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టి, ఒక విజనరీగా నీటి ప్రాముఖ్యతను ఎప్పుడో ఐడెంటిఫై చేసి నీరు-మీరు కార్యక్రమం ద్వారా , చిన్న చెరువుల నిర్మాణం ద్వారా, చెక్‌డాముల నిర్మాణం ద్వారా అనేకమైన కార్యక్రమాలు చేపట్టి భుగర్భ జలాలను పెంపొందించే ప్రక్రియ ఈ రాష్ట్రంలో ఆల్‌రెడీ మొదలు పెట్టబడింది. ఈరోజు వర్షం నీటి ద్వారా సుమారు 8,631 టి.యం .సిల వాటర్ మనకు ప్రతి సంవత్సరం రెయిన్‌వాటర్ ద్వారా గ్రౌండ్ పైన వస్తుంది. అందులో 41 శాతం ఆవిరి రూపంలో వెళ్లిపోతుంది. 3,539 టి.యం .సి ల వాటర్ అదే విధంగా 3,453 టి.యం .సిల వాటర్ రనప్ వాటర్ క్రింద సముద్రం పాలవుతుంది. కేవలం గ్రౌండ్ వాటర్ క్రింద 10 శాతం మాత్రమే కన్‌వర్ట్ చేసుకుంటున్నాము. 863 టి.యం .సిల వాటర్ మాత్రమే గ్రౌండ్ వాటర్ గా కన్‌వర్ట్ చేసుకుంటున్నాము.
మ. 2.50

ఈ రోజు 40 శాతం రన్ ఆఫ్ ఉంది. 10 శాతమయినా గ్రౌండ్ వాటర్ రీఛార్జి చేస్తే, స్టోర్ చేసుకుంటే, 20 శాతమయినా గ్రౌండ్ వాటర్ పెంచుకుంటే, వాటర్ టేబుల్ పెరుగుతుంది. మంచి వాటర్ దొరుకుతుంది. సర్ప్లస్‌లో గల వాటర్‌లో ఇప్పుడు 2765 టి.ఎం.సిలు ఉంటే, వివిధ డ్యామ్స్, ట్యాంక్స్ ద్వారా 1821 టి.ఎం.సి వాడుకుంటున్నాము. వివిధ ప్రాజెక్టుల ద్వారా 300, 400 టి.ఎం.సిల నీరు ఉపయోగించుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. మంచి కార్యక్రమంగా తీసుకుని, నీటి విలువను, నీరు ఎట్లా వాడుకోవాలి అనే అంశాలకు ఈ ప్రభుత్వం ప్రాముఖ్యతనిచ్చి,పరిష్కారం చెయ్యబోతున్న ప్రయత్నం చేస్తోందని గుర్తు చేస్తున్నాను. సృష్టిలో మనం గ్రహించవలసిన వాస్తవ నగ్న సత్యం గురించి ఆలోచించాలి. ప్రకృతిలో అన్నీ సమతుల్యం పాటించేలా భగవంతుడు సృష్టించాడు. ఒక భాగం భూభాగం, మూడు భాగాలు నీరు ఉంది. ప్రపంచ వ్యాప్తంగా గ్రీనరీ మూడు భాగాలు ఉండాలి. ఒక భాగం నాన్ గ్రీనరీ ఉంటే సమతుల్యం పాటించినట్లు ఉంటోంది. ఆ విధంగా తీసుకుంటే మనిషిలో మూడు భాగాలు నీరు, ఒక భాగంలో ఇతర ముడి పదార్థాలున్నాయి. ఈకలాజికల్ బ్యాలెన్స్ సృష్టిలో అతి ముఖ్యమయినది. దీనిలో మార్పులు వస్తే అనర్థాలు వచ్చే అవకాశం ఉంది. కనుక నీటికి, మనిషికి, జీవికి గల సంబంధాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి ప్రాముఖ్యతను గూర్చి ప్రజలలో చైతన్యం తెచ్చి, నీరు పొదుపుగా వాడుకుని, ఆరోగ్యవంతంగా జీవితాలు గడపడానికి అవేర్‌నెస్ పెంచేలా, ప్రాముఖ్యత గల అంశంగా ప్రాధాన్యతనిస్తున్నాము. ప్రజలలో అవేర్‌నెస్ పెంచడానికి ముఖ్యమంత్రిగారు చేస్తున్న కృషికి మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. ఇదొక యజ్ఞంగా చెయ్యాలని, ఛాలెంజ్‌గా తీసుకుని ముందుకు పోవాలని, ఇదే శ్రీరామరక్ష అని భావిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ రోజు ప్రపంచమంతా కూడా వరల్డ్ వాటర్ డే క్రింద ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారు. అదే విధంగా 1994 నుంచీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నాము. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ, కోఫీ అన్నన్ గారు "human community should be linked in common effort to protect and to share water equitably, sustainably and peacefully" అని కాల్ ఇచ్చారు. దురదృష్టవశాత్తు, ఇంత మంచి సబ్జెక్ట్ మీద ఒక పద్ధతిగా ప్రోగ్రామ్ చేసుకోవాలని, ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అనుకున్నాము. అయితే దీని మీద ఏ మాత్రం డిస్కషన్ చేసినా, ప్రజలలోకి పోతుందని, ప్రజలు బాగు పడితే చూడలేక, ఓర్వలేనితనంతో అపోజిషన్ పార్టీ వారు సహకరించకుండా, పూర్తిగా చర్చించకుండా, ఎప్పుడూ చర్చించని సబ్జెక్ట్ మీద చర్చించి, లేని పోని సమస్యలు క్రియేట్ చేశారు. ఇవన్నీ ప్రజలు వాచ్ చేస్తున్నారు.

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

వరల్డ్ వాటర్ డే ప్రధాన ఉద్దేశం చూస్తే, ప్రజలందరినీ ఇన్‌స్పైర్ చెయ్యాలి. ఏ విధంగా వాటర్ కన్సర్వ్ చెయ్యాలనేదే కాకుండా, బాధ్యతాయుతంగా వాటర్‌ని ఏ విధంగా ఉపయోగించాలి అనే దానికి చైతన్యం తేవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సంవత్సరం థీమ్ water for the future కింద ఏ విధంగా ఆలోచించాలి, ఏ విధంగా కన్సర్వ్ చెయ్యాలి, వాటర్‌ను ప్రస్తుతం ఏ విధంగా ఉపయోగించాలి, భావి తరాలకు ఏ విధంగా నీరు ఇవ్వాలనే విషయం చర్చించడానికి ఈ ఇయర్‌ను డెడికేట్ చెయ్యడం జరిగింది. ఫ్రెష్ వాటర్ రాను రాను తగ్గిపోతున్నది, వాటర్ పొల్యూట్ అవుతుంది, పొల్యూట్ అయితే తాగడానికి మంచి నీరు దొరకడం లేదనే విషయాలు ఆలోచించి, మంచినీరు ఏ విధంగా ఇవ్వాలనేది, ఫ్రెష్ వాటర్ ఏ విధంగా ఇవ్వాలనే దానిపైఈ సబ్జెక్ట్‌ను స్పెషలైజ్ చేసి, ప్రపంచమంతా ఈ రోజునఇంటర్నేషనల్ ఇయర్ కింద చర్చిస్తున్నది. మరొక వైపున చూస్తే, ప్రపంచం మొత్తం 21వ సెంచరీలో వాటర్ మీద గ్రామాలకూ, గ్రామాలకూ మధ్యన, జిల్లాలకు, జిల్లాలకు మధ్యన, రాష్ట్రాలకు, రాష్ట్రాలకు మధ్యన, దేశాలకూ, దేశాలకూ మధ్యన చాలా డిఫరెన్స్‌లు వస్తున్నాయి. ఆ విధంగా చాలా వరకూ నీటి ఎద్దడి రావడం, వచ్చే నీరు తగ్గిపోవడం, దాని మీద అక్కడక్కడా డిఫరెన్స్‌లు వస్తున్నాయని తెలియచేసుకుంటున్నాను. ప్రపంచమంతా ఒకసారి చూస్తే, కొన్ని స్టాటిస్టిక్స్ చూస్తే, చాలా అలారమింగ్‌గా కనిపిస్తున్నది. రాబోయే రోజులలో తగిన జాగ్రత్త తీసుకోకపోతే, చాలా

భయంకరమైన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. ఈ రోజున మనకు వాటర్ దొరుకుతోంది. మొత్తం వాటర్‌లో 2.5 శాతం మాత్రమే మనకు ఫ్రెష్ వాటర్‌గా దొరుకుతోంది. ఆ విధంగా దొరికే వాటర్ 2.5 శాతం ఉన్నా, అందులో తాగడానికి మంచి నీరు 1 శాతం మాత్రమే ఉంది. లేక్స్, రివర్స్, భూమిలో ఉండే తేమ, భూగర్భ జలాలు అన్నీ చూస్తే, మొత్తం ఒక శాతం మాత్రమే ఉపయోగించుకునే పరిస్థితి ఉందని తెలియచేసుకుంటున్నాను. అదే విధంగా మొత్తం ప్రపంచమంతా 1/3వ వంతు అంటే 6 బిలియన్స్ అంటే 600 కోట్లలో 200 కోట్ల మందికి మంచి నీరు లేకుండా, అవస్థలు పడే పరిస్థితి ఉంది. ఇదే కొనసాగితే 2025 నాటికి 2/3వ వంతు అంటే 150, 160 బిలియన్స్‌కు పెరిగే అవకాశం ఉంది. అంటే 400 కోట్లకు పెరిగే అవకాశం ఉంది. ముందు జాగ్రత్త తీసుకోకపోతే నీటి సమస్యను ఎదుర్కునే వారి సంఖ్య 400 కోట్లకు పెరిగే అవకాశముంది. అంటే 1/5వ వంతు మందికి సేఫ్ డ్రింకింగ్ వాటర్ లేని అవకాశం ఉంది.50 శాతం నదులు డిప్లీట్ అవుతున్నాయి. ఇంకిపోతున్నాయి. రాను రాను పొల్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. ఇవన్నీ ఆలోచించవలసిన అవసరం ఉంది. మరొక వైపు చూస్తున్నాము. గ్రౌండ్ వాటర్ పరిస్థితి కూడా చాలా భయంకరంగా తయారవుతున్నది. డిప్లేషన్ ఎక్కువగా చేస్తున్నాము. రాబోయే రోజులలో గ్రౌండ్ వాటర్‌లో చాలా సమస్యలు వస్తాయి. గ్రౌండ్ వాటర్ టేబుల్ పడిపోతే, చాలా వరకూ పొల్యూషన్ వచ్చి, పెస్టిసైడ్స్ పెరగడం వంటి అనేక రకాల సమస్యలు వస్తున్నాయి. అదే విధంగా గ్రౌండ్ వాటర్ మీద 200 కోట్ల మంది ఆధారపడి ఉన్నారు. అందులో చూస్తే 600 కోట్లలో 200 కోట్ల మంది గ్రౌండ్ వాటర్ మీద ఆధారపడి ఉన్నారు. ఇండియా, చైనా, వెస్ట్ ఆసియా, అరేబియన్ పెనున్సిలా వంటి దేశాలలో ఎక్కువగా గ్రౌండ్ వాటర్‌ను వాడుతున్నారు. ఇన్ఫర్మేషన్ ప్రకారం చూస్తే, 2050కి 8 బిలియన్స్ పాప్యులేషన్ అవుతుంది. జనాభా 600 కోట్ల నుండి 800 కోట్లకు పెరుగుతుంది. ఆ విధంగా పెరిగితే, ఇప్పుడు జాగ్రత్త తీసుకోకపోతే, చాలా సమస్యలు వస్తున్నాయి. వాటర్ యూసేజ్ విపరీతంగా పెరుగుతోంది. చాలా మంది సభ్యులు మాట్లాడారు. చాలా సంతోషం. వాటర్ సప్లయ్ పెరిగిన కొద్దీ, వాటర్‌ను దుర్వినియోగం చేస్తున్నాము. భవిష్యత్తుకు వాటర్ లేకుండా చేస్తున్నాము. చాలా మంది సభ్యులు చెప్పారు. అలవాట్లు మారుతున్నాయి. ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. డొమెస్టిక్‌కు, వ్యవసాయానికి, ఇండస్ట్రీస్‌కు వాటర్‌ను వాటర్‌ను ఎక్కువగా వాడుతున్నాము. దీని వల్ల రాబోయే రోజులలో విపరీతమైన పరిణామాలు ఉంటాయి. ఈ 600 కోట్ల జనాభాకు ఫ్రెష్ వాటర్ కోసం రివర్స్, లేక్స్, గ్రౌండ్ వాటర్ అన్నిటినీ ఉపయోగించుకునే పరిస్థితి ఉంది. 54 శాతం నుండి 2005 నాటికి ఇది 70 శాతానికి పెరిగే అవకాశముంది. మరొక 25 సంవత్సరాలలో ఇది 90 శాతానికి పెరిగే అవకాశముంది. ఆ విధంగా చూస్తే, గ్రౌండ్ వాటర్ కానీ ఫ్రెష్ వాటర్ కానీ 90 శాతం ఉపయోగించుకుని, చెట్లకు,యానిమల్స్‌కు 10 శాతం మాత్రం వదిలిపెట్టే అవకాశముందని సర్వే ప్రకారం ఎస్టిమేట్ చేశారు.

మ. 3.00

ప్రపంచం మొత్తం చూస్తే, 69 శాతం ఈ రోజున వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు. ఇండస్ట్రీస్‌కు 23 శాతం, ఇళ్లకు 8 శాతం ఉపయోగిస్తున్నారు. అదే ఆఫ్రికాలో 88 శాతం వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు. 7 శాతం ఇళ్లకు ఉపయోగిస్తున్నారు. 5 శాతం ఇండస్ట్రీస్‌కు ఉపయోగిస్తున్నారు. ఈ రోజు చాలా మంది మాట్లాడారు. చాలా సంతోషం. ఈ నీటి వల్ల పేదలకు ఎక్కువగా కష్టాలు వచ్చే అవకాశముంది. నీటి ఎద్దడి వస్తే, తాగు నీటి సమస్య, సాగు నీటి సమస్యను ఎక్కువగా ఎదుర్కొన వలసింది, ఇబ్బంది పడవలసింది పేద ప్రజలే. సామాన్య ప్రజలే. పేదలు మరింత ఇబ్బంది పడతారు. ఈ నీటి పొల్యూషన్ క్రైసిస్ చూస్తే, వాటర్ రిలేటెడ్ డిసీజెస్ చాలా వరకూ పేదలకే వస్తున్నాయి. ఎన్విరాన్‌మెంట్ బాగా దెబ్బతింటోంది. దాంతో సమస్యలు వస్తున్నాయి. నీటికీ, పేదరికానికీ చాలా దగ్గర సంబంధం ఉంది. ఎక్కడ నీరు ఉండదో, అక్కడ పేదరికం ఎక్కువగా ఉంటుంది. ఆలోచిస్తే, బెటర్ వాటర్ మేనేజిమెంట్ తప్ప వేరే మార్గం లేదు. పేదరిక నిర్మూలన నీటి వనరులు ప్రధానంగా ఉంటే చాలా వరకూ పరిష్కారం అవుతుంది. ఇంతకు ముందే చెప్పాను. వ్యవసాయానికి నీరు 70 శాతం ఉపయోగిస్తున్నారు. ఆ విధంగా ప్రతి సంవత్సరం 160బిలియన్ క్యూబిక్ మీటర్స్ నీరు మనం ఉపయోగిస్తున్నాము. ఇంకా కొన్ని డేటాస్ చూస్తే, 1, 2, 3 క్యూబిక్ మీటర్స్ ఈల్డ్ చూస్తే, ఒక టన్ను రైస్‌కు 1000 టన్నుల నీరు ఉత్పత్తికి గాను వాడవలసి ఉంటుంది.వరికి అంత నీరు వాడవలసి వస్తుంది. మరొక వైపున చూస్తే, 1960 నుంచీ 12 శాతం నీటి వినియోగం పెరిగింది. ప్రపంచం మొత్తం మీద 1.5 బిలియన్ హెక్టార్స్

వ్యవసాయంలో పెరిగింది. అదే విధంగా చాలా వరకూ ఇక్కడ పవర్, డ్రైనేజి, ఇరిగేషన్‌కు వాడడం వల్ల చాలా వరకూ ప్రపంచం మొత్తం మీద సెలైన్ వంటివి వచ్చే పరిస్థితి ఉంది.ఆ విధంగా ప్రపంచంలో 240 మిలియన్ హెక్టార్స్‌లో ఇరిగేటెడ్ ల్యాండ్ ఉంటే, 30 మిలియన్ హెక్టార్స్‌లో సెలైన్ వచ్చే అవకాశముంది. ఇదంతా రిపోర్ట్ ద్వారా మనకు వ చ్చిన సమాచారం అని తెలియచేసుకుంటున్నాను. గ్రౌండ్ వాటర్ మ్యాగ్జిమం డిప్లీట్ కావడానికి, వ్యవసాయానికి ఎక్కువగా వాటర్‌ను వాడుతున్నాము. అదేవిధంగా పేదరికం వంటి సమస్యల వల్ల గ్రౌండ్ వాటర్‌ను పూర్తిగా వినియోగించుకుంటున్నాము. సంవత్సరం, సంవత్సరం డిప్లీషన్ పెరుగుతోంది. ఈ విధంగా అనేక విషయాలు చూస్తున్నాము. మనకుండే వాటర్‌లో 22 శాతం ఇండస్ట్రీస్‌కు వాడుతున్నాము. అది కూడా హై ఇన్‌కమ్ కంట్రీస్‌లో 52 శాతం, లో ఇన్‌కం కంట్రీస్‌లో 8 శాతం నీటిని ఇండస్ట్రీస్‌కు ఉపయోగిస్తున్నారు. డెవలప్డ్ కంట్రీస్‌లో 70 శాతం ఇండస్ట్రియల్ వేస్ట్ చూస్తే, వాటర్‌లో డంప్ చెయ్యడం, వాటర్ పొల్యూట్ అయి, సస్టయినబుల్ రావడం లేదు. ఆ విధంగా చాలా ఇబ్బందులు వస్తున్నాయి. 19 శాతం ప్రపంచంలో హైడల్ కరెంటుకు వాడుతున్నాము. 45 వేల లార్జ్ డ్యామ్స్‌ను దీని వల్ల ఆపరేట్ చేసే పరిస్థితి వచ్చింది. నేచురల్ కెలామిటీస్, వాటర్‌కి చాలా సంబంధం ఉంది. ఆ విధంగా చూస్తే, ఫ్లడ్స్ రావడానికి ప్రధాన కారణం ట్రీ కవర్ తగ్గించడం, చెట్లను నరికివెయ్యడం, వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ సరిగ్గా చెయ్యకపోవడం, వెజిటేషన్ పూర్తిగా పోయే పరిస్థితి ప్రతి సంవత్సరం వస్తోంది. పూర్తిగా భూగర్భ జలాలు ఉండడం లేదు. అనంతపూర్‌లో చూస్తే, ఎక్కడా చెట్లు లేవు. తక్కువ వర్షపాతముంది. వచ్చిన వర్షం కూడా సముద్రంలోకి పోతోంది. సాయిల్ ఎరోజన్ కానీ భూగర్భ జలాలు కానీ పెంచలేకపోతున్నాము. మొత్తం ప్రపంచమంతా ఒకసారి చూస్తే, చాలా వరకూ ఈ సంవత్సరంలో రాను రాను డిటీరియరేట్ అవుతున్నాయి. ఇంకా పెరిగే అవకాశం లేదు. ప్రపంచం మొత్తం మీద దీని విషయంలో ప్రతి ఒక్కరు కాన్‌సెన్‌ట్రేట్ చేస్తున్నారు. వాటర్ డే జరుపుతూ, ఏ విధంగా ముందుకు పోవాలి అని అనుకునే పరిస్థితి వచ్చింది. మరొక వైపున ఆరోగ్యానికీ, నీటికీ చాలా సంబంధం ఉంది. 230 కోట్ల మంది మురికి నీటి వల్ల, సరైన నీరు లేక, నీటికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఎదుర్కుంటున్నారు. చిన్న పిల్లలలో 60 శాతం మందికి నీటికి సంబంధించిన రోగాలు వస్తున్నాయి. కొందరు చనిపోవడం కూడా జరుగుతోంది. ఆ రకంగా చూస్తే, నీటితో చాలా వ్యాధులు వస్తున్నాయి. వాటర్ బార్న్ , వాటర్ బేస్డ్, వాటర్ వెట్ రిలేటెడ్ డిసీజెస్ వల్ల చాలా వ్యాధులు వచ్చే అవకాశముంది. నీటితో సమస్యలు వస్తున్నాయి. నీరు లేకుంటె, టి.బి వంటి వ్యాధులు వస్తున్నాయి. ఈ సమాచారం, పర్టిక్యులర్స్ సభ్యులకు ఇచ్చాము. నీటి వల్ల ఎక్కువగా మహిళలు ఇబ్బంది పడుతున్నారు. ఆడపడుచులు ట్రెడిషినల్‌గా రెస్పాన్సిబిలిటీస్ అన్నీ చూసుకుంటున్నారు. నీరు తేవడం,, పిల్లలను చూసుకోవడం, వంట చేసుకోవడం, క్లీనింగ్, శానిటేషన్ వంటివి చెయ్యాలంటే నీరు చాలా అవసరం. వారే కలెక్ట్ చేస్తున్నారు. ఆ విధంగా చూస్తే, రోజుకు 5 గంటలు ఈ నీటి కోసం గడపవలసిన పరిస్థితి ఉంది. ఎక్కువ సమయం దానికే పోతుంది. మహిళలు దీని వల్ల దెబ్బతినే పరిస్థితి ఉంది. ఇది కూడా ఆలోచించాలి. మరొక వైపున చూస్తే, వాటర్ ఫర్ ది ఫ్యూచర్ కింద మనం ఆలోచించవలసిన అవసరముంది. పాస్ట్ సెంచరీలో చూస్తే, మూడు సార్లు ప్రపంచ జనాభా పెరిగింది. వాటర్ కన్సంప్షన్ ఆరు రెట్లు పెరిగింది. మొత్తం జనాభా పెరిగి, వినియోగం తీవ్రంగా పెరిగి, చాలా సమస్యలు వస్తున్నాయి. అర్బన్ పాప్యులేషన్ కూడా బాగా పెరుగుతోంది. దీని వల్ల కూడా సమస్య వస్తోంది. మన దేశానికి వస్తే, మొత్తం వాటర్ అవైలబిలిటీ స్నో వల్ల, కెనాల్స్‌లో చూస్తే, 4 వేల క్యూబిక్ మీటర్స్ వాటర్ ఉంది. 35 మెట్రొలాజికల్ సబ్ డివిజన్స్‌లో ఈ వాటర్ వచ్చే అవకాశముంది. గంగా, బ్రహ్మపుత్ర, మేగ్నాలలో ఎక్కువగా వాటర్ వచ్చే అవకాశముంది.

మ 3.10

అంతే కాకుండా ఈరోజు దేశంలో చూస్తే 91 సెన్సెస్ ప్రకారం 220 క్యూబిక్ మీటర్స్ పర్ క్యాపిటా వాటర్ ఎవైలబుల్‌గా ఉంది. ఈ విధంగా వివిధ జోన్స్‌లో ఇంతకు ముందు కొంత మంది మిత్రులు చెప్పారు. ఒకసారి మేక్రో ఏరియాలో దేశం అంతా చూస్తే నీరు సర్‌ప్లస్‌గా ఉంది. మైక్రో వస్తే గ్రామీణ ప్రాంతాలకు, కొన్ని జిల్లాలలో నీటి ఎద్దడి ఉంది. మనం మైక్రో లెవల్ చూసినప్పుడు చాలా వరకు సర్‌ప్లస్ ఉన్నాము. మైక్రో లెవల్ చూసినప్పుడు ఎప్పటికప్పుడు సమస్యలు ఉన్నాయి. ఆ విధంగా వివిధ రివర్స్‌లో అక్కడ అంతా కూడా ఇలాంటి సమస్యలు వచ్చాయి. ఆ విధంగా చూస్తే దానిని అంతా కూడా మనం

ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకు దీనిలో కేంద్రప్రభుత్వం కూడా ఏదైతే రివర్స్ లింకేజ్ చేస్తున్నారో వాటిని అన్నిటినీ మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. సముద్రాలలోకి పోయే నీళ్లు ఆ యా రాష్ట్రాలకు వచ్చినప్పుడు డైవర్ట్ చేసుకుంటే ఒక పక్క డ్రౌట్ కంట్రోల్ చేసే అవకాశం ఉంటుంది. ఇంకో పక్క ఫ్లడ్‌ని కూడా చాలా వరకు కంట్రోల్ చేసే అవకాశాలు వస్తాయి. ఆ విధంగా కూడా అనేక విషయాలు చూసినప్పుడు కొన్ని కొన్ని వాటిలో చాలా తక్కువ వాటర్ ఉంది. మన దేశంలో గ్రౌండ్ వాటర్ రీసోర్సెస్ చూస్తే 45 శాతం మనం వాడే వాటర్‌లో గ్రౌండ్ వాటర్ ఉపయోగిస్తున్నాము. ఆ విధంగా ఒక ఇంపార్టెంట్ సోర్స్ గురించి ఈ రోజు గ్రౌండ్ వాటర్ ఉపయోగించుకునే పరిస్థితి వచ్చింది. రాను రాను గ్రౌండ్ వాటర్ వినియోగం బాగా పెరుగుతున్నది. ఆ విధంగా కూడా ఎక్కడెక్కడ వాటర్ ఉన్నదో మనకు ఎనర్‌జైజేషన్ వచ్చిన తరువాత మాక్జిమమ్ గ్రౌండ్ వాటర్ ఎక్స్‌ప్లాయిటేషన్ చేస్తున్నాము అని తెలియజేస్తున్నాను. ఆ విధంగా వచ్చినప్పుడు మన రాష్ట్రాన్ని మనం ఒకసారి చూస్తే 275 లక్షల హెక్టార్లు మొత్తం ల్యాండ్ ఉంది. అందులో 115 లక్షల హెక్టార్లలో అంటే 42 శాతం వేస్ట్ ల్యాండ్ ఉంది. ఆ విధంగా డీగ్రేడ్ కొన్ని వేస్ట్ ల్యాండ్స్ ఉన్నాయి. 896 మిల్లీ మీటర్ల వర్షపాతంతో మన రాష్ట్రంలో వచ్చే నీళ్లు చూస్తే 24.44 లక్షల క్యూబిక్ మీటర్స్ వాటర్ మనకు వచ్చే అవకాశం ఉంది. దీనిని ఇంకో పక్క చూస్తే ఏదైతే మొత్తం కన్వర్ట్ చేసుకున్నప్పుడు సుమారు 3539 టి.ఎమ్.సి లు అంటే 41 శాతం ఎవాపరేషన్ అయ్యే అవకాశం ఉంది. ఇది కాకుండా 3453 టి.ఎమ్.సిల వాటర్ 40శాతం సర్ఫేస్ రన్ ఆఫ్ వాటర్ ఎక్కడైనా వాటర్ పడితే ఆ విధంగా సర్‌ఫేస్ రన్నర్ ద్వారా ముందుకు తీసుకు వెళ్లే పరిస్థితి ఉంది. ఇది కాకుండా 863 టి.ఎమ్.సి లు అంటే 10 శాతం సాయిల్ మాయిశ్చర్‌గా కన్వర్ట్ అవుతుంది. ఆ విధంగా 777 టి.ఎమ్.సిలు 9 శాతం రీఛార్జ్ గ్రౌండ్ వాటర్‌గా ఉపయోగ పడే అవకాశం ఉంది. అంటే ఈరోజు గ్రౌండ్ వాటర్ చూస్తే 9 శాతం మాత్రమే చేయగలుగుతున్నాము. 10 శాతం సాయిల్ మాయిశ్చర్‌ని చేస్తున్నాము. 81 శాతం అనేక విధాలుగా రివర్స్‌లోకి వెళ్లిపోవడం కాని, ఎవాపరేషన్ కాని అవుతున్నాయి. ఆ విధంగా రాష్ట్రంలో 2765 టి.ఎమ్.సి ల సర్‌ఫేస్ వాటర్ మనకు ఉంది. దానిని ఏ విధంగా ఉంపయోగించుకోవాలో ఆలోచన చేసి ఈనాడు మేజర్ ఇరిగేషన్, మీడియం ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ చేసుకున్నాము. ఇంకా ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. ఇందులో చూస్తే 1821 టి.ఎమ్.సి లు కంప్లీట్ చేసుకున్నాము. 310 టి.ఎమ్.సిల వాటర్ కంప్లీట్ చేయడం కోసమే కొన్ని ప్రాజెక్టులు స్టార్ట్ చేశాము. ఆ విధంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. ఈ రోజు ప్రాజెక్టులు అన్ని కూడా చూస్తే మన దగ్గర ఎంత వాటర్ ఉన్నదో అంతా ఇరిగేషన్‌లో మనం ఉపయోగించుకున్నాము. మిగిలిన వాటర్ ఎక్కడికక్కడ బేసిన్స్ వారీగా మనం ఆలోచంచుకుని దీనిని ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఈ రోజు కృష్ణా బేసిన్, గోదావరి బేసిన్ కాని, ఆ విధంగా బ్రాడ్‌గా ఉండే బేసిన్ చేసినప్పుడు నాలుగు బేసిన్స్‌గా డివైడ్ చేసుకున్నాము. ఇవి కాకుండా సుమారు 80 సబ్ బేసిన్స్ ఉన్నాయి. 1100 నుంచి 1200 మైక్రో బేసిన్స్ ఉన్నాయి. రెయిన్‌ఫాల్ అంతా కూడా ఈ బేసిన్స్ వారీగా టెరిటోరియల్ జ్యూరిస్‌డిక్షన్ కాకుండా ఈ బేసిన్స్ వారిగా ఫ్లో కావడం ఎక్కడికక్కడ నిలిచిపోతే వేరే బేసిన్స్‌కు వెళ్లి ఫైనల్‌గా సముద్రంలోకి పోతున్నాయి. ఆ విధంగా ప్రతి ఒక్క మైక్రో బేసిన్, సబ్ బేసిన్, మెయిన్ బేసిన్ గా చూసుకున్నప్పుడు ఎక్కడ సర్‌ప్లస్ వాటర్ ఉన్నదో అక్కడ ఏ విధంగా స్ట్రక్చర్ కట్టుకుని మనం ఉపయోగించుకునే విధంగా మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అందుకని రాష్ట్రంలో ఈ కార్యక్రమం చూసినప్పుడు రాబోయే రోజులలో ఎక్కడికక్కడ ఈ బేసిన్స్ వారీగా, అదే విధంగా టెరిటోరియల్ జ్యూరిస్‌డిక్షన్ చూసుకుని ఒక మైక్రో బేసిన్ 3, 4 పంచాయితీలలో ఉండవచ్చు. ఆ డ్రైనేజ్ మ్యాప్ కూడా ఇస్తున్నాము. అవన్ని ఇస్తే కాని అక్కడ వాటర్ ఎంత ఉందో అదంతా క్రిందకు పోతున్నది. దానిని ఆ విధంగా ట్యాప్ చేసుకోవడానికి మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఇంకో పక్క చూస్తే ఏదైతే గ్రౌండ్ వాటర్ ఉందో దానిని కూడా మనం చూసినప్పుడు 1235 టి.ఎమ్.సిలు 14.4 శాతం క్వాంటిటీ ఆఫ్ వాటర్‌లో తేమ అవన్నీ కూడా వస్తున్నాయి. ఆ ఫిగర్స్ అన్నీ నేను ముందే చెప్పాను. దీనిని కూడా ఏ విధంగా ఉపయోగించుకోవాలి అన్నప్పుడు గవర్నమెంట్ డేటా చూస్తే 5 మండలాలు కాని 60 పార్షియల్ మండల్స్ కాని ఇవన్నీ 785 శాతం కంటే ఎక్కువ వాటర్ ఉపయోగించుకుని డార్క్ మండ లాలుగా తయారవుతున్నాయి. నేను ఆ విధానం కూడా చెబుతాను. మనం నీరు–మీరు లో మండలాలు డివైడ్ చేసుకుని ముందుకు పోతున్నాము. 40 సంవత్సరాలుగా చూస్తే ఒకప్పుడు 20 వేల పంప్‌సెట్స్ ఉంటే ఈ రోజు 23 వేల పంప్‌సెట్స్ అయ్యాయి. ఇది కాకుండా ఇంకో పక్క చూస్తే 2.63 లక్షల బోర్‌వెల్స్ ఉన్నాయి. ఇవి కాకుండా 30 వేల వాటర్ స్కీమ్స్ ఉన్నాయి.

అర్బన్ ఏరియాలో బోర్‌వెల్స్, వాటర్ స్కీమ్స్ ఉన్నాయి. ఆ విధంగా వాటర్ వినియోగం పెద్ద ఎత్తున జరిగింది. ఈ రోజు రాష్ట్రం మొత్తం పెద్ద ఎత్తున గ్రౌండ్ వాటర్ ఎక్స్‌ప్లాయిట్ చేశాము. ఎవైలబిలిటీ ఆఫ్ గ్రౌండ్ వాటర్ కమాండ్ ఏరియా, నాన్ కమాండ్ ఏరియాలు చూస్తే 56:44 శాతం అంటే కమాండ్ ఏరియాలో 56 శాతం, నాన్ కమాండ్ ఏరియాలో 44 శాతం ఉన్నది. పాప్యులేషన్ అర్బన్ ఏరియాలో 13.53 మిలియన్ పీపుల్ 106 పట్టణాలలో ఉన్నారు. 1.35 కోట్లు టౌన్స్‌లో ఉండే అవకాశం ఉంది. 2026 కి ఇది 2.20 కోట్ల జనాభా వస్తారని ఒక ఎస్టిమేషన్ ఉందని తెలియజేసుకుంటున్నాను. ఇవన్ని చూసినప్పుడు ఇక్కడైతే వాటర్ ఏ విధంగా ఉపయోగించుకుంటున్నాము అంటే మనకు ఉన్న రివర్స్ కాని, కెనాల్స్ కాని, సమ్మర్ స్టోరేజెస్ కాని వేరియస్ విధానాల క్రింద మనం ఉపయోగించుకునే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ చేసినా ఈ రోజు ఈ వాటర్ అంతా కూడా 37 మండలాలు ఎంత వాటర్ ఇవ్వగలుగుతామో అంతా ఇవ్వగలిగాము. 77 మునిసిపాలిటీలలో రిస్ట్రిక్టెడ్ వాటర్ సప్లయ్ ఇస్తున్నాము. ఆ విధంగా కూడా కొన్ని సమస్యలు వస్తున్నాయి. దీనిని కూడా ఆ విధంగా అధిగమించడానికి మనం ఆలోచన చేస్తున్నాము. దీనిలో గోదావరి నుంచి 79 ఎమ్‌జిడి నీరు ఈ రాష్ట్రంలో ఈ మునిసిపాలిటీలకు ఇవ్వగలిగాము. అదే మాదిరిగా కృష్ణా నుంచి 51 ఎమ్.జి.డి వాటర్ మునిసిపాలిటీలకు ఇస్తున్నాము. నేను ఒక్కటే మిమ్ములను కోరుతున్నాను. ఈ ఇన్‌ఫర్మేషన్‌ను ప్రజల దగ్గరకు తీసుకు వెళ్లి ప్రజలలో చైతన్యం తీసుకు రండి. ప్రజలకు తెలియపరచవలసిన అవసరం ఉంది. వాటర్ ఏ విధంగా ఉందో మన రాష్ట్రంలో మీరు ఒకసారి చూస్తే 1937 లో ఫ్లోరైడ్ కంటెంట్ చూసినప్పుడు ఫస్ట్ టైమ్ ప్రకాశం జిల్లాలో బయట పడడం జరిగింది. 1937 నుంచి మన రాష్ట్రంలో ఫ్లోరైడ్ ఉంది. 2.5 మిలియన్ పీపుల్ 8700 గ్రామాలలో ఇండియాలో మొత్తం ఉంది. మన రాష్ట్రానికి వస్తే మొత్తం 69832 హేబిటేషన్స్ ఉన్నాయి. వీటిలో సుమారు 21028 హేబిటేషన్స్ లో ఈ సమస్య ఉంది. ఫ్లోరైడ్ ఉండడం, సెలైనిటీ రావడం ఎక్సెస్ ఐరన్ ఈ 21038 హేబిటేషన్స్‌లలో ఈ సమస్య ఉందని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇందులో కూడా ఫర్దర్ బ్రేకప్ చూస్తే సుమారు, 12068 గ్రామాలలో ఫ్లోరైడ్ ఉంది. 8519 గ్రామాలలో సెలైనిటీ ఉంది. 458 గ్రామాలలో ఎక్సెస్ ఐరన్ ఉంది. ఎప్పుడైతే గ్రౌండ్ వాటర్ విపరీతంగా వాడుతున్నామో అప్పుడు డిప్లీషన్ వస్తున్నది. ఫ్లోరైడ్ సమస్యలు వస్తున్నాయి. ఇవన్నీ చూసిన తరువాత మనం ఏ విధంగా ఈ వాటర్ కన్సర్వేషన్ మేనేజ్ చేయాలి అని ఆలోచన చేసి మేనేజ్ చేయడం కోసం అనేక విధాలుగా ముందుకు పోతున్నాము. ఇటీవలి కాలంలో సంక్షోభం వచ్చింది, కరవు వచ్చింది. ప్రజలలో చైతన్యం పెరిగింది. వారిలో జాగ్రత్త పెరిగింది. ఆ విధంగా జాగ్రత్త పెరిగిన తరువాత చూస్తే కృష్ణా, గోదావరి, ఎస్ఆర్ఎస్‌పి, పెన్నార్ ఇలాంటి వాటిలో చూస్తే తక్కువ నీటితో ఎక్కువ ఉత్పత్తి చేయగలిగారు. ఆ విధంగా ప్రొడక్షన్ పెంచారు. వాటర్ వాడకం తగ్గింది. చాలా మంచి రిజల్ట్స్ వచ్చాయి అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.

మ.3.20

ఇవన్నీ చేయాలనుకున్నప్పుడు మనం ఆలోచించవలసిన అవసరం వుంది. వాటర్ కంజర్వేషన్‌ను ఉద్యమ స్ఫూర్తితో తీసుకోవాలని వాటర్ కంజర్వేషన్ ప్లాన్ తయారు చేశాము. మేము క్లియర్‌కట్‌గా చెప్పాము. విజన్ తయారు చేసుకొని సస్టెయినబుల్‌గా నీటి వినియోగం ఎలా చేయాలి, ఎలా కంజర్వేషన్, మేనేజ్‌మెంట్ చేయాలనే విషయంలో ముందుకు పోతున్నామని తెలియజేసుకుంటున్నాను. దీని కొరకు ఒక యాక్షన్ ప్లాన్, డిటెయిల్స్ మనం తయారుచేశాము. ఆవిధంగా వాటర్ కంజర్వేషన్, యుటిలైజేషన్ సమర్థవంతంగా చేయడం కోసం అనేకచర్యలు తీసుకున్నాము. 1997లో 10 సంవత్సరాల్లో 100 లక్షల ఎకరాలలో వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం చేయడం కోసం లక్ష్యంగా పెట్టుకొని 32. 20 లక్షల హెక్టార్లలో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగింది. 8574 వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ కమిటీలను ఏర్పాటుచేయడం జరిగింది. ఆ విధంగా యిప్పటికే దీనిమీద య. 1200 కోట్లు ఖర్చుచేశాము. ఇంకా డబ్బు ఖర్చుచేసి, రాబోయే రోజుల్లో 67 లక్షల హెక్టార్ల భూమిని అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది. అదేవిధంగా 12.82 లక్షల హెక్టార్లలో డిగ్రేడెడ్ ఫారెస్ట్ ల్యాండ్ ఏదయితే వుందో, దానికి సంబంధించి 6726 వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేశాము. వరల్డ్ బ్యాంక్ నుండి డబ్బు తెచ్చుకొని సాయిల్ మాయిశ్చర్ పెద్ద ఎత్తున చేస్తున్నాము. చెక్ డ్యామ్స్, కంటిన్యుయస్ కాంటూర్ ట్రెంచెస్, కంటిన్యుయస్ పెరిఫెరల్ కాంటూర్ ట్రెంచింగ్, ఊట చెరువులు మొదలైనవన్నీ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. అంతే కాకుండా వాటర్ యూజర్స్

అసోసియేషన్స్‌ను ఏర్పాటు చేశాము. 10 వేల సాగునీటి సంఘాలను పెట్టి , వాటిని నాన్ అఫిషియల్స్‌కు అంటే ఎవరైతే రైతులు వున్నారో, వారికి అప్పచెప్పడం జరిగిందని తెలియజేస్తున్నాను. దీనివల్ల మంచి ఫలితాలు వచ్చాయి. వాటర్ మేనేజ్‌మెంట్ మాత్రమే కాకుండా, వాటర్‌ను ఎట్లా సద్వినియోగం చేయాలనేది చెబుతున్నాము. కాల్వలను వారే బాగు చేసుకొని ముందుకుపోతున్నారు. అది కాకుండా 'నీరు–మీరు' ను మనం ఒక కార్యక్రమంగా , ఉద్యమంగా తీసుకున్నాము. ఈనాడు నీరు–మీరు కార్యక్రమాన్ని చాలామంది అవహేళన చేస్తున్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల దగ్గరకు పోవడానికి సమయం పడుతుంది. అంతకంటే వేరే మార్గం లేదు. నీటి వినియోగం విషయంలో ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప సమస్య పరిష్కారం కాదు. గడచిన 40 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత కరువు ఈ సంవత్సరం వచ్చింది. గడచిన నాలుగు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో వర్షపాతం తక్కువగా వుంది. అందువల్ల ఎగ్రికల్చర్ ఎకానమీలో బాగా దెబ్బతినే పరిస్థితికి వచ్చాము. గడచిన 40 సంవత్సరాల్లో 20 సంవత్సరాలు కరువు వుండడం , మిగతా 20 సంవత్సరాల్లో కూడా 12 సంవత్సరాలు కరువు, గడిచిన 5 సంవత్సరాల్లో 4 సంవత్సరాలు కరువువచ్చింది. ఆరకంగా కాకుండా వుంటే ఎకానమీ బాగుండేదని తెలియజేసుకుంటున్నాను. ఇవన్నీ దూరదృష్టితో ఆలోచించి నీరు–మీరు కార్యక్రమం ఏర్పాటు చేశాము. ఇవన్నీ చేసిన తరువాత సైంటిఫిక్‌గా మెజర్ చేసే పరిస్థితికి మనం వచ్చాము. ఇప్పటికి రు. 1600 కోట్లు ఖర్చు చేశాము. ఈ సంవత్సరం నాబార్డ్ నుండి రు. 200 కోట్లు తెచ్చి అన్ని జిల్లాలకు యివ్వడం జరిగింది. అది కాకుండా మనం పెట్టే డబ్బు పెడుతున్నాము. ఈ రకంగా ఖర్చు చేసి భూగర్భ జలాలను పెంచడం కోసం ఈ కార్యక్రమం చేశాము. కేటగిరైజేషన్ పెట్టడం జరిగింది. కేటగిరీ వన్ క్రింద 20 మీటర్స్ కంటే ఎక్కువ, కేటగిరీ రెండు క్రింద 15 నుండి 20 మీటర్లు, కేటగిరీ మూడు క్రింద 10 మీటర్ల నుండి 15 మీటర్లు, కేటగిరీ నాలుగు క్రింద 5 నుండి 10 మీటర్లు, కేటగిరీ ఐదు క్రింద 5 మీటర్లు, ఈ విధంగా చేయడం జరిగింది. కేటగిరీ 1, 2, 3 లో 494 మండంలాలు వున్నాయి. ఇవి స్ట్రెస్ మండలాలుగా పెట్టుకొని కార్యక్రమాలు చేపడుతున్నాము. అందులో నీరు–మీరు కార్యక్రమానికి ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నాము. కంటిన్యుయస్ కాంటూర్ ట్రెంచెస్, పెరిఫెరల్ కాంటూర్ ట్రెంచింగ్ ఈ రకంగా అనేక కార్యక్రమాలు నీరు–మీరు క్రింద చేపట్టడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. ఇవన్నీ చేయడం వల్ల కొంతవరకు ఫలితాలు వచ్చాయి. పోయిన సంవత్సరం వర్షపాతం చాలా తక్కువ వుంది. 9 శాతం వర్షపాతం తక్కువ పడినప్పటికీ గ్రౌండ్ వాటర్ .97 మీటర్స్ పెరిగింది. ఈ సంవత్సరం 33 శాతం వర్షపాతం తక్కువ పడింది. నాలుగు సంవత్సరాలుగా వర్షాలే పడలేదు. ఆ తరువాత 20 శాతం చొప్పున ఈక్వల్‌గా తక్కువ వర్షపాతం నమోదైంది. పోయిన సంవత్సరం 9 శాతం తక్కువ, ఈ సంవత్సరం 33 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ఈ విధంగా తక్కువ వర్షాలు పడినప్పటికీ డ్రింకింగ్ వాటర్‌ను మనం ప్రొవైడ్ చేయగలిగామంటే అందుకు కారణం మనం చేపట్టిన కార్యక్రమాలే. నీరు– మీరు కార్యక్రమం చేపట్టిన తరువాత ఈ సంవత్సరం ఎక్కడా వాటర్ ఫ్లో కాలేదు. మనం భూగర్భ జలంగా మార్చుకున్నాము. సముద్రంలోకి నీరు వృధాగా పోయే పరిస్థితి రాలేదు. ఎక్కువ వర్షాలు పడితే చాలావరకు సమస్యలు పరిష్కారమయ్యేవి. వచ్చే సంవత్సరమైనా బాగా వర్షాలు పడితే వాటర్ స్ట్రక్చర్స్‌కు ఉపయోగపడే అవకాశాలు వున్నాయి. గత సంవత్సరంతో ఈ సంవత్సరం కంపేర్ చేస్తే ఇప్పటికే 12643 గ్రామాల్లో బోర్స్ ఎండిపోయాయి. 817 గ్రామాల్లో మనం నీరు ట్రాన్స్‌పోర్ట్ చేసే పరిస్థితి వచ్చింది. ఈ విధంగా ఈ సీజన్‌లో చాలావరకు బోర్స్ ఎండిపోతే త్రాగునీటి సమస్య పెద్ద ఎత్తున వస్తుందని తెలియజేసుకుంటున్నాను. అందువల్ల ఒకవైపు వాటర్ కంజర్వేషన్ చేస్తూనే, మరొక పక్క బెటర్ మేనేజ్‌మెంట్ కూడా కావాలనే వుద్దేశంతో ' నీరు, భూమి, చెట్లు' క్రింద ఒక చట్టం తెచ్చాము. ఈ చట్టం ద్వారా చాలావరకు పవర్స్ యిచ్చామని తెలియజేసుకుంటున్నాను. అందుకని యిటీవలి కాలంలో డ్రిప్ యిరిగేషన్‌ను ఫేజ్ వన్ క్రింద 6 లక్షల 25 వేల ఎకరాల్లో , ఆంధ్రప్రదేశ్ మైక్రో యిరిగేషన్ ప్రాజెక్ట్ క్రింద కార్యక్రమాలు చేపట్టాము. ఆకార్యక్రమాలను సక్రమంగా చేయగలుగుతే చాలా వరకు నీటిని సద్వినియోగం చేసుకోగలిగే పరిస్థితి, పొదుపు చేసుకునే అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. మనందరం ఆ ప్రకారం ఆలోచించాలి. No man has a right to waste a drop of water which another can turn it into bread. మనం వేస్ట్ చేసే వాటర్ మరొకరికి పనికి వస్తుంది. అది వారికి జీవనాధారం . ఆ రకంగా ఆలోచిస్తే చాలావరకు సమస్యలు పరిష్కారమవుతాయి. ఈరోజు మనం చాలా కార్యక్రమాలు చేయాలి. ఇంకా ప్రజలలో చైతన్యం తీసుకురావలసిన అవసరం వుంది. అందుకోసం ఉద్యమస్ఫూర్తితో ప్రజలలో చైతన్యం తీసుకురావలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను.

ఈరోజుతో ఈ కార్యక్రమం లాంచ్ చేస్తున్నాము. ఈరోజు ప్రపంచం మొత్తం 'వాటర్ డే' జరుపుకుంటోంది. వాటర్ ఎలా పొదుపు చేయాలనేది, ఎట్లా భూగర్భ జలంగా మార్చుకోవాలనేది ఆలోచించి, ఆ విధంగా సద్వినియోగం చేసుకొని ముందుకు పోవలసిన అవసరం వుంది. చాలామంది సభ్యులను గమనించాము. '' మంచి చర్చ జరిగింది. అవగాహన పెరిగింది '' అనే వుద్దేశంతో వున్నారు. ఇంకా అవగాహన పెంచవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను. ఈనాడు ఎక్కడ చూసినా నీటి సమస్య ఒక సున్నిత సమస్యగా తయారైంది. మన రాష్ట్రంలో స్కూల్ బిల్డింగ్స్ కావాలంటే ఎన్నయినా యిచ్చాము. హాస్పిటల్ బిల్డింగ్స్ కట్టించాము. రోడ్స్, పవర్ యివ్వగలిగాము. వర్షాలు లేకపోవడం వల్ల నీటిని గురించి ప్రతి ఒక్కరు చర్చించే పరిస్థితి వచ్చింది. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు నీరు యివ్వండి, ఉపాధి కల్పించండి అని , పశువులకు మేత , త్రాగునీరు యివ్వండని అడుగుతున్నారు. దీన్నిబట్టి నీటివిలువ, ప్రాధాన్యత అర్థం చేసుకోవాలని తెలియజేసుకుంటున్నాను. రాబోయే రోజుల్లో యింకా ప్రెజర్ పెరిగే అవకాశం వుంది. జనాభా పెరుగుతూ వుంది. అవసరాలు పెరుగుతున్నాయి. గ్రౌండ్ వాటర్ విపరీతంగా డిప్లీట్ చేస్తున్నాము. గతంలో కూడా కొన్ని సమస్యలు వచ్చాయి. మనంసరిగా చేయకపోతే యింకా ఒత్తిడి పెరిగే అవకాశం వుంది. ఆవిధంగా డిఫార్‌స్టేషన్ వల్ల, అంటే విచక్షణా రహితంగా అడవులను కొట్టివేయడంవల్ల సాయిల్ కొట్టుకుపోవడం, వాటర్ బాడీస్, చెరువులు, కుంటలు నీటిలో ఎంక్రోచ్‌మెంట్స్ రావడం, అంతే కాకుండా ఎన్నో సంవత్సరాలుగా పూడిక తీయకపోవడం వల్ల ఎంత వాటర్ నిల్వచేయాలో అంత నిల్వ చేయలేకపోవడం జరుగుతోంది. దీనికి కాంట్రరీగా గ్రౌండ్ వాటర్‌ను విపరీతంగా ఉపయోగిస్తున్నాము. ఒకవైపు వాటర్ కంజర్వేషన్ గురించి జాగ్రత్తలు తీసుకోకుండా మరొకవైపు 500 నుండి 600 అడుగుల వరకు భూగర్భంలోకి వెళ్లి నీటిని వెలికి తెస్తున్నాము. దీనివల్ల రాబోయే రోజుల్లో విపరీతమైన పరిణామాలు వస్తాయి.

మనం కొన్ని మౌలిక సమస్యల పైన ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్నాము. జనాభా నియంత్రణ విషయంలో గత 6, 7 సంవత్సరాలుగా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు దూసుకుపోతున్నాము. రాష్ట్ర ప్రజానీకానికి చెప్పాము. కొందరు నమ్మలేదు, కొందరు హర్షించలేదు. కానీ మనం ఏమాత్రం ఏమరపాటు లేకుండా జనాభా పెరుగుదల వల్ల కలిగే అనర్థాలను గురించి వారికి పదేపదే చెప్పాము. నీరు పెరగడం లేదు. భూమి పెరగడం లేదు. కానీ జనాభా పెరుగుదల వల్ల సమస్యలు మాత్రం పెరుగుతున్నాయి. ఉన్న వనరులనే అందరూ పంచుకోవలసి వస్తోంది. రాబోయే రోజుల్లో యిందువల్ల సమస్యలు వస్తాయని ఎక్స్‌ప్లెయిన్ చేయగలిగాము. ప్రజల్లో ఆలోచన పెరిగింది. ఆరేడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 8 లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయగలిగాము. ఒకప్పుడు కుటుంబనియంత్రణ గురించి మాట్లాడితే, చిన్న కుటుంబం గురించి మాట్లాడితే , చాలా గ్రామాల్లో ఎగతాళి చేసి పట్టించుకునే వారు కాదు. ఈరో జు ఐదారు మంది పిల్లలున్నవారు సిగ్గుపడుతున్నారు, బాధపడుతున్నారు, పశ్చాత్తాపపడుతున్నారనే విషయం తెలియజేసుకుంటున్నాను. ఒకరు, లేక యిద్దరు పిల్లలు వున్న వారి జీవితాలు బాగున్నాయి. వారు తమ పిల్లలను బాగా చూసుకోగలుగుతున్నారు. ఆరేడు మంది పిల్లలు వున్నవారు వారి కనీసావసరాలు తీర్చలేక, చదువు చెప్పించలేక బాధపడుతూ వుండడం వల్ల వారిలో మార్పు వచ్చింది. ఆంధ్ర రాష్ట్రంలో 1981-91 సంవత్సరాల మధ్య కాలంలో జనాభా పెరుగుదల 24.5 శాతం కాగా , 1991-2001 మధ్య కాలంలో 13.3 శాతం వుంది. భారతదేశం మొత్తం మీద డికేడల్ పాపులేషన్ గ్రోత్ 2.5 శాతం తగ్గగా , ఆంధ్రరాష్ట్రంలో 10.5 శాతం తగ్గించాము. ఈరోజు జనాభా తగ్గుదలలో ఆంధ్రరాష్ట్రం కేరళ, తమిళనాడు తరువాత 3వ స్థానంలో వున్నాము. పాపులేషన్ గ్రోత్ తగ్గుదలలో రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్రం మొదటి స్థానంలో వుంటుందని తెలియజేసుకుంటున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

పాపులేషన్ కంట్రోల్ వల్ల చాలా లాభాలువచ్చే పరిస్థితి వస్తుంది. ఆవిధంగా ముందుకు పోతున్నాము.
మ.3.30

అతి ప్రధాన సమస్య చైల్డ్ లేబర్ మరియు పిల్లల చదువు. ఇటీవలి కాలంలో ప్రతి పిల్లను, పిల్లవాడిని చదివించాలనే ఆలోచనకు వచ్చాము. అది ప్రభుత్వ,, సమాజ బాధ్యతగా తీసుకున్నాము. పెద్ద ఎత్తున లక్షా 80 వేలమంది టీచర్స్‌ను యిచ్చాము. 45 వేల స్కూల్ బిల్డింగ్స్ కట్టాము. ఐదు – పదిహేను సంవత్సరాల మధ్య వయసుగల పిల్లలు వుండవలసిన స్థలం స్కూలు తప్ప మరొకటి కాదనే నినాదంతో ముందుకు పోయినాము. ఎవరు చైల్డ్ లేబర్‌ను పెట్టుకోకూడదని, చిన్న పిల్లలను ఎవరు పెట్టుకున్నా వారిపై కఠినచర్యలు తీసుకున్నాము. ఇటీవల కాలంలో చదువుల పండగ కార్యక్రమం ఏర్పాటు చేశాము. చదువుల పండుగ కార్యక్రమం ద్వారా బ్రహ్మాండమైన చైతన్యం వచ్చింది. 5 –15 సంవత్సరాల పిల్లల మనసులలో తాము స్కూల్లో చదువుకోవాలనే ఆలోచనను తీసుకురాగలిగాము. తల్లిదండ్రులలో కూడా ఆలోచన పెరిగింది. నాకు అనుమానం లేదు. 2005 సంవత్సరం నాటికి ఆంధ్ర రాష్ట్రం నూటికి నూరు శాతం లిటరసీ సాధించి తీరతామని తెలియజేసుకుంటున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

జనాభా నియంత్రణ తరువాత ఒకటి నుండి ఐదు క్లాసులలో చేరే పిల్లల సంఖ్య తగ్గుతోంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తగ్గుతోంది. ఇరదువల్ల ఎక్కువ మంది పిల్లలకు ఖర్చు చేసే అవకాశం వుంటుంది. ఇందువల్ల అనేక లాభాలు వస్తున్నాయి. ఈ రెండు సాధించిన తరువాత మూడవ సమస్య, అతి ప్రధాన సమస్య నీరు. నీటికి సంబంధించి కూడా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. ప్రజల్లో ఆలోచనా విధానం తీసుకురావాలి. ఎక్కడెక్కడ బెస్ట్ ప్రాక్టీసెస్ వున్నాయో వాటిని ప్రజలలో చర్చకు పెడితే , వారిలో ఆలోచన తీసుకురాగలుగుతే , వారి ఆలోచనా విధానం మారితే నూటికి నూరు శాతం ఫలితం సాధించగలమని తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమానికి ఈ రోజు నాంది పలికాము. ప్రిపరేటరీ వర్క్ చేస్తున్నాము. వచ్చే నెల ఐదవ తేదీ, జగజ్జీవన్‌రాం పుట్టిన రోజు నాడు ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నాము. ఆ విధంగా రాష్ట్రం మొత్తం మీద జన్మభూమి స్ఫూర్తితో 5వ తీదీన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి 14 తేదీ అంటే అంబేద్కర్ పుట్టిన రోజునాడు ఈ కార్యక్రమానికి ముగింపు పలుకుతున్నాము. ఆ రకంగా యిద్దరు మంచి వ్యక్తులు, మహానాయకుల పుట్టిన రోజునాడు ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం స్ఫూర్తిదాయకం, హర్షించదగ్గ విషయమని తెలియజేసుకుంటున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఆ నాయకులు యిరువురు పేదవారి కోసం పోరాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడారు. నీటికి, బడుగు బలహీన వర్గాలకు, పేదప్రజలకు సన్నిహిత సంబంధం వుందని తెలియజేసుకుంటున్నాను. జల చైతన్యం ద్వారా ఒక ఎవేర్‌నెస్ తీసుకురావాలని, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అనుకుంటున్నాము. నీటిని ఎలా పొదుపు చేయాలి, ఎలా భూగర్భ జలాలుగా మార్చాలి, ఎట్లా మేనేజ్ చేయాలనే విషయాలను చర్చిస్తున్నాము. ఆలోచించి వదిలివేసే విధానం కాకుండా దీనికి కార్యాచరణ ప్రణాళికను తయారుచేసుకొని ముందుకు పోతున్నాము. ఒక యాక్షన్ ప్లాన్ చేసుకొని యింప్లిమెంట్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. దీనికోసం వర్క్ షాప్స్ జిల్లా లెవెల్‌లో, మండల్ లెవెల్‌లో పెడుతున్నాము. ప్రజా చైతన్యం కోసం ర్యాలీస్, పాదయాత్రలు, మీడియా పబ్లిసిటీ, రైతు సదస్సులు, ఎస్సే రైటింగ్, వాల్ పోస్టర్స్, వాల్ రైటింగ్స్, బ్యానర్స్ ఈ రకంగా అనేక కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని, ప్రజల్లో చెతన్యం తీసుకురావాలని అనుకుంటున్నాము. నేను చాలాసార్లు చూస్తున్నాను. ప్రజల ముఖ్య సమస్యల విషయం వచ్చినప్పుడు ప్రతిపక్షాల తీరు చూస్తే బాధ వేస్తుంది. రాజకీయంగా డిఫరెన్సెస్ వుండవచ్చు. కానీ ప్రజా సమస్యల విషయంలో ఐకమత్యంతో పోరాడవలసిన అవసరం వుంది. చాలా విషయాలలో యంఐయం , బిజెపి మాతో సహకరిస్తున్నారు. ప్రజాసమస్యల విషయంలో రాజకీయాలకు తావు లేకుండా ముందుకు పోవలసిన అవసరం వుంది. దురదృష్టం, ప్రతిపక్షం వారు జన్మభూమిని క్రిటిసైజ్ చేస్తారు. ఫ్యామిలీ ప్లానింగ్ క్రిటిసైజ్ చేస్తారు. నీరు–మీరు క్రిటిసైజ్ చేస్తారు. ఏ మంచి కార్యక్రమం చేపట్టినా లేనిపోని విధంగా క్రిటిసైజ్ చేయడం తప్ప , భాగస్వాములు కాలేకపోతున్నారు.

వారు ప్రో యాక్టివ్‌గా వుండనంతవరకు వారిని ప్రజలు నమ్మే పరిస్థితి వుండదు. రాజకీయాల్లో వుండేది ప్రజా సమస్యల పరిష్కారానికి తప్ప ప్రజా సమస్యలను పెంచడానికి కాదని తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని గ్రామాల్లో స్టాటిక్ టీమ్ పెడుతున్నాము. పంచాయతీ లెవెల్‌లో సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ కమిటీ, సాగునీటి సంఘం, వన సంరక్షణ సమితి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వీటన్నింటిని పెట్టి ఆ గ్రామంలో ఎట్లా చేయాలో ఆలోచించండని అంటున్నాము. వారికి ట్రైనింగ్ కార్యక్రమాలు యిస్తున్నాము. వారు బడ్జెట్ గురించి ఆలోచించాలి. ఆ గ్రామంలో ఎంత వర్షపాతంవస్తుందో, భూగర్భ జలాలుగా ఎంత మారుతుందో, ఆ ఊరి నుండి ఎంత వాటర్ బయటకు పోతుందో, ఆ వాటర్ ఆవిధంగా బయటకు పోకుండా ఏవిధంగా స్ట్రక్చర్స్ నిర్మించాలో ఆలోచించి చేయవలసిన అవసరం వుంది. మొత్తం మ్యాప్ తయారుచేయండని అంటున్నాము. ఏబేసిన్‌లో, సబ్ బేసిన్‌లో, మైక్రో బేసిన్‌లో ఎంత నీరు వుందనేది , ఏ జిల్లాలో, ఏ మండలంలో, ఏగ్రామంలో ఎంత నీరు వుందనేది రఫ్‌గా ఎస్టిమేట్ చేయండని అంటున్నాము. రఫ్ ఎస్టిమేట్ చేసిన తరువాత, ఆగ్రామంలోని నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవడానికి కావలసిన కార్యక్రమాలు చేయండని అంటున్నాము. ఏవిధంగా వాటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి? ఎట్లాంటి పంటలు పెడుతున్నారు? ఆ పంటలకు ఎంత నీరు అవసరం? ఇవి కూడా ఆలోచించాలి. నేను చాలాసార్లు చెప్పాను. బ్యాంక్‌లో డబ్బు వుంటే భవిష్యత్తు ఎంత ఆనందంగా వుంటుందో , గ్రామంలో సమృద్ధిగా భూగర్భ జలం వుంటే కూడా వారి భవిష్యత్తు అంతే ఆనందంగా వుంటుంది. అవసరమైతే డబ్బు అప్పయినా తెచ్చుకుంటాము. కాని నీరు అప్పు తెచ్చుకునే పరిస్థితి లేదు. నీటిని ఎవరైతే ఓవర్ డ్రాఫ్ట్ చేస్తారో, ఎవరైతే దుర్వినియోగం చేస్తారో వారు సమస్యల పాలవుతారు. బ్యాంక్‌లో ఓవర్ డ్రాఫ్ట్ తెచ్చి తీర్చలేక చేతులు ఎత్తేసినట్లు పరిస్థితి ఏర్పడుతుంది. చార్మినార్ బ్యాంక్, వాసవి బ్యాంక్‌ల విషయం చూశాము. ఆ పరిస్థితి వస్తుందని తెలియజేసుకుంటున్నాను. నీటిసమస్యను దూరదృష్టితో ఆలోచించాలి. మన ఊరిలో నీటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఎలా భూగర్భ జలాలను పెంచుకోవాలి, ఎలాంటి పంటలు వేయాలి, నీటిని నిల్వ చేసి భావితరాలకు ఎలా అందించాలనే విషయాలను ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రతి గ్రామంలో, మండలంలో, జిల్లాలో, రాష్ట్రంలో ఈవిధమైన ఆలోచనాసరళి రావలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను. దీనికోసం ఎప్పటికప్పుడు డాటా కలెక్ట్ చేస్తున్నాము. మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో అడ్మినిస్ట్రేషన్ వుంది. గ్రామస్థాయివరకు అందరూ కూర్చొని, ఆలోచించి మ్యాప్స్ పెట్టుకొని ముందుకుపోవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను. రాష్ట్రం మొత్తం మీద అన్ని హైస్కూల్స్‌లో యన్‌జిసి, అంటే నేషనల్ గ్రీన్ కోర్ వచ్చింది. ఎన్విరాన్‌మెంట్ కోసం, చెట్లపరిరక్షణ కోసం ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పిల్లలను యిన్‌వాల్వ్ చేస్తున్నాము. అదే విధంగా మండల స్థాయిలో మొబైల్ టీమ్‌ను జన్మభూమి తరహాలో పెడుతున్నాము. ఆ విధంగా వచ్చేనెల 5 నుండి 14 తారీకు వరకు ప్రతి గ్రామానికి ఒక రోజు వెడతారు. ఒక రోజు రెండు పంచాయత్స్ యిన్‌స్పెక్ట్ చేయడం, గ్రామంలో ఏమి జరుగుతోందో చూసి డిస్కస్ చేసి, వారిలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. వీరిని వాటర్ బడ్జెట్ తయారు చేయండని అంటున్నాము. వర్క్ ప్లాన్ తయారుచేస్తున్నాము. ఇవన్నీ తయారుచేసుకొని ముందుకుపోతారని తెలియజేసుకుంటున్నాను. చాలా స్పష్టంగా ఒక యాక్షన్ ప్లాన్ పెట్టాము. ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమం పెట్టాము.

మ. 3.40

ఆ ప్రోగ్రాం చూస్తే, ఈ నెల 19 నుంచి 22 వరకు స్టేట్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రాం పెట్టాం. ఈ రోజు ఇక్కడ స్టేట్‌మెంట్ ఇస్తున్నాం . ఈ నెల 23 వ తేదీ నుంచి ఏప్రిల్ రెండవ తేదీ వరకు జిల్లాలో, రాష్ట్రంలో ట్రైనింగ్ ప్రోగ్రాం పెట్టాం . 3, 4 వ తేదీల్లో ఈ కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకుపోవడం కోసం ర్యాలీలు, సెమినార్లు, పెద్ద వర్కుషాపు పెట్టాం . 5 వ తేదీ నుంచి కార్యక్రమాన్ని స్టార్టు చేస్తున్నాం . ఈ 10 రోజులూ ప్రతి రోజూ ఒక కార్యక్రమం పెట్టాం .

వాటర్ అండ్ సొసైటీ మీద ఒకరోజు, సర్ఫేస్ ఇరిగేషన్ డే ఒక రోజు, భూగర్భ జలాల మీద ఒక రోజు, డ్రింకింగ్ వాటర్ మీద ఒక రోజు, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డే ఒక రోజు, వాటర్, అగ్రికల్చర్ అండ్ యానిమల్ హస్బండరీ ఒకరోజు, వాటర్, విమెన్

అండ్ హెల్త్ డే ఒక రోజు, వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ ఒక రోజు, వాటర్ బడ్జెట్ గురించి ఒక రోజు, ప్లానింగ్ ఫర్ ఫ్యూచర్ గురించి ఒక రోజు – ఈ విధంగా 10 రోజుల వర్క్ డిసైడ్ చేశాం .

ప్రజలలో ఒక అవగాహన పెరగాలని, వారు కూడా ఈ సమస్యలు చర్చించాలని, దీనికి కావలసిన ఎగ్జిబిషన్ పెట్టుకోవాలని చేస్తున్నాం. 10 వ రోజు ప్లానింగ్ ఫర్ ఫ్యూచర్ సర్వే చేయడమే కాకుండా ఏ పంట వేయాలో, ఎంత నీరు ఉపయోగించాలో, భూగర్భ జలాలు పూర్తిగా ఇంకిపోకుండా ఏ విధంగా ఉపయోగించుకోవాలో – ఒక అవగాహన కోసం ఈ కార్యక్రమం చేస్తున్నామని మీకు తెలియజేసుకుంటున్నాను.

ఇంతకు ముందు చాలా సంవత్సరాలుగా మనం చూశాం . గ్రీన్ రివల్యూషన్ వచ్చింది. వచ్చి, వ్యవసాయంలో ముందుకు పోయి ఆహార సమస్యను పూర్తిగా రూపు మాపగలిగాం . ఇంకో ప్రక్కన వైట్ రివల్యూషన్ వచ్చి పాల ఉత్పత్తి పెంచాం . కొన్ని సంవత్సరాలు కష్టపడి వైట్ రివల్యూషన్‌ను జయప్రదం చేశాం . ఈ రోజు బ్లూ రివల్యూషన్ రావాల్సిన అవసరం ఉంది. వాటర్ రివల్యూషన్ తీసుకు రావాల్సిన అవసరం ఉంది. దేశంలో సైంటిస్టులు, లోకల్ అథారిటీస్, ఎన్‌జివోలు, ప్రయివేట్ బిజినెస్ చేసే వారు, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్సు అందరమూ గుర్తించాలి. ముఖ్యంగా రాజకీయ నాయకుల విషయాని కొస్తే , మళ్లీ ప్రజల వద్దకు ఎన్నికలకు పోతున్నాం . వారిలో చైతన్యం తీసుకు రావాల్సిన అవసరం ఉంది. బ్లూ రివల్యూషన్ కింద రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ, ప్రపంచం మొత్తం ఉద్యమ స్ఫూర్తితో తీసుకు పోయి ఒక రివల్యూషన్ తీసుకురావాలే తప్ప, లేకపోతే సాధ్యం కాదని మీకు తెలియజేసుకుంటున్నాను. బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఏమన్నారంటే – **when the wells dry, we know the worth of water** అని. ఇక్కడ కూర్చున్నపుడు కొంత మంది రియలైజ్ కాకపోవచ్చును గానీ ప్రతి గ్రామంలోనూ అక్కడకుపోతే వాళ్లడుగుతున్నారు. నీళ్లు, ఉపాధి, పశువులకు నీళ్లు, గడ్డి ఇవ్వమంటున్నారు. మనకు ప్రధానమైన సమస్య ఇది.

ఇలాంటి సందర్భంలో మనం బాధ పడుతూ, మన రాష్ట్రంలో కరువు వచ్చింది. కాబట్టి, ఏదో జరిగిందని దిగాలు పడకుండా ఏ విధంగా దీనిని ఫేస్ చేయాలని సమర్థవంతంగా ఆలోచించాలి. డ్రౌట్ ప్రూఫింగ్ పనులు చేసుకోవాలి. అందుకని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మనం ఇచ్చిన డబ్బు గాని, బియ్యం గాని, కరువు కింద సహాయం గానీ, పూర్తిగా జలవనరులకు ఖర్చు చేయమంటున్నాం . ఈ సంవత్సరం రూ. 3,800 కోట్లు ఇరిగేషన్‌కు ఖర్చు చేశాం . రూ. 1,200 కోట్లు డ్రిప్ ఇరిగేషన్‌కు ఖర్చు చేసి, రైతులకు వారు చేసిన ఖర్చు రూ. 600 కోట్లకు సబ్సిడీగా ఇచ్చే పరిస్థితి. నాబార్డు గానీ, మిగిలిన సోర్సెస్ అన్నీ తీసుకుని ' నీరు – మీరు' లో పెట్టి చేయమంటున్నాం .

మిమ్ములను ఒకటే కోరుతున్నాను. ఇక్కడ 1 వ తేదీ వరకు ఉంటున్నాం. మళ్లీ జిల్లాలకు వెడుతున్నాం . 4 వ తేదీ వరకు ప్రిపేర్ కాగలిగితే ఏప్రిల్ 5 వ తేదీ నుంచి ఈ కార్యక్రమాన్ని జిల్లాలలో స్టార్ట్ చేస్తున్నాం . ఇంతకు ముందు ఫ్యామిలీ ప్లానింగ్‌కి బాగా కృషి చేశారు. చదువుల పండుగకు బ్రహ్మాండంగా స్పందన తెచ్చారు. ఆ రెండింటి కంటే పెద్ద ఎత్తున ఉద్యమ స్ఫూర్తితో తీసుకు రావలసింది జల చైతన్యం . ఈ జల చైతన్యం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ రాష్ట్రంలో నీటి సమస్య పూర్తిగా పోయేవరకు ఒక ప్రతిజ్ఞ చేసి, ముందుకు పోగలిగితే ఈ సంవత్సరం తప్పకుండా సమస్యను పరిష్కరించితీరుతాము. నాకే మాత్రం అనుమానం లేదు. అది మూడేళ్లా, నాలుగేళ్లా, ఐదేళ్లా ఎంత పడుతుంది అనే తప్ప, ఇది తప్పకుండా జయప్రదం అవుతుందని నాకు అచంచల విశ్వాసం ఉంది. ప్రజల మంచి కోరి, వారికి అర్థం కాకపోతే, రెండు మూడు సార్లు చెప్పి, వారితో కలిసి పని చేయగలిగితే వారు చేసే అవకాశం ఉంది. అప్పుడు జయప్రదం అవుతుంది. నాకు అనుమానం లేదు. చాలా మంది అనుకున్నారు. పాపులేషన్ కంట్రోలుకు, పేదరికానికి సంబంధం ఉందని. ముందు పేదరికాన్ని రూపుమాపితే గాని, జనాభా నియంత్రణ రాదు అని, మహిళల్లో ఎడ్యుకేషను వస్తే తప్ప, జనాభా నియంత్రణ సాధ్యం కాదని అన్నారు. నేను ఆరోజే చెప్పాను. ఈ సమస్య ఇంటిగ్రేటెడ్ అని. ఏ సమస్య కాసమస్య వేరుగా చూడలేము. పేదరిక నిర్మూలన

కాని, మహిళల్లో చైతన్యం తెచ్చి లిటరసీ ప్రోగ్రాం కానీ, ఇంటిగ్రేటెడ్ చేసి చూడమన్నాం. దాని వల్ల మంచి ఫలితాలను సాధించగలిగాము. మన రాష్ట్రంలో ఉండే ప్రజానీకాన్ని ఈ సభ ద్వారా కోరుతున్నాం. జల చైతన్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. వారికి అక్కడ ఉండే ఎమ్మెల్యేలు, మినిస్టర్లు నాయకత్వం వహించి, ఎట్టి పరిస్థితులలో నూటికి నూరు శాతం ఈ సమస్య పరిష్కారం చేయాలని, నిద్ర పోకుండా శ్రమించాలని, ప్రతి ఒక్కరినీ కోరుకుంటూ, మీ అనుమతితో ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. ఈ తీర్మానాన్ని ఆమోదించి, ప్రజలకు ఒక స్ఫూర్తినివ్వవలసిందిగా కోరుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

### ప్రజల భాగస్వామ్యంతో జలచైతన్య కార్యక్రమం అమలు గురించి

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, I beg to move

'' దేశంలో ముఖ్యంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీరు మరియు భూగర్భ జల వనరులు త్వరితగతిన తగ్గిపోవడం, తద్వారా ఉత్పన్నమయ్యే వ్యవసాయ, ఆరోగ్య, ప్రకృతి, విద్యుత్, పర్యావరణ సమస్యలు ఈ సభకు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకు ప్రజలందరూ సమర్థవంతంగా నిర్వహించి, విచక్షణాయుతంగా వినియోగించి, భావి తరాల వారికి, నీటి వనరులను అందించే విధంగా కృషి చేయవలసిందని, రాష్ట్ర ప్రజలందరినీ కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది. నీటి నిర్వహణ, దానికి సంబంధించిన జటిల సమస్యలను అధిగమించేంత వరకూ దీర్ఘకాలిక ప్రణాళిక, జల చైతన్య కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది. ''

అధ్యక్షా, ఒకసారి ఆలోచిస్తే, ప్రజల భాగస్వామ్యం ఆంధ్రరాష్ట్రంలో ఉన్నట్లు ఎక్కడా లేదు. ఆ విధంగా భాగస్వామ్యం వస్తుందని ఆశ. రావాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER: Motion moved the question is:

**'' దేశంలో ముఖ్యంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీరు మరియు భూగర్భ జల వనరులు త్వరితగతిన తగ్గిపోవడం, తద్వారా ఉత్పన్నమయ్యే వ్యవసాయ, ఆరోగ్య, ప్రకృతి, విద్యుత్, పర్యావరణ సమస్యలు ఈ సభకు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజల నీటి అవసరాలు తీర్చేందుకు ప్రజలందరూ సమర్థవంతంగా నిర్వహించి, విచక్షణాయుతంగా వినియోగించి, భావి తరాల వారికి, నీటి వనరులను అందించే విధంగా కృషి చేయవలసిందని, రాష్ట్ర ప్రజలందరినీ కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది. నీటి నిర్వహణ, దానికి సంబంధించిన జటిల సమస్యలను అధిగమించేంతవరకూ దీర్ఘకాలిక, ప్రణాళిక, జల చైతన్య కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది. ''**

(Pause)

The motion was carried and the Resolution was adopted.

MADAM SPEAKER: All the Notices under Rules 304 and 74 are postponed. The House is adjourned to meet again at 8.30 A.M on Monday, the 24th March, 2003.

(The House then adjourned at 3.48 P.M to meet again on Monday, the 24th March, 2003.)

- - -